వాసెంబ్ నా వారంటల్లో వెలుగ్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-8-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 187, పేజీలు : 10+6 వెల : 8.00

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు జైలు 5లో


మణిపూర్‌లో ఆగని హింస: మరో ముగ్గురు బలి

# రైతులకు రుణ 'భరోసా'



## • ఆర్బీకేల స్థాయిలోనే అన్నదాతలకు రుణ సౌకర్యం • అందుబాటులో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు • శీతల గిడ్డంగులు, గోదాముల నిర్మాణానికి చర్యలు • ఆర్బీకేల్లో సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు భరోసా (ఆర్బీకె)ల స్థాయిలోనే రైతులకు రుణాలు అందించే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రైతులకు వ్యవసాయపెట్టుబడులకు సమీపంలోనే రుణాలందించాలని సిఎం జగన్మోహనరెడ్డి నిర్ణయించారు. ఆ దిశలో రైతు భరోసా కేంద్రాల్లో పలు సంస్కరణలు అమలులోకి వచ్చాయి.రైతు భరోసా కేంద్రాలంటే గ్రామాల్లో బహుళ ప్రయోజన కరమైనవి ఉండాలన్నదే సిఎం జగన్ కీలకంశంగా భావిస్తున్నారు. ఆర్థిక ప్రయోజనాలను అన్ని సదుపాయాలను కల్పించాలని సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశం. సమాచార పౌర సంబంధాలశాఖ, సహకార శాఖ అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి రైతులకు పంటపెట్టుబడి అవసరాలకు అనుగుణంగా ఆర్ధిక లావాదేవిలు రైతు భరోసా కేంద్రాల ద్వారా జరగాలని సిఎం జగన్ ఆదేశించారు.ఆర్బీకెల్లో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఉన్నారని, ఆ స్థాయిలో ఈ క్రాప్ జరుగుతోందని తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం(ఆర్బీకె) పరిధిలో గిడ్డంగులు, గ్రేడింగ్,సార్టింగ్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు.తన వద్ద ఫలానా పంట ఉందని రైతులు రైతుభరోసా కేంద్రాలకు సమాచారం ఇస్తారన్నారు. ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరాలన్నారు.ఈ [illegible] జరిగే విధంగా చూడాలన్నారు. కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితులు ఉంటే ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.
అంటే ఖరీఫ్ పంట చేతికి వచ్చేనాటికి ఈ మొత్తం ప్రక్రియను అమలులోకి తీసుకుని రావాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయదలిచిన గోదాములు తదితర అంశాలపై సిఎం జగన్‌కు అధికారులు పలు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు.గత సమావేశాల్లో సిఎం ఇచ్చిన ఆదేశాల ప్రకారం గోదాముల మ్యాపింగ్‌ను వివరించారు. దశలవారిగా కాకుండా ఒకే సారి గోదాముల నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతి మండలంలో శీతల గిడ్డంగి, శీతల గదులు ఉండాలన్న మన లక్ష్యం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. గోదాములకు, శీతలగిడ్డంగులకు, శీతలగదుల నిర్మాణం, ఇతర సదుపాయా ≫2




శనివారం రాత్రి చంద్రుడి కక్ష్యలోకి చంద్రయాన్ ప్రవేశించిన దృశ్యం

# జాబిలి కక్ష్యలోకి చంద్రయాన్-3

## 18 రోజులపాటు చంద్రుని కక్ష్యలోనే

### లక్షల కిలోమీటర్ల దూరాన్ని దాటి చంద్రుని వైపు క్షేమంగా పయనం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 5 ప్రభాతవార్త:** అంతరిక్షంలో మరో అద్భుతం చోటుచేసుకుంది. జాబిలి పరిశోధనలకు ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 లక్షల కిలోమీటర్లు అధిగమించి చంద్రుని కక్ష్యలో ప్రవేశించింది. శనివారం రాత్రి 7.00 గంటలకు చంద్ర కక్ష్యలో ప్రవేశించిన క్షణం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ≫2

## టిటిడి చైర్మన్‌గా

# మళ్లీ భూమన

### తిరుమలేశుని సేవకు రెండోసారి నియామకం

### అందరిలో ఒకడిగా సేవలందిస్తానని వెల్లడి



**పి.పద్మనాభమ్/తిరుమల:**
తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలిలో సభ్యుడుగా కొనసాగుతున్న కరుణాకర్‌రెడ్డి రెండవసారి టిటిడి పాలకమండలి చైర్మన్‌గా నియమితులయ్యారు. భక్తుల సేవకు పునరంకితమవడం తనకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కల్పించిన అవకాశంగా భావిస్తున్నారు. టిటిడి చైర్మన్ హోదాలో అటు అధికారులతో ఇటు పాలకమండలి సభ్యులతో కలసి అందరిలో ఒకడిగా సేవలందించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని వెల్లడించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో 2006వ సంవత్సరం నుండి 2008 వరకు టిటిడి చైర్మన్‌గా పనిచేశారు. అప్పట్లోనే టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి, సామాన్యభక్తులకు మెరుగైన స్వామివారి దర్శనం కల్పించడం, శీఘ్రదర్శనం పేరుతో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనం టిక్కెట్లు, సర్వదర్శనం టోకెన్లు ప్రవేశపెట్టడం జరిగింది. అంతేగాక ఉమ్మడిరాష్ట్రంలో మారుమూల గ్రామాల్లో కూడా స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాపింపజేసేందుకు కల్యాణోత్సవాలు, దళిత గోవిందం, కల్యాణమస్తు వంటి కార్యక్రమాలను నూతనంగా ప్రవేశపెట్టి సామాన్యజనం పరవశించేలా పాలన సాగించారు.
తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేసే ఉద్యోగులు ప్రతి ఒక్కరూ శనివారంరోజు సాంప్రదాయ దుస్తులు ధరించి విధులకు హాజరయ్యేలా చూశారు. కొంతకాలం తిరునామం ధరించి ఉద్యోగులు విధులకు వచ్చేలా తనవంతు అమలుచేశారు. అప్పట్లోనే టిటిడి ఉద్యోగులకు సొంత ≫2



### రాష్ట్రంలో సామాన్యులు బతికే

# పరిస్థితి లేదు

### - పవన్ కల్యాణ్

**విజయవాడ, ఆగస్టు5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్దితులేవని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అరాచక విధానాలు ప్రబలుతున్నాయన్నారు. రాష్ట్రంలో జీవించాలంటే రౌడీయిజం చేయాలా? అనే ప్రశ్నలు తలెత్తున్నాయన్నారు.పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ జనసేన గల్ఫ్ విభాగ సభ్యులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు.పార్టీకి ఎన్ఆర్ఐ గల్ఫ్ విభాగం రూ.కోటిని విరాళంగా అందించింది, కౌలు రైతు భరోసాయాత్రకోసం మరో రూ.1.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రౌడీయిజం చేయగలిగిన వాడే రాజకీయ నాయకుడు అనుకోవాలా?అని ప్రశ్నించారు.కరుడు గట్టిన చట్టా లున్న దేశాల్లోను సామాన్యులు ≫2

# 'వర్క్ ఫ్రం హోం' తెస్తా

### రాష్ట్రంలో వచ్చేది టిడిపి ప్రభుత్వమే..

### హైటెక్ సాంకేతికతను అందరికి అందుబాటులోకి తెస్తా

### శ్రీకాళహస్తి బహిరంగ సభలో చంద్రబాబు



శనివారం శ్రీకాళహస్తి బహిరంగసభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే. నాడు తెలంగాణాను హైటెక్‌గా మార్చాను. అలాగే అంధ్ర ప్రదేశ్‌ను తీర్చి దిద్దాలనుకున్నా.కానీ అమ్మ చెల్లెల్లు,తమ్ముళ్ల గుర్తించలేదు.రాబోవు రోజుల్లో ప్రపంచ దేశాలను ఆకర్షిస్తాను. 'ఆంధ్ర ప్రదేశ్‌లోని' విజ్ఞానాన్ని సద్వినియోగం చేయటానికి 'వర్క్ ఫ్రం హోం' వ్యవస్థను తెస్తామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అశేష జనవాహిని ఉద్దేశించి సుమారు గంటన్నర సేపు చంద్రబాబునాయుడు అనర్గళంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా బేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభను ఏర్పాటు చేసారు.

**యువగళం: 20లక్షల ఉద్యోగాలు:**
రాబోవు రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వచ్చిన తరువాత చదువుకున్న పిల్లలకు 20లక్షల ఉద్యోగాలు అందిస్తాం. మన పిల్లలు అమెరికా వెళ్లి అక్కడ అమెరికన్ల కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. మన సంపదను మన ప్రాంతం నుంచే ఉంచి ప్రపంచ దేశాల్లో పేరు ప్రఖ్యాతుల్ని చాటుతాము.అందుకే రాబోవు రోజుల్లో 'వర్క్ ఫ్రం హోం' వ్యవస్థను అమలుచేస్తామని చంద్రబాబునాయుడు వివరించారు. 2047లో భారతదేశం నెంబర్ వన్ అవుతుందని, ప్రపంచంలోనే భారతీయులు ఉంటారని తెలిపారు.అందులో 30శాతం తెలుగు జాతి ఉంటుందన్నారు.పిల్లల భవిష్యత్తు నా బాధ్యత. జాబ్ రావాలంటే బాబు రావాలి. నాడు నేను టెక్నాలజిని తీసుకొస్తే నేడు పరిపాలిస్తున్న దుర్మార్గుడు దానిని దుర్వినియోగం చేస్తున్నాడు.ముఖ్యమంత్రి సంతకాలను డిజిటల్‌లో ఫోర్జరీ చేస్తే పట్టించుకోలేదంటే ఈ పరిపాలనలో అవినీతి ఎలా ఉందో గుర్తించుకోవాలన్నారు.

**గోదావరి జలాలతో సీమ సస్యశ్యామలం:**
గోదావరి జలాలను తీసుకొచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నది లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. సీమలోని ≫2



# 24 మంది జడ్జిల బదలీ

### 'సుప్రీం' కొలీజియం నిర్ణయం

### ఇంత అధికంగా జడ్జిల మార్పు అసాధారణం

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** దేశవ్యాప్తంగా ఒకేసారి 24 మంది హైకోర్టు న్యాయమూర్తులను బదలీలు చేస్తూ సుప్రీంకోర్టు కొల్లిజియం నిర్ణయం తీసుకుంది. ఒకేసారి భారీ స్థాయిలో న్యాయమూర్తులను బదలీచేయడం అత్యంత అరుదయిన సంఘటనగా చెప్పాలి. ఎపి, తెలంగాణ, పంజాబ్, గుజరాత్, అలహాబాద్; పాట్నాతో సహా పలురాష్ట్రాల హైకోర్టుల్లో పనిచేస్తున్న జడ్జిల బదలీలను ప్రతిపాదించినట్లు సమాచారం. చీఫ్‌జస్టిస్ వైవిచంద్రచూడ్ నేతృత్వంలోని కొల్లిజియం ఈమేరకు కేంద్ర న్యాయ శాఖకు సిఫారసులు పంపించింది. కొల్లీజియం ప్రతిపాదిత అంశాల్లో ఒకటిగా న్యాయమూర్తుల బదలీ అంశంకూడా ఉంది. బదలీకి సంబం ధించినలేఖలు కూడా న్యాయ ≫2

## గ్రామ పంచాయతులకు

# కేంద్రం నిధులు నిల్!



శనివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో ప్రసంగిస్తున్న ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్

### విధులు, నిధులు నేరుగా సర్పంచ్‌లకు అందాలి

### ఎపి పంచాయతీ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్

### 16 డిమాండ్ల పరిష్కారం కోసం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద సర్పంచ్‌ల సంఘం భారీ ధర్నా

**అమరావతి, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రప్రభుత్వం పంపిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మా గ్రామ ప్రజలకు , సర్పంచ్‌లకు నిధులు అందకుండా సైంధవుడిలా అడ్డుపడి దిగమింగుతున్నారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.. శనివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఉదయం నుంచి ధర్నా నిర్వహించారు.. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీముత్యాలరావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ నాయకత్వంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన సర్పంచ్‌లు ధర్నా నిర్వహించారు.
ఈసందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడారు.రాష్ట్రంలోని 12,918 గ్రామ సర్పంచ్‌ల తరపున కేంద్ర ప్రభుత్వానిన మేము ఒకటే డిమాండ్ చేస్తున్నామని అన్నారు.. ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెంటనే జోక్యం చేసుకుని మా గ్రామా ప్రజల మనోభావాలను గౌరవించి మా గ్రామాల అభివృద్ధికోసం మా గ్రామీణ ప్రజల సంక్షేమంకోసం మా సర్పంచ్‌ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా మా నిధులను, అధికారాలను మాకు వెంటనే తిరిగి సర్పంచ్‌ల ఖాతాలో జమ చేయించే విధంగా కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వంపై మేంఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సర్పంచ్‌ల ధర్నా కార్యక్రమానికి ఎంపి రఘురామకృష్ణంరాజు, రాజ్యసభసభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ ≫2

## మళ్లీ కరోనా మహమ్మారి కలకలం! 5లో



గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు టిడిపి నాయకులు ప్రభుత్వంపై ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## అరాచక విధానాలతో

# ప్రజలు బెంబేలు

### గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు

**విజయవాడ, ఆగస్టు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ అరాచక విధానాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు పిర్యాదు చేసారు. విపక్షాల కార్యక్రమాలను, సభలను ప్రభుత్వమే ఉద్దేశ పూర్వకంగా భగ్నం చేయిస్తోందని ఆరోపించింది.,శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీరును టిడిపి జాతీయ కార్యదర్శి వర్ల రామయ్య నేతృత్వంలో శాసన సభ్యులు నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోహనరరావు, ఎంఎల్‌సీ పర్చూరి అశోక్‌బాబు, మాజీ ఎంఎల్‌ఏ బొండా ఉమా కలుసుకున్నారు.రాష్ట్రంలో తాజా పరిస్దితులపై ఆయనకు వినతి పత్రం అందజేసారు.శుక్రవారం పుంగనూరు ఘటనపై ఫిర్యాదు చేసారు.ఇందుకు సంబంధించిన దాడుల వీడియో క్లిప్పింగ్‌లు,ఫోటోలను గవర్నర్‌కు అందజేసారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని వినతి పత్రంలో ఆరోపించారు.ప్రశ్నిస్తే దాడులు, హత్యలు చేస్తున్నారంటూవివరించారు. గవర్నర్‌ను ≫2



శనివారం న్యూఢిల్లీలో 'గ్రంథాలయాల పండుగ'ను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు ఆత్మహత్య

## తెలంగాణ శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పంచాయితీలో చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని కాంగ్రెస్ పక్ష నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో శనివారం జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులను మళ్లిస్తోందని, అదే సమయంలో పంచాయితీల్లో చేసిన పనులకు బిల్లులు విడుదల చేయడం లేదన్నారు. పంచాయతీల్లో చేపట్టిన పనులకు అప్పులు చేసి సర్పంచ్‌లు వాటిని పూర్తి చేస్తున్నారని చెప్పారు. అయితే వాటికి నిధులు విడుదల చేయకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక సమస్యలతో మానశిక వ్యధతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పలు సంఘటనలను గూర్చి సభ దృష్టికి తీసుకువచ్చారు. మరికొందరు ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన వాటిని ఉదహరించారు. అలాగే వివిధ పనులకు ప్రభుత్వ, భూస్వాముల భూములను తీసుకోకుండా బలహీనవర్గాల వారి భూములను లాక్కోవడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అదేవిధంగా పంచాయితీలకు కేంద్రం ఇస్తున్న నిధులను కరెంటు బిల్లులు తదితర వాటికి మళ్లిస్తున్నారని ఇది కరెక్ట్ కాదన్నారు. పంచాయితీలను ఇబ్బంది పెట్టకుండా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణ ప్రగతి అంటున్నారని, ట్రాక్టర్ల డ్రైవర్లకు కూడా జీతాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. కేంద్ర నిధుల విడుదల విషయమై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని సూచించారు. పట్టనాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. ప్రధానంగా హైదరాబాద్ నగరానికి ఇతర ప్రాంతాల నుండి ఉపాధికై వస్తుంటారని తెలిపారు. హైదరాబాద్‌ను డల్లాస్‌లా మార్చుతామని ప్రభుత్వం అంటోందని, ఉపాధి అవకాశాలపై దృష్టిసారించడం లేదని చెప్పారు.

ఏం చేసినా కాంగ్రెస్ హాయంలోనే చేశారని తెలిపారు. తమ హంయలో ప్రధానంగా హైదరాబాద్‌లో వివిధ సంస్థలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించామని, అలాగే నగరానిన అభివృద్ధి చేశామని వివరించారు. కానీ హైదరాబాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పుకోవడం సరికాదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధి మీ వల్ల కాదని, మా వల్ల అని తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్‌ను 30 ఏళ్లకు ఒక ప్రైవేటు కంపెనీకి దారాదత్తం చేస్తున్నారనిఆరోపించారు. భవిష్యత్‌కు ఉపయోపడే పనులు చేయకుండా వచ్చే 30 ఏళ్ల ఆదాయాన్ని ఇప్పుడే వసూలు చేస్తే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే కాంగ్రెస్‌కు ఆదాయం ఎలా వస్తుందని నిలదీశారు.

# రైతులకు రుణ 'భరోసా'

≫లకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయించినట్లు తెలిపారు,ఇందుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డిపిఆర్)లను చాలావరకు సిద్ధం చేసినట్లు తెలిపారు..చరిత్రలో ఒక విప్లవాత్మకమైన మార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాల అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు,మార్కెటింగ్, గిట్టుబాటు ధర చెల్లింపు, ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ముఖ్యంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు,పురుగుమందులు,ఎరువులు,ఆక్వాఫీడ్,పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనశుద్ధికేంద్రాలు ఉంటాయన్నారు. ఇక్కడ,పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కెటింగ్ ఇంటిలిజెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధరవరులపై సమగ్రం సమాచారం లభిస్తుందన్నారు. రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు,ఆధునీక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.ఇంటి గ్రేటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలిపారు.ప్రతి వైఎస్సాఆర్ రైతు భరోసా కేంద్రంలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు.ఆర్‌బికెల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350కోట్లు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి,ఆ వివరాలను సిఎం జగన్ తెలిపారు.రైతులు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంవో ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించిఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు.కష్టమోస్తే మనకు ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని వారికి చేతల రూపంలో కలిగించాలన్నారు.రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు. గ్రామాల్లో ఏదీ కావాలన్నా లంచంలేకుండా పనులు చేసుకోవచ్చునన్నారు.రైతుల ఉత్పత్తులలో స్థానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సిఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.

# బతికే పరిస్థితి లేదు

≫ స్వేచ్ఛగా జీవించవచు ్చనన్నారు.మనదేశంలో,రాష్ట్రంలో ఆ పరిస్థితులులేవన్నారు.అటువంటి వాతావరణాన్ని ఇక్కడ కల్పించారన్నారు.అన్యాయం జరిగితే ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులున్నాయన్నారు.మన దేశంలో మనకున్న స్వేచ్ఛ కోల్పోకూడదన్నదే తన లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో చట్ట నిబంధనలు పాటించాలని ,అలాగని వాటికి భంగం కలిగిస్తే,అన్యాయం జరుగుతున్నప్పుడు గట్టిగా ప్రతిఘటించాలన్నారు.అటువంటి రాజకీయ వ్యవస్థ రాష్ట్రంలో తీసుకుని రావాలన్నదే తన తాపత్రయమన్నారు. విదేశాల్లో ఉన్నవారంతా తిరిగి స్వదేశానికి వచ్చే పరిస్థితులు కల్పించాలన్నారు. కుల దూషణలు చేసే వారు, ఇష్టం వచ్చినట్లు మాట్లాడే వారే రాజకీయ నాయకులుగా ఉన్నారన్నారు.ఇటువంటి పరిస్థితులన్నింటిని అధిగమించి ఒక తరం కోసం నా ఆఖరి శ్వాస వరకు నా నేల కోసం పనిచేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు.గల్ఫ్ దేశాల్లో బతకగలిగిన మనం మన దేశంలో ఎందుకు బతకలేమన్నారు.ఏ మతమైనా,ఏ కులం అయితే ఎంటీ?మా తరపున సమాజానికి మేము ఏమివ్వగలనన్న ఆలోచనలు నుంచే పార్టీని స్థాపించానన్నారు.10ఏళ్ళు నిలబడి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారన్నారు.ప్రజల్లో ఇప్పుడు 100శాతం గుర్తి ్తంపు వస్తుందన్నారు.జనసేనకు మద్దతు ఇచ్చేవారు బలీయంగా పోరాడగలిగు వారై ఉండాలన్నారు.ఆర్థికంగాను గట్టి స్తోమత కలిగి ఉండాలన్నారు.అలా లేకపోతే మనలను బతకనివ్వరన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.దాడులకు పాల్పడుతునా ్నరన్నారు.సీఎం జగన్ వచ్ే్చ ఎన్నికల్లో ఆ పదవిలో ఉండరన్నారు.


శనివారం అసోంలోని కోక్రాఘర్‌లో 132వ డ్యూరాండ్‌కప్ ప్రారంభం సందర్భంగా క్రీడాకారులతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# జాబిలి కక్ష్యలోకి చంద్రయాన్-3

≫ ఉత్సాహంతో ఆ దృశ్యాలను వీక్షించారు. బెంగళూరులోని ఇస్రోకు చెందిన టెలిమెట్రి అండ్ టెలికమాండ్ ట్రాకింగ్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు చంద్రయాన్-3ని నియంత్రించారు. చంద్రుని పరిశోధనల కోసం భారత శాస్త్రవేత్తలు రూపొందించి ప్రయోగించిన మూడవ ఉపగ్రహం ఇది. జూలై 14న శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం3 ఎం4 రాకెట్ ద్వారా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టిన చంద్రయాన్-3 అప్పటి నుంచి అంచలంచెలుగా చంద్రుని వైపు దూసుకెళ్లింది. చంద్రయాన్-3లోని ద్రవ ఇంధన ఇంజన్‌ను భూకేంద్రాలనుంచి ఎప్పటికప్పుడు మండిస్తూ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తలు శనివారం సాయంత్రం వరకు దాన్ని సక్రమమైన మార్గంలోనే మళ్లించారు. ఈ నెల 1న తెల్లవారు జామున భూమి చుట్టూ ప్రదక్షిణలు పూర్తి చేసుకొని చంద్రుని వైపు మళ్లిన చంద్రయాన్-3 మూడు లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణించింది. ట్రాన్స్ లూనార్‌ఇంజక్షన్ (టిఎల్ఐ) అనే ప్రక్రియ ద్వారా చంద్రయాన్-3ని జాబిలికి చేరుకునే మార్గం (లూనార్ ట్రాన్స్ ఫర్ ప్రాజెక్టరీ) లోకి ఐదురోజుల క్రితం ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి అది జాబిలి దిశగా పయనించి శనివారం సాయంత్రానికి శాస్త్రవేత్తల నమ్మకానికి అనుగుణంగా చంద్రుని కక్ష్యలో చేరింది. లూనార్ ఆర్బిట్ ఇంజక్షన్ (ఎల్ఓఐ) అనే ప్రక్రియతో ఇస్రో చంద్రయాన్-3ని జాబిలి కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.

**ఈ నెల 23న జాబిలి దక్షిణ ధ్రువంపైకి...**

చంద్రయాన్-3 ఇక జాబిలి దక్షిణ ధ్రువంపైకి దిగి పరిశోధనలు చేయడమే మిగిలింది. ప్రస్తుతం చంద్ర కక్ష్యలో చేరిన చంద్రయాన్-3 చంద్రునికి దూరం నుంచి ప్రదక్షణలు ప్రారంభించి క్రమేణా దగ్గరగా ప్రదక్షణలు చేసి స్థాయికి చేరుతుంది. ఈ నెల 17న చంద్రునికి అత్యంత సమీప కక్ష్యలో అంటే కేవలం 100 కిలోమీటర్ల సర్కిల్‌లో పరిభ్రమిస్తుంది. అనంతరం ఈనెల 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయితే అమెరికా, రష్యా, చైనాల తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగవ దేశంగా భారత్ అవతరిస్తుంది. చంద్రునిపై దిగిన చంద్ర యాన్-3లోని రోవర్, ల్యాండర్‌లు ఒక లూనార్‌డే (అంటే మన 14 రోజులతో సమానం) చంద్రునిపై పరిశోధనలు చేసి భూ కేంద్రాల్లోని శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తుంది. దీనికోసమే భారత శాస్త్రవేత్తలు రేయింబవళ్లు కళ్లల్లో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు.

# నిధులు నిల్!

≫ పాల్గొని ప్రసంగిస్తూ సర్పంచ్‌ల సమస్యలు వారి వ్యక్తిగతమైనవి కావని వారు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నమూడు కోట్ల 50లక్షల మంది గ్రామీణ ప్రజల తరఫున పోరాడుతున్నారని అన్నారు.

వానపల్లి ముత్యాలరావు మాట్లాడుతూ, ఎపిలోని 12,918గ్రామ పంచాయతీల్లో దొంగలు పడ్డారని, ప్రధాని మోడీ దీనిపై విచారణ జరిపి మా పంచాయతీ నిధులు మాకు ఇప్పించాలని, అదేవిధంగా రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన మా సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, మా రాష్ట్రప్రభుత్వం గ్రామవలంటీర్లను, సచివాలయ కన్వీనర్లను నియమించిందని, అలాగే మా సర్పంచ్‌ల న్యాయబద్ధమైన 16 డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తిచేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:05/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 516479
2nd Prize Rs.7000/- 11842
3rd Prize Rs.3500/-
05549 06295 23241 28274 40883
51059 52758 56326 74250 90617
4th Prize Rs.200/-
0701 1496 1614 2447 3352 3636 5602
6407 7520 9516
5th Prize Rs.100/-
1419 1590 1749 2620 3816 5783 7766
9189 9230 9458
6th Prize Rs.50/-
0345 1701 2850 4201 6089 7711 9193
0395 1751 2878 4229 6106 7735 9217
0663 1762 2905 4347 6316 8024 9414
0758 1840 2976 4353 6396 8077 9490
0774 1959 2998 4401 6460 8129 9491
0834 2018 3078 4518 6496 8201 9545
1267 2172 3415 4587 6497 8292 9560
1358 2446 3626 4682 6580 8348 9773
1452 2583 3693 5006 6706 8516 9810
1480 2648 3720 5094 6751 8705 9991
1529 2677 3741 5278 6773 8865
1565 2720 3993 5385 7111 8942
1578 2739 4076 5466 7293 8974
1606 2795 4079 5561 7411 9007
1659 2822 4128 5857 7542 9106

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 391991
2nd Prize Rs.7000/- 40364
3rd Prize Rs.3500/-
16849 19873 32364 45536 57367
60358 67643 80400 90404 90493
4th Prize Rs.200/-
1598 2187 2595 2761 3909 6637 6977
7175 7666 7793
5th Prize Rs.100/-
0819 1146 2417 2480 4793 7342 7360
7839 8813 8975
6th Prize Rs.50/-
0092 1228 3531 5149 6404 7966 9225
0162 1419 3612 5163 6503 7993 9232
0352 2072 3633 5210 6518 8023 9440
0361 2108 3646 5342 6554 8253 9506
0474 2190 4031 5430 7007 8282 9624
0519 2492 4490 5538 7064 8314 9635
0716 2602 4783 5598 7125 8348 9691
0757 2787 4784 5818 7191 8401 9774
0824 2823 4807 5895 7199 8505 9779
0890 3101 4832 5908 7379 8796 9918
0980 3133 4891 5927 7472 8829
1085 3225 4902 6041 7520 8899
1109 3360 4987 6124 7683 8978
1122 3411 5099 6182 7706 9057
1213 3472 5120 6372 7958 9146

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:05/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 437576
2nd Prize Rs.7000/- 17199
3rd Prize Rs.3500/-
00232 31908 35581 40055 61207
65397 68402 70299 77855 86520
4th Prize Rs.200/-
3076 3173 3646 5812 6062 6626 7627
8463 9395 9812
5th Prize Rs.100/-
0771 0926 1178 2437 2891 3139 7531
7666 8180 8398
6th Prize Rs.50/-
0093 1720 3430 4339 5853 7643 9236
0110 1733 3438 4452 5904 7656 9262
0198 1883 3546 4702 6145 7710 9275
0264 1994 3553 4743 6205 7768 9324
0274 2017 3605 4767 6215 7912 9394
0474 2064 3717 4806 6244 8077 9410
0595 2465 3750 4837 6317 8110 9413
0606 2529 3816 4917 6632 8164 9455
0692 2621 3949 5374 7153 8192 9547
0910 2764 3969 5562 7427 8446 9628
0914 2858 4146 5588 7434 8578
0961 2888 4193 5720 7521 9058
1200 2909 4200 5764 7523 9064
1496 3036 4245 5813 7566 9095
1706 3352 4282 5840 7641 9101

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 947382
2nd Prize Rs.7000/- 44219
3rd Prize Rs.3500/-
02926 10888 29871 32842 36238
56960 73409 75713 78598 80000
4th Prize Rs.200/-
0194 0967 1279 1683 2050 2543 3061
3398 5995 7429
5th Prize Rs.100/-
0682 1766 2669 3894 4462 5001 5670
7145 8362 8534
6th Prize Rs.50/-
0118 1391 3600 5164 6284 7724 8737
0477 1543 3745 5322 6352 7733 8803
0579 1700 3794 5549 6371 7783 8839
0695 1712 4030 5554 6555 7854 9179
0745 2005 4084 5648 6595 7858 9595
0784 2009 4323 5813 6672 7868 9598
0821 2139 4600 5860 6810 7919 9609
0852 2438 4615 5891 7003 7939 9746
0928 2439 4653 5909 7014 8142 9839
0959 2552 4779 6007 7242 8207 9879
0988 2823 4925 6017 7302 8209
1057 3078 4928 6107 7337 8356
1198 3115 5047 6109 7368 8372
1232 3209 5065 6241 7369 8566
1259 3281 5126 6258 7647 8692

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:05/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 796458
2nd Prize Rs.7000/- 28013
3rd Prize Rs.3500/-
08014 18448 25314 25800 51694
56217 88356 90561 91766 93580
4th Prize Rs.200/-
2690 3201 3346 3879 4405 5098 5774
6945 7453 7511
5th Prize Rs.100/-
1178 2590 2635 4190 4780 5581 5878
5962 6592 7502
6th Prize Rs.50/-
0020 1525 3302 5523 6826 7697 9392
0021 1571 3434 5576 7018 7860 9425
0216 1759 3593 5625 7033 7862 9440
0304 1786 3817 5641 7063 8001 9471
0335 1822 3865 5690 7090 8249 9633
0357 1877 4064 5796 7128 8299 9648
0360 1945 4090 5917 7144 8338 9682
0483 2234 4121 6106 7170 8536 9778
0491 2591 4346 6265 7172 8626 9861
0709 2629 4490 6412 7304 8637 9906
0819 2733 4885 6433 7311 8710
1002 2776 4939 6541 7317 8733
1074 2960 4998 6564 7355 8925
1100 3265 5023 6641 7529 9062
1469 3294 5399 6684 7539 9165

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 598274
2nd Prize Rs.7000/- 68824
3rd Prize Rs.3500/-
09305 47367 61310 69642 73582
73778 74840 78256 84157 86259
4th Prize Rs.200/-
0179 0236 1721 2873 4783 5378 6148
8396 8686 9689
5th Prize Rs.100/-
0588 2836 3255 4440 5105 5703 6620
7656 7941 9411
6th Prize Rs.50/-
0048 1519 2484 3858 5218 7172 8404
0134 1588 2637 3879 5430 7461 8502
0253 1591 2690 3988 5469 7497 8708
0421 1633 2759 4060 5614 7536 8727
0734 1708 2799 4151 5784 7578 9097
0750 1717 2939 4294 5853 7617 9202
0767 1877 2997 4335 5958 7692 9214
0787 1878 3271 4408 6064 7813 9249
0879 1970 3282 4464 6241 7816 9668
0914 2066 3486 4585 6349 7844 9884
0939 2086 3506 4688 6584 7932
1044 2139 3545 4844 6646 7979
1085 2203 3546 5015 6712 8048
1115 2266 3556 5024 6956 8170
1392 2336 3658 5080 6997 8308

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:05/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 468612
2nd Prize Rs.7000/- 67463
3rd Prize Rs.3500/-
07438 14968 21080 23596 40606
66511 82791 83499 86202 94776
4th Prize Rs.200/-
1221 1424 3687 6195 6479 6807 9044
9176 9393 9410
5th Prize Rs.100/-
2017 2089 2327 2805 4262 5993 8282
9161 9554 9958
6th Prize Rs.50/-
0054 1529 3307 4324 5348 7684 9020
0169 1541 3325 4393 5912 7768 9357
0209 1782 3341 4429 5943 7836 9376
0270 2037 3614 4436 6286 7862 9507
0342 2119 3643 4473 6868 7921 9542
0403 2158 3730 4542 6877 7975 9644
0420 2225 3745 4665 7118 8037 9726
0423 2406 3766 4669 7250 8299 9743
0485 2555 3873 4704 7272 8459 9798
0498 2607 3926 4738 7344 8535 9944
0517 2760 4036 4750 7458 8651
0531 2807 4182 4761 7515 8669
0976 3041 4248 5022 7544 8887
1037 3200 4255 5025 7596 9003
1088 3263 4304 5055 7631 9007

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 546562
2nd Prize Rs.7000/- 47079
3rd Prize Rs.3500/-
12675 13591 17951 26245 26630
31311 50461 57578 60934 63032
4th Prize Rs.200/-
0620 2174 2246 4374 7275 7584 7640
8931 9138 9323
5th Prize Rs.100/-
0629 0757 1435 1874 5265 6216 6376
8197 8331 9141
6th Prize Rs.50/-
0024 0897 1659 2951 4956 6726 8392
0082 0898 1765 3081 5111 6749 9273
0244 0904 1905 3349 5129 6762 9286
0313 0997 2050 3380 5425 6848 9305
0390 1033 2083 3597 5449 7238 9472
0527 1163 2191 3739 5533 7478 9732
0612 1178 2247 3760 5604 7554 9767
0623 1310 2401 3778 5877 7669 9829
0643 1323 2426 3798 6029 7753 9935
0646 1415 2504 3853 6039 7856 9990
0676 1424 2562 3883 6071 8088
0765 1485 2693 3958 6522 8229
0775 1521 2776 4425 6574 8280
0862 1529 2888 4511 6694 8311
0892 1584 2904 4825 6721 8357

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:05/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 126730
2nd Prize Rs.7000/- 24112
3rd Prize Rs.3500/-
09547 11485 23085 29408 52008
53895 54850 61790 63118 98949
4th Prize Rs.200/-
0347 1129 1573 2971 3538 4905 4913
4998 5077 6208
5th Prize Rs.100/-
0945 3169 3623 5619 6856 7173 7202
7504 7571 7667
6th Prize Rs.50/-
0101 1134 2238 3363 5356 6389 8677
0142 1146 2319 3622 5533 6594 8744
0209 1331 2348 3701 5560 6848 8745
0226 1349 2544 3773 5595 7195 8752
0412 1424 2612 3878 5676 7234 9169
0421 1475 2620 3998 5788 7494 9501
0474 1508 2635 4161 5853 7715 9517
0550 1514 2705 4207 5901 7766 9692
0569 1555 2886 4390 6041 7778 9873
0575 1710 2911 4408 6042 7858 9988
0615 1764 2935 4799 6131 8064
0674 1828 3121 4906 6136 8068
0781 1875 3124 4924 6225 8101
0823 2047 3184 5057 6293 8474
0841 2054 3362 5349 6354 8620

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 937331
2nd Prize Rs.7000/- 68483
3rd Prize Rs.3500/-
09244 13618 19300 23796 58770
60164 60561 81574 83146 92517
4th Prize Rs.200/-
1822 4179 4610 4734 5648 6616 7340
8255 8363 9615
5th Prize Rs.100/-
0732 5129 5437 6094 8462 8922 9066
9235 9571 9770
6th Prize Rs.50/-
0128 1711 3331 4301 5460 7608 9197
0147 1820 3366 4364 5640 7796 9207
0165 2137 3437 4433 5647 7892 9290
0383 2280 3725 4481 6058 8243 9315
0497 2369 3735 4556 6158 8298 9316
0504 2488 3766 4605 6301 8352 9343
0694 2613 3821 4618 6543 8357 9659
0846 2620 3877 4644 6602 8371 9795
0894 2621 3897 4838 6620 8499 9840
0923 2742 4007 4879 6817 8547 9922
1004 2751 4058 5142 6835 8586
1107 2941 4198 5160 7065 8755
1183 2962 4228 5166 7128 8918
1567 2969 4255 5221 7250 8955
1662 3202 4298 5268 7280 8969

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:05/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 192817
2nd Prize Rs.7000/- 46216
3rd Prize Rs.3500/-
13292 24636 35722 46932 57808
68242 79818 81334 81535 92434
4th Prize Rs.200/-
0266 0271 0391 0477 2519 2876 4230
7083 7098 8059
5th Prize Rs.100/-
0417 1887 4046 4205 4595 6095 6655
7698 9112 9611
6th Prize Rs.50/-
0022 1512 3017 4068 5587 7522 9086
0095 1564 3075 4177 5612 7553 9149
0138 1758 3299 4200 5635 7617 9359
0245 1896 3303 4292 6238 7969 9659
0333 2017 3367 4293 6348 8133 9774
0368 2133 3424 4332 6382 8144 9787
0373 2157 3462 4463 6644 8309 9800
0682 2306 3631 4906 6699 8549 9821
0798 2328 3679 4980 6707 8583 9847
0954 2537 3742 5065 6740 8654 9936
0955 2615 3927 5164 6852 8786
0966 2680 3938 5384 7124 8827
1062 2758 3970 5452 7258 8933
1095 2818 3983 5461 7316 9016
1340 2935 4047 5562 7474 9045

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 523426
2nd Prize Rs.7000/- 67331
3rd Prize Rs.3500/-
12223 12853 23743 34366 45880
56923 67652 78698 89625 91593
4th Prize Rs.200/-
0375 0444 3273 4631 5749 6629 7573
7675 8771 9629
5th Prize Rs.100/-
0880 1450 3171 5113 5475 5507 6596
7966 8492 8545
6th Prize Rs.50/-
0032 1571 3652 4716 6475 7722 9390
0088 1692 3714 4873 6493 7785 9451
0189 1785 3725 4876 6565 8038 9496
0598 1893 3813 4915 6670 8152 9604
0614 2189 4014 4928 6677 8181 9750
0634 2294 4018 5251 6735 8216 9764
0688 2313 4064 5317 6746 8277 9832
0697 2438 4090 5658 6820 8390 9887
0813 2448 4133 5690 6852 8414 9926
0860 2655 4164 5878 6857 8415 9988
1171 2709 4377 5905 6934 8879
1235 3064 4382 6142 7176 9109
1344 3290 4385 6225 7267 9161
1529 3388 4434 6231 7431 9278
1542 3494 4539 6431 7471 9294

# 'వర్క్ ఫ్రం హోం' తెస్తా

≫ ప్రాజెక్టుల విధ్వంసంపై జనాన్ని చైతన్యవంతుల్ని చేయటానికి యాత్రకు వస్తే అంగళ్ళ వద్ద పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోదరుడు ద్వారాకానాథ్‌రెడ్డి అంటూ వారి పిఎల్ఆర్ కంపెనీ కాంట్రాక్టుల భాగోతం బయటపెడతానిని దాడులు చేస్తారా? రూ.8500 కోట్ల సొమ్ము ఎవరి అబ్బ సొత్తు అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. నామీద దాడిచేసి పంపేస్తే తరువాత రక్తపాతం పారించుకోవచ్చు. 2003లో తీవ్రవాదులు 23 బాంబులతో దాడి చేస్తే వెంకటేశ్వరస్వామి రక్షించాడంటే స్వామికి తెలుసు రాష్ట్రానికి నా అవసరం ఇంకా ఉందని ఆశీర్వదించారు. నామీద దాడి చేస్తే పోలీసులు దాడి చేసిన వారిని హౌస్ అరెస్టు చేయకుండా నేడు దారి తప్పి పయనించానని పోలీసు అధికారులు చెప్పారంటే వారి తీరు అర్థమౌతుంది, కొందరు పోలీసులు పై స్థాయి అధికారులు దారి తప్పి పోలీసు వ్యవస్థను నవ్వుల పాలు చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే మొదటి ప్రాధాన్యత సాగునీటి ప్రాజెక్టులైన హంద్రీనీవా,గాలేరు నగరి, సోమశిల స్వర్ణముఖి ప్రాజెక్టులను పూర్తి చేయటానికి అవకాశం కల్పిస్తాము.

**లేపేయాలను కుంటున్నారు!**

మేము పరిపాలన, ప్రజాస్వామ్యం గురించి ప్రశ్నిస్తే నన్ను గొడ్డలి పెట్టి లేపేయాలనుకుంటున్నారు. నేను భయపడతానా? ప్రజల సంక్షేమానికి నేను కట్టుబడి ఉన్నా. అంతేకాక నన్ను రెచ్చగొట్టె కొద్ది నేను రెట్టింపు అవుతా అని చంద్రబాబునాయుడు అన్నారు.చెల్లెలికి వెన్నుపోటు పొడిచిన ఘనుడు, పెదనాన్నను మట్టుపెట్టిన వాడు తనను కూడా లేపేయాలనుకుంటున్నాడు. అంత సులభమా? అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు.

# ప్రజలు బెంబేలు

≫ కలిసిన అనంతరం రాజ్‌భవన్ బయట వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ అరాచక విధానాలను గవర్నర్ వివరించామన్నారు. జరుగుతున్న ఘోరాలను విని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసారు.బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసారన్నారు. పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాన్ని ప్రపంచమంతా చూసిందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందన్నారు. పులివెందులలో చంద్రబాబు సభ విజయవంతం కావడంతో పుంగనూరులో వైకాంగ్రెస్ శ్రేణులు రెచ్చిపోయారన్నారు. చంద్రబాబుపై దాడులకు దిగారన్నారు.వైకాంగ్రెస్‌పార్టీకు ఇక భవిష్యత్తు లేదన్నారు.

# టిటిడి చైర్మన్‌గా మళ్లీ భూమన

≫ఇంటి కలనెరవేరేలా కృషి చేశారు. అప్పట్లో టిటిడి ఇఒలుగా పనిచేసిన ఐవైఆర్ కృష్ణారావు, కెవి రమణాచారి,స్పెషల్ ఆఫీసర్, ప్రస్తుతం టిటిడి ఇఒగా ఉన్న ఏవి ధర్మారెడ్డి తదితర అధికారులతో ఛైర్మన్ హోదాలో సమన్వయంతో భక్తులకు ఇతోధిక సేవలందించారు.

టిటిడి సొంతంగా భక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాల ప్రసారానికి ఎస్వీబిసిని నెలకొల్ప డంలో ఛైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతంతిరుపతి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆయన ఆధ్వర్యంలో తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులు చేపట్టడం, వందల సంవత్సరాల చరిత్రఉన్న తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టడంతో బాటు ఈ ఏడాది గంగమ్మజాతరను ప్రభుత్వపండుగగా గుర్తించేలా ఏర్పాట్లు చేయడం వంటివి భూమన ఆధ్యాత్మికవేత్తగా ప్రత్యేకతను చాటుకున్నారు.

**భక్తుల సేవకు పునరంకితం!:**

కడపజిల్లా నందలూరు మండలం ఈదరపల్లెవాసి అయిన భూమన కరుణాకర్‌రెడ్డి రాజకీయంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో సాన్నిహిత్యం...ఆ కుటుంబంలో సభ్యుడిగా మెలగడం ఆయన ఎదుగుదలకు దోహదపడింది. రాజశేఖర్ రెడ్డి రాజకీయ లక్షణాలను పునికిపుచ్చుకున్న భూమన కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 2004 ఎన్నికలకు ముందు రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో భూమన వెనుకంటే ఉండి ఇతోధికంగా సేవలందించారు. ఆ తరువాత ఎన్నికల్లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో తొలుత తుడ ఛైర్మన్‌గా ఆ తరువాత 2006వ సంవత్సరంలో టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా అవకాశం దక్కించుకున్నారు. నిత్యం ఏడుకొండలవాడా గోవిందా... ఆపదమొక్కులవాడ గోవింద అంటూ తిరుమలకు వచ్చే భక్తులకు వసతి, దర్శనం మరింత సులభతరం చేసేలా రెండేళ్లలో సంస్కరణలు తీసుకు వచ్చారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైఎస్ జగన్‌తో కలసి అడుగువేశారు. వైఎస్సార్సీ ఏర్పాటులో ప్రత్యేకత చాటుకున్నారు. జగన్ పాదయాత్ర సమయంలోనూ కరుణాకర్‌రెడ్డి వెన్నంటి ఉన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి రావడంతో తొలుత టిటిడి ఛైర్మన్ పదవి భూమన కరుణాకర్‌రెడ్డి అవకాశం కల్పిస్తారని ఆయన అభిమానులు, రాజకీయనేతలు, తిరుపతి స్థానికులు ఆశించారు. అయితే గత నాలుగేళ్ల టిటిడి ధర్మకర్తలమండలిలో ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో బోర్డుసభ్యుడుగా, ప్రత్యేక ఆహ్వానితుడుగానే సేవలందించారు.

ఈనెల 8వతేదీతో ప్రస్తుత ధర్మకర్తలమండలి పదవీకాలం ముగియనుండటంతో టిటిడి నూతన ఛైర్మన్ పదవిని ఆశిస్తూ ఇటీవల సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఆ తరువాత కూడా ఒకరిద్దరు పేర్లు తెరపైకి వచ్చినా సిఎం జగన్ తనకు విశ్వాసపాత్రుడైన భూమన కరుణాకర్‌రెడ్డికి ఎంతో ప్రాధాన్యత ఉన్న టిటిడి పాలకమండలి పగ్గాలు అప్పగించారు. త్వరలోనే నూతన ధర్మకర్తలమండలిలో సభ్యుల నియామకం కూడా చేపట్టేదిశగా ఆయన కసరత్తుచేయాల్సి ఉంది. ఇది తనకు ఆ దేవుడు కల్పించిన గొప్ప వరంగా భూమన భావిస్తున్నారు.

# జడ్జిల బదలీ

≫ మూర్తులకు ఇప్పటికే పంపించారని తెలుస్తోంది. బదలీఅంశాన్ని ఏన్యాయమూర్తిఅయినా పునః పరిశీలించాలనికోరితే తుదినిర్ణయం కొల్లీజియందే ఉంటుంది. సిజెఐ ప్రతిపాదించిన బదలీ పత్రాలను సంబంధిత కేంద్రమంత్రి ప్రధానమంత్రికి సమర్పిస్తారు. ప్రధాని ఆయా ప్రతిపాదనలను రాష్ట్రపతికి అందచేస్తారు.

## వారం - వర్జ్యం

**6-8-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
పంచమి మ.12-45;
ఉత్తరాభాద్ర ఉ.09-01
వర్జ్యం రా.08-27 ల 09-58
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** వ్యాపారులకు లాభాలు బాగుంటాయి. శుభవార్తలు వింటారు.

**కర్కాటకం:** స్త్రీల వల్ల సమస్యలు. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**సింహం:** అధిక ధన లాభం. వ్యాపారులకు సమస్యలు. స్త్రీలకు శుభ యోగం.

**కన్య:** కుటుంబ సమస్యలు. స్త్రీలకు శుభ యోగం. విద్యార్థులకు విజయం.

**తుల:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. ఖర్చులు అధికం. స్త్రీల వల్ల సమస్యలు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** వ్యతిరేకతలు ఎదురైనా పనులు పూర్తి. వివాదాలకు దూరంగా ఉండండి.

**మకరం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ముఖ్యమైన చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాన్యంగా ఉంటుంది.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు సిద్ధమా..



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

## అలజడులు సృష్టించేందుకు చంద్రబాబు వ్యూహం

## చంద్రబాబుపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్

### రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**కురబలకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు తమ పార్టీ తరపున వైసిపి ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు సిద్ధమేనా అంటూ ఎమ్మెల్యేలు గండికోట శ్రీకాంత్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్ బాషా, చింతల రామచంద్రారెడ్డిలు సవాల్ విసిరారు. శనివారం వారు అంగళ్ళు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టుల సందర్శన పేరిట పేపర్ ప్రెజెంటేషన్ ప్రకటించి అలా కాకుండా తంబళ్ళపల్లె, పుంగనూరులో అలజడులు సృష్టించేందుకు వ్యూహం పన్ని అంగళ్ళు, పుంగనూరులో సంఘటనలకు చంద్రబాబు కారణమని వారు ఆరోపించారు. చంద్రబాబునాయుడు నిర్ణయిత సమయానికి వెళ్లకుండా రౌడీలను పోగు చేసుకొని అంగళ్ళులో అలజడులు సృష్టించి పుంగనూరు రూట్‌మ్యాప్ ప్రకటించిన విధంగా పర్యటించకుండా అక్కడ అల్లర్లు సృష్టించి పోలీసులు, ప్రజలకు సుమారు 90మందికి గాయాలు అయ్యాయన్నారు. పోలీసు వాహనాలకు నిప్పుపెట్టి దారుణానికి ఆపార్టీ కార్యకర్తలు పాల్పడ్డారన్నారు. అందుకు చంద్రబాబు నాయుడును ఏ-1 ముద్దాయిగా చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని పోలీసులను డిమాండ్ చేశారు. గాయపడిన వారికి రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. తంబళ్ళపల్లె, రాయచోటి, పుంగనూరు, మదనపల్లెలకు గండికోట నుంచి సాగు, తాగునీరు శాశ్విత పరిష్కారం కోసం ముదివేడు, అవులపల్లె, పెద్దపల్లె రిజర్వాయర్‌ల నిర్మాణాలను సాగనీయకుండా సుప్రీంకోర్టుకు వెళ్ళి పనులు ఆపివేయించారన్నారు. ప్రజాదరణ లేక మ్యాన్‌ప్యాక్టరింగ్ స్కిల్స్‌ను, ఎల్లోమీడియాను అడ్డు పెట్టుకొని జిమ్ముక్కులు చేసి గతంలో అధికారంలోకి వచ్చారన్నారు. ఇప్పుడుకూడా అదేవిధంగా అధికారంలోకి రావాలని కుతంత్రాలు పన్నుతు న్నారని ఆరోపించారు. సొంతంగా పోటీకి నిలబడలేక ఇతర పార్టీలపై ఆధారపడాల్సి వస్తొందని భావించి ఇలాంటి అలజడులకు చంద్రబాబు శ్రీకారం చుట్టారని అన్నారు. జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబానికి ఉన్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 14సంవత్సరాలు సిఎంగా ఉన్న చంద్రబాబు ప్రాజెక్టుల రూపకల్పన చేయలేక వాటి స్థితిగతులను తెలుసుకోలేక బహిరంగంగా చెప్పే ధైర్యంలేదని వారు ఎద్దేవాచేశారు. పవన్‌కల్యాణ్ ఇటీవల వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు మాజీ మంత్రి నారాయణ మరదలు ఘటనలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పేరిట డ్రామాలాడుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రణాళిక బద్దంగా చంద్రబాబు వ్యవహరించలేక రెచ్చగొట్టే ప్రసంగాలు వల్లే కార్యకర్తలు రెచ్చిపోయి దాడులకు పాల్పడడంతో ప్రజలు, పోలీసులకు గాయాలైనా వారిని పరామర్శించక పోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు జింకాచలపతి, బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, దస్తగిరిసాబ్, డిఆర్. ఉమా పతిరెడ్డి, సోమిరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి, ఎస్పీ రిశాంత్‌రెడ్డి

# పక్కా ప్రణాళికతోనే పోలీసులపై దాడులు

## ఇప్పటికే 40 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు

### అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్. అమ్మిరెడ్డి

**చిత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా పుంగనూరులో పోలీసులపై టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన దాడులు పక్కా ప్రణాళికతో చేశారని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో శనివారం అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్. అమ్మిరెడ్డి చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డితో కలిసి శుక్రవారం పుంగనూరులో పోలీసులపై దాడుల వివరాలు వెల్లడించారు. పోలీసులపై జరిగిన దాడుల్లో ఎవ్వరిని వదలిపెట్టమని, ఇప్పటికే 40 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మరిన్ని వీడియో ఫూటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారని పోలీసులపై దాడులు చేసిన వారందరినీ అరెస్టు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొంటామని డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పర్యటన రూట్ మ్యాప్‌లో పుంగనూరు పట్టణం లేదని, ఆయన నేరుగా జాతీయ రహదారి మీదుగా పలమనేరు చేరుకొని అక్కడి నుండి పూతలపట్టుకు వెళ్లాల్సివుందన్నారు. అయితే దేశం నాయకులు, కార్యకర్తలు నిర్ణయించిన మార్గంలో వెళ్లకుండా అసస్మాత్తుగా దారి మార్చుకొని పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించి అక్కడ విధి నిర్వహణలో వున్న పోలీసులతో ఘర్షణ పడ్డారన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కల్పించి అక్కడ వున్న బ్యారికేడ్లను తొలగించడంతో పోలీసులు వారిపై స్వల్ప లాఠీ ఛార్జీ చేశారన్నారు. ఇంత జరిగినప్పటికీ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అక్కడి నుండి వెళ్లకుండా విధి నిర్వహణలో వున్న పోలీసులపై బీర్ బాటిళ్లు, కర్రలు, రాళ్లతో దాడి చేశారన్నారు. అలాగే అక్కడ వున్న రెండు పోలీసు వాహనాలను ధ్వంసం చేసి వాటికి నిప్పు పెట్టడం జరిగిందన్నారు. అలాగే కొంతమంది అల్లరి మూకలు పోలీసులను వెంబడించి కర్రలతో దాడి చేశారన్నారు.

ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు షెడ్యూల్ మేరకు పుంగనూరు పట్టణంలోకి రావడానికి ఎలాంటి అనుమతి తీసుకోలేదన్నారు. పుంగనూరు పట్టణంలోకి ప్రతిపక్ష నేత వెళ్ళకపోవడంతో 400 మంది పోలీసులపై బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు చంద్రబాబునాయుడు షెడ్యూల్ మేరకు హైవే మీదుగా చిత్తూరుకు వెళ్ళాల్సివుండటంతో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని తగిన పోలీసు బందోబస్తుతో అక్కడ బ్యారికేడ్లను వుంచడం జరిగిందన్నారు. అయితే కొంతమంది అల్లరి మూకలు దౌర్జన్యంగా పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించాలని పోలీసులపై వాగ్వివాదం చేశారన్నారు. ఎవరైతే అల్లర్లకు పాల్పడ్డారో అందరిని గుర్తించి త్వరలో అరెస్టు చేస్తామమని ఎస్పీ తెలిపారు.

# బోధన, పరిశోధనల్లో ఎస్ఆర్ఎం అగ్రగామి

## దౌత్యవేత్తల చర్చాగోష్టిలో నిపుణుల వెల్లడి



గాంబియా దేశ హైకమీషనర్‌తో ఏంఓయు చేసుకున్న ఎస్ఆర్ఎం

**మంగళగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** అంతర్జాతీయ విద్యాప్రమాణాలకు అనుగుణంగా ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో కొనసాగుతున్న విద్యావిధానం ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి కొనియాడారు. బోధన, పరిశోధనల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం ఉదయం వివిధ దేశాల రాయబారులు, దౌత్య, విద్యావేత్తల ప్రత్యేక సమావేశం జరిగింది. ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి విద్యార్థులు, విద్యావేత్తలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర సమాచార కమీషనర్ శామ్యూ్ జోనాథన్ మాట్లాడుతూ, డిజిటల్ టెక్నాలజీ రంగంలో భారత్ పురోగమిస్తుందని, దేశీయంగా ఉన్న ఎస్ఆర్ఎం వంటి విశ్వవిద్యాలయాలు ఇందుకోసం ఎంతో కృషిచేస్తున్నాయన్నారు. టెక్నాలజీ అభివృద్ధిని శామ్యూల్ పవర్ పాయింట్ ప్రజెండేషన్ ద్వారా వివరించారు. ప్రపంచంలో అత్యున్నత విద్యను భారతదేశం అందిసు_ందని గాంబియా హైకమీషనర్ ముస్తఫాజవర్ పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్య అవకాశాలపై చర్చా గోష్టి నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో గాంబియా హైకమీషనర్ ముస్తఫా జవర్ మాట్లాడుతూ, భారత్‌లో చదువుకున్న గాంబియా విద్యార్థులు ఉన్నతస్థాయి ఉద్యోగాలు పొందడమే కాకుండా తమ దేశంలో ఎంతోమందికి కొలువులు అందించే స్థాయికి ఎదిగారన్నారు. గాంబియా, భారత్‌ల మధ్య ధృడ బంధం ఉందన్నారు.

# లంచం తీసుకుంటూ.. ఎసిబికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ తహసీల్దార్, ఆర్ఐ

**రాయచోటి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మౌళి కిరణ్ ప్రభంజన్ రెడ్డి నుండి 40వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా కడప జిల్లా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తిరుపతి అడిషనల్ ఎస్పీ దేవి ప్రసాద్ తెలిపారు. విచారణలో లంచం తీసుకోవడంలో తాహసీల్దారు రవి ప్రమేయం ఉందని తెలిసి తహసీల్దాను అదుపులోకి తీసుకున్నారు. సుండుపల్లి మండలం ఎర్రమనేని పాలెం బాగంపల్లె గ్రామ పంచాయతీలలో ఎకరా 42 సెంట్లు భూమి గత నెల 12వ తేదీన మోటేషన్‌కు ప్రభంజన్ రెడ్డి తండ్రి దరఖాస్తు చేశారు. మోటేషన్ చేయడానికి తహసీల్దార్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సకాలంలో పనిచేయడానికి డబ్బులు డిమాండ్ చేశారు. రైతు కుమారుడు ప్రభంజన్ రెడ్డి ఈ నెల రెండవ తేదీ ప్రభుత్వ అవినీతి నిరోధక శాఖ ప్రవేశపెట్టిన 14400కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారుడు శనివారం సుండుపల్లె తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు రూ.40000 లంచం ఇస్తుండగా కడప జిల్లా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**లంచాలు అడిగితే ఎసిబికి ఫిర్యాదు చేయండి**

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులలు లంచాలు అడిగితే ప్రజలు ఎసిబి అధికారులకు 14400కు ఫోన్ చేసి ఆర్జీతో ఫిర్యాదు చేయాలని ఎసిబి అడిసనల్ ఎస్పీ దేవి ప్రసాద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయం, విద్యుత్ కార్యాలయం, సబ్ రిజిస్టర్ ఆఫీసు, తహసీల్దారు కార్యాలయాలు పోలీసు స్టేషన్, వాలెంటర్ సచివాలయ ఉద్యోగులు, హాస్పిటల్స్ 108, 104 సర్వీసులైన ఎవరైనా, ఎక్కడైనా లంచం అడిగితే ఫిర్యాదు చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు కుటుంబ సభ్యులతో కూడిన సర్టిఫికెట్, జనన మరణ ధృవీకరణ పత్రం కులం ఆదాయం ఇలా అనేక సర్వీసులకు సంబంధించిన కార్యాలయాల్లో లంచం అడిగితే తమకు ఫిర్యాదు చేయాలన్నారు.

# రాహుల్‌గాంధీని తక్షణం పార్లమెంట్ సమావేశాలకు ఆహ్వానించాలి

### తిరుపతిలో కాంగ్రెస్‌నేతల డిమాండ్

**తిరుపతి,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్‌గాంధీకి రెండు సంవత్సరాల జైలుశిక్షవిధిస్తూ హైకోర్టుఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు తాజాగా వెలువడించిన తీర్పునేపధ్యంలో తక్షణం ఆయనను పార్లమెంట్‌లోనికి ఆహ్వానించాలని తిరుపతి కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. దీనిపైలోక్‌సభ స్పీకర్‌కూడా సానుకూలంగా స్పందించాలని కోరారు. రాహుల్‌గాంధీ వ్యవహారంపై ఇటీవల సుప్రింకోర్టు స్టే ఇవ్వడంతో ఆనందం వ్యక్తంచేస్తూ శనివారం తిరుపతి నగరంలోని గాంధీ విగ్రహంముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి జిల్లా ఎస్‌సి సెల్ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఎస్‌సి సెల్ విభాగం కోఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. రాహుల్‌గాంధీని వెంటనే పార్లమెంట్‌లోకి ఆహ్వానించాలని కోరారు. దేశభక్తి కలిగిన కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడానికి బిజెపి, ప్రధాని మోడీచేసిన కుట్రలు ఎంతోకాలం సాగవని, రాహుల్‌గాంధీ విషయంలో మోడీ కుట్రలకు బ్రేక్ వేస్తూ సుప్రీంకోర్టు స్టే విధించడమే ఇందుకు నిదర్శనమన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండను పార్లమెంట్‌లో ప్రశ్నించే దమ్ము రాహుల్‌గాంధీకే ఉందని అన్నారు.

# ఆడికృత్తిక మహోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం

## ముమ్మరంగా జరుగుతున్న ఏర్పాట్లు



కుమారస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంలో మరో పండగకు సిద్ధమౌతుంది. నెల నెలా ఓ ఉత్సవంను శ్రీకాళహస్తీశ్వరాలయం పర్యవేక్షణలో నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఇటీవలే ద్రౌపదీసమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా విజయవంతం చేసిన అధికారులు విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో మహోత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. గత ఏడాది సుబ్రమణ్యం స్వామి ఆలయంలో దాతల సహకారంతో కొత్త ధ్వజస్థంభంను అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాటు చేసారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. 23సంవత్సరాల తరువాత ఈ ఆలయానికి కుంభాభిషేకం నిర్వహించారు. ప్రస్తుతం ఆడికృత్తిక మహోత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. ధర్మకర్తలమండలి చైర్మెన్ అంజూరుశ్రీనివాసులు, స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో పలు అభివృద్ధి కార్యక్రమాల్ని రూపకల్పనచేసారు. వాటిని అమలు చేస్తున్నారు. ఈకొండ ఆధునీకరణకు రూ.8 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ నెల ఆడికృత్తిక మహో త్సవాలు కన్నుల పండువగానిర్వహించుటకు ముస్తాబులు చేస్తున్నారు.

**ఉత్సవాలకు ఏర్పాట్లు**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా బాబుఅగ్రహారంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లును అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఉత్సవాలైన ఈనెల 8వ తేదీ నుంచి 14 వరకు జరుగుతాయి. ఈనేపధ్యంలో ప్రధాన ఉత్సవాలైన ఈనెల 8 మంగళవారం భరణి, 9 బుధవారం ఆడికృత్తిక, 10 గురువారం తెప్పోత్సవం, 11 శుక్రవారం కళ్యాణోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు శనివారం తెలిపారు. ఇప్పటికే ఉత్సవాలకు సంబందించి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆడికృత్తిక పర్వదినంరోజున స్వామివారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లుచేస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆర్టీసి బస్టాండు వెళ్లేమార్గంలోని పూలదుకాణాల సమీపంలో ఉన్న మెట్లమార్గం ద్వారా వెళ్లాల్సి ఉండగా బాబుఅగ్రహారం వద్ద ఉన్న మెట్ల వద్ద నుంచి దర్శనం చేసుకున్న భక్తులు వచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఇక ఆడికృత్తిక మహోత్సవం పక్కరోజున నారద పుష్కరిణిలో జరిగే స్వామివారి తెప్పోత్సవానికి కోనేరులో నీరు అడుగంటిపోవడంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినపైపులు, ట్యాంకర్ల ద్వారా నీటిని నింపుతున్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఇఇ నూకారత్నం పర్యవేక్షణలో ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. ఇక కోనేరులో తలనీలాలు సమర్పించేందుకు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేస్తున్నారు. ప్రత్యేక స్నానపు గదులుతో పాటు తలనీలాలు సమర్పించేందుకు వచ్చే భక్తులు స్నానమాచరించేందుకు స్నానపు గదులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. భరణి నుంచే భక్తులు కావళ్లతో మొక్కులు తీర్చుకోవడానికి వస్తారు కాబట్టి ఏర్పాట్లను ముమ్మరం చేయాలని ఆలయాధికారులు భావిస్తున్నారు. ప్రధాన ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అటు ఆలయాధికారులు, ఇటు పోలీసులపై ఉంది. ఓప్రణాళికతో ముందుకెళితేనే అది సాధ్యమవుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఎప్పటికప్పుడు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికెసాగర్‌బాబు ఇంజనీరింగ్ అధికారులు చర్చిస్తున్నారు.

# ప్రజాస్వామ్యానికి పాతరేసిన జగన్

## పల్నాడుజిల్లా బోదలవీడులో టిడిపి సానుభూతిపరుల కుటుంబంపై వైఎస్సార్సీ గూండాల దాడి

### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం

**అమరావతి, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశాంతమైన రాష్ట్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి వల్లకాడుగా మారుస్తున్నారని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆరోపించారు.. వైఎస్సార్సీ ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. శనివారం పల్నాడు జిల్లా బోదవీడులో టిడిపి సానుభూతిపరుడు కోటయ్య తల పగలగొట్టారని, జగన్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం మంటగలిసిందనటానికి ఇంతకంటే ఉదాహరణలు ఏం కావాలి? అని ప్రశ్నించారు. కోటయ్య కుటుంబంపై వైఎస్సార్సీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పల్నాడును చంద్రబాబు అభివృద్ధి చేస్తే జగన్‌రెడ్డి మళ్లీ ఫ్యాక్షన్ రాజకీయాలను తీసుకొచ్చారన్నారు.. స్థానిక వైఎస్సార్సీ నేత కృష్ణమూర్తి కుటుంబం కోటయ్యపై రెండు రోజుల వ్యవధిలో దాడి చేయటం ఇది రెండోసారి అని అన్నారు. ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదచేశారని కక్షతో దాడి తెగబడ్డారన్నారు. అకారణంగా వైఎస్సార్సీ నేతలు



దాడులకు దిగుతున్నా పోలీసులు కనీసం కేసు కూడ నమోదు చేయకపోవటం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడమని, అరాచకాలను ఎదురొడ్డి పోరాడతామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.

# 7న టిటిడి ధర్మకర్తలమండలి చివరి సమావేశం

## 10న నూతన బోర్డు ఏర్పాటుకు అవకాశం!

**తిరుమల,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పాలనా వ్యవహారాలు, తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయం పర్యవేక్షణ సాగించే నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని నియమిస్తూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో దేవా దాయశాఖ ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుతం టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, సభ్యుల పదవీకాలం ఈనెల 8వతేదీతో ముగియ నుంది. ఈ నేపధ్యంలో నూతన ధర్మకర్తలమండలి నియమాకంపై పలువురు ఆశలు పెట్టుకున్నారు. పలువురి నేతల పేర్లు గుప్పుమన్నాయి. అయితే విశ్వసనీయత, పరిపాలన దక్షత, అనుభవజ్ఞుడు, వివాదరహితుడు అయిన భూమన కరుణాకర్‌రెడ్డికే ఆఖరుకు అవకాశం కల్పించారు. గతంలో 2006-2008 మధ్య కాలంలో టిటిడి ఛైర్మన్‌గా పనిచేసిన అనుభవం ఇప్పుడు కలసివచ్చింది. గతనెలలో సభాహక్కుల కమిటీ ఛైర్మన్‌గా భూమన నియమితులయ్యారు. ప్రస్తుతం టిటిడి ఛైర్మన్‌గా నియమితులు కావడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 10వతేదీ నూతన ధర్మకర్తలమండలి కొలువుదీరే అవకాశం ఉంది. రెండేళ్లపాటు టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలునిర్వహించనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ధర్మకర్తలమండలి సోమవారం చివరి సమావేశం నిర్వహిస్తోంది. అదేరోజు సభ్యులు కూడా పదవీ కాలం ముగుస్తుంది.

# రాష్ట్రంలో గాడితప్పిన పోలీసు వ్యవస్థ

## అంగళ్లు ఘటనపై జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

### ప్రతిపక్షనేత పర్యటనకు భద్రత కల్పించాలని డిజిపికి లేఖరాసినా ఫలితం శూన్యం

### మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



**అమరావతి, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా అంగళ్లులో చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్సీ గూండాలు దాడికి పాల్పడ్డారని ఈ సంఘటనపై జాతీయ మానవహక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేసినట్టు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. శనివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ముందుగానే డిజిపికి లేఖ రాసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అంగళ్లులో చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్న టిడిపి కార్యకర్తలపై వెయ్యి మంది వైఎస్సార్సీ గూండాలు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.. చంద్రబాబు కాన్వాయ్‌పై సైతం వైఎ స్సార్సీ గూండాలు రాళ్ల విసరటంతో ఎన్ఎస్‌జీ కమాండోలు చంద్రబాబుకు రక్షణగా నిలిచారని అన్నారు. పెద్దఎత్తున దాడి జరుగుతున్నా పోలీసులు విగ్రహాల్లా చూస్తూ ఉండిపోయారని అన్నారు. ప్రతిపక్షనేతపై జరుగుతున్నదాడిని అడ్డుకోకుండా నిస్తేజంగా చూస్తున్న పోలీసులను వీడియోలో చూడొచ్చని అన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ తన విధినిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. పుంగనూరులో ప్రతిపక్షనేత పర్యటనను అడ్డుకునేందుకు చిత్తూరు జిల్లా ఎస్పీ నాయకత్వం వహించారనిఅన్నారు. పుంగనూరులో టిడిపి సభకు అనుమతి నిరాకరించి, వైఎస్సార్సీ నేతల నిరసన కార్యక్రమానికి అనుమతించారని అన్నారు. చంద్రబాబు యాత్రను అడ్డుకునేందుకు మార్గంలో వందలాది వాహనాలను పార్క్ చేశారని తెలిపారు. వాహనాలను తొలగించి దారి ఇవ్వాలని వేడుకున్న టిడిపి కార్యకర్తలపై పోలీసులు విచక్షణా రహితంగా దాడిచేశారని అన్నారు. స్థానిక మంత్రి, అధికార పార్టీ నేతల ఆదేశాలతో చిత్తూరు జిల్లా ఎస్పీ దాడికి ప్రణాళిక తయారుచేసి అమలు చేశారని దుయ్యబట్టారు. భాష్పవాయువు ప్రయోగం, గాలిలోకి కాల్పులు జరపటంతో ఆ ప్రాంతం భయానకంగా మారిపోయిందన్నారు. ఎన్ఎస్‌జీ కమాండోల భద్రతా వలయంలో ఉన్న ప్రతిపక్షనేత టూర్ మార్గంలో జిల్లా ఎస్పీ ఇటువంటి నిరసన ప్రదర్శనకు అనుమతివ్వటం ఆశ్చర్యం కల్గిస్తోందని పేర్కొన్నారు. వేకువ జామునుంచే సుమారు 60మంది టిడిపి సానుభూతిపరులను అదుపులోకి తీసుకున్నారని అన్నారు. వారు ఎక్కడ ఉన్నారో కుటుంబ సభ్యులకు కూడ చెప్పటం లేదన్నారు. కానీ చిత్తూరు ఎస్పీ ఎవరినీ అరెస్టు చేయలేదని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఈమేరకు అరెస్టులపై సుప్రీం కోర్టు ఆదేశాలను పోలీసులు యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని, పుంగనూరులో చట్టాన్ని అమలుచేసి శాంతి భద్రతల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కోరారు.. అధికార పార్టీ ఆదేశాలకు తలొగ్గుతూ లాఅండ్ ఆర్డర్‌కు భంగం కలిగించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన మానవహక్కుల భద్రత కల్పించాలని కోరారు.

# విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## 18 యేళ్ల విద్యార్థిని కడుపులో భారీగా చుట్టుకున్న వెంట్రుకల తీసివేత

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ జిజిహెచ్ ఆస్పత్రి వైద్యులు ఒక యువతి అరుదైన శస్త్రచికిత్స చేసారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న సుప్రసిద్ద శస్త్ర చికిత్స వైద్యనిపుణడు డాక్టర్ కందుల అప్పారావు యువతి ఎ౦ ట ౖ ౖ ల ౦ చుట్టుకుపోయి గొంతు వరకు వ్యాప్తి చెందిన వెంట్రుకలను తొలిగించారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం గడిపాడు గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని(18) తరచు వెంట్రు కలు మింగుతుండేది.


**విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ** (VMRDA)

**పత్రికా ప్రకటన**

**Rc.No. 9517/2016/L5 (e-134044), తేది. 03-08-2023**

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీ లంకా వెంకటరావు మరియు M/s క్యాప్‌టెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, Rep. by శ్రీ కోనేరు కుటుంబరావు, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం రూరల్ మండలం, మధురవాడ గ్రామం నందలి సర్వే సంఖ్య296/7A,7B ఎకరములు 4.50 సెంట్లు గల భూమిలో VUDA (ప్రస్తుతం VMRDA) ఆమోదం పొందిన లేఔట్ LP.No. 56/2017 ను డెవలపర్ 3 సంవత్సరాల వ్యవధిలో అభివృద్ధి చేయలేని కారణంగా మరియు ఇతరత్రా కారణములవలన సదరు లేఔట్ డెవలపర్ రద్దు చేసే నిమిత్తం దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి.నెం. 9517/2016/L5 (e-134044), నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ LP.No. 56/2017 అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 15 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

డెంగ్యూ ఫీవర్‌పై ప్రజలు అవగాహన కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డెంగ్యూ ఫీవర్ ప్రధానంగా దోమల వలన వస్తుండటంతో.. దోమలు లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు చెబుతున్నారు. అలాగే దోమలు నిల్వ ఉండే ప్రాంతాలు.. బస్తీల్లో ఫాగింగ్‌ను చేపడుతున్నారు. గ్రామాల్లోనూ ఫాగింగ్ చేయడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా పంచాయతీ రాజ్ శాఖ వారితో వైద్య, ఆరోగ్యశాఖ సమన్వయం తో పనిచేస్తుంది. అలాగేనీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని ప్రచారం చేయడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో దోమ తెరల పంపిణీ కూడా చేపడుతున్నారు. అలాగే డెంగ్యూ ఫీవర్‌పై పరీక్షలను నిర్వహించడంతో పాటు.. ప్రతి గ్రామంలోనూ జ్వర పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. దగ్గు, జలుబు, జ్వరం,ఒళ్లు నొప్పులు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య చికిత్సలను తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని.. డెంగ్యూ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి.. వెంటనే చికిత్స అందించాలన్నారు. డెంగ్యూపై అవగాహన పెంచుతూ సత్వర చికిత్సను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా చికిత్సకు ఆలస్యం కాకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలు అవసరం ఉన్నచోట వైద్య సిబ్బందికి సెలవులను సైతం రద్దు చేశారు.

# పెరుగుతున్న సీజనల్ వ్యాధులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు వరదలు తోడవడంతో సీజనల్ అంటు వ్యాధులు మరింత పెరుగుతున్నాయి. ప్రతి ఏడాది ఉండే డెంగ్యూ, మలేరియాతో పాటు ఈ సారి కొత్తగా కండ్లకలక కూడా రాష్ట్రంలో తోడైంది. కండ్ల కలక కూడా అంటు వ్యాధి కావడం.. సీజనల్ వ్యాధిగా ఉండటంతో ఇంట్లో ఒకరికి రాగానే.. త్వరగా అందరికీ అంటుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కళ్ల కలక కేసులు కలవర పెడుతున్నాయి. రోజు రోజుకు కళ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రితోపాటు ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలోనూ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఒక్క సరోజిని ఆసుపత్రిలోనే రోజుకు 70 నుంచి 100 కేసులు నమోదవుతున్నట్టు తెలుస్తోంది. కళ్ల కలక కేసులు తెలంగాణలోనే కాకుండా అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఒడిశాలోనూ పెరుగుతున్నట్టు తెలుస్తోంది. నెల రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లో 1300కి పైగా కేసులు నమోదైనట్టు తెలిసింది. వర్షాకాలంలో వైరస్‌తో వచ్చే వ్యాధుల సంఖ్య పెరుగుతుంటుంది. అందులో భాగంగా వర్షాకాలంలో వైరస్ ఇన్ఫెక్షన్స్‌లలో కళ్లకలక కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. వర్షాల వల్ల గాలిలో తేమ, చెమ్మ కారణంగా వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం కళ్ల కలకతో హాస్పిటల్‌కి వస్తున్న బాధితుల్లో ఎక్కువ మందికి అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ కారణమని పరీక్షల్లో తేలినట్టు కంటివైద్యులు చెబుతున్నారు. వైరస్ వల్ల వచ్చే ఫోలిక్యులర్ కళ్లకలకతో కంటి చూపునకు ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు. అలాగని నిర్లక్ష్యం చేయకూడదని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో కళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. బయట నుంచి వచ్చాక గోరువెచ్చని నీటితో కళ్లు, ముఖం కడుక్కోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన కళ్ల కలక విషయంలో అప్రమత్తత అవసరమని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఎక్కువ ఇబ్బందికరంగా ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు చూపిస్తున్నారు. కళ్ల కలకకు సంబంధించిన లక్షణాల్లో కళ్లు ఎరుపెక్కడం, దురద రావడం, కాంతిని చూడలేకపోవడం.. జ్వరం గొంతునొప్పి తదితర లక్షణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. కళ్ల కలక అంటువ్యాధని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఇంట్లో ఒకరికి వస్తే వెంటనే మిగతా వారికి అంటుకుంటుందని హెచ్చరిస్తున్నారు. దురదగా ఉందని కళ్లను నలపడం సొంత




వైద్యం చేసుకోవడం చేయకుండా వైద్యులను సంప్రదించి అవసరమైన చికిత్సను తీసుకోవాలని కంటి వైద్య నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు గత కొద్ది రోజులుగా స్థిరంగా ఉండంతోపాటు.. రాష్ట్రంలోనూ ఒకటి, రెండు తప్ప నమోదు కావడం లేదు. కానీ కరోనా కేసులు పెరగకపోయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్, కండ్లకలక కేసులు పెరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తోపాటు.. అన్ని జిల్లాల్లోనూ డెంగ్యూ కేసులు నమోదవడంతోపాటు.. విష జ్వరాలు పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న ఔట్ పేషంట్లలో ఎక్కువ కేసులు డెంగ్యూవే ఉంటున్నాయి. ఆ తరువాత వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువగా ఉంటున్నాయి.

ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ చేరుతున్న వారిలో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో భారీవర్షాలు కురిసి ఆగిపోయినప్పటికీ రాష్ట్రంలోని ఎక్కువ జిల్లాల్లో ఇప్పటికీ వరద నీరునిలిచి ఉండటంతో వాటిలో పుట్టే దోమల కారణంగా డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే చెప్పాల్సిన అవసరమేలేదు. వీటితోపాటు హైదరాబాద్‌లోని బస్తీల్లోనూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు డెంగ్యూ కేసులు 10వేల నుంచి 12వేలవరకు నమోదవుతున్నట్టు వైద్యశాఖ గణాంకాలద్వారా తెలుస్తోంది. నమోదైన కేసుల్లో డెంగ్యూ చికిత్స అందించాల్సిన కేసులు 40 శాతానికిపైగా ఉంటున్నాయి. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరగడానికి ప్రధాన కారణం గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలే. రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలు, వరదల కారణంగా చాలా చోట్ల నీరునిల్వ ఉంది.నీరు నిల్వ ఉండటంతో ఆ నీటిలో పుట్టేదోమల ద్వారా డెంగ్యూ వ్యాధి ప్రబలు తుంది. డెంగ్యూ వ్యాధిపగలుకుట్టే దోమల వల్లనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు.నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నిల్వఉన్న నీటిలో లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటే డెంగ్యూను నివారించడానికి అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా పరిస్థితుల్లో డెంగ్యూ జ్వరం వస్తే వెంటనే చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేసినా చికిత్సలో అలసత్వం ప్రదర్శించినా డెంగ్యూ ఫీవర్ సీరియస్ అయ్యే ప్రమాదం ఉంటుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.డెంగ్యూ లక్షణాల్లో ప్రధానంగా విపరీతమైన జ్వరం,ఒళ్లు నొప్పులు, కనుగుడ్లలో నొప్పులు ఉంటాయని అలాగే చర్మంపై దద్దర్లు వస్తుంటాయని వైద్యులు చెబు తున్నారు. డెంగ్యూగా గుర్తించిన వెంటనేచికిత్సను తీసుకోవల్సి ఉంటుంది. డెంగ్యూ ఫీవర్‌కు సాధారణ జ్వరం చికిత్స తీసుకుంటే సరిపోదని వైద్యులంటున్నారు. సాధారణ జ్వరం ఒకటి,రెండు రోజుల్లో తగ్గిపోతుందని.. కానీ డెంగ్యూ ఫీవర్ మాత్రం 3,4 రోజుల తరువాత పెరిగేఅవకాశం ఉంటుందని.. ఇంకా సిరియస్ అయితే బ్లడ్ ప్లేట్‌లెట్స్‌ను ఇవ్వాల్సి వస్తుందని డాక్టర్లుచెబుతున్నారు.డెంగ్యూ ఫీవర్‌ను వెంటనే గుర్తిం చకపోతే శరీరంలోని ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై ప్రభా వంపడే అవకాశం ఉంటుందని..ఇంకా ఎక్కువైతే మెదడుపై కూడా ఎఫెక్ట్‌పడే ప్రమాదం ఉంది.ఇది మరీ ఎక్కువైతేమృత్యువాతపడే అవకాశం కూడా ఉంటుందని వైద్యులంటున్నారు. డెంగ్యూ లక్షణాలను గుర్తించడంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నట్టు చెబుతున్నారు.జ్వరం వస్తే సాధారణ జ్వరంగానే ప్రజలు భావిస్తున్నారని డాక్టర్లు అంటున్నారు. జ్వరం లక్షణాలు ఉంటేవారికి రాపిడ్ టెస్ట్ చేస్తే అందులో పాజిటివ్‌వస్తే వారికి డెంగ్యూ చికిత్స అందిస్తున్నారు.ఈ రాపిడ్‌టెస్టు ఇటుప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ అందుబాటులో ఉంది. ఇది కాకుండా సిరాలజీ టెస్టును చేస్తే కరెక్ట్‌గా ఉంటుందని.. కానీ సిరాలజీ టెస్ట్‌ఫలితాలు రావడానికి 24 గంటలు పడుతుందని ఈ సిరాలజీ టెస్ట్ కేవలం ప్రభుత్వఆసుపత్రుల్లోనే ఉంటుంది. సిరాలజీ టెస్ట్ చేయించుకోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ఈపరీక్షను ఉచితంగా చేస్తారని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ జ్వరంరావడం ప్రధాన కారణం ఎడిస్ దోమ కాటు. పగటి పూట ఉండే ఏడిస్ దోమ కాటు మూలంగా డెంగ్యూఫీవర్ వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ ఎడిస్ దోమను టైగర్ మస్కిటో అంటారు. టైగర్ మస్కిటో కుట్టడంవలన డెంగ్యూ ఫీవర్‌వస్తుంది. సాధారణంగా ఈ ఎడిస్ దోమలునిల్వ ఉన్ననీటిలో లార్వా పెరగడంతోవృద్ధి చెందుతాయి.డెంగ్యూ ఫీవర్ అనేది ఎక్కువ మంది ఒకే ప్రాంతంలో ఉన్న వారిలో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. ప్రధానంగా హాస్టల్స్‌లో ఉండే వారికి ఈ దోమలు కుట్టడంతో డెంగ్యూ ఫీవర్ వచ్చే అవకాశం ఉంటుంది. ●

# ఆరని మంటలు!

హర్యానా

**ఎ.వి.వి ప్రసాద్**

మణిపూర్‌లో మంటలు ఇంకా చల్లారనే లేదు.. హర్యానాలో అంటుకున్నాయి. గత వారమంతా హర్యానాలోని పలు ప్రాంతాలు అట్టుడుకుతూనే ఉన్నాయి. తొలుత అతి సాధారణమైన సంఘటనగానే మొదలైనా చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. ఖట్టర్ ప్రభుత్వానికి కంటిపై కునుకు రాకుండా చేస్తున్నాయి. ఎక్కడ మొదలైందో, ఎందుకు మొదలైందో తెలియకుండానే పలు ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. గత సోమవారం (31,జులై) నుహ్‌జిల్లాలోని నంద్ గ్రామంలో హఠాత్తుగా అల్లర్లు మొదలయ్యాయి. కొద్ది గంటల్లోనే అవి జిల్లా అంతటా వ్యాపించాయి. మర్నాడు గురుగావ్‌ను తాకాయి. ఆ తర్వాత ఢిల్లీ సరిహద్దుల దాకా వెళ్లాయి. ఈ లోగా ఆరుగురు మరణించారు, కొన్ని వందల మంది గాయపడ్డారు. అక్కడితో ఆగకుండా, దగ్ధకాండ కూడా పెద్ద ఎత్తునే చెలరేగింది. ఇళ్లు బూడిదయ్యాయి. ఆ సెగలు ఇంకా తగులుతూనే ఉన్నాయి. విశ్వహిందూపరిషత్ (విహెచ్‌పి) ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిజ్‌మండల్ జలాభిషేక యాత్ర గురుగావ్ అల్వార్ జాతీయ రహదారి మీదుగా నుహ్‌జిల్లా నంద్ గ్రామానికి చేరుకోగానే ఓ వర్గానికి చెందిన యువకులు అడ్డుకొన్నారట.దానితో ఇరువర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. బజరంగ్‌దళ్‌కు చెందిన మోనూ మనేసర్ అనే కార్యకర్త ఆ సమయంలోనే ఓ విడియో విడుదల చేస్తూ, శోభయాత్రలో అందరూ పాల్గొనాలనీ, ఎవరు ఆపగలరో చూస్తాననీ అంటూ పిలుపునిచ్చాడట. అతడిని 'గో రక్షక్'గా కూడా అంటారు. అతడు మరో వర్గానికి చెందిన జంటహత్యల కేసులో నిందితుడుగా కూడా ఉన్నాడు. ఆ ఊరేగింపు సందర్భంగా అతడు విడుదల చేసిన ఆ విడియో వల్లనే అల్లర్లు చెలరేగాయని కూడా అందరూ భావిస్తున్నారు. అతడు యాత్రలో పాల్గొన్నాడో లేదో తెలియదుగాని అతడి విడియో మాత్రం పెద్ద ప్రభావాన్నే చూపింది. అల్లర్లు ఢిల్లీ సరిహద్దుల దాకా వ్యాపించే సరికి కేంద్రం వెంటనే 15 కంపెనీల పారామిలటరీ బలగాలను కూడా పంపించింది.అయినా ఫలితం స్వల్పమే. అల్లర్లు వ్యాపిస్తూనే ఉన్నాయి. ఘటనలు పెరుగుతూనే ఉన్నాయి. ఘటన చిన్నదిగానే కనిపించినా, దాని నేపథ్యం మాత్రం పెద్దదే. సాధారణంగా అంత చిన్నకారణానికే ఇంత భారీ ఘర్షణలు జరగాలా? అనే ప్రశ్నకూడా తలెత్తుతుంది. ఆ హింసాకాండ వెనుక పెద్దకుట్రే ఉన్నదని చాలా మంది అనుమానం. కొద్ది కాలం నుండి ఎటువంటి ప్రదర్శనలు, యాత్రలు జరగకుండా నిషేధం విధించినప్పుడు పోలీసు యంత్రాంగం ఈ ఊరేగింపునకు మాత్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో తెలియవలసి ఉంది. పైగా ఊరేగింపులోకత్తులు, కటారాలతో కనిపించారు. కొంత మంది వద్ద నాటుబాంబులు ఉన్నట్లు భోగట్టా. ఈ విషయం ముందుగా పోలీసు యంత్రాంగానికి తెలియదా? లేక కావాలనే అనుమతించిందా? ఇది మరో సందేహం.



దగ్ధకాండ

అధికారంలో ఉన్నదిబిజెపి ప్రభుత్వం గనుక విహెచ్‌పి తలపెట్టిన యాత్రకు తేలికగానే అనుమతి లభిస్తుందని అనుకోవచ్చు. కానీ ఊరేగింపులో పాల్గొన్నవారు 'సాయుధులు' కావలసిన అవ సరం ఏముంది?ఆవుల అక్రమ రవాణా నుహ్, గురుగావ్, తదితర ప్రాంతాల్లో ఎక్కువైనట్లుగా ఇటీవల వార్తలు వస్తున్నాయి. గోవులను అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యాపారులు హత్యకు గురైన సంఘటన నాలుగైదు నెలలక్రితమే జరిగింది. ఆ ఘటన తర్వాత రెండు వర్గాల మధ్య తరచుగా ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి.అవి జోరందుకుంటుండగా, విహెచ్‌పి నిర్వ హించిన ఈఊరేగింపు సహజంగానే మరోవర్గాన్ని రెచ్చగొట్టినట్లయింది. మనేసర్ విడియో కూడా మరి కొంత రెచ్చగొట్టింది. అన్నీ కలిపి భారీ ఘర్షణలు వ్యాపించడానికి కారణమయ్యాయి. ఇక్కడ అనుమానించవలసిన విషయం మరొకటి కూడా ఉంది. సాధారణంగా ఎలాంటి ఉద్రిక్తతనైనా ముందే పసిగట్టగలిగిన నిఘా యంత్రాంగం కాని, పోలీసులు కాని నుహ్‌లో జరగబోయే ఘటనలను ఎందుకు తెలుసుకోలేకపోయారు? లేక కావాలనే వదిలేశారా? ఒక ప్రార్థనా మందిరంతో పాటు, పెద్ద సంఖ్యలో దుకాణాలు దగ్ధమయ్యాక ఏమీఎరుగనట్లు పోలీసులు రంగప్రవేశం చేశారు. భివానీలో ఇద్దరు యువకుల మృతికి కారణమైన మనేసర్ ఆయాత్రలో పాల్గొంటాడని ముందు ప్రచారమైంది.అయినా పోలీసులు ప్రత్యేక భద్రత ఏదీ కల్పించకలేకపోయారు. అంటే పోలీసు వర్గాల కనుసన్నల్లోనే ఈ యాత్ర జరిగి ఉండవచ్చని కూడా అనుకోవచ్చు. సాఫ్ట్‌వేర్, ఎన్నో బహుళజాతి సంస్థలు కొలువై ఉన్న హర్యానాలో ఇలాంటి అల్లర్లు చెలరేగితే నష్టం భారీగానే ఉంటుంది గనుక, కొన్ని విషయాలు పైకిరాకుండా పోలీసులు ప్రయత్నించారుగాని, ఒక ఇమామ్ కూడా హత్యకు గురయ్యారనే సమాచారం తెలియగానే సరిహద్దులు సైతం కంపించాయి. ఆ ప్రాంతాలలో 144 సెక్షన్ విధించినా ఫలితం లేకపోయింది. దుకాణాల దహనం,లూటీలు పోలీసుల కళ్లముందే జరిగిపోయాయి. నుహ్ సమీపంలోని ఒక ఆలయంలో అనేకమంది యాత్రికులను నిర్బంధించారని హర్యానా హోంమంత్రి అనిల్‌విజ్ చేసిన ఓ ప్రకటన కూడా ఒక వర్గం వారిలో ఉద్రిక్తతలను పెంచింది.ఈ ఉద్రిక్తతలు రకరకాలుగా ఉన్నా, ఒక వర్గం మరో వర్గాన్ని అణచివేయడమే లక్ష్యంగా సాగాయి. ఫరీదాబార్ రేవారి ప్రాంతాలుకూడా గత రెండు రోజులుగా అట్టుడికిపోతున్నాయి. చివరికి నుహ్‌లో కర్ఫ్యూ కూడా పెట్టవలసి వచ్చింది. ఉద్రిక్తతలు పెరుగుతాయనే సమాచారం ముందుగానే పోలీసు యంత్రాంగానికి తప్పక తెలుస్తుంది. అటువంటప్పుడు ఆ యాత్రలను కొంతకాలం వాయిదావేసి ఉంటే పరిస్థితి ఇంతలా క్షీణించి ఉండేదికాదు. అంతా పోలీసుల చేతుల్లోనే ఉంది.సమస్య మూలాన్ని పక్కనపెడితే, ఏ సమాజమైనా కృశించిపోతుంది.అధికార యంత్రాంగం దానికి తగినట్లుగా వ్యవహరించడం చాలాఅవసరం.●

# ఐసిస్‌చీఫ్‌గా ఐదో అధినేత!

సిరియా

**గన్ని మోహన్**

ఉగ్రవాద సంస్థల్లో అత్యంతప్రమాదకరమైన సంస్థగాను, అత్యంత క్రూరత్వం నిండిన సంస్థగా ఐసిస్‌కు ప్రపంచదేశాల్లో పేరుంది. ఐక్యరాజ్య సమితి నిషేధిత జాబితాలో ఐసిస్ ఉగ్రవాదసంస్థపేరు ముందుంటుంది. ఇస్లామ్ రాజ్యస్థాపన కోసమే జీహాది పేరిట నిర్వహిస్తున్న మారణహోమంలో ప్రజలు శలభాల్లా నలిగిపోయారు. సిరియాను కేంద్రంగా చేసుకుని కొనసాగిన ఈ సంస్థకు దేశవిదేశాల్లోసైతం సానుభూతిపరులు, మద్దతుదారులు నిండి ఉండటంతో సంస్థ కార్యకలాపాలు యధేచ్ఛగాసాగాయి. సంస్థకు మొట్టమొదటి వ్యవస్థాపకుడుగా అబూబాకర్ బాగ్దాది వచ్చినప్పటినుంచి ఇస్లామ్ వ్యతిరేక సంస్థలు, దేశాలనే లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపారు. ప్రత్యేకించి శ్వేతజాతి ప్రభుత్వాలు పాలకులపైనే దృష్టిపెట్టి పాశ్చాత్య దేశాలవల్లనే తమ సామ్రాజ్యస్థాపనకు గండిపడుతున్నదని చెపుతూ బాగ్దాది ఆనాడు యుద్ధంచేసాడు. చివరకు అమెరికా సేనల చేతిలోనే హతుడయ్యాడు. విచిత్రం ఏమిటంటే 2014నుంచి ఉనికిలోనికి వచ్చిన ఇస్లామిక్‌స్టేట్‌ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐసిస్) స్వల్ప వ్యవధిలోనే అధిపతులను కోల్పోయింది. ఉగ్రవాద కార్యకలాపాలను ఏరూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనన్న సంకీర్ణ సేనల శపథంతో ఐసిస్ నిర్మూలన లక్ష్యంగా కొనసాగింది. ఈ సంస్థకు నియమితుడయిన నాలుగో అధిపతి అబూ అల్‌హుసేన్ అల్‌హుస్సేని అల్‌ఖురాషి వాయవ్య సిరియాలో హతుడయినట్లు ఇటలీ అధ్యక్షుడు తయ్యిబ్ ఎర్డొగాన్ ప్రకటించారు. ఈ జీహాది నేత మరో జీహాదిగ్రూపు హయత్ తహ్రీర్ అల్ షామ్‌తో జరుగుతున్న యుద్ధంలో ఇడ్లిబ్‌ప్రావిన్స్‌లోనే హతుడయినట్లు తేలింది. ఇందుకు తగినట్లే ఐఎస్ ప్రతినిధికూడా ముందుగా రికార్డుచేసిన సందేశాన్ని టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్‌లలో విడుదలచేసారు. అయితే ఎప్పుడు చనిపోయాడన్న అంశాన్ని మాత్రం స్పష్టం చేయలేకపోయారు. దానితో వెంటనే ఆ గ్రూప్‌నకు ఒక అధినేత అత్యవసరం అయింది. అందువల్లనే అప్పటికప్పుడు అబూ హఫ్స్ అల్‌హాషిమి అల్‌ఖురాషిని ఐసిస్ అధినేతగా ప్రకటించారు. తుర్కియేకు చెందిన ఎంఐటి ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కొనసాగించిన ఆపరేషన్‌లోనే వాయవ్య సిరియాలో అంతమొందినట్లు వెల్లడించారు. అల్ ఖురాషిని తమ సేనలే సిరియాలో మట్టుబెట్టాయని చెప్పిన ఎర్డొగాన్ ఈసందర్భంగా ఐఎస్‌కు ఉన్న అరబిక్‌పేరు దాయెష్ పదం వినియోగించడంతో ఐసిస్ అధినేత హతుడయ్యాడని బాహ్యప్రపంచం విశ్వసించింది. నిర్ధారణకోసం ఒక కంచెవేసి ఉన్న భవనం దృశ్యాలు టర్కీ మీడియా విడుదలచేసింది. వ్యవసాయ క్షేత్రం మధ్యలో ఉన్న భవనంలోనే ఐసిస్ అధినేత తలదాచుకుంటూ ఆపరేషన్ కొనసాగించారని ప్రకటించింది. విచిత్రం ఏమిటంటే ఐసిస్ అధినేతలందరూ కూడా ఇంచుమించుగా ఇడ్లిబ్‌ప్రావిన్స్‌లోనే హతమయ్యారు.



ఐసిస్

ఈప్రాంతం టర్కీ మద్దతున్న రెబెల్స్‌పర్యవేక్షణలో ఉంటుంది. గ్రూప్‌ఛీఫ్ నుంచి ఇప్పటివరకూ కూడా ఇక్కడే ఈప్రాంతంలోనే హతులయ్యారు. ఐసిస్ తన ప్రత్యర్థి హెచ్‌డిఎస్‌నే ఈ ఆపరేషన్ నిర్వహించిందని ప్రకటించింది. అయితే ఆ సంస్థపరంగా ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. అమెరికా, ఇతర పాశ్చాత్య ప్రభుత్వాలు హెచ్‌టిఎస్‌ను కూడా బ్లాక్‌లిస్ట్‌లోనే ఉంచాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ప్రస్తుత ఐసిస్ అధినేతను మట్టుబెట్టేందుకు టర్కీ ఎంఐటి ఏజెన్సీ నాలుగు గంటలపాటు ఆపరేషన్ నిర్వహించిందని వెల్లడించింది. టర్కీ దళాలు తనను మట్టుబెడతాయని గ్రహించినవెంటనే ఐసిస్ అధినేత తాను ధరించిన స్యూసైడ్‌కోట్‌ను కూడా తొలగించేసాడని ఈఆపరేషన్‌లో టర్కీ దళాలకు ఎలాంటి నష్టం జరగలేదని కూడా ఎర్డొగాన్ ప్రభుత్వం ప్రకటించింది. 2014నుంచి ఉనికిలోకి వచ్చిన ఇరాక్ అండ్ సిరియాల్లో ఐసిస్ అనేక లోయప్రాంతాలను స్వాధీనంచేసుకుంది. తనకు తానుగా ఒక మతసామ్రాజ్యాన్ని ప్రకటించుకుంది. అప్పటినుంచి వరుసగా ఐసిస్ కార్యకలాపాలు నిర్విఘ్నంగా కొనసాగించింది. 2017లో ఇరాక్‌లో ఈ సంస్థకు గడ్డుకాలం ఏర్పడింది.ఈ రెండేళ్ల తర్వాత సిరియాలోకూడా సంస్థ మనుగడ కష్టంగా మారింది. అయితే ఇప్పటికీ స్లీపర్‌సెల్స్ ఈరెండు దేశాల్లోను దాడులు నిర్వహిస్తున్నాయి. గత ఏడాది నవంబరులోనే ఐఎస్ తమ నేత అబుహసన్ అల్‌హాషిమి అల్‌ఖురేషిని పాశ్చాత్య మద్దతున్న దళాలు హతమార్చాయని ప్రకటించింది. ఒకప్పుడు అబూబాకర్ బాగ్దాదిని అంతంచేయడంలో అతడు తలదాచుకున్న స్థావరంలోనికి అమెరికా జాగిలాలను ముందు పంపించి ఆపై దాడులు నిర్వహించి మట్టుబెట్టిన సంగతి తెలిసిందే. ఇపుడు అల్‌ఖురాషికి ముందున్న అధినేత అబు ఇబ్రిమ్ ఆల్‌ఖురాషిని కూడా ఇడ్లిబ్‌ప్రాంతంలోనే అమెరికా దళాల దాడుల్లో హతుడయ్యాడు. అలాగే ఈ సంస్థ వ్యవస్థాపక చీఫ్ అబూబాకర్ ఆల్ బాగ్దాదిని కూడా 2019లో టర్కీ మద్దతున్న ఇడ్లిబ్‌ప్రాంతంలోనే అంతమొందించారు. ఇపుడు కొత్తగా వచ్చిన ఐదో అధినేత అబూ హఫ్స్ అల్‌హష్మి, అల్‌ఖురాషి సంస్థ విస్తరణలో పాలుపంచుకుంటారని కూడా ఐసిస్ ప్రకటించుకుంది. ఈక్రమంలో ఐసిస్‌ను మట్టుబెట్టాలన్న పాశ్చాత్యదేశాల వ్యూహం ఎంతమేర సత్ఫలితాలిస్తుందనేది చెప్పడం కష్టమే. ఇప్పటికీ స్లీపర్ సెల్స్ ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తూనే ఉన్నాయి. అత్యంత ఉగ్రవాద సంస్థలుగా ప్రపంచంలో ఇపుడు అల్‌ఖైదా, ఐసిస్‌లనే ప్రపంచదేశాలు పేర్కొంటున్నాయి. వీటిలో అల్‌ఖైదా నుంచి కూడా అధిపతులను అమెరికా సేనలు ఇదే విధంగా మట్టుబెట్టాయి. ఇపుడు ఐసిస్‌ను కూడా కట్టడిచేసేందుకుపోరుగుననే ఉన్న దేశాల మద్దతును తీసుకుంటున్న అగ్రరాజ్యాలు కొత్తఅధినేతపైనా ఫోకస్ పెంచుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# కొత్త ఓటు బ్యాంకుతో గెలిచే వ్యూహం!



**డాక్టర్ తిరుణహరి శేషు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మూడోసారి జరగబోతున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలవడానికి అధికార భారత రాష్ట్ర సమితి ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ బిజెపిలు గెలుపు వ్యూహాలను సిద్ధం చేసుకున్నట్లుగా కనిపిస్తుంది. గతరెండు శాసనసభ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించాలనే వ్యూహాలను సిద్ధం చేసుకుంటుంటే గత రెండు పర్యాయాలు ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకునే విధంగా మూడోసారి అయినా గెలవాలనే పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుంది. పెరిగిన బలంతో ఎలాగైనా గెలిచి తన సత్తా చాటి దక్షిణాదిలో కూడా బలమైన పార్టీగా ఎదగాలని బిజెపి తన వ్యూహాలకు పదును పెడుతున్నట్లుగా కనిపిస్తుంది. గత రెండు శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ముఖాముఖిపోరు జరిగింది.కానీ రాబోయే శాసనసభ ఎన్నికలలో తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై మొదటిసారిగా టిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్యత్రిముఖ పోటీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత శాసనసభ ఎన్నికలలో 6.9 శాతం ఓట్లు సాధించి ఒకే ఒక శాసనసభ స్థానంలో గెలిచిన బిజెపి లోక్‌సభ ఎన్నికల నాటికి బలపడి నాలుగు లోక్‌సభ స్థానాలు గెలవడంతో బలం పెంచుకున్న బిజెపి ఈసారి జరిగే శాసనసభ ఎన్నికలలో బలమైన పోటీదారుగా రాజకీయ క్షేత్రంలో నిలబడటంతో మూడు పార్టీల మధ్య త్రిముఖ పోటీ అనివార్యంగా కనిపిస్తుంది. మూడోసారి అధికారం నిలబెట్టుకుని దేశవ్యాప్తంగా జాతీయ పార్టీగా విస్తరించి లోక్‌సభ ఎన్నికల నాటికి జాతీయ రాజకీయాలలో కీలకం కావాలని బిఆర్ఎస్ తెలంగాణలో గెలవటం ద్వారా బలం పెంచుకొని రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలలో కూడా సానుకూలమైన ఫలితాలు సాధించాలని కాంగ్రెస్‌పార్టీ కర్ణాటక ఎన్నికలలో ఓటమి తర్వాత వస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో తన అదృష్టాన్ని పరీక్షించుకుని దక్షిణాదిలో తమబలం పెంచుకోవడం ద్వారా మరొకసారి కేంద్రంలో అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపు మూడు పార్టీలకు కీలకంగా మారింది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీకి జాతీయ రాజకీయాలలో పట్టు చిక్కటమే కాదు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం కూడా ఉంది. కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపుమూడు పార్టీలకు కీలకంగా మారింది.కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రరాజకీయాలలో చాలా స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఒక విధంగా కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోశాయనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సద్దుమనగటం బలమైన వ్యక్తిగత చరిష్మా కలిగిన నేతలు కాంగ్రెస్‌పార్టీలో చేరటం కాంగ్రెస్ పార్టీ పట్ల వివిధ వర్గాల ప్రజలలో సానుకూలమైన దృక్పథం ఏర్పడటంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ని ఎదుర్కొనే బలమైన పార్టీగా కనపడుతుంది. కర్ణాటక ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ బలాన్ని తక్కువగా అంచనా వేసిన కెసిఆర్ గెలుపుపై ధీమాగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఒక్కసారిగా రాష్ట్రంలో బలపడుతున్న కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడానికి వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన సహజంగా ఏర్పడే ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత నుండి బయటపడి హ్యాట్రిక్ విజయం సాధించడానికి టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ వేస్తున్న కొత్త ఎత్తుగడ కొత్త ఓటు



**వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడే సహజ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటుకాంగ్రెస్, ఇటు బిజెపి పార్టీల మధ్య చీలిపోవడం ద్వారా వచ్చే అనుకూల తతో గతంలో పార్టీకి ఉన్న ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకుని కొత్త ఓటు బ్యాంకుని సృష్టించి ఎన్నికలలో గట్టెక్కాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కొత్త పథకాల ద్వారా ఏర్పాటయ్యే కొత్త ఓటు బ్యాంకుతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని అధిగమించి గెలుపు తీరాలకు చేరాలని కెసిఆర్ వేస్తున్న ఎన్నికల ఎత్తుగడగా చూడాలి. బిఆర్ఎస్ పార్టీ సంస్థగతంగా బలంగా ఉండటం అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశంతోపాటు మహాభారత యుద్ధంలో పాండవులు బలహీనంగా ఉన్నా శ్రీ కృష్ణుడి ఎత్తుగడలతో విజయం సాధించిన విధంగానే రాజకీయ ఎత్తుగడలతో కెసిఆర్ ఎలాగైనా విజయం సాధించి పెడతారని బిఆర్ఎస్ పార్టీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు.**

బ్యాంకుని తయారు చేసుకోవడం. తమ పార్టీకి ఉన్న నాయకులు కార్యకర్తల బలంతోపాటు పాత ఓటు బ్యాంకుని సానుభూతి పరులను కాపాడుకోవడంతోపాటు కొత్త పథకాల ద్వారా కొత్త ఓటు బ్యాంకుని తయారు చేసుకుని ఎన్నికలలో గెలవాలనేది కెసిఆర్ కొత్త ఎత్తుగడగా కనిపిస్తుంది. గత కొన్నిరోజులుగా కెసిఆర్ ప్రకటిస్తున్న కొత్త పథకాలు కొత్త ఓటు బ్యాంకుని తయారుచేసుకోవడంలో భాగమే అని విశ్లేషకులు భావిస్తున్నారు. పోడు పట్టాల పంపిణీ, గృహలక్ష్మీ బిసి వృత్తిదారులకు మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం, విఆర్ఏలను ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా అవకాశం కల్పించడం, బిడి టేకిదారులకు పెన్షన్ అవకాశంకల్పించడం, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం లాంటి కార్యక్రమాల ద్వారా 20 నుండి 25 లక్షల కొత్త ఓటు బ్యాంకుని తయారుచేసుకోవడం, రైతు రుణమాఫీ వికలాంగులకి పెన్షన్‌పెంపు, సామాజిక పెన్షన్ల పెంపు దళిత బంధు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి రెండో విడత, గొర్రెల పంపిణీ లాంటి పథకాల లబ్ధిదారుల ద్వారా తన ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకోవడం, ఉద్యోగులకు రెండవ పిఆర్‌సికి కమిటీ మధ్యంతర భృతి బదలీలు చేపట్టడం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు ద్వారా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తగ్గించుకొని మరికొన్ని కొత్త పథకాల ద్వారా హామీల ద్వారా మూడోసారి గెలుపు గుర్రం ఎక్కాలనేది కెసిఆర్ వ్యూహంగా కనిపిస్తుంది. రైతు రుణమాఫీ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించడం, పోడు భూములకు పట్టాలివ్వడం ద్వారా ప్రతిపక్షాలకు నోట మాట రావడం లేదని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. మరో మంత్రి ఎన్నికల కోసమే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తున్నామన్నారు. దీనిబట్టి కొత్త ఓటు బ్యాంకు ద్వారా మరొకసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారనేది తేటతెల్లమవుతుంది. వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడే సహజ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటుకాంగ్రెస్, ఇటు బిజెపి పార్టీల మధ్య చీలిపోవడం ద్వారా వచ్చే అనుకూలతతో గతంలో పార్టీకి ఉన్న ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకుని కొత్త ఓటు బ్యాంకుని సృష్టించి ఎన్నికలలో గట్టెక్కాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కొత్త పథకాల ద్వారా ఏర్పాటయ్యే కొత్త ఓటు బ్యాంకుతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని అధిగమించి గెలుపు తీరాలకు చేరాలని కెసిఆర్ వేస్తున్న ఎన్నికల ఎత్తుగడగా చూడాలి. బిఆర్ఎస్ పార్టీ సంస్థగతంగా బలంగా ఉండటం అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశంతోపాటు మహాభారత యుద్ధంలో పాండవులు బలహీనంగా ఉన్నా శ్రీ కృష్ణుడి ఎత్తుగడలతో విజయం సాధించిన విధంగానే రాజకీయ ఎత్తుగడలతో కెసిఆర్ ఎలాగైనా విజయం సాధించి పెడతారని బిఆర్ఎస్ పార్టీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని పెరిగిన ప్రతిపక్షాల బలాన్ని ఎదుర్కొని గత రెండు ఎన్నికలలో విజయం సాధించినంత సులువుగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించలేదనే అభిప్రాయం క్షేత్రస్థాయిలో వ్యక్తమవుతుంది. త్రిముఖ పోటీలో భాగంగా రాబోయే శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీకి కావలసిన 60 శాసనసభ స్థానాలు గెలవలేని పక్షంలో ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని కూడగట్టడానికి కెసిఆర్ ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందిస్తున్నారనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. మొదటి శాసనసభ ఎన్నికలలో తెలంగాణ అంశం రెండవ శాసనసభ ఎన్నికలలో ఆంధ్రపార్టీలు తెలంగాణలో దొడ్డిదారిన అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాయనే అంశం ఓటర్లను ప్రభావితం చేసింది. మూడోసారి జరగబోయే ఎన్నికలలో ఆ విధమైన భావోద్వేగమైన ప్రభావిత అంశాలు లేకపోవడం వల్ల అన్ని రాజకీయపార్టీలు గెలుపుపై అపనమ్మకంతో కనిపించడం కొసమెరుపు. ●

# నుహ్ అల్లర్లలో 202 మంది అరెస్టు, 102 ఎఫ్ఐఆర్‌ల నమోదు: హోంమంత్రి అనిల్‌విజ్

**ఛండీగర్, ఆగస్టు 5:** హర్యానాలోని నుహ్‌లో జరిగిన అల్లర్లకు సంబంధించి ఇప్పటివరకూ 202 మందిని అరెస్టు చేసామని, మరో 80 మందిని ముందస్తు జాగ్రత్తగా అదుపులోనికి తీసుకున్నట్లు హోంమంత్రి అనిల్‌విజ్ తెలిపారు. ఇళ్లపైనుంచి బుల్లెట్ కాల్పులు కూడా వచ్చాయని, భవనాల పైకప్పులనుంచి రాళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి వివరించారు. మొత్తంగా నుహ్ అల్లర్లకు సంబమంధించి 102 ఎఫ్ఐఆర్‌లు వెల్లడించారు. ఈ సంఘటనలో బాధ్యులైన ఏ ఒక్కరినీ ఉపేక్షించేదిలేదని అంబాలాలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఇదొక పెద్ద కుట్ర అని ప్రతి ఒక్కరిచేతిలో లాఠీతో ఉన్నారని, వాటిని ఎవరు ఉచితంగా ఇచ్చారని, ఎవరో ఒకరు ఇచ్చి ఉండాలిగా అని హోంమంత్రి పేర్కొన్నారు. కొన్ని చోట్ల తుపాకీ బుల్లెట్లు కాల్చారని, ఈ ఆయుధాలు ఎక్కడివని, మరింత లోతుగా విచారణ చేస్తామని ఆయన అన్నారు. నుహ్ ఎస్పీ మాట్లాడుతూ ఈ సఘటనల్లో ఆధారాలకోసం అన్వేషిస్తున్నామని, మాస్టర్‌మైండ్‌ను పట్టుకుంటామని అన్నారు. ఎక్కువ అవసరం అయినా ఎప్పుడు అవసరం అయినా బుల్‌డోజర్లు వినియోగిస్తామని అన్నారు. వీటికి చికిత్సల్లో బుల్‌డోజర్లు కూడా ఒక భాగమేనని అన్నారు.



గడచిన రెండురోజులుగా ఈఅల్లర్ల నిందితుల ఇళ్లను కూల్చివేసేందుకు హర్యానా ప్రభుత్వం బుల్‌డోజర్లను వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. పోలీస్ స్టేషన్‌పై దాడిచేసినవారిని ఉపేక్షించేది లేదని అనిల్‌విజ్ పేర్కొన్నారు. ఇపుడు నుహ్ ప్రాంతం కొత్త జంతారాగా మారుతోందని, జార్ఖండ్ జిల్లాగా ఉన్న జంతారా భారత్‌లో సైబర్ నేరాలకు హబ్‌గా నిలిచిందని మంత్రి వ్యాఖ్యానించారు. ఏప్రిల్‌లో నిర్వహించిన ఇంటింటా సర్వేలో 5వేల మందిని ప్రశ్నించారు. ల్యాప్‌టాప్‌లు, కొన్ని వేల సిమ్‌కార్డులు, ఎటిఎం కార్డులను గుర్తించామని అన్నారు. అందుకే ఇపుడు సైబర్‌క్రైమ్ స్టేషన్‌పై దాడిచేసారని, ఫైళ్లను తారుమారు చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని, అయినా మొత్తం అణిచివేసినట్లు మంత్రి వివ రించారు. అందువల్లనే ఇపుడు కంప్యూటర్ సిస్టమ్స్, పోలీస్‌స్టేషన్‌ను దగ్ధం ఏసారన్నారు. ఆరురురు వ్యక్తులు, ఇద్దరు హోంగార్డులు, ఒక మతపెద్ద వంటి వారు ఈ ఘర్షణల్లో చనిపోయారన్నారు. ముస్లిం ప్రాబల్యంఅధికంగా ఉన్న ఈప్రాంతంలో విశ్వహిందూపరిషత్ ర్యాలీ వెళుతుండటంతో అల్లర్లు చెలరేగాయి. రాజస్థాన్ సీఎం అశోక్‌గెహ్లోత్ చేసిన వ్యాఖ్యలపైనా అనిల్‌విజ్ స్పందించారు. మనుమనేసర్‌ను అరెస్టుచేసేందుకు హర్యానా సర్కారు సహకరించడంలేదన్న విమర్శలపై విజ్ తీవ్రంగా స్పందించారు.దేశంలోని కాంగ్రెస్‌నేతలందరూ ఇదే విధమైన వ్యాఖ్యలు చేయడం పరిపాటి అని బాధ్యతారాహిత్యంగా ఉంటారని అన్నారు. మనూమనేసర్‌ను అరెస్టుకు ఎప్పుడూ అడ్డంకిలేదని, వారు వచ్చిఅరెస్టుచేయ వచ్చని, ఎప్పుడూ తాము నిలువరించలేదన్నారు. హర్యానాపోలీసులు కూడా ఇతర ప్రాంతాలకువెళ్లి అరెస్టులు చేయడంలేదా అని ఎదురు ప్రశ్నలు వేసారు.

# ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష



**ఇస్లామాబాద్, ఆగస్టు 5:** పాకిస్తాన్ మాజీ ప్రధాని, పాక్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ చైర్మన్ ఇమ్రాన్ ఖాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తోషాఖానా అవినీతి కేసులో ఆయనను దోషిగా తేలుస్తూ ఇస్లామాబాద్‌లోని జిల్లా, సెషన్స్ కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఆయనకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా ఐదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై అనర్హత వేటు వేసింది. శిక్షతో పాటు లక్ష పాకిస్తాన్ రూపాయల జరిమానా కూడా విధించింది. ఈ జరిమానా కట్టకపోతే ఇమ్రాన్ మరోఆరు నెలల పాటు జైల్లో ఉండాల్సివస్తుందని హెచ్చరించింది. మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించిన కోర్టు అరెస్టు వారెంట్ కూడా జారీచేసింది. దీంతో క్షణాల వ్యవధిలోనే ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లాహోర్‌లోని తన నివాసం నుంచి ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇమ్రాన్‌ఖాన్‌పై అనర్హత వేటువేయడంతో ఈ యేడాది జరగబోయే ఎన్నికల్లో ఆయన పోటీ చేసేందుకు వీల్లేకుండా పోయింది. ఈ నెల 9న జాతీయ అసెంబ్లీని రద్దు చేయనున్నట్లు దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఆ తర్వాత 90 రోజుల్లో ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఇమ్రాన్‌పై అనర్హత వేటుపడడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వచ్చే ఎన్నికల్లో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పోటీ చేస్తారని సిఎం షెహబాజ్ ఇప్పటికే ప్రకటించారు. గతేడాది ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం కారణంగా ఇమ్రాన్ ఖాన్ పదవీచ్యుతుడైన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి ఆయన్ని కేసులు చుట్టుముట్టాయి. ఇమ్రాన్ ఖాన్ ప్రధాన మంత్రి పదవిలో ఉండగా, విదేశీ పర్యటనల్లో ఆయనకు వచ్చిన బహుమతులను విక్రయించారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై కేసు నమోదైంది. ఇమ్రాన్ తన హయాంలో దాదాపు 58 ఖరీదైన బహుమతులను అందుకున్నారు. వాస్తవానికి వీటిని తోషాఖానాలో జమచేయాలి. అయితే వాటిని సొంతం చేసుకోవాలనుకుంటే నిబంధనల ప్రకారం సగం ధర చెల్లించి తీసుకోవాలి. కానీ ఇందులో రూ.38 లక్షల రోలెక్స్ గడియారాన్ని కేవలం రూ.7,54,000 చెల్లించి సొంతం చేసుకున్నారు. రూ.15 లక్షల విలువ చేసే మరో రోలెక్స్ గడియారానికి రూ.2,94,000 మాత్రమే చెల్లించారు. ఇలా మూడోవంతు కంటే తక్కువగా కట్టి, పలుకానుకలను ఇంటికి చేర్చుకొన్న ఇమ్రాన్, రూ.8లక్షల కానుకలను రూపాయి కూడా ఖజానాకు జమ చేయకుండానే తీసుకొన్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఆ తర్వాత వాటిని దుబాయిలో అమ్ముకొన్నారని మాజీ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆరోపించారు.

## బిజెపి గుజరాత్ ప్రధాన కార్యదర్శి వాఘేలా రాజీనామా



**అహ్మదాబాద్, ఆగస్టు 5:** ఎన్నికలకు ముందు గుజరాత్ బిజెపిలో రాజీనామాలు ప్రకంపనలు సృష్టించాయి. గుజరాత్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి పదవికి బిజెపినేత ప్రదీప్‌సింగ్ వాఘేలా రాజీనామాచేసారు. శనివారం పార్టీ ఈ విషయాన్ని వెల్లడించింది. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలోప్రదీప్‌సింగ్ పదవిని వదులుకోవడం గమనార్హం.రాజీనామా అనంతరం ఆయన కొన్ని రోజుల్లో అంతా సర్దుకుంటుందన్నారు. దక్షిణగుజరాత్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సిఆర్‌పాటిల్‌పై తిరుగు బాటుచేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్న తరుణంలో ఈపరిణామం చోటుచేసుకుంది. కొన్ని రోజులక్రితమే ఆయన తన రాజీనామాను అందించారు. అయితే రాజీనామాచేయడానికి గల కారణాలను ఆయన వెల్లడించలేదు. 2016 ఆగస్టు 10న ప్రదీప్‌సింగ్ రాష్ట్రప్రధాన కార్య దర్శిగా నియమితులయ్యారు. గతంలోనూ భారతీయ జనతా యువమోర్చాకు కూడా అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వర్తించారు. 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి ఈ ఏడాది కేంద్ర నిర్వహణలో అనేకమార్పులు చేసింది.

## గుజరాత్ అల్లర్లకేసులో మాజీ డిజిపికి రెగ్యులర్ బెయిల్



**అహ్మదాబాద్, ఆగస్టు 5:** గుజరాత్ హైకోర్టు మాజీ డిజిపి ఆర్‌బి శ్రీకుమార్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరుచేసింది. 2002 దాడులకు సంబంధించి అవాస్తవ సాక్ష్యాలతో ప్రజలను ఇరికించేందుకు యత్నించారన్న అభియోగాలు ఆయనపై నమోదయ్యాయి. మాజీ డిజిపి బెయిల్‌ను సామాజిక హక్కులకార్యకర్త తీస్తా సెతల్వాడ్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరుచేసిన రెండు వారాలకు గుజరాత్ హైకోర్టు శ్రీకుమార్‌కు బెయిల్ ఇవ్వడం ఇపుడు గమనార్హం. ఇదే అల్లర్లకేసులో తీస్తా సెతల్వాడ్ సుదీర్ఘకాలంగా న్యాయపోరాటంచేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ ఇలేష్ వోరా పిటిషన్‌ను విచారించేస్తూ మాజీ డిజిపి శ్రీకుమార్ ప్రస్తుతం తాత్కాలిక బెయిల్‌పై ఉన్నారని, 25 వేల పూచీకత్తుపై రెగ్యులర్ బెయిల్ మంజూరుచేస్తూ ఆయన పాస్‌పోర్టును అప్పగించాలని ఆదేశించారు. అహ్మదాబాద్ సిటీక్రైమ్‌బ్రాంచ్ నమోదుచేసిన కేసులో సెతల్వాడ్‌తోపాటు మరో ముగ్గురు నిందితులుగా ఉన్నారు. ఇదేకేసులో శ్రీకుమార్ బెయిల్ దరఖాస్తును పరిశీలించిన కోర్టు మొత్తం కేసు డాక్యుమెంట్ల ఆధారంగా మాత్రమే నమోదయిందని, దర్యాప్తు ఏజెన్సీ కేస్‌స్టడీమొత్తం డాక్యుమెంట్లేనని తేల్చింది. దరఖాస్తుదారుకి 75 ఏళ్ల వయసు ఉన్నందున వయోభారంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, తనకు లభించిన స్వేచ్ఛను కూడా దుర్వినియోగంచేసినట్లు ఆధారాలు లేవన్నారు. అయితే రాష్ట్రప్రభుత్వం మాత్రం ఆయన బెయిల్‌ను తిరస్కరించింది. ఈనేరం ఎంతో హేయకరమైనదని వాదించింది. శ్రీకుమార్‌తోపాటు సెతల్వాడ్, మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్‌లు ఈకేసులో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. మాజీ కాంగ్రెస్ ఎంపి ఎహసాన్ జాఫ్రి భార్య జకియా జాఫ్రి గత ఏడాది జూన్‌లో నమోదు చేసిన కేసును అభ్యర్థనను కొట్టివేసింది. 2002 అల్లర్లలో తన భర్త ఎంపి ఎహసాన్ జాఫ్రిని చంపివేసారని ఆమె ఆరోపించిన సంగతి తెలిసిందే.

# ‘ఆర్టికల్ 370’ రద్దుకు నాలుగేళ్లు

## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత!

**శ్రీనగర్, ఆగస్టు 5:** జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తోన్న ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన విషయం విదితమే. అనంతరం



జమ్మూ-కశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించింది. 2019 ఆగస్టు 5న ఈ అధికరణను రద్దుచేయగా, ఇప్పటికి నాలుగేళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో జమ్మూ-కశ్మీర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలోనే తనతో పాటు పలువురు నేతలను గృహనిర్బంధం చేశారని మాజీముఖ్యమంత్రి, పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చేస్తోన్న తప్పుడు వాదనలు మరోసారి నిరూపితమయ్యాయని విమర్శించారు. ఆర్టికల్ 370పై విచారణ చేపడుతోన్న వేళ, సుప్రీంకోర్టు ఈ పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటుం దని ఆశిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రధాన కార్యా లయానికి తాళం వేశారని, ఎవరినీ అనుమ తించడం లేదని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ తెలి పింది. ఆర్టికల్ 370 రద్దుకు 4 యేళ్లు పూర్తయిన వేళ, స్థానికంగా భారీ బందోబస్తు చేపట్టారు. ఈ క్రమంలోనే శనివారానికి జమ్ము బేస్ క్యాంప్ నుంచి అమర్‌నాథ్ యాత్రను నిలిపివేశారు. ఇక్కడి నుంచి ఎవరినీ యాత్రకు అనుమతించ లేదు. దీంతో వందలాది యాత్రికులు క్యాంపులకే పరిమితమయ్యారు. మరోవైపు ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానంలో ఇటీవలే వాదనలు మొదలయ్యాయి. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. ఒడిశా పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో కలిసి పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగిస్తూ, ఒడిశా మాదిరే గుజరాత్ ప్రజలు కూడా జగన్నాథుడిని పూజిస్తారు. నాలుగేళ్ల క్రితం ఇదే రోజు ఆర్టికల్ 370'ను రద్దు చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకు న్నారు.

# అల్లరిమూకలను టైట్లర్ రెచ్చగొట్టారు!

## ఛార్జిషీట్‌లో సిబిఐ ఆరోపణలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** దేశరాజధాని న్యూఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు అల్లర్లకేసులో కాంగ్రెస్ నేత జగదీశ్‌టైట్లర్‌పై సిబిఐ తీవ్ర ఆరోపణలు చేసింది. పల్ బంగశ్ గురుద్వారా సిక్కులను హత్యచేసేలా అల్లరిమూకలను ఆయన రెచ్చగొట్టారని సిబిఐ తమ ఛార్జిషీటులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు టైట్లర్‌పై హత్య అభియోగాలు నమోదు చేసామని ప్రకటించింది. సిక్కు వ్యతిరేక అల్లర్లకేసులో కాంగ్రెస్‌నేతపై సిబిఐ దాఖలుచేసిన ఛార్జిసీట్ వివరాలు వెలుగులోకి వచ్చాయి.1984 నవంబరు ఒకటవతేదీ టైట్లర్ తన కారునుంచి దిగి అల్లరిమూకలను రెచ్చగొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిని చంపేసి తర్వాత వారి దుకాణాలను లూటీ చేయండి అని ఆయన ప్రేరేపించినట్లు చెప్పారని సిబిఐ వెల్లడించింది. ఫలితంగా అల్లరిమూకలు పుల్‌బంగశ్ గురుద్వారాకు నిప్పుపెట్టారు. ఆ తర్వాత ముగ్గురు సిక్కులను చంపేశారని సిబిఐ ఛార్జిషీట్‌లో వివరించింది. అయితే ఈకేసులో టైట్లర్‌కు ఢిల్లీకోర్టు బెయిల్‌మంజూరు చేసింది. లక్ష విలుగల వ్యక్తిగత పూచీకత్తు అంతే విలతువకు సరిపడే హామీతో ఈ బెయిల్‌మంజూరుచేసారు. సాక్ష్యాధారాలను మార్చేందుకు ప్రయత్నించ కూడదని, అనుమతిలేకుండా దేశం విడిచి వెళ్లరాదని టైట్లర్‌పై కొన్నిఆంక్షలు విదించారు. ఈక్రమంలోనే భారీ భద్రత నడుమ టైట్లర్ శనివారం కోర్టుకు వచ్చారు. బెయిల్‌పూచీకత్తును అందించారు. టైట్లర్ సతీమణి జెన్నిఫర్ ఆయనకు ష్యూరిటీగా ఉన్నారు. ఈ పూచీకత్తును హామీని అంగీకరించిన న్యాయస్థానం ఛార్జ్‌షీట్‌కాపీని టైట్లర్‌కు ఇవ్వాలని సిబిఐనిఆదేశించింది. తర్వాత విచారణను ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది.

## మీరు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోండి: సౌదీ అరేబియా



**బీరుట్, ఆగస్టు 5:** లెబనాన్‌లోని శరణార్థుల శిబిరంలో అల్లర్లు చెలరేగుతున్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న కువైటీలు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది సౌదీ ఎంబసీ. సౌదీ అరేబియా తన పౌరులను త్వరగా లెబనాన్ విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరింది. ఘర్షణలు జరుగుతున్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు లెబనాన్‌లోని సౌదీ రాయబార కార్యాలయం ట్విట్టర్‌లో పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సౌదీకి లెబనాన్‌కు మధ్య రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. సౌదీ ఎంబసీ తమ దేశస్తులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది కానీ ఎక్కడ సురక్షితమో చెప్పలేదు. ఇదిలా ఉండగా, ఇదే నెల మొదట్లో ఇంగ్లాండ్ మాత్రం లెబనాన్ రాకపోకలపై ఆంక్షలు విధించింది. జులై 29న లెబనాన్ రక్షణ బలగాలకు కరుడుగట్టిన ఇస్లామిస్టులకు మధ్య జరిగిన ఘర్షణలో 13 మంది మృతి చెందగా వారంతా మిలిటెంట్లేనని ధృవీకరించా శిబిరం లోని భద్రతా వర్గాలు. ఈ శిబిరం అన్నింటిలోకి పెద్దదని ఇక్కడ సుమారు 80వేలనుంచి 2,50,000 మంది పాలస్తీనా శరణార్థులు ఆశ్ర యంపొందుతున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది.

# నుహ్‌లో కొనసాగుతున్న బుల్డోజర్ యాక్షన్..

## మెడికల్ స్టోర్లు, దుకాణాలు కూల్చివేత

**గురుగావ్, ఆగస్టు 5:** హరియాణాలోని నూహ్ జిల్లాలో వరుసగా మూడో రోజు బుల్డోజర్లతో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. తావ్‌డూ పట్టణంలో శుక్రవారం అక్రమంగా ఏర్పాటు చేసుకున్న 250 గుడిసెలను అధికారులు తొలగించిన విషయం విదితమే. తాజాగా శనివారం ఉదయం నల్హార్ ప్రాంతంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద ఉన్న అక్రమ నిర్మాణాలపైకి బుల్డోజర్లను పంపించారు. ఆసుపత్రి వద్ద ఉన్న మెడికల్ షాపులు, ఇతర దుకాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. దీంతో పాటు ఇతరప్రాంతాల్లోనూ అక్రమ కట్టడాలను బుల్డోజర్ల సాయంతో తొలగిస్తున్నారు. ఈ ఒక్కరోజు 50 నుంచి 60 నిర్మాణాలను పడగొట్టినట్లు అధికారులు తెలిపారు. అరెస్టులకు భయపడి ఈ దుకాణాదారులు పారిపోయినట్లు చెప్పారు. నూహ్‌లో ఇటీవల చోటు చేసుకున్న అల్లర్లు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజాగా అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియను అధికారులు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల అల్లర్లకు పాల్పడిన నిందితులను సిసిటివి



దృశ్యాల ఆధారంగా పోలీసులు గుర్తించారని, వారు అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లనే ఇప్పుడు నేలమట్టం చేశారని వార్తలొచ్చాయి. అయితే ఈ వార్తలను పోలీసులు తోసిపుచ్చారు. ఇవన్నీ అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలనేనని, వీఇని తొలగించాలని ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్లు చెబుతున్నారు. అల్లర్లకు ఈ కూల్చివేతలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఆదేశాలతో ఈ కూల్చివేతలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అల్లర్లలో పాల్గొన్న వారిని గుర్తించామని, వారి అక్రమ కట్టడాలనే తొలగిస్తున్నామని అధికారులు ధ్రువీకరించినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.

సిఎం ఆదేశాలతోనే అధి కారులు ఈ కూల్చివేతలు చేపట్టినట్లు తెలిపాయి. నూహ్ అల్లర్లు ముందస్తు కుట్రేనని హర్యానా హోం మంత్రి అనిల్ విజ్ ఆరోపించారు. ఈ విధ్వంసంలో పాల్గొన్న నిందితులు కొండలపై నుంచి కాల్పులు జరిపారని తెలిపారు.

# మణిపూర్‌లో ఆగని హింస..


## అర్ధరాత్రి గ్రామంలోకి చొరబడి దుండగుల కాల్పులు, ముగ్గురు మృతి



**ఇంఫాల్, ఆగస్టు 5:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతోన్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బిష్ణుపూర్ జిల్లాలో దుండగులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో శుక్రవారం అర్ధరాత్రి నుంచి మళ్లీ హింస చెలరేగింది. మృతి చెందిన వారు క్వాక్టా ప్రాంతంలోని మైతేయి వర్గానికి చెందిన వారిని తెలుస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి వీరు తమ ఇళ్లకు కాపాలా కాస్తుండగా గుర్తుతెలియని దుండగులు వీరిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తండ్రీకుమారుడితో పాటు మరో వ్యక్తి మరణించారు. నిందితులను మిలిటెంట్లుగా అనుమానిస్తున్నారరు. కేంద్ర భద్రతా దళాల బఫర్‌జోన్‌ను దాటుకుని దుండగులు గ్రామంలోకి చొరబడి కాల్పులు జరపడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో క్వాక్టాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఈ ఘటన జరగిన కాసేపటికే ఈ ప్రాంతంలో కుకీ వర్గానికి చెందిన ఇళ్లకు ఆందోళనకారులు నిప్పంటించారు. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది వారిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో భీకర కాల్పులు చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. క్వాక్టా ప్రాంతంలో భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయని అధికారిక వర్గాల సమాచారం. ఈ కాల్పుల్లో మణిపూర్ కమాండో ఒకరు గాయపడినట్లు తెలుస్తోంది. దీంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. అటు పారామిలిటరీ బలగాలు భారీగా మోహరించాయి. ప్రస్తుతం బిష్ణుపూర్‌లో పరిస్థితులు క్లిష్టంగానే ఉన్నాయని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి.

# మళ్లీ మహమ్మారి కొత్త వేరియంట్ కలకలం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఇంతవరకు కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ గురించి, దాని తాలుకా కేసులు చూశాం. ఇప్పుడు అది ఒమిక్రాన్ నుంచి మరో కొత్త వేరియంటో ఈజీ.5.1’గా రూపాంతరం చెంది యూకేలో వేగంగా విజృంభించడం ప్రారంభించింది. యూకేలో కరోనా కొత్త వేరియంటో ఎరిస్’ అనే పేరుతో రూపాంతరం చెంది వేగంగా వ్యాపిస్తోందని ఇంగ్లాండ్‌లోని హెల్త్ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించి దేశంలో దాదాపు 14.6శాతం కేసులు ఉన్నాయని వెల్లడించింది. ఈ మహమ్మారికి సంబంధించి, ఇప్పటి వరకు గుర్తించిన ఏడు కొత్త వేరియంట్‌లలో ఇది ఒకటని యూకే ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. ఈ వారంలో ఆ కొత్త వేరియంట్‌కి సంబంధించి సుమారు నాలుగు వేల కేసులొచ్చాయని చెప్పారు. ఈ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే ఈ కొత్త వేరియంట్‌కి జులై 31



ఎరిస్ అనే పేరుతో వేరియంట్‌గా వర్గీకరించారు. తొలిసారిగా జులై 3, 2023న దీని తాలుకా కేసులను గుర్తించారు. అది కాస్త నెమ్మదిగా పెరగడంతో ఆరోగ్య అధికారులు తీవ్ర భయాందోళనలు వ్యక్తంచేశారు. ముఖ్యంగా వృద్ధులు ఆసుపత్రిలో చేరే రేటు పెరుగుతున్నట్లు తెలిపారు. మొత్తంగా చూస్తే ఆసుపత్రిలో చేరే పరిస్థితులు తక్కువగానే ఉన్నాయని, అలాగే ఐసియూలో అడ్మిట్ అవుతున్న కేసులు పెద్దగా పెరగలేదని యూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ (యుకేహెచ్‌ఎస్‌ఎ) పేర్కొంది. ఏదిఏమైనా ఈ మహమ్మారి కేసులు పెరగక ముందే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. ఇయూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ హెడ్ డాక్టర్ మేరీ రామ్‌సే ప్రజలంతా ఈ వైరస్‌ల బారినపడకుండా ఉండేందుకు క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవాలని, అలానే శ్వాసకోశ సం బంధ సమస్యలు ఉన్నవారికి దూరంగా ఉండాలని సూచించారు. ఇదిలా ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కూడా ఈ కొత్త వేరియంట్ కేసులను ట్రాక్ చేయడం ప్రారంభించింది. ఈ మేరకు డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ మాట్లాడుతూ, ప్రజలంతా ముందస్తు జాగ్రత్తగా వ్యాక్సిన్‌లు, సంరక్షణ పద్ధతులను అవలంబించాలని సూచించారు. అలాగే అన్ని దేశాలు అప్రమత్తంగా ఉండడమే కాకుండా తమ రక్షణను వదులుకోవద్దని చెప్పారు.

## ఇథియోపియాలో ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రభుత్వం..

**అడిస్ అబాబా, ఆగస్టు 5:** ఇథియోపియాలో ఆ దేశ ప్రభుత్వం ఎమర్జెన్సీని ప్రకటించింది. గత కొంతకాలంగా ఉత్తర అమ్హారా ప్రాంతంలో ఫెడరల్ భద్రతా దళాలకు స్థానిక మిలీషియాలకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. ఇదే వారంలో ఇథియోపియన్ నేషనల్ డిఫెన్స్ ఫోర్స్, ఫానో మిలీషియా గ్రూప్ మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగినట్లు తెలిపింది. పొరుగున ఉన్న టిగ్రేప్రాంతంలో రెండుసంవత్సరాల పాటు జరిగిన అంతర్యుద్ధం కారణంగానే ఈ ఘర్షణలు చెలరేగినట్లు చెబుతోంది ఇథియోపియా ప్రభుత్వం. సాధారణ న్యాయ వ్యవస్థ ఆధారంగా ఈ దారుణాలను నియంత్రించడం కష్టతరంగా మారినందుకే అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సిన అవసరం ఏర్పడిందని ప్రధాన మంత్రి అబీ అహ్మద్ కార్యాలయం ఒకప్రకటనలో తెలిపింది. మొదటగా ప్రభుత్వం తరపున ఆర్డర్‌ను తిరిగి అమలుచేయాల్సిందిగా ఫెడరల్ అధికారుల సాయంకోరామని అయినా ఘర్షణలను నియంత్రించడం కష్టతరం కావడంతో ప్రత్యామ్నాయంలేని పరిస్థితుల్లో ఎమర్జెన్సీని ప్రకటించాల్సి వచ్చిందని పిఎం అబీఅహ్మద్ కార్యాలయం ప్రకటించింది.

# 12న పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీ రద్దు

## ఎన్నికలప్రక్రియ వేగవంతం: ప్రధాని షెహబాజ్ షరీఫ్

**ఇస్లామాబాద్, ఆగస్టు 5:** పాకిస్థాన్‌నేషనల్ అసెంబ్లీని ఈనెల 9వ తేదీ రద్దుచేస్తున్నట్లు ఆదేశ ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్ ప్రకటించారు. పార్లమెంటరీ నాయకులతో జరిగిన విందు సమావేశంలోనే ఈనిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రాజకీయ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నందున పరిస్థితులను చక్కబరిచే ప్రణాళికలు మరింత కట్టుదిట్టంగా అమలుచేయాలని నిర్ణయించారు. ఈవిందు సమావేశంలోనే ప్రధాని షెహబాజ్ వివిధ నాయకులు, తన మిత్ర పార్టీలనుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులనుంచి అభిప్రాయలను కూడా సేకరించారు. అంతేకాకుండా రద్దు అయిన పక్షంలో కేర్‌టేకర్‌ప్రధానిగా చేసుకోవాల్సిన ఏర్పాట్లు, చేపట్టాల్సిన కార్యాచరణపైనా అందరితోనూ చర్చలు జరిపారు. 9వ తేదీ షరీఫ్ రాష్ట్రపతికి నేషనల్ అసెంబ్లీని రద్దుచేయాలని సిఫారసులు పంపిస్తారు. రాజ్యాంగంలో ఉన్న అంశాల ఆధారంగా ఈ సిఫారసులకు 48 గంటల్లోపు సంతకం చేయాల్సి ఉంటుంది. రాష్ట్రపతి సంతకం అయిన వెంటనే జాతీయ అసెంబ్లీ రద్దవుతుంది. ఏకారణంచేతనయినా అధ్యక్షుడు సంతకం చేయకపోతే అసెంబ్లీ కూడా ఆటోమేటిక్‌గా రద్దవుతుందని రాజ్యాంగ నిపుణులు వెల్లడించారు. తమ హయాంలో ఐఎంఎఫ్‌తో బెయిలౌట్ ప్యాకేజికోసం జరిగిన చర్చలు విజయవంతం అయ్యాయని, ఆర్థిక సుస్థిరతకు బాటలువేసి దేశప్రగతికి చర్యలుచేపట్టినట్లు షెహబాజ్ ఈ సమావేశంలో



పేర్కొన్నారు. కొత్తజనాభా లెక్కల్లో కరాచి జనాభాను తక్కువ లెక్కించారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. కరాచిలో ఇందుకు సంబంధించి నాయకులతో సమావేశం నిర్వహించామని, అందరి సలహాలు సూచనలు తీసుకున్నాకే జనాభా నివేదిక వెల్లడి అవుతుందన్నారు. ప్రస్తుత జాతీయ అసెంబ్లీ కాలపరిమితి ఈనెల 12తో ముగుస్తుందని, అందువల్లనే 9వతేదీనే రద్దుచేయాలని సిఫారసు చేస్తున్నట్లువివరించారు. ప్రతిపక్షనేతతో సంప్రదించిన తర్వాత ఆపద్ధర్మ ప్రధాని పేరును సిఫారసు చేస్తామని చెప్పారు.


# పదేళ్ల బాలికపై స్కూలు ప్రిన్సిపల్ అత్యాచారం

**బెంగళూరు, ఆగస్టు 5:** రాయడం, చదవడం అంతగా రాని ఒక పదేళ్ల బాలికపై ప్రైవేటు స్కూలు ప్రిన్సిపాల్ అత్యాచారం చేసినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు. ఈమేరకు ప్రిన్సిపాల్‌ను పోక్సో చట్టం కింద అరెస్టుచేసినట్లు వెల్లడించారు. స్కూలు ప్రాంగణంలోనే ఈ పదేళ్ల బాలికకకు చదువుపేరుతో మాయమాటలు చెప్పి పక్కనే ఉన్న ఇంటికి తీసుకెళ్లి లైంగింకగా లోబరుచుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. వాస్తవానికి ఆబాలిక డిస్లెక్సియా అంటే రాయ డం, చదవడంలో అంత నేర్పరితనంలేని రుగ్మతతో బాధపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఉదయం 11నుంచి ఒంటిగంట మధ్యలో ఈ సంఘటన జరిగిందని, ఇంటికి వచ్చిన వెంటనే సాయంత్రం నాలుగుగంటలకు ఆమె తల్లి బాలిక ప్రైవేటు భాగాలనుంచి రక్తం వస్తుండటం గుర్తించి బెలినస్ ఛాంపియన్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలుచేయించింది. ఆసుపత్రి వైద్యులు అత్యాచారం జరిగినట్లు గుర్తించి వర్తూరుపోలీసులకు రాత్రి ఏడుగంటలకు సమాచారం ఇచ్చారని వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. స్కూలు పక్కనే ఉన్న తన ఇంటికి బాలికను తీసుకవెళ్లి లైంగిక దాడిచేసాడని, సంఘటన ప్రాంతంలోనే బాలిక నిందితుడిని గుర్తించిందని పోలీసులు తెలిపారు. గడచిన పదేళ్లుగా నిందితుడు ఇదేప్రాంతంలో స్కూలు నడుపుతున్నాడని, తన భార్యతో కలిసి 23 ఏళ్లుగా అక్కడే ఉంటున్నట్లు తెలిపారు. ఆతనికి ముగ్గురు కుమార్తెలు కాగా అందరూ అమెరికాలో స్థిరపడ్డారని పోలీసులు తెలుసుకున్నారు.

# సకాలంలో ఆక్సిజన్ అందక ముగ్గురు నవజాత శిశువులు మృతి

## నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో సంఘటన

## ఆక్సిజన్ పెట్టకపోవడం వల్లనే మృతి: తల్లి అవేదన



మృతిచెందిన శిశువు తల్లి అవేదన దృశ్యం

**నంద్యాల, ఆగస్టు 5, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా సర్వజన ప్రభుత్వాసుపత్రిలో శనివారం కొంత సమయం రోజులోనే ముగ్గురు నవజాత శిశువులు మృతిచెందడం కలకలం రేగింది. అయితే అక్సిజన్ పెట్టకపోవడం వల్లే తమ పాప మృతిచెందిందని తల్లి లక్ష్మీదేవి అవేదన వ్యక్తం చేసింది. అయితే సీరియస్ కండిషన్‌లో ఉన్న శిశువులను అసుపత్రికి తీసుకువచ్చారని తాము ఎన్ని ప్రయత్నాలుచేసినా నవజాత శిశువులను కాపాడలేకపోయామనే ఇందులో తమ తప్పేమీలేదని సూపరింటెండెంట్ ప్రసాదరావు తెలిపారు. దీంతో ఈసంఘటనపై ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే బనగానపల్లె గోరుమానుకొండ గ్రామానికి చెందిన శ్రావణి, గోపి దంపతులకు రెండు రోజుల క్రితం ఇద్దరు కవల పిల్లలను అక్కడే ప్రభుత్వాసుపత్రిలో జన్మించారు. కాగ ఈ కవల పిల్లలకు సీరియస్‌గా ఉండడంతో బనగానపల్లె ప్రభుత్వాసుపత్రి సిబ్బంది మెరుగైన వైద్యం కోసం జిల్లా అసుపత్రి అయిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఈక్రమంలో ఇక్కడి వైద్యులు వైద్యసేవలు చేసినప్పటికి ఒకపాప మృతిచెందగా మరోక పాప కండిషన్ సీరియస్‌గాఉంది. రెండు రోజుల క్రితం నంద్యాల పట్టణానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ రెండు రోజుల క్రితం మాత శిశు కేంద్రంలో ఒకపాపకు జన్మనిచ్చారు. అయితే పుట్టిన చిన్నారి ఆరోగ్యపరిస్థితి సీరియస్‌గా ఉంది. ఈక్రమంలో పాప కోలుకోలేక మృతిచెందింది. వైద్యసిబ్బంది తమ పాపకు అవసరమైన అక్సిజన్ పెట్టకపోవడంతోనే ఈపరిస్థితి ఏర్పడిందని తల్లి లక్ష్మీదేవి మీడియా ముందు అవేదన వ్యక్తం చేసింది. అంతేకాక విజయబాను అనే మహిళ కూడ నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో అడబిడ్డను ప్రసవించారు. అయితే పుట్టిన ఈశిశువు కూడ మృతిచెందింది. ఈవిధంగా ఒకేరోజు ముగ్గురు తల్లులకు గర్భశోకం మిగలడంతో పలువురు అందోళన చెందుతున్నారు. ఈవిషయంపై నంద్యాల సూపరింటెండెంట్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ తక్కువ బరువుతో, గుండె సక్రమంగా లేకపోవడంతో పాటు వివిధ కారణాలతో ఈ శిశువులు మృతిచెందారని తెలిపారు.

# ఏసిబి వలలో విఆర్ఓ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** పూర్వీకుల నుండి వారసత్వంగా సంక్రమించిన భూమిని ఆన్‌లైన్ చేయ దానికి లంచం తీసుకుంటూ ఏసిబి అధికారుల వలలో చిక్కుకున్న ఓ విఆర్‌వో ఉదంతం ఇది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం డి.గురువాయపల్లె రెవెన్యూ పరిధికి విఆర్‌వో వ్యవహరిస్తున్న పిక్కిలి వెంకటేశ్వర్లు గడచిన కొన్ని నెలలుగా సత్యవోలు గ్రామానికి చెందిన గజ్జా శంకరయ్య అనే వ్యక్తిని విసిగించడం ద్వారా అతని ఆగ్రహానికి గురై ఏసిబి వలలో చిక్కుకున్నాడు. గజ్జా శంకరయ్యకు పూర్వీకుల నుండి 68 సెంట్లు భూమి తన తాతయ్య రామయ్యకు సంబంధించి 2.01 ఎకరాలు



మొత్తం 2.69 ఎకరాల భూమిని ఆన్‌లైన్ చేయమని కోరుతూ వచ్చాడు. తనకు రూ.25 వేలు ఇస్తే ఆన్‌లైన్ చేయగలనని చెప్పడంతో స్థానికంగా లేనటువంటి శంకరయ్య తన నిస్సాహాయతను వ్యక్తం చేస్తూ అంత పెద్ద మొత్తంలో ఇచ్చుకోలేనని రూ.15 వేలు ఇవ్వగలనని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ మేరకు మూడు దఫాలుగా రూ.10 వేలు విఆర్‌వో పిక్కిలి వెంకటేశ్వర్లుకు సమర్పించాడు. అయినప్పటికీ తన పని కాకపోవడంతో పదేపదే విఆర్‌వో చుట్టూ తిరిగాడు. మిగిలిన రూ.5 వేలు ఇస్తేనే పని పూర్తి అవుతుందని ఒక నెల క్రితం బాధితునికి చెప్పాడు. దీంతో ఈ నెల 3వ తేదీన ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. 5వ తేదీన మిగిలిన సొమ్మును ఇస్తానని పిక్కిలి వెంకటేశ్వర్లుకు సమాచారం ఇచ్చాడు. ఆ మేరకు 5వ తేదీ శనివారం రూ.5 వేలు పిక్కిలి వెంకటేశ్వర్లుకు స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ఇస్తుండగా అప్పటి దాగా లుంగీలు ధరించి కాపు కాసిన ఏసిబి అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా విఆర్‌వో పట్టుకున్నారు. ఏసిబి డిఎస్‌పి డి.శ్రీనివాసరావు, సి.ఐలు పి.వి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ అపర్ణ, సిహెచ్ శేషు, ఎస్సైలు జిబిఎన్ ప్రసాద్, షేక్ షరీఫ్ సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం దాకా ఎం.ఆర్.వో కార్యాలయంలోనే ఉన్న ఏసిబి అధికారులు తహశిల్ధార్, సిబ్బందిని విచారించారు. దాంతో పాటు కార్యాలయంలోని ఆన్‌లైన్ రికార్డులను పరిశీలించారు. బాధితుడు గజ్జా శంకరయ్య తాలుకూ దస్త్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు విఆర్‌వో వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం నాడు నెల్లూరు ఏసిబి కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు.





# గంజాయి స్మగ్లర్ల తెలివితేటలకు హేట్సాఫ్

**శృంగవరపుకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** గంజాయి స్మగ్లర్లు గంజాయని ఎన్ని విధాలుగైనా తరలించక మానరు. ఒకపక్క పోలీసులకు పట్టుబడుతున్నా గంజాయి అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. శనివారం సాయంత్రం బొడ్డవర ప్రాంతంలో పోలీసులు చెక్‌పోస్టు వద్ద ఓ బోలోరా వాహనంలో సుమారు 290 కేజీలు గంజాయి పట్టుబడింది. అయితే పట్టుబడిన గంజాయి అరుకు ప్రాంతం నుంచి బొలొరో వాహనంలోకి ఎస్.కోట వైపు తరలిస్తుండగా అనంతగిరి మండలం పోలీసులు టాస్క్‌ఫోర్స్‌కు సమాచారం అందడంతో బలోరో వాహనాన్ని చేజింగ్ చేసి బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు వద్ద గంజాయి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. అయితే బోలోరో వాహనంలో ప్లవుడ్ ప్లేటుటులలో గంజాయి ప్యాకెట్లను అమర్చి దర్జగా అక్రమ రవానా సాగుతుండగా వచ్చిన సమాచారం మేరకు పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అనంతగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మొత్తం మీద కనీవినీ రీతిలో గంజాయి అక్రమంగా తరలిస్తుండటం విశేషం.



వెనిజుల ఉపాధ్యక్షురాలు, విదేశాంగ శాఖ మంత్రుల బృందానికి స్వాగతం పలుకుతున్న ఆర్.జె.రత్నాకర్

# రాష్ట్రానికి వరం..పోలవరం: ప్రతిపక్ష నేత చంద్రబాబు

**రేణిగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త:** పోలవరం రాష్ట్రానికి వరమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు అన్నారు. రేణిగుంట పాత చెక్‌పోస్టు సమీపంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో శనివారం చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి ప్రజంటేషన్ విలేకరులతో నిర్వహించారు. అందులో భాగంగా సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిని వివరించారు. గత తెలుగుదేశం పాలనలో జరిగిన అభివృద్ధితో పాటు ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని తెలియజేశారు. ప్రతి అంశాన్ని బిగ్ స్క్రీన్ డిస్ప్లే,ద్వారా వివరించారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి వరమన్నారు. పోలవరాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నదులు అనుసంధానం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో ఐదు పెద్ద నదులు,దాదాపు 69 చిన్న నదులు, ఉప నదులు, వాగులు, వంకలు ఉన్నాయన్నారు. వీటిని అనుసంధానం చేస్తే నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. గోదావరి నది నీరు ప్రతి సంవత్సరం 2000 టీఎంసీల సముద్రంలో కలుస్తుందన్నారు. ఆ నీటిని సక్రమంగా వాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గోదావరి నీటిని రాయలసీమకు తీసుకురావడమే తన జీవితాశయమని ఈసందర్భంగా గుర్తుచేశారు.





మీడియా ప్రజంటేషన్‌లో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, మల్లె మడుగు రిజర్వాయర్ వద్ద చంద్రబాబు

రాయలసీమకు తెలుగుగంగ కాలువ ద్వారా తొలిసారి నీరు ఇచ్చిన ఘనత ఎన్‌టీఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. రాయలసీమకు నీటిసమస్యను తీర్చడానికి సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి కార్యక్రమాన్ని చేస్తుంటే వైసీపీ నేతలు రణభేరి ప్రకటించి తమ రక్తాన్ని పారించే పరిస్థితికి వచ్చారన్నారు. వైసీపీదౌర్జన్యం పరాకాష్టకు చేరడంవల్లే ప్రజా చైతన్యం వచ్చిందన్నారు. దౌర్జన్య కాండలో పోలీసులు సమిధలు కావద్దని హితవు పలికారు. ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. అందు కోసం ప్రజా చైతన్య తీసుకురాడం ప్రతిపక్ష నేతగా తన బాధ్యత అన్నారు. 90 శాతం నీటి ప్రాజెక్టు పనులను టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. మిగిలిన 10 శాతం పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిం దన్నారు. తమ ప్రభుత్వంలో మొత్తం బడ్జెట్‌లో సాగునీటి కోసం 9.63 శాతం కేటాయించామని, ప్రస్తుత ప్రభుత్వం 2.35 శాతం కేటాయించడాన్ని తప్పు పట్టారు. ఆ తరువాత చంద్రబాబు పార్టీ నేతలతో కలసి కరకంబాడి మండలంబాలాజీ రిజర్వాయర్‌ను పరిశీలించారు. నిర్వాసి తులు, రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఆపై రేణిగుంట పాత చెక్‌పోస్టు సమీపంలోని హోటల్‌కు చేరుకుని భోజనాధి కార్యక్రమాలు పూర్తి చేసుకుని శ్రీకాళహస్తి బయలుదేరి వెళ్లారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో రేణిగుంట మండలంలో చంద్రబాబు పర్యటన ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమాల్లో మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, ఎస్.వి.నాయుడు, పులివర్తినాని, జిల్లానాయకులు నరసింహయాదవ్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి, శ్రీధర్‌వర్మ, నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, స్థానిక నేతలు ముని చంద్రారెడ్డి, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి,చిన్నారెడ్డి, మహబూబ్ బాషా, వెంకటేష్ చౌదరి, కొరియర్ రవి, నెల్లూరు సుబ్రహ్మణ్యం, అడ్వకేట్ ఉదయభాస్కర్, గజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

# 175వ రోజుకు చేరిన లోకేష్ 'యువగళం' పాదయాత్ర

## సమస్యలపై వినతిపత్రం అందించిన ప్రజానీకం



లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజానీకం

**వినుకొండ,ఆగస్టు5,ప్రభాతవార్త:** నాలుగేళ్ళ జగన్ పాలనలో దగా పడ్డాం, ఎన్నికల ముందు చెప్పింది ఒకటి అధికారంలోకి వచ్చాక చేసేది మరొకటి జగన్‌ను నమ్మి మోసపోయాం మీరైనా మమ్మల్ని ఆదుకోండయ్యా అంటూ వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వారి బాధను లోకేష్ ముందు వ్యక్తం చేస్తున్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు నీరాజనం పడుతున్నారు. 175వ రోజు వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలంలో పాదయాత్ర కొనసాగింది. ప్రతి గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి లోకేష్‌ను కలిసి వారి సమస్యలు తెలియజేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని చెప్పారు. అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు అందడం లేదని మొరపెట్టుకున్నారు. అలాగే బొమ్మరాజుపల్లి గ్రామంవద్ద సుగాలీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగాలీ నాయకులు, ప్రజలు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. పిల్లలు చదువుకునేందుకు స్కూళ్ళ లేవు, తాగేందుకు తాగునీరు లేవు, రోడ్లు సరిగా లేవు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేవు అని చెప్పొకొచ్చారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. గిరిజనుల భూములను ధౌర్జన్యంగా అధికార పార్టీ నాయకులు లాక్కుంటున్నారు. వారిపై చర్యలు తీసుకోవడం లేదు. తండాల్లో తీవ్రంగా అనారోగ్య సమస్యలు ఉన్నాయి దగ్గర్లో హెల్త్ క్లినిక్ కూడా లేవు. ఉండటానికి ఇళ్ళు లేవు, మరుగుదొడ్లు లేవు, తాగు, సాగు నీరు అందడం లేదంటూ చెప్పారు. లోకేష్ మాట్లాడుతూ జగన్ దుర్మార్గ పాలనలో సుగాలీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. తాగేందుకు గుక్కెడు నీళ్ళు కూడా దొరకడం లేదన్నారు. పంచాయితీ నిధులు అన్ని బొక్కెస్తున్నారన్నారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు. చంద్రబాబు హయాంలో తండాల రూపురేఖలు మార్చామన్నారు. వాటర్‌గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరు అందించాం. గిరిజన విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ అమలు చేశాం. ఉద్యోగాలు భర్తీ చేశాం ఉపాధి కల్పించాం జగన్ వచ్చి అన్ని నాశనం చేశాడు మళ్ళీ తెదేపా అధికారంలోకి వస్తుంది గిరిజన సమస్యలన్నింటిని పరిష్కరిస్తాం అని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ తెదేపా హయాంలో గిరిజన తండాలు సర్వతోముఖాభివృద్ధి చెందాం. పంచాయితీరాజ్ మంత్రిగా లోకేష్ తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారని జగన్ గిరిజనులను మోసం చేశారన్నారు.

# నీచరాజకీయాలు చంద్రబాబుకు అలవాటే

## మంత్రి పెద్దిరెడ్డి ఘాటు విమర్శలు



**అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త బ్యూరో:** ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుకు నీచ రాజకీయాలు తొలి నుంచి అలవాటేనని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఘాటుగా విమర్శించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన ఘటనకు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రధాన కారణమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. అనంతపురంజిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కళ్యాణదుర్గం, గుంతకల్లు నియోజకవర్గాల సమీక్ష సమావేశాన్ని శనివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ గౌతమి, జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు, ఎంపి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గ సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాల సమీక్షలు పూర్త అయ్యాయని, రానున్న రోజుల్లో మిగిలిన నియోజకవర్గాలు సమీక్షలు పూర్తి చేస్తామన్నారు. ప్రధానంగా పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా మన్ననలు చూరగొంటు న్నారన్నారు. రాష్ట్రంలో రాజకీయంగా ఇక పోటీ పడలేమని భావించిన చంద్రబాబు నాయుడు పుంగనూరు ఘటనకు తెరలేపారన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు చంద్రబాబుకు అలవాటేనని విమర్శించారు. కాలేజీ రోజుల నుంచి చంద్రబాబు నాయుడుకు నేనే టార్గెట్ అని ఆరోపించారు. మా ప్రాంతంలో 3 ప్రాజెక్టుల నిర్మాణాలు చేపడుతుంటే తనకు మంచి పేరు వస్తుందన్న బాధతో కేసులు వేయిస్తూ ఆ నిర్మాణాలు ఆపివేయించారని విమర్శించారు. హంద్రీనీవా పనులు చేసేది ఎన్‌సిపి కంపెనీ అని అది కూడా నాపైనే వేసి నింద మోపాలని చూస్తున్నారన్నారు. రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన టీడీపీ నేతలు ఏ మని ఫిర్యాదు చేశారని, టీడీపీ వారు పోలీసులను కొట్టామని ఫిర్యాదు చేశారని ఎద్దేవా చేశారు. పుంగనూరులో బైపాస్‌లో వెళ్తామని పోలీసులకు రోడ్‌మ్యాప్ ఇచ్చిన టీడీపీ నేతలు ఉన్నఫలంగా పుంగనూరు టౌన్‌లోకి వెళ్లాలని చూశారన్నారు. ఉన్నట్టుండి రూటు మారితే చంద్రబాబునా యుడుకి ఏమైనా జరుగుతుందన్న భయంతో పోలీసులు అనుమతించ లేదన్నారు. అయితే టీడీపీ కార్యకర్తలను చంద్రబాబు రెచ్చగొట్టి పోలీసులపై దాడికి ప్రేరేపిం చారని ఆరోపించారు. కాన్వాయ్‌లో వచ్చే టప్పుడు తుపాకులు, రాళ్లు తెచ్చుకు న్నారని పేర్కొన్నారు. చంద్రబాబు వైఖరిని దిగజారుడు రాజకీయాన్ని రాష్ట్ర ప్రజ లంతా చూస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం, గుంతకల్లు నియోజకవర్గంలోని రైతులకు డ్రిప్ పరికరాలను పంపిణీ చేశారు. సమావేశంలో పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభం

**జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల విభజనలో విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి వచ్చిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనాన్ని శనివారం విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, ప్రభుత్వవిప్-ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ప్రారంభించారు. జిల్లాల విభజనలో జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు, నందిగామ సర్కిల్ ప్రాంతాలు విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మిళితమయ్యాయి. జగ్గయ్యపేట పట్టణ జనాభా దాదాపు 60 వేలకు చేరుకోగా, చుట్టుప్రక్కలగల గ్రామాల నుండి నిత్యం వేలాదిమంది జగ్గయ్యపేట పట్టణానికి జీవనోపాధులు, వ్యాపారాల నిమిత్తం విచ్చేస్తుండగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోంది. ఈనేపథ్యంలో ఇటీవల పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి విచ్చేసిన హోం మంత్రి తానేటి వనితకు ప్రభుత్వవిప్-ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పట్టణంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేయాలని వినతిపత్రం అందజేశారు. తదనంతరం ప్రభుత్వవిప్ ఉదయభాను ఉన్నతాధికారులను కోరగా వెంటనే ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు అనుమతి ఇవ్వటంతోపాటు పది మంది పోలీస్‌సిబ్బందిని ఏర్పాటుచేశారు. ఈక్రమంలో శనివారం పాత ఎన్ఎస్‌పి కాలనీలో ఖాళీగావున్న భవనంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ నిర్వహణకు విప్ ఉదయభాను సూచించిన వెంటనే పోలీస్‌శాఖ అధికారులు తగిన ఏర్పాట్లుచేశారు. ఈప్రాంతంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటతో రాష్ట్ర డిజిపికి, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభానుతో నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా చర్చించి తక్కువ వ్యవధిలోనే ఈపోలీస్‌స్టేషన్‌ను మంజూరు చేయించారు. ప్రజలకు మెరుగైన పోలీస్‌సేవలు అందించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నామని, ఎంఎల్‌ఏ ఉదయభాను సహకారంతో ఇక్కడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేసుకున్నామని కమిషనర్ కాంతి రాణా టాటా అన్నారు. ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ తాను అభ్యర్థించిన వెంటనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఈ




జగ్గయ్యపేటలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ భవన ప్రారంభోత్సవంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా,ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను.

పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేయటం తనకు సంతోషం కలిగిస్తుందన్నారు. తమకు సిబ్బంది లోటు లేకుండా ఖాళీగావున్న పోస్టులను భర్తీచేయటంతోపాటు, సిబ్బంది సంఖ్య కూడా పెంచటం వలన శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుశాఖకు వెసుబాటుగా ఉంటుందని సూచించారు. కాగా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసరావును తమ సమక్షంలోనే ఎస్‌హెచ్‌ఓ కుర్చీలో కమిషనర్ కాంతి రాణా టాటా కూర్చోబెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, యార్డు ఛైర్మన్ ముత్తినేని విజయశేఖర్, డిసిపి వేజెండ్ల అజిత, ట్రాఫిక్ ఏడిసిపిడి ప్రసాదు, నందిగామ ఏసిపి కె జనార్ధననాయుడు, స్థానిక సిఐ ఎం జానకిరామ్, సిఐలు జెఆర్‌కె హనీఫ్, ఐ నాగేంద్రకుమార్, ఎస్ఐలు బివి రామారావు, అభిమన్యు, చిల్లకల్లు ఎస్ఐ కృష్ణబాబు, ట్రాఫిక్ ఏఎస్ఐ శంకర్, మున్సిపల్ వైసిపి కౌన్సిలర్లు వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రామయ్య, పందుల రోశయ్య, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రం బాగుపడదు: టీడీపీ ఎంపీ కేశినేని నాని

## చంద్రబాబుపై జరిగిన దాడిని ప్రధాని దృష్టికి తీసుకుని వెళ్తాం



**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రం బాగుపడదని విజయవాడ టీడీపీ పార్లమెంటు సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) వ్యాఖ్యానించారు. రైతులకు రాయితీపై మూడో విడత ట్రాక్టర్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ సంక్షేమం ఏమీ జరిగిందనేది తరువాత విషయం అన్నారు. శాంతి భద్రతల విషయంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం విఫలమైందన్నారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుపై దాడి ఏమిటన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై తమ పార్టీ ఇతర పార్లమెంటు సభ్యులతో కలిసి ప్రధాని నరేంద్రమోడీకి వివరిస్తామన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉండేదన్నారు. ఆయన వెంటనే నియంత్రణలోకి వచ్చాయన్నారు. ఉగ్రవాదులను ప్రోత్సహించిన పాకిస్తాన్ దేశం కుడా చివరకు శాంతి భద్రతలు లేకపోవడంతాపై దేశం బిచ్చమెత్తుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఐపీఎస్ అధికారులు సైతం ట్రాన్స్‌పర్ల భయంతో వైకాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు వింటున్నారు. చంద్రబాబు నాయుడని ఆయనపై దాడిని సహించమన్నారు. నచ్చని విధానాలను ఖండించామే తప్ప చంద్రబాబు తమకు నాయకుడన్నారు. ఆయనపై దాడులు చేస్తే ఏలా ప్రేక్షక పాత్ర వహిస్తామనా న్నరు. ఆయన తమ్ముడి విజయ వాడ పార్లమెంటు టీడీపీ అభ్యర్థిత్వం ఖరారైనట్లు చెబుతున్నారని ప్రశ్నిస్తే అది జరిగినప్పటి మాట కాదా ? అన్నారు. నాని చంద్రబాబు ఢిల్లీ పర్యటన సందర్భంలో ఆయన బాధ్యతాయుతంగా చంద్రబాబుతో వ్యవహరిస్తున్నారు., ఓ మాజీ మంత్రి, ఎంఎల్‌సీలపై ఉన్న అంతర్గత గొడవలు కారణంగానే వారిపై దురుసుగా వ్యవహరిస్తున్నారని ఇప్పుడు టీడీపీ కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది

## ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్.



చంద్రబాబుపై దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తంచేస్తున్న మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ హింస రోజురోజుకు పెరిగిపోతోందని, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆందోళన వ్యక్తంచేశారు. పుంగనూరులో చంద్రబాబుపై జరిగిన దాడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దాష్టికాన్ని రుజువుచేస్తోందని, దాడులకు తెగబడుతున్న వారికి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లింపు తప్పదని హెచ్చరించారు. శనివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో వైఎస్‌ఆర్‌సిపి గూండాల రాళ్ళదాడిని ఖండిస్తూ నలుపురంగు బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన నిరసన సభలో రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ చంద్రబాబు పుంగనూరు పర్యటనలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గూండాలు బరితెగించి దాడులు చేయటం, జెడ్ ప్లస్ కేటగిరిలోవున్న నాయకునిపై ప్రతి పర్యటనలోనూ వైఎస్‌ఆర్‌సిపి అల్లరిమూకలు దాడులు చేయటం రివాజుగా మారిపోయిందని ఆరోపించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా అధికార పక్షానికి కొమ్ముకాస్తుండటం దారుణమన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ, నూకల కుమారరాజు, గట్టిడి దుర్గాప్రసాదు, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, కానూరి కిషోర్, అట్లూరి వెంకటేశ్వరరావు, కొలుకుశేషగిరిరావు (చిన్నా), కళాయణం సోదరులు, సయ్యద్ అన్వర్, కన్నెబోయిన రామలక్ష్మి, గద్దె రాజ్యలక్ష్మి, నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, సామినేని మనోహర్, వేదులాపురి అలేఖ్యా సైదా, కర్ల శాంతకుమారి, జోజి, గెల్లా సంధ్యారాణి, వైకుంఠేశ్వరరావు, కసుకుర్తి శ్రీనివాసరావు, పున్నా ఉపేంద్ర, తదితరులుపాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో విచ్చలవిడిగా అనధికార లేఅవుట్లు

## ఆగ్రహం వ్యక్తంచేసిన మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** అనధికార లేఅవుట్లతో మున్సిపాలిటీకి లక్షల రూపాయల ఆదాయం సమకూరకుండా అవినీతికి పాల్పడుతున్న వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటంలేదు, తక్షణమే నోటీసులు జారీచేసి అక్రమార్కుల ఆటకట్టించాలని, అక్రమ లేఅవుట్లపై సమగ్ర నివేదికను రూపొందించాలని మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో అనధికార లేఅవుట్ల నిగ్గుతేల్చేందుకు మున్సిపల్ సిబ్బంది, పలువురు కౌన్సిలర్లతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలనచేశారు. ఈసందర్భంగా ఛైర్మన్ రాఘవేంద్ర విలేకరులతో మాట్లాడుతూ విష్ణుప్రియనగర్‌లో ఏర్పాటుచేసివున్న అనధికార లేఅవుట్స్‌ను తనిఖీచేశారు. మున్సిపల్ అనుమతి లేకుండా అనధికారంగా జరిగే ప్లాట్ల వ్యాపారాల్లో కొనుగోళ్ళు చేసే వారు నష్టపోతారని, లేఅవుట్ కాని వెంచర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. అక్రమలేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు గింజుపల్లి వెంకట్రామయ్య, పందుల రోశయ్య కూడా కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మనోహర్,రోశ్య, డిఇ శివకోటేశ్వరరావుపాల్గొన్నారు.



అక్రమ లేఅవుట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

# బాబా మహాసమాధిని దర్శించుకున్న వెనిజులా ఉపాధ్యక్షురాలు



**పుట్టపర్తి, ఆగస్టు 5, ప్రభాతవార్త:** వెనిజుల దేశం ఉపాధ్యక్షురాలు డెల్సి ఎలోయిన రోడ్రిజ్, ఆ దేశ విదేశాంగ మంత్రి కాపయా రోడ్రిజ్‌లు భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. భారత్ వెనుజుల దేశాల మధ్య జి20 సదస్సులో పాల్గొనేందుకు వారు విచ్చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసేందుకు జి20 సదస్సు వేదికగా ముఖ్యభూమిక పోషించనుంది. ఆ పర్యటనలో భాగంగా శనివారం ప్రత్యేక విమానం ద్వారా సత్యసాయి విమానాశ్రయంలో దిగారు. అక్కడ ఆ దేశ ఉపాధ్యక్షురాలు, మంత్రుల బృందానికి శ్రీ సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ఘనస్వాగతంపలికారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన కారులో ప్రశాంతి నిలయం చేరుకున్నారు. స్థానిక శాంతి భవన్‌లో కాసేపు విడి చేసిన అనంతరం సాయికుల్వంత్ సభా మందిరం చేరుకున్నారు. అక్కడ బాబా మహాసమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ప్రణవిల్లిచేతులు జోడించి ప్రార్థించారు. అక్కడే కాసేపు ఆశీనులై ప్రార్థనలు చేసుకున్నారు. రోడ్రిజ్ మాట్లాడుతూ, బాబా వారి దయ వల్ల ప్రశాంతత పొందుతున్నానన్నారు. 2019 అక్టోబర్ 29న చివరిగా ప్రశాంతి నిలయంను సందర్శించామని, జ్ఞాపకాన్ని నెమరువేసుకున్నారు. ఆర్.జె.రత్నాకర్‌తో వారు కాసేపుచర్చించారు. వారికి ఆయన బాబా చిత్రపటాలను బహూకరించారు.





# నారా చంద్రబాబుపైన దాడి ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ

## టీడీపీ పార్లమెంటరీ ఇంచార్జి శ్రీభరత్

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఇది ప్రజాస్వామ్యమా లేకా రాచరికమా... తెలుగుదేశం ప్రభంజనం తట్టుకోలేకే ఈ దాడులు... పోలీసుల ఏకపక్ష ధోరణి మార్చుకోవాలి. పుంగనూరులో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై దాడి ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని విశాఖపట్నం తెలుగుదేశం పార్లమెంటరీ ఇంచార్జి శ్రీభరత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభంజనం తట్టుకోలేక వైసీపీ ఇలాంటి దాడులకు ఎగబడుతోంది అని అయన అన్నారు. పోలీసులు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని ఈ పద్ధతిని మార్చుకోవాలి అని శ్రీభరత్ అన్నారు. పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళతాం విశాఖపట్నం తెలుగుదేశం పార్లమెంటరీ ఇంచార్జి ఇంచార్జి భరత్ రాబోయే రోజుల్లో వైసీపీ వాళ్ళు మరిన్ని దాడులకు తెగబడతారని పోలీసులు అవి నియంత్రించి రాష్ట్రంలో శాంతి భద్రతల పైన దృష్టి పెట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అని ఆయన అన్నారు. వైసీపీ గత నాలుగేళ్లుగా కనీసం నీటి ప్రాజెక్టులపైన దృష్టి పెట్టలేదని దీనిని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని తెలిపారు.

# రక్తపాతం లక్ష్యంగా చంద్రబాబు స్కెచ్

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టించి లాభపడాలని ప్రతిపక్ష నేత చంద్రబాబు స్కెచ్ వేశాడని ప్రాజెక్టుల పరిశీలన ముసుగులో భారీ కుట్రకు తెరలేపాడని విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా శనివారం ఆయన ఈ అంశంపై తెలుగుదేశం అధినేతపై ఘాటుగా స్పందించారు తన పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి గొడవలతో లబ్ది పొందాలనే వ్యూహరచన చంద్రబాబు దిగజారుడు తనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. బీరు సీసాలు, కర్రలు రాళ్లతో పోలీసులపై దాడి చేయించాడని చెప్పారు. చంద్రబాబు సృష్టించిన అల్లర్లలో రెచ్చిపోయిన టీడీపీ మూకలు రెండు పోలీసు వాహనాలను తగులబెట్టాయని అన్నారు. 27మంది పోలీసులు అలాగే 50 మంది వైఎస్సార్సీపీ కార్య కర్తలకు తీవ్రంగా గాయపడ్డారని అన్నారు.

### చంద్రబాబును అవకాశవాది గానే గుర్తిస్తున్న తెలుగు రాష్ట్రల ప్రజలు

రాయలసీమ కోస్తాంధ్ర చివరకు ఆయన నివాసం ఉంటున్న హైదరాబాద్ వాసులు కూడా చంద్రబాబును మనిషిగా భావించడంలేదని తమకు ద్రోహం చేసిన అవకాశవాది గానే అందరూ భావిస్తున్నా రని అన్నారు. ఆయన వ్యాపారాల కోసం అతని సన్నితులు కొద్దిమంది సమూహం కోసమే అధికారంలో ఉన్ననాళ్లు ప్రయాస పడి ఇప్పుడు కబుర్లు చెబితే ప్రజలు నమ్మరని తెలుసుకోవాలన్నారు. తోడేళ్లు నక్కలు ఎప్పుడూ సింహంలా గర్జించాలని చూస్తాయి. అయితే జన్మత, వచ్చిన ఊళ ఎంత ప్రయత్నించినా పోదని అన్నారు. అలాగే విపక్షనేత చంద్రబాబు కూడా సింహంలా మారాలని ఆశపడుతున్నాడని అయితే 14ఏళ్ళు సిఎంగా ఉన్నప్పుడే కాలేకపోయాడని ఇప్పుడు కొత్తగా సింహం ఎలా అవుతాడని అన్నారు.

### అసైన్డ్ భూముల లబ్దిదారులకు యాజమాన్య హక్కులు

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మిగతా 11లో

# పార్కు అభివృద్ధికై శ్రీకారం చుట్టిన మాజీ మంత్రి ముత్తంశెట్టి



విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పరిధిలో గల మధురవాడ జోన్ 8వ వార్డు ఎండాడ వైయల్పి లే అవుట్ సాంస్కృతిక స్కూల్ వద్ద అంచనా విలువ 134.00 లక్షలు రూ. నిధులతో పామ్ గార్డెన్ థీమ్ పార్క్ అభివృద్ధి మౌళిక సదుపాయాలు కల్పించుటకై మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఆయన పార్కును సందర్శించి పరిస్థితులు అర్ధం చేసుకొని మౌళిక సదుపాయాలు రూపకల్పనను ఏ విధంగా చేయాలో అధికారులు నాయకులతో చర్చించడం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు జీవీఎంసీ 8వ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధికి సహకరించండి

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

పార్కుల అభివృద్ధికి సహకరించాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ నగరంలోని పార్కుల అసోసియేషన్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన జివిఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నగరంలో పార్కుల అసోసియేషన్ సభ్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కుల అభివృద్ధికి సహకరించాలని రెసిడేన్సియల్ అసోసియేషన్ సభ్యులను కోరారు. జివిఎంసీ పరిధిలో సుమారు 143 పార్కులు ఉన్నాయని వాటిలో దాదాపు 80 పార్కులు అసోసియేషన్ సభ్యులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మిగిలిన పార్కులను ఆయా ప్రాంత రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు దత్తత తీసుకొని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు పార్కుల అభివృద్ధికి జివిఎంసీ సహకరిస్తుందని వాటి నిర్వహణ ఆయా ప్రాంత రెసిడేన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులే చూడాలని కోరారు. వాటి నిర్వహణ కొరకు నామమాత్రపు ఎంట్రీ ఫీజు వసూలు చేస్తే ఏవిధంగా ఉంటుందని సభ్యులు సూచించాలన్నారు. పలు పార్కుల అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పార్కుల అభివృద్ధికి కమిషనర్ ప్రత్యేక దృష్టి చారిస్తున్నారని అందుకు కమిషనర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఆహ్లాదం కొరకు పార్కులో ఎంతో ఉపయోగపడతాయని వాటి నిర్వహణ కొంత ఇబ్బంది అయినప్పటికీ అసోసియేషన్ సభ్యుల సహకారంతో వాటిని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పార్కులో మౌలిక వసతులు కల్పిస్తే ఎంట్రీ ఫీజు వసూలు చేయవచ్చుని చిన్న చిన్న పార్కుల్లో అది సాధ్యం కాకపోవచ్చు అన్నారు. అనంతరం పార్కుల అసోసియేషన్ సభ్యులు పార్కులోని సమస్యలపై కమిషనర్‌కు వినతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిడి (హార్టికల్చర్) దామోదరరావు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జివిఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# 76వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ గొలగాని హారి వెంకటకుమారి



11లో

# పవన్ పర్యటనను అడ్డుకుంటే...

## అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి పరుచూరి భాస్కర్ స్వీట్ వార్నింగ్



విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపీ హవా నడుస్తుందని అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి పరుచూరి భాస్కర్ అన్నారు. మీ ఇంటికి మా ఇళ్లు ఎంత దూరమో, మా ఇంటికి మీ ఇళ్లు అంతే దూరం అని, 8 నెలల వరకు ఈ హవా నడుస్తుందని అన్నారు. 8 నెలల తర్వాత ఇదే రాష్ట్రంలో మీరు కూడా బతకాలన్నది గుర్తు పెట్టుకోండి దానికి తగినట్టు ప్రవర్తించాలి గాని మీ నాయకులు ఏవో చెప్పారని ఇష్టం వచ్చినట్టు బీరు కాయలు, సోడా బుడ్డీలు, రాళ్లు, ఇసుక వేసెద్దామని అంతే మాత్రం మీకు మళ్లీ మళ్లీ చెబుతున్నాం. మావాళ్లు మా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చెప్పిన మాటకు కట్టుబడి ఉంటాం. అది మాత్రం రేపు మితిమీరితే ఆయన మాటలు కూడా వినకుండా తిరగబడడానికి విశాఖ జిల్లా మొత్తం జనసైనికులు రెడీగా వున్నారని ఈ సందర్భంగా పరుచూరి భాస్కర్ తెలిపారు.

# నేడే హ్యాండ్‌లూమ్ వాక్

## - కంచి కామాక్షి సిల్క్స్ ఆధ్వర్యంలో...





విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

కంచి కామాక్షి సిల్క్స్ ఆధ్వర్యంలో ఆదివారం హ్యాండ్‌లూమ్ వాక్ నిర్వహిం చనున్నారు. ఈ వాక్‌థాన్ పాల్గొనే వారందరూ ఉదయం 5.45 గంటలకు విశ్వప్రియ ఫంక్షన్ హాల్‌కు రావాలని అభ్యర్థించారు. వార్మ్ ఆప్ నేషన్ జుంబా కార్యక్రమం ఉదయం 5.45 గంటలకు ప్రారంభమవుతుందని ఉదయం 6.30 గంటలకు ముఖ్యఅతిధులుగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, వైస్ ఛాన్సలర్ ఆఫ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఢిల్లీ కరణం మల్లీశ్వరీ పాల్గొంటారని తెలిపారు. వారి చేతుల మీదుగా ఫ్లాగ్‌ను ఆవిష్కరిస్తారు. విశ్వప్రియ ఫంక్షన్ హాల్ నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుంది. 7.30 గంటలకు విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వద్ద నడక ముగుస్తుంది. చేనేత కార్మికులను ముఖ్యఅతిధిగా సత్కరిస్తారు. ఉదయం 8 గంటల వరకు సర్టిఫికేట్లు అల్పాహారం కిట్‌ల పంపిణీ వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 8.30 నిమిషాలకు ముగుస్తుందని సిఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ జ్యూవలరీ ప్రైవేట్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆకట్టుకున్న 'డైలాగ్ విత్ భరత్' కార్యక్రమం

## స్థానిక యువతతో చర్చాగోష్ఠి నిర్వహించిన శ్రీభరత్ - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు





విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

విశాఖపట్నం తెలుగుదేశం పార్లమెంటరీ ఇన్‌చార్జి శ్రీభరత్ శనివారం సాయంత్రం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం వద్ద స్థానిక యువతతో 'డైలాగ్ విత్ భరత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారు, ఉపాధి అవకాశాల కల్పనపై భరత్ మాట్లాడారు.

### క్వాలిటీ ఎడ్యుకేషన్ కల్పించడం అతిపెద్ద లక్ష్యం విశాఖపట్నం తెలుగుదేశం పార్లమెంటరీ ఇన్‌చార్జి శ్రీభరత్ ..

ప్రస్తుతం ఎంతోమంది యువత ఇంజనీరింగ్ చేసినా సరే నిరుద్యోగం పెరిగిపోవడానికి ముఖ్యకారణం క్వాలిటీ ఎడ్యుకేషన్ లేకపోవడం అని శ్రీభరత్ అన్నారు. నైపుణ్యం కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.

### ఉచిత పథకాలు ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయి.

ఉచిత పథకాలు ప్రజలను అంధకారంలోకి నెట్టేస్తున్నాయి అని, ప్రస్తుత ప్రభుత్వం ఇదే కోవలో వెళ్తోంది అని శ్రీభరత్ అన్నారు. ప్రజలు ఎదిగే విధంగా పథకాలు ఉండాలి అని కానీ ఈ ప్రభుత్వం అందరినీ అంధకారంలో తోసేస్తుంది అని ఆయన అన్నారు.

### విశాఖపట్నం స్టార్ట్ అప్ హాబ్ కింద మారాలి

విశాఖ అభివృద్ధి కోసం కొత్త కంపెనీలను విశాఖకు తీసుకురావాలి అని అప్పుడే విశాఖపట్నం అభివృద్ధి చెందుతుంది అని శ్రీభరత్ అన్నారు.

# నల్లరాయి క్వారీ తవ్వకాలకు ససేమిరా?

## - ప్రజల జీవితాలపై, పర్యావరణంపై ప్రభావం చూపించే అక్రమ క్వారీ తవ్వకాలకు మేం వ్యతిరేకం : రింతాడ పంచాయితీ ప్రజలు - క్వారీ తవ్వకాలకు పంచాయితీ తీర్మానాలు చేయబోం : రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి - పాలకవర్గ ప్రజాప్రతినిధులు సహకరిస్తే ఇళ్ళను ముట్టడిస్తాం



11లో



# విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) సదస్సులు



విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి ఏలూరు సర్కిళ్లలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సదస్సులు నిర్వహిస్తున్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కర వేదిక (సిజిఆర్ఎఫ్) చైర్‌పర్సన్ విశ్రాంతి జడ్జి బి.సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం సర్కిల్ విశాఖపట్నం సర్కిల్ (అనకాపల్లి డివిజన్ యలమంచిలి సబ్ డివిజన్ ప్రత్తిపాడు సబ్ డివిజన్ ఏలూరు సర్కిల్ (జంగారెడ్డి డివిజన్ తేదీ సెప్టెంబర్ 23, కార్యాలయంల్లో ఉదయం 10.30 వరకు జరిగే సదస్సుల్లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు హెచ్చుతగ్గులు బిల్లుల సమస్యలు కొత్త సర్వీసుల జారీలో జాప్యం పేరు మార్పిడి విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను చైర్‌పర్సన్ సిజిఆర్ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపార. ఈ సదస్సుల్లో చైర్‌పర్సన్ బి సత్యనారాయణతో పాటు సిజిఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్ హరిబాబు డా.రాయసం సురేంద్రకుమార్ పాల్గొంటారు.

# వెంకన్న సన్నిధిలో భక్తుల సందడి



## అన్నదానానికి విశేష స్పందన

నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వరస్వామి వారి క్షేత్రంలో ప్రతిశనివారం నిర్వహించే అన్నదానానికి విశేష స్పందన లభిస్తుంది. అధిక శ్రావణ మాసంలో కూడా పెద్దసంఖ్యలో భక్తులు ఈ ఆలయానికి వస్తున్నారు. ఈ కారణంగానే ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. శనివారం సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా, కాకినాడ జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఆలయప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు పర్యవేక్షణలో ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదం విశేషంగా అందజేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం దాదాపుగా 500 మంది భక్తులకు ఆలయప్రాంగణంలో అన్నప్రసాదాన్ని పంపిణీచేశారు. భక్తులు దాతల సహకారంతో ప్రతిశనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చేభక్తులు ముఖ్యంగా పిల్లలు వృద్ధులు కూడా ప్రతిశనివారం మధ్యాహ్నం అన్నప్రసాదం ఇవ్వడం వల్ల ఎంతో సంతృప్తివ్యక్తంచేస్తున్నారు. అంతకుముందు కొండపై ఉన్న స్వామివారి నిజరూపానికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కింద ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి ఉభయదేవేరులతో కూడిన స్వామివారి ఉత్సవ మూర్తులను పుష్పమాలలు పట్టువస్త్రాలతో అలంకరించి ధూపదీప నైవేద్యాలు నీరాజన మంత్ర పుష్పాలు బాలభోగ రాజభోగ నివేదనలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల తాకిడితో ఆలయం కళకళ లాడింది. ఇందులో ఆలయ అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు దేవస్థానం సిబ్బంది కొర్లాపు మహేష్, రావూరిసురేష్, గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెదరామభద్రపురం జెడ్‌పిహెచ్‌లో ఆటల పోటీలు



పాయకరావుపేట రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పెదరామభద్రపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోడిశ్రీనివాసరావు ఈనెల 15వ తేదీన జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు శనివారం ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ పోటీల్లో భాగంగా విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వరుసల వంటాలు తదితర పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయులు పేకేరామారావు ఆలాగే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాలురకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా వివిధ జట్ల కెప్టెన్‌లను ప్రధానోపాధ్యాయులు కోడిశ్రీనివాసరావు పరిచయం చేయగా టాస్‌వేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గనపాల వెంకటేశ్వరరావు, ఐశ్వార్‌రావు, ఎలీశానాయుడు, జెనత్యనారాయణ, ఆర్ దుర్గారావు, వైకేశ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్నేహానికి చిహ్నంగా శిల్పి దార్ల రవి కళాకృతి



నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని శిల్పిదార్లరవి చెక్కపై స్నేహానికి చిహ్నంగా రూపొందించిన కళాకృతి అందరినీ ఆకట్టుకుంది. శిల్పిదార్లరవి శిల్పకళాచాతుర్యం పట్ల అంతా అభినందించారు. చెక్కపై ఈ కళాకృతి చెక్కేందుకు ఒక గంట సమయం పట్టినట్లు శిల్పకళాకారుడు దార్లరవి తెలియజేశారు.

# శాంతియుతంగా నిరసన చేస్తామంటే అడ్డుకుంటారా

## పోలీసుల తీరుపై టిడిపి అధ్యక్షులు చిట్టిబాబు ఆగ్రహం



పాయకరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త

టిడిపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యాత్రను అడ్డుకుని దౌర్జన్యంకు పాల్పడ్డ వైసిపి ప్రభుత్వానిని వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన చేస్తుంటే పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా టిడిపిని అడుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి పిలుపు మేరకు చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంతో టిడిపి ఆఫీసులో శాంతియుతంగా నిరసన తెలియజేశారు. విలేకరుల సమావేశంలో చిట్టిబాబు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు చేస్తున్న పెన్నా టూ వంశధార యాత్ర సక్సెస్ చూసి కొన్నిప్రాంతాల్లో ప్రభుత్వం పర్మిషన్ కూడా ఇవ్వడంలేదని అన్నారు. వంద్రబాబు యాత్ర అడ్డుకుని ప్రభుత్వం వైసిపి కార్యకర్తలు నాయకులను చేయడమే కాకుండా పోలీసులు కూడా అడ్డుకుని ప్రభుత్వ చేశారని ఇందులో భాగంగా టిడిపి నాయకులు కార్యకర్తలపై రాళ్ళువిసిరి దాడికి గాయపరిచారన్నారు. ఈ రాళ్లదాడిని అడ్డుకున్న టిడిపి కార్యకర్తలపై వైసిపి కార్యకర్తలు దాడిచేసి తిరిగి టిడిపి కార్యకర్తలు దాడిచేసారని వైసిపి తప్పుడు ప్రచారం నిర్వహిస్తుందన్నారు. ఈ రాళ్ళదాడిలో గాయపడిన వారందరికీ తమపూర్తి సానుభూతి తెలియచేస్తున్నామన్నారు. ఆనాడు ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశం గుర్తుంచుకోకుండా టిడిపి అధినేత యాత్రలను అడుగడుగునా అడ్డుకుంటూ పర్మిషన్ ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో టిడిపిపట్టణపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, పల్లా విలియంకేరీ, నామవరం గ్రామసర్పంచ్ కురందాసుశివ, ఎంపిటిసి రమాకుమారి, గుల్లా నాగరాజు, వేమలపూడి అప్పారావు, జుగారెడ్డిప్రసాద్, బొందు శారీశ్రీనివాస్, పెడిపి చిక్కాల శ్రీను, కట్టాశ్రీను, గిరిధర్, పిర్లకళ్యాణి, చిరబాబు, వద్ది, వంతాశివ, కొండబాబు, నల్లిబాబు, మునలయ్య పాల్గొన్నారు.

# ఎండీఓ ఆదేశాలు సూపర్‌లు ఖేఖాతర్

## - మండల సమావేశంలో సూపర్‌ల హవా - పదే పదే సమావేశం నుంచి వెళ్ళమన్నా వెళ్ళని సూపర్‌లు - గత్యంతరంలేక సూపర్లతో కలిపి ఎండీఓ సమావేశం



పాయకరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల సర్వసభ్య సమావేశంలో సూపర్‌లైనా సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఎంపిటీసీలు పాల్గొనడానికి అర్హులు కాదని ఎన్నిసార్లు చెప్పినా ఎండీఓ ఆదేశాలు ఖేఖాతర్ చేస్తూ సూపర్‌లు యధావిధిగా మండల సమావేశాలకు హాజరవుతున్నారు. క్రిందటిరోజు ఎంపిపి పార్వతి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో మళ్ళీసూపర్‌లు సమావేశంలో పాల్గొన్నారు. కొంతమంది భార్యలు పదవులు స్థానంలో భర్తలు రావా మరికొంతమంది కొడుకులు పదవి ఉన్నప్పటికీ భర్తతో పాటు వచ్చి సమావేశంలో పాల్గొన్నారు. నిభందనల ప్రకారం రాజకీయ సమావేశాలకు ఈ నిబంధన వరిగణలోనికి తీసుకోరు, కానీ అధికారికంగా జరిగే ప్రభుత్వ సమావేశాలకు మరి ముఖ్యంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు ఇలా సూపర్‌లు హాజరుకావడం నిభందనలకు విరుద్ధం. మండల సమావేశంలో కోత్తూరు గ్రామానికి చెందిన సూపర్ సర్పంచ్ అధికారులను నిలదీసే ప్రయత్నం చేయగా సువ్వు ఎవరని అధికారులు అడుగగా నేను సర్పంచ్ భర్తనని చెప్పడంతో అతను మాట్లాడేందుకు వీలులేదని ఎండీఓ చెప్పారు. దీంతో వెంకటనగరం సర్పంచ్ వంకా వెంకటలక్ష్మి, శ్రీరామపురం సర్పంచ్ గారా కృష్ణప్రసాద్ సూపర్‌లను సమావేశంలో నుంచి బైటకు పంపించివేయాలని ఎండీఓకు డిమాండ్ చేశారు. దీంతో సూపర్‌లు ఎవరైనా ఉంటే బయటకు వెళ్ళాలని పదేపదే చెప్పినప్పటికీ ఎండీఓ మాటలను సూపర్‌లు ఎవరూ ఖాతర్ చేయకుండా సమావేశంలోనే ఉండిపోయారు. వీరితో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కూడా సమావేశంలోనే ఉండిపోవడంతో ఎండీఓ ఏమీచేయలేక సమావేశం నిర్వహించారు. గతంలో ప్రభాతవార్త ఈ సూపర్‌లపై భార్యపేరితో భర్తల హవా అనే శీర్షిక ప్రచురించింది. దీంతో కొంతమంది ప్రజాప్రతినిధులలో ఆ వార్తలో వచ్చిన అంశాలను తట్టుకోలేక రకరకాలుగా దూషణలు పాల్పడి తమ దొంతనాన్ని బయట పెట్టుకున్నారే తప్ప ప్రభాతవార్తలో వార్త వచ్చింది అన్న విషయం తెలుసుకోలేకపోయారు విడ్డూరం. ఈరోజు జరిగిన సమావేశంలో ఎండీఓ సూపర్‌లు సమావేశంలో ఉండటానికి వీల్లేదంటూ దైర్యంగా ముఖంమీదే చెప్పారు. మేము మాభార్యలను గెలిపించుకున్నామని మేమేందుకు సమావేశాలకు రాకూడదని మాభార్యలను ఏమన్నా మీతో సమావేశాలకు రావద్దు అని చెప్పమని చెప్పారా అని అప్పట్లో ప్రభాతవార్తను కొంతమంది ప్రశ్నించారు. మరి ఇప్పుడు ఎండీను ఎందుకు ప్రశ్నించలేకపోయారు. ఏది ఏమైనా సూపర్‌లను అధికారికంగా ఎవ్వరూ గుర్తింపు ఉండదు. పదవులు ఉన్నవారికే మాత్రమే గుర్తింపు ఉంటుంది. ఈ విషయం ప్రతిఒక్కరూ గమనించి రాజకీయ రంగంలో ప్రజలకు సేవచేస్తూ ఒక్కొక్కటికే ఒక్కొక్క మనస్తత్వం ఉంటుంది. పదవిలో ఉన్న భార్యగా మీకున్న మనస్తత్వం మీభర్తకు లేకపోవచ్చు. మీమన స్వతంత్రంగా ఆలోచనలు చేసి ప్రజలకు సేవచేయవలసి ఉంటుంది. ఎవరికి ఎవరు సాటిలేరని ఆశిస్తూ వారి భర్తలు మంచిపేరు రావచ్చు. ఇలాంటి ఆచారాలు మహిళలు వేరాన్నుకోనావచ్చే భావన చాలామంది మహిళల్లో ఉంది. మండల సమావేశంలో పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను ప్రశ్నించారు. అధికారులు సమాధానంపై కొంతమంది ప్రజాప్రతినిధులు సంతృప్తి చెందలేదు. శ్రీరాంపురం సర్పంచ్ గారా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న భూమిహీనులకు పూడికతీత పనులు చేపట్టాలని అధికారులను కోరారు. మెయిన్‌రోడ్ మీద స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. సర్పంచ్ వంకావెంకటలక్ష్మి మాట్లాడుతూ జలజీవన్ క్రింద చేపడుతున్న పనులను పంచాయితీలు ఎన్‌ఓసి ఇవ్వకుండా బిల్లులు చెల్లించకూడదని అధికారులను కోరారు. ఎంపీటీసీ రమాకుమారి మాట్లాడుతూ ఎంఆర్‌ఓ కార్యాలయం సమీపంలో ప్రభుత్వ స్థలం ఆక్రమించుకున్న విషయం అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా పట్టించుకోలేదని తక్షణం ఆక్రమణదారులను స్థలం అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ఐసరపువార్వతి, వైస్‌ఎంపిపి దగ్గిళ్ల మాధవి, ఎండీఓ సాంబశివరావు, ఎంఆర్‌ఓ జయప్రకాష్, జెడ్పీటిసీ లంక సూర్యనారాయణ పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయం వద్ద వరద బాధితుల ఆందోళన

## సంఘీభావం తెలిపిన బిజెపి



చింతూరు ఆగష్టు 5 ప్రభాతవార్త

చింతూరు రెవెన్యూ కార్యాలయం ముందు వరద బాధితులు ఆందోళన నిర్వహించారు. చింతూరు యస్.టి. కాలనీ, బిసి కాలనీ, నిమ్మలగూడెం గ్రామాలకు వరద నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చింతూరు రెవెన్యూ కార్యాలయం ముందు 200 మంది స్థానికులు శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య మాట్లాడుతూ తప్పుడు నివేదికల ద్వారా చింతూరు గ్రామస్తులకు అన్యాయం చేయవద్దని, అధికార పార్టీ కుట్రలకు అధికారులు బలికావద్దని, ముంపునకు సంబంధం లేని గ్రామాలకు డబ్బులు ఎలా పంచారని, ముంపు లేని గ్రామాలకు ఇవ్వటం తప్పుకాదని, కాదని అసలు ముంపు ప్రభావం ఉన్నవారికి అన్యాయం చేయటం సరైంది కాదని, వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి పై మూడు గ్రామాలకు వరద సహాయంతో పాటు ప్రతి కుటుంబానికి రూ. 2000 ఇవ్వాలని లేదంటె కోర్టుకు వెళ్ళి న్యాయం కోరుతామని ఆయన అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కృష్ణమూర్తి, బిజెపి మండల అధ్యక్షుడు డివి రమణారెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

# విలీన మండలాల్లోని ముంపు ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



చింతూరు ఆగష్టు 5 ప్రభాతవార్త

విలీన మండలాల్లోని ముంపు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు డియల్‌పిఓ కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. చింతూరు, ఎటపాక, కూనవరం, వి.ఆర్.పురం మండలాలకు ఇతర ప్రాంతాల నుండి 250 మంది పారిశుద్ధ్య కార్మికులను తీసుకొని వచ్చి కార్యక్రమాలు చేపడుతున్నామని, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, పివో సూరజ్‌గనోరె ఆదేశాల మేరకు వరదల తరువాత అంటువ్యాధులు, మలేరియా, డింగ్యూ వంటివి ప్రభలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, చెత్త చెదారం తోలగించటం, బ్లీసింగ్.ఫాగింగ్ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని, డివిజనల్ పంచాయితీ అధికారి యల్‌వి రాఘవన్, ఇవోపిఆర్‌డిల, పంచాయితీ కార్యదర్శులుల పర్యావేక్షణంలో పంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యలపై చలో ఢిల్లీ వెళ్ళిన సిపిఎం నేతలు



రాజవొమ్మంగి, ఆగష్టు 5, ప్రభాతవార్త

పోలవరం నిర్వాసితులు సమస్యలను పరిష్కరించాలంటూ ఎయస్ఆర్ రంపచోడవరం సిపియం జిల్లాకమిటీ నుండి 11 మండలాలకు పరిధిలో సిపియం నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి 300 మంది చలో డిల్లీ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.శ్రీనివాస్ పిలుపు మేరకు తరలివెళ్తున్నట్లు సిపియం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు లోతా రామారావు శనివారం తెలిపారు. ఈనెల 7న డిల్లీలో జంతర్‌మంతర్ వద్ద కార్యక్రమంలో పాల్గొంటామని రామారావు అన్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాశితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, భూమికి భూమి, ప్యాకేజీ, 18సం. నిండినవారికి ఒకొక్కరికి రూ.6.50 లక్షలు పరిహారం ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లని రామారావు వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 14 మండలాల పరిధిలో 400 గ్రామాల్లో ఉంటున్న 2.50 లక్షలు మంది నిర్వాశితులకు ఇవ్వాల్సిన పరిహారం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన వైఖరి వెల్లడించడం లేదన్నారు. 45 కాంటూర్ స్థాయిలో ముంపుకు గురైతే పరిహారమని అంటున్నారని, 41 కాంటూర్‌కి చేరేసరికి ఒక్క కూనవరం మండలంలో సుమారు 60 గ్రామాలు ముంపునకు గురైనాయని సిపియం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు బొప్పెన కిరణ్ అన్నారు. జూన్ 20 తేదీ నుండి జూలై 4తేదీ వరకూ 14 మండలాల ముంపు ప్రాంతాల్లో 400 కి.మీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయడం జరిగిందని, అనేక సమస్యలను నిర్వాసితులు తెలిపారని సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గసభ్యులు మట్ల శ్రీవాణి తెలిపారు. పోలవరం నిర్వాశితులు సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు బొప్పెన కిరణ్, లోతా రామారావు, మట్ల శ్రీవాణి, జిల్లా కమిటీ సభ్యులు పల్లపు వెంకట్, సీసం సురేష్, సోయం చిన్నబాబు, వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, ఎర్రంశెట్టి శ్రీనివాస్, కోండ్ల సూరిబాబు, మేలిన రమేష్, తాటితూరి శ్రీనివాస్, కుంజం జగన్నాథం, జర్తా రాజు, 300 మంది తరలివెళ్తున్నారు.

# చంద్రబాబు పర్యటనలో రాళ్ళదాడిపై టిడిపి శ్రేణుల నిరసన



రాజవొమ్మంగి, ఆగష్టు 5, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వుంగనూరు పర్యటన జరిగిన రాళ్ళదాడిపై శనివారం రాజవొమ్మంగిలో మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆద్వర్యంలో అల్లూరి జంక్షన్ వద్ద రహదారిపై టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేసారు. దాడిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి స్పందించకపోవడం దారుణమని పెద్దిరాజు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, జెట్టి మధు, మరిచర్ల శ్రీనివాస్, ముప్పన మోహన్‌కుమార్, తానారి శ్రీను, గుప్త పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


# ఘన, ద్రవ జీవామృతాల తయారీపై రైతులకు శిక్షణ



రాజవొమ్మంగి, ఆగష్టు 5, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయితీ కొమరాపురంలో శనివారం ఏపిసియన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయ సాగులో ఘన జీవామృతం ఉపయోగం, తయారీపై కొమరాపురం యూనిట్ యంసిఆర్పీ కోసూరి అప్పలరాజు రైతులకు శిక్షణలో వివరించారు. టైప్..1 జీవామృతంలో 100 కిలోలు ఆవుపేడ, తగినంత ఆవుమూత్రం, రెండు కిలోలు బెల్లం, గుప్పెడు పుట్టమట్టి కలిపి ముద్దలుగా చేసి నీడలో ఆరబెట్టాలన్నారు. తయారైన 20 కిలోలు ఘన జీవామృతం, 100 కిలోలు ఎండిన పశువుల పెంటతో కలిపి పొలంలో దుక్కిలో వేసుకోవాలన్నారు. దీనివల్ల సూక్ష్మజీవులు పెరుగుదల, తేమశాతంతో భూమి సారవంతంగా తయారవుతుందని అప్పలరాజు శిక్షణలో వివరించారు. ద్రవజీవామృతం తయారీలో భాగంగా ఒక ఎకరానికి 200 లీటర్ల నీరు, ఆవుపేడ 10కిలోలు, ఆవుమూత్రం 10లీటర్లు, 2కిలోలు బెల్లం, 2కిలోలు పప్పు దినుసులు పిండి, 2 కిలోలు పుట్టమట్టి డ్రమ్ములో వేసి రోజుకు మూడు సార్లు సవ్యదిశలో మిశ్రమాన్ని కలపాలన్నారు. 2రోజులో ద్రవ జీవామృతం తయారు అవుతుందన్నారు. పొలాలకు నీరు వెళ్ళే బోదుల్లో తయారు అయిన ద్రవజీవామృతంను పారించడం వలన పంటలకు నీరు అవసరం ఎక్కువగా ఉండదన్నారు. ఈ అంశాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఐసిఆర్పీలు లోవరెడ్డి, శ్రీను. పాపారావు, సత్యనారా యణ, తెడ్ల అబ్బాయి, గూడెం మల్లికార్జునరావు, వలంటీర్లు వసంతం, నూకరత్నం, రైతులు కె.రాధాకృష్ణ, కె.గిరిజకుమారి, బోనెం సీతమ్మ, యం.సత్యవతి, బోనెం రామారావు, యస్.మల్లేశ్వరి పాల్గొన్నారు.

# లోదొడ్డి సెల్‌టవర్‌కు విద్యుత్ సౌకర్యం : ఇన్‌చార్జి ఏఇ సురేష్‌కుమార్




రాజవొమ్మంగి, ఆగష్టు 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో నిర్మించిన ఎయిర్‌టెల్ సెల్‌టవర్‌కు 16 కె.వి ట్రాన్స్‌పార్మరుతో బాటు విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు రాజవొమ్మంగి ఇన్‌చార్జి ఏఇ గంటి సురేష్‌కుమార్ శనివారం తెలిపారు. ఈసెల్‌టవర్ సిగ్నల్స్ చుట్టుపక్కల 5 కిలోమీటర్లు పరిధిలో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

# సత్యదేవుని ప్రాకారసేవ

## 109 స్వర్ణపుష్పాలతో స్వామివారికి పూజలు



అన్నవరం, ఆగష్టు 5 ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామి వారి దేవస్థానంలో శనివారం ఏకాదశి పర్వదినం సెలవుకావడంతో శ్రీస్వామివారి వ్రతం దర్శనార్థం భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తెల్లవారుజామునుంచి భక్తులు శ్రీస్వామివారి వ్రతమండపాలవద్ద దర్శనం క్యూలైన్లగా భక్తులు బారులు తీరారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. శనివారం ఏకాదశికావడంతో తెల్లవారుజామున 3గంటలకు శ్రీస్వామి అమ్మవార్లను మేల్కొలిపి పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేకపూజలు నిర్వహించి ఉదయం 8 గంటలకు 108 బంగారు పుష్పములతో శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం 10 గంటలకు శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను తిరుచి వాహనంపై ఆసీనులు గావించి వివిధరకాల సుగంధ భరితమైన పుష్పములతో అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తుల నామస్మరణ మద్య మంగళవాయిద్యాలు నడుమ ఆలయప్రాంగణం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకారసేవ కార్యక్రమంలో వేదపండితులు భక్తులు ఆలయ అర్చకుడు కంచిబొట్ల సాయిరాం, ఆలయ సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్సుపెక్టర్ సీతారామయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడుపై దాడిని ఖండిస్తున్నాం : సీబీఎన్ మిత్రమండలి



గాజువాక, ఆగస్టు 5, ప్రభాతవార్త

నారా చంద్రబాబునాయుడుపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని సీబీఎన్ మిత్రమండలి సభ్యులు తెలిపారు. శనివారం పాత గాజువాక పంతులుగారి మేడ వద్ద సీబీఎన్ మిత్రమండలి సమావేశం టి.హర్షవర్ధన్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పై కొంత మంది కిరాయిదుండగులు పుంగనూరులో రాళ్లు విసిరి దాడి చేయడం చాలా అన్యాయం, విచారకరము అని ఇటువంటి సంఘటనలు జరగడం రాష్ట్ర అభివృద్ధికి నిరోధించడమేనని మేము భావిస్తున్నామన్నారు. సీబీఎన్ మిత్రమండలి అధ్యక్షులు పాండురంగ జయరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టు సందర్శన కోసం వాటి పనితీరు, పనులు పురోభివృద్ధి చూసి ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేయడం కోసం నారా చంద్రబాబునాయుడు ఈ యాత్రను తలపెట్టడం జరిగిందని కావాలని ఈ వైసీపీ ప్రభుత్వం చంద్రబాబునాయుడు పై దాడి చేయించడం జరిగిందని రౌడీయిజం బాగా పెరిగిపోయిందని, భూకబ్జాలు అధికంగా జరుగుతున్నాయని, చంద్రబాబునాయుడును ఎదుర్కోన్న సత్తా లేక ఈ వైసీపీ ప్రభుత్వం ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని ఇటువంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం అయితే త్వరలోనే వైసీపీ ప్రభుత్వం తగిని మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అనంతరం సీబీఎన్ మిత్రమండలి ఎందుకు ఏర్పాటు చేయవలిసిన అవసరం ఏమిటి, వాటి విధి విధానాలు సిద్ధాంతాలు తెలియజేశారు. సీబీఎన్ ఏ వ్యక్తికి, ఏ వ్యవస్థకు వ్యతిరేకం కాదని, బడుగు బలహీన వర్గాల వారి కోసం ఏర్పాటు చేయడమైనదని నిరుపేదలను ఆదుకోవడానికి కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా, వారిని రక్షించుటకు సీబీఎన్ మిత్రమండలి పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాసరావు, దేవులపల్లి సీతారాం, అండిబోయిన గురుమూర్తి, నెల్లి శ్రీనివాసరావు, బంధం అప్పలరాజు, అప్పలరాజు, పి.ధనరాజు, పూడి శాంతి, రమణ, దానబోయిన పైడికొండ, సంపంగి సూరిబాబు, రాజన్‌రాజు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకులపై దాడి అన్యాయం



గాజువాక, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అంగల్లు, పుంగనూరు నియోజకవర్గాలలో పోలీసుల సహకారముతో వైసీపీ కార్యకర్తలు, నాయకులు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి యాత్రలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై పార్టీ కార్యకర్తల పై చేసిన దాడి ప్రభుత్వం చేయించిన దాడేనని ప్రజలలో వస్తున్న తిరుగుబాటుతో ఏమి చెయ్యాలో తెలియక అధికార వైసీపీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసుల సహాయాంతో ఇలా చెయ్యడం ప్రజాస్వామ్య విర్దుమని శనివారం నెల్లిముక్కు 75వ వార్డులో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న 75వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మీబాయి, విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి అన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు ఇలా ప్రవర్తించి ఉంటే ముఖ్యమంత్రి తన యాత్రను చేసుకోగలిగే వారా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని మరిచి నియంతలా మారిన ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని త్వరలోనే ప్రజల చేతుల్లోనే తగిన శాస్తి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీముసిరి శ్రీనివాసరావు, దొమ్మెటి అప్పారావు, సుదమల్ల ప్రసాద్, కాకినాడ అప్పలరాజు, దొమ్మెటి పెరుమాళ్, పులి అప్పలరెడ్డి, దొమ్మెటి కనకరాజు, ఎళ్ళంకి రమణ, సూరిబాబు, బస అప్పలరెడ్డి, రమణ, రాజు, రెడ్డి, నాయుడు, శ్రీరామరెడ్డి, అప్పలరెడ్డి, సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ



గాజువాక, ఆగస్టు 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గర్భిణీ స్త్రీలు బాలింతల కోసం ప్రవేశపెట్టిన వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని గాజువాక 70వ వార్డు డ్రైవర్స్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో కార్పొరేటర్ ఉరుకూటి చందు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తున్నారని, మహిళల ఆరోగ్యం సంక్షేమం కోసం ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కి ఎల్లప్పుడూ మహిళల ఆశీర్వాదం ఉండాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాలఘాట్ కృష్ణ, బాబులు నాయుడు, చట్టి అప్పలరాజు, కెఎస్ నాయుడు, పల్లా రమణ, నాని, సత్యనారాయణ, దొరబాబు, ఆచారి, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు రాజవొమ్మంగిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజవొమ్మంగి, ఆగష్టు 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2000..2001 సం.లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం 6తేదీ ఆదివారం అదే పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు శెట్టి శివకృష్ణ. ఈగల శ్రీధర్ తెలిపారు. పూర్వ విద్యార్థులు 70 మంది, ఉపాధ్యాయులు, కుటుంబీకులతో కార్యక్రమానికి విచ్చేస్తున్నట్లు పూర్వ విద్యార్థులు వాసంశెట్టి కృష్ణ, అడిగర్ల నానాజీలు అన్నారు. 22 సం. తరువాత మిత్రులందరూ ఒకేచోట కలుస్తున్నామని శెట్టి శివకృష్ణ అన్నారు.

# నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



కశింకోట ఆగష్టు 5, ప్రభాతవార్త

శనివారం కశింకోట ఎంపీడీవో కార్యలయంలో ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు సమక్షంలో ఆగస్టు 10న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం కశింకోట మండలంలో అన్ని పాఠశాలలకు నులిపురుగుల నివారణ మాత్రాలు పంపిణీ చేశారు. కశింకోట పిహెచ్సి పరిధిలో అంగన్వాడి సెంటర్స్‌లో ఒకటి నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 3,405, ఆరు నుండి 19 సంవత్సరాల లోపు పాఠశాల కళాశాల పిల్లలు 8,989 మొత్తం 12,394 పిల్లలకు ఆగష్టు 10న మాత్రలు ఆరోగ్య సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది సమన్వయంతో మింగించడం జరుగుతుంది. కశింకోట తాళ్లపాలెం వైద్యాధికారులు డా.యశోద,డా.రమేష్,ఎంపీడీవో రవికుమార్, ఎంఈవో సిబ్బంది, వైద్య ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, రామ్మూర్తి,శివ, సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి




## మాజీ హోం మంత్రి చినరాజప్ప

చింతూరు ఆగష్టు 5 ప్రభాతవార్త

వరద భాధితులను ప్రభుత్వ అన్ని విధాల ఆదుకోవాలని మాజీ హోమ్ మంత్రి నిమ్మకాయల చినరాప్ప డిమాండ్ చేశారు. శనివారం ఆయన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ,అనపర్తి మాజీ శాసన సభ్యులు రామకృష్ణారెడ్డి, రంపచోడవరం అబ్జర్వర్ ఎర్ర వేణుగోపాల్,రంపచోడవరం మాజీ యంయల్ఎ వంతల రాజేశ్వరీ,సీతం శెట్టి వెంకటేశ్వరావు,బాబు రమేష్‌తో కల్సి శనివారం వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి ముంపు బాధితుల సమస్యలు అడిగితెల్సుకున్నారు. ఈ సందర్భంగా భాధితులు తమకు ప్రతి ఏడాది వరదలతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని,ఆర్ అండ్ ఆర్ తక్షణం అందించి, నష్ట పరిహారం ఇస్తె వేరే ప్రాంతాలకు తరలివెళ్ళి బ్రతుకుతామని,వరద సహాయం కూడా పూర్తి ఇవ్వలేదని,నిత్యవసర సరుకులు కొన్ని ఇచ్చారిన,రూ॥2వేలు కూడా కొందరికే ఇచ్చినట్టు వారి దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఈ సందర్భంగా చింతూరు తెలుగుదేశం పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చినరాజప్ప మాట్లాడుతూ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవటంతో విఫలం అయ్యిందని,అవసరమైన సామాగ్రిని గౌడన్లలో నిల్వఉంచుకోవాలని, వరద ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి ప్రజలకు సహాయం చేయాలని, పునరావాస కేంద్రాల్లో కూడా ప్రజలు ఇబ్బందులు పడ్డారని, సరైన భోజన వసతి కల్పించలేకపోయారని ఆయన అన్నారు. అప్పటికైనా ప్రభుత్వం, అధికారులు చర్యలు చేపట్టి వరద బాధితులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో స్థానిక టిడిపి నాయకులు మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి,రామారావుచౌదరి,మల్లిలి వెంకటేశ్వరరావు,యండి జహంగీర్, శ్రీరామ్, మంగవేణి, సాల్మన్‌రాజు,రియాజ్, మదుసూధన్, తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ



అనకాపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలో హెచ్ జి నెం. 152 కూడా నాగేశ్వరరావు హోంగార్డుగా 1988 సంవత్సరం నుంచి విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేశారు. ఇతను పాడేరు జి మాడుగుల స్టీల్‌ప్లాంట్ తదితర ప్రాంతాల్లో అంకితభావంతో విధులు నిర్వహించి అధికారులు మన్ననలు పొందారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు వేతనం రూ. 3,88,370 రూపాయలు నగదు చెక్కును పదవీవిరమణ చేసిన హోంగార్డుకు ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ సీనియర్ అసిసెంట్ భవానీ పాల్గొన్నారు.

# పుంగనూరులో టీడీపీ శ్రేణులపై వైసీపీ రాళ్లదాడిని ఖండిస్తున్నాం

### తెలుగుదేశం పార్టీ గవర సాధికార సమితి రాష్ట్ర ఇంచార్జి మళ్ల

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త



పుంగనూరులో టీడీపీ శ్రేణులపై వైసీపీ కార్యకర్తల రాళ్ళదాడిని ఖండిస్తున్నాం పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయింది దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలి. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉండగా ఈ వైకాపీ ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తూ 40ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన నారా చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం పిరికి పందల చర్య రాయలసీమ అన్ని ప్రాంతాలకు నీళ్ల ఇవ్వాలన్న ఉద్దేశంతో మొదలుపెట్టిన అన్ని ప్రాజెక్టులను వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధ్వంసం చేసిందని వాటిని ప్రపంచానికి చూసేందని వాటిని ప్రపంచానికి చూపేందకు వస్తున్న చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం దారుణమని తెలుగుదేశం ప్రాణులపై వైకాపా శ్రేణుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని జెడ్ ప్లస్ కేటగిరి కలిగిన బాబు పర్యటన మార్గంలో పోలీసులు లారీని అడ్డంపెట్టి రాకుండా ఆపడం ఒక అనాగరిక చర్య, ప్రశాంతంగా సాగుతున్న బాబు పర్యటనలో వైకాపా శ్రేణులు అడ్డుకోవడం పోలీసులు వారికి సహకరించడం తిరిగి పోలీసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేయడం దారుణమని దీనిని చట్టపరంగా ఎదుర్కొంటామని చట్టం ముందు అందరూ సమామేనని కచ్చితంగా రేపు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్దిరెడ్డిని న్యాయస్థానం ముందు దోషిగా నిలబడతాము తాడేపల్లి ఆదేశాలతోనే టిడిపి శ్రేణులపై దాడులకు తెగబడ్డారు.

# జగన్‌రెడ్డి పాలనలో పోలీసులు తీరు దుర్మార్గం

### బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త



జగన్‌రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ వన్ తీసుకువచ్చి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలను రోడ్ షో బహిరంగ సభలను నిలువరించడానికి పెట్టిన జోవోను హైకోర్టు కొట్టి వేసినప్పటికీ పుంగనూరు సంఘటనపై మరలా పోలీసులు 30యాక్ట్ తీసుకొచ్చి రాజకీయ పార్టీలు ధర్నాలు ఊరేగింపులు సభలు నిర్వహించకుండా ప్రతి నియోజకవర్గంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంపై అనకాపల్లి పార్లమెంటు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తూ ఈ సందర్భంగా నాగజగదీష్ మాట్లాడుతూ నిన్న పుంగనూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు పర్యటనలో భాగంగా తంబళ్లపల్లి పుంగనూరు మీదుగా వెళుతున్న సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి సోదరుడు తంబళ్లపల్లి శాషనసభ్యులు చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవాలని ముందు ప్రణాళికా ప్రకారం ఆరు మండలాల నుంచి వైసీపీ కార్యకర్తలను గుండాలను రప్పించుకొని నల్లజెండాలతో నిరసన తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై రాళ్ళు దాడి చేసి పోలీసులతో లాటీ చార్జి చేయించి చంద్రబాబు పుంగనూరు వస్తున్న సందర్భంగా రాళ్లతో దాడి నుంచి కమోండోలు రక్షించారని వీడియో విజువల్స్ ద్వారా స్పష్టంగా కనబడుతున్న మంత్రి రామచంద్రారెడ్డి చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి రాయలసీమ డిఐజి అమ్మిరెడ్డి తెలుగుదేశం శ్రేణులు వల్లే ఇటువంటి సంఘటన జరిగిందని చెప్పడం వైసీపీ ప్రభుత్వానికి ఊడిగం చేసినట్లుగా ఉందని పులివెందల లాంటి నియోజకవర్గంలో ప్రశాంతంగా చంద్రబాబు పర్యటన సాగిందని అటువంటిది పుంగనూరు తంబళ్లపల్లిలో కావాలనే చంద్రబాబు పర్యటన అడ్డుకోవాలని తగిన విధంగా పోలీసులతో ముందుగానే మాట్లాడుకుని తిరిగి టీడీపీ కార్యకర్తలను నాయకులపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమైన చర్యని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుండటం వలన ప్రజా సంఘాలు ప్రజాతంత్ర వాదులు ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కాలని ఉద్దేశంతో పోలీస్ యాక్ట్ 30న తీసుకొచ్చి మరలా కోర్టు ముందు దోషిగా నిలబడడానికి మరొకసారి జగన్‌రెడ్డి సిద్ధ పడుతున్నారని జైలు కూడకి అలవాటు పట్ట జగన్‌రెడ్డి పోలీసులతో ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి చేసే ప్రయత్నంలా కనబడుతుందని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్‌దాడి జగన్ ఆళ్ల రామచంద్రరావు, సాలాపు నాయుడు అండిబోయిన శేషు వేగి వెంకటరావు కర్రి మల్లేశ్వరరావు బొడ్డేడ శ్రీను ఆళ్ల జగన్ ఆకుల నానాజీ, పెంటకోట శివరాం వానపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గీతం దూరవిద్య కోర్సులలో అడ్మిషన్లు

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ (సిడిఎల్) ఆధ్వర్యంలో దూర విద్యా విధానంలో ఎమ్ఎ ఇంగ్లీషు మరియు బిఎ, బికామ్ డిగ్రీ కోర్సులలో 2023 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు సిడిఎల్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీనివాస్ తెలిపారు. ఇంటి వద్ద నుంచి దూర విద్యా విధానంలో ఈ కోర్సులను అభ్యసించే విధంగా ఏర్పాట్లు ఆయన వెల్లడించారు. పూర్తి సమాచారం ఆన్‌లైన్ ధరఖాస్తుల కోసం గీతం సిడిఎల్ వెబ్‌సైట్‌ను పరిశీలించాల్సిందిగా సూచించారు. పూర్తి చేసిన ధరఖాస్తులను ఆగస్టు 31 తేదీలోగా అందజేయవలసి ఉంటుందన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
గవరపాలెం అనకాపల్లి బ్రాంచ్ (కోడ్-11112), అనకాపల్లి జిల్లా

**(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం అనకాపల్లి బ్రాంచ్ (కోడ్-11112), అనకాపల్లి జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత మరియు హామీదారు(లు):** 1. విల్లూరి కాశీ విశ్వేశ్వరరావు, తండ్రి : లేటు జగన్నాధరావు, డి.నెం.15-22-8, వి. పరందామయ్య నాయుడు వీధి, నిధానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి. 2. విల్లూరి శేషగిరి, తండ్రి : లేటు జగన్నాధరావు, డి.నెం.15-22-8, వి. పరందామయ్య నాయుడు వీధి, నిధానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి. వారు **తేది.29-05-2023** నాటికి **రూ. 2,13,491.60 పై** (అక్షరాల రెండు లక్షల పదమూడు వేల నాలుగు వందల తొంభై ఒక్క రూపాయల అరవై పైసలు మాత్రమే) + **తేది.30.05.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.31-05-2023**న రిజిష్టర్డు పోస్ట్ ద్వారా **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.05-08-2023**న **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.29-05-2023** నాటికి **రూ.2,13,491.60 పై** (అక్షరాల రెండు లక్షల పదమూడు వేల నాలుగు వందల తొంభై ఒక్క రూపాయల అరవై పైసలు మాత్రమే) + ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం అనకాపల్లి బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

అనకాపల్లి జిల్లా, అనకాపల్లి మున్సిపాలిటీ, అనకాపల్లి రిజిస్ట్రీ పరిధి, న్యూ కాలనీ, జనరల్ మార్కెట్ వార్డు భాగం, టి.ఎస్.నెం.110/4 యొక్క జివిఎమ్ వార్డు, పి.నెం.209, బ్లాక్ నెం.2, అసెస్‌మెంట్ నెం.9588/14 (పాత), అసెస్‌మెంట్ నెం.1087013214, 1087013215 (క్రొత్త) లోని 793.1/4 చ॥గ॥లు లేదా 653.37 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 38 చ॥గ॥లు లేదా 31.54 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు ఖాళీ స్థల విస్తీర్ణంలో "శ్రీ గణేష్ విల్లా" 2వ అంతస్తు నందు కార్ పార్కింగ్‌తో కలిపి 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల నివాస ఫ్లాట్ నెం.ఎస్-3 ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.820/2008, తేది.12.03.2008 ప్రకారం 1. విల్లూరి కాశీ విశ్వేశ్వరరావు, తండ్రి : జగన్నాధరావు, 2. విల్లూరి శేషగిరి, తండ్రి : జగన్నాధరావు గార్ల పేరున కలదు. **స్థలం హద్దులు : తూర్పు:** డిస్ట్రిక్ట్ కార్పొరేషన్ మార్కెటింగ్ సొసైటీకు చెందిన గోడ, **పడమర :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** ఈ ఆస్తికి మరియు సూరే నరసింహమూర్తి గారికి చెందిన ఉమ్మడి గోడ, **ఉత్తరం:** ఈ ఆస్తికి మరియు దంగేటి ప్రజలకు చెందిన ఉమ్మడి గోడ. **ఫ్లాట్ నెం. ఎస్-3 హద్దులు : తూర్పు:** కారిడార్ మరియు ఫ్లాట్ నెం.3, **దక్షిణం :** ఓపెన్ టు స్కై మరియు సూరే నరసింహమూర్తి గారికి చెందిన ఆస్తి, **పడమర :** కారిడార్ మరియు ఫ్లాట్ నెం.4, **ఉత్తరం:** కారిడార్ మరియు ఫ్లాట్ నెం.1.

తేది : 05-08-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : అనకాపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం, అనకాపల్లి బ్రాంచ్



**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

చోడవరం ఆర్‌సి ఇన్‌చార్జి, బుచ్చియ్యపేట, రాంబిల్లి, దేవరాపల్లి, రావికమతం, చీడికాడ, కోటపాడు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-08-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ : 8500297996


# గీతం ఎన్ఎస్ఎస్ వన సంరక్షణ

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక జూ పరిసరాలలో వనసంరక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎ శ్రీనివాస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు మహ్మద్ కె ఎమ్ చిష్టి డాక్టర్ పి రాజు, పి అచ్యుతరావు విద్యార్థి కోఆర్డినేటర్‌లు చరణ్, నితిన్, మిత్ర చైతన్య తదితరల ఆధ్వర్యంలో వాలంటీర్లు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వన సంరక్షణ ప్రాధాన్యతను ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వివరించారు. ప్రకృతి సమతుల్యతకు కాలుష్య నివారణకు మొక్కల పెంపకం అడవుల సంరక్షణ అవసరమని తెలిపారు. ప్లాంట్ ఎ హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మేరీ మట్టీ మేరీ దేశ్ నినాధంతో విద్యార్థులు జూ పార్కు పరిసరాలలో వన సంరక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# శ్రీచైతన్యలో ఘనంగా హరిత భారత్ కార్యక్రమం



విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

స్థానిక రామ్‌నగర్ శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా హరిత భారత్ మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు ట్రాఫిక్ సర్కిల్ సిఐ సిహెచ్ సూరినాయుడు పాల్గొని హరిత భారత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ మొక్కలు మానవ జీవనాడి అని మొక్కల పెంపకం ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సభలో ఇటీవల నాసా స్పేస్ కాంటెస్ట్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. హరిత భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సిబ్బంది పాఠశాల నుంచి ఇందిరా గాంధీ కోడలి, రెడ్ నామ్ గార్డెన్ మీదుగా హరిత భారత ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ట్రాఫిక్ పోలీస్, శ్రీచైతన్య పాఠశాల పట్టణ ఆర్ఐ ఆలీ, పాఠశాల ప్రిన్సిపల్ మండ సూర్యనారాయణమూర్తి డీన్ సంతోష్, ఇన్చార్జులు చంద్రశేఖర్, స్వామినాయుడు, ప్రవీణ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. నాసా పోటీలలో విజేతలను పాఠశాలను పాఠశాలల ఏ జి ఎం ఎం వి సురేష్ జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేష్, జోనల్ కోఆర్డినేటర్ ఉదయ్ అభినందనలు తెలిపారు.

# నీలకంఠనగర్‌లో ఓటర్ల వెరిఫికేషన్

పాడేరు, ఆగస్టు 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణం నీలకంఠనగర్‌లో గల 273 పోలింగ్ బూత్ ఆఫీసర్లతో ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఐటిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి బుద్ద జ్యోతికిరణ్ పాల్గొన్నారు. శనివారం ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. నీలకంఠనగర్‌లో ఎంతమంది ఓటర్లు ఉన్నారు. అందరి ఓట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అనేదానిపై ప్రతీ ఇంటికీ వెళ్లి బుద్ద జ్యోతికిరణ్ వెరిఫికేషన్ చేసారు. బిఎల్ఓలు ఏవిధంగా ఓటర్ల వెరిఫికేషన్ చేస్తున్నారనే దానిపై ఆయన పరిశీలించారు. ఎక్కడా ఒక్క ఓటు కూడా దొంగ ఓటు ఉండకుండా వెరిఫికేషన్ చేయాలని బూత్‌లెవెల్ ఆఫీసర్లను బుద్దజ్యోతికిరణ్ సూచించారు.

# నేడు పాడేరులో ఉమ్మడి విశాఖ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ

### ఉపాధ్యాయుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు

పాడేరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీ ఆదివారం గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నూతర కార్యవర్గ ఎన్నికలు పాడేరు తలారిసింగి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నామని ఆశాఖ రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఏజెన్సీలో ఉన్న 11 మండలాల ఆశ్రమ, జిపిఎస్ పాఠశాలల్లో పనిచేస్తున్న అన్ని కేడర్ల ఉపాధ్యాయులు 1200 మంది ఉపాధ్యాయులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారని సూర్యనారాయణ తెలిపారు. ఈనెల 6వ తేదీ ఆదివారం జరగనున్న విశాఖ ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఎన్నికల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఎన్నిల అధికారులు జివివి ప్రసాద్, ముఖిశేషాద్రి, ఎం.అప్పారావు, ఎస్.సన్యాసిరావు, ఎం.బాలరాజు, కుర్తాడి రామారావు తెలిపారు. ఎన్నికల్లో ఓటు వేయడానికి వచ్చే ఉపాధ్యాయులు వారి గుర్తింపు కార్డుతో తప్పనిసరిగా గుర్తింపు కార్డు చూపించాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేసారు. జిల్లా శాఖ ఎన్నికల పరిశీలకుగా పలాసి కృష్ణారావు, ఎస్, పూర్ణచంద్రరావు, రీమలిజాన్, ఎం.గంగా భవానీ, ఎస్.సింహాచలం వ్యవహారించనున్నారని రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుగా కోడాచిట్టిబాబు, ప్రధాన కార్యదర్శిగా కూడా రాంబాబు ప్యానల్ ఎ గా, కంబిడినీలకంఠం, ప్రధానకార్యదర్శి మాసాడ శోభన్‌బాబు ప్యానల్ బి గా పోటీ చేస్తున్నారని వారు పేర్కొన్నారు.

# క్యాన్సర్ గుర్తించడంలో స్క్రీనింగ్ సహాయపడుతుంది

### ప్రివెంటివ్ అంకాలజీ విభాగం అధిపతి డాక్టర్ డోల్‌రోసా ఫెర్నాండజ్

అనకాపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త



స్క్రీనింగ్ ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తించడంలో సహాయపడుతుందని హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ పరిశోధనా కేంద్రం అగనంపూడి ప్రివెంటివ్ అంకాలజీ విభాగాధిపతి డా.డోల్‌రోసా ఫెర్నాండజ్ తెలిపారు. శ్రీ గౌరీ గ్రంధాలయంలో హోమీ బాబా క్యాన్సర్ హాస్పటల్ పరిశోధనా కేంద్రం సహకారంతో శనివారం క్యాన్సర్ ఉచిత నిర్ధారణ పరీక్షలు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నట్లయితే క్రమం తప్పకుండా పరీక్షలు చేయించు కోవాలన్నారు. క్యాన్సర్ తీవ్రమైన సమస్య చికిత్సచేయకుండా వదిలేస్తే మరణానికి దారితీయవచ్చని హెచ్చరించారు. వారసత్వంగా ఈ వ్యాధి అయిదు శాతం మందికి సోకుతుందని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్యాన్సర్ మరణాలు పేద మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రొమ్ము, మెడ, తల గర్భాశయం పొగాకు సంబంధిత నోటి క్యాన్సర్ ఊపరితిత్తులు పేగులు శ్వాస నాళాల్లో క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యాధిని గుర్తించే మార్గాలు ప్రమాద కారణాల గురించి మార్గాలు ప్రమాద కారణాల గురించి ఫెర్జాండజ్ వివరించారు. ఉచిత వైద్య శిబిరంలో 70 మందికి రొమ్ము, గొంతు, తల, గర్భాశయం, నోరు మొదలగు పరీక్షలు ఉచితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హోమీ బాబా క్యాన్సర్ హాస్పటల్ పరిధశోధనా కేంద్రం ప్రివెంటివ్ అంకాలజీ వైద్యుడు తరుణ్, గౌరీ గ్రంధాలయం అధ్యక్షుడు డి నూకఅప్పారావు, కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ, సభ్యులు మళ్ళ బాపునాయుడు, భీశెట్టి కృష్ణ అప్పారావు, బొడ్డేడ జగ్గఅపాపరావు తదితరులు పాల్గొన్నారు.

# అగనంపూడి పశువైద్య కేంద్రానికి స్థలం కేటాయింపు

### స్టీల్‌ప్లాంట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జెవిఎస్ఎస్ రామ్మోహాన్‌రావుకి అభినందనలు



అగనంపూడి, ఆగస్టు 5, ప్రభాతవార్త

అగనంపూడి ఉక్కు నిర్వాసిత నాయకులు ఎస్‌డిసి కార్యాలయంలో జెవిఎస్ఎస్ రామ్మోహాన్‌రావుని ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కలిసి అభినందనల తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లా స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి కృషి మేరకు ఎట్టకేలకు స్టీల్‌ప్లాంట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహానరావు నిర్వహణలో ఉన్న పశువైద్య కేంద్రముకు స్థలమును సర్వేనెంబర్ 115లో 17సెంట్లు కేటాయిస్తూ ఆర్‌సి నెంబర్ 193/2013/ ఎస్ డి టి ఆర్డర్‌ను ఇవ్వడం జరిగింది. 20 సంవత్సరాల కృషి నెరవేరునందుకు ఈ ప్రాంత ఉక్కు నిర్వాసిత పాడి రైతులు హర్షం వ్యక్తపరిచారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జెవిఎస్ఎస్ రామ్మోహాన్‌రావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగులను రాని నిర్వాసిత పాడి రైతులు అవసరమైన పశువైద్య కేంద్రంకి స్థలం కేటాయించడం జరిగిందని మా వీధి ఉక్కు నిర్వాసితుల సంక్షేమం కొరక ఎస్‌డిటి కార్యాలయం పనిచేస్తుందని స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ పోస్టులు తీసుకోవాలని ఉక్కు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని త్వరలో పనుల్లో నియమంగాలు జరుగుతాయని అన్నారు. అదేవిధంగా అగనంపూడి ఏరియాలో అర్హులైన కరణవాని పాలెం శనివాడ ఉక్కు నిర్వాసితులకు స్థలం కేటాయించి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరుగుతుందని రైతుబజార్ కూడా స్థలం కేటాయిస్తున్నామని అన్నారు. దళారులకు స్థలం కేటాయించి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరుగుతుందని రైతుబజార్ కూడా స్థలం కేటాయిస్తున్నామని అన్నారు. దళారులను నమ్మకుండా ఏ సమస్య ఉన్న నేరుగా నా వద్దకే రావాలని అన్నారు. అగనంపూడి ఉక్కు నిర్వాసితనాయకులు మోటూరు వెంకటరమణ విందుల నారాయణరావు ఎలుగుబంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

# విశాఖ ప్రేక్షకులు ఆదరిస్తే సినిమా హిట్

### బేబీ దర్శకుడు సాయి రాజేష్, హీరో ఆనంద్ దేవరకొండ

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త



విశాఖలో బేబీ సినిమా చిత్ర బృందం శనివారం సందడి చేసింది మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఆనంద్ దేవరకొండ విరాజ్ అశ్విన్‌లు హీరోలుగా వైష్ణవి హీరోయిన్‌గా నటించిన బేబీ చిత్రం కల్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచి థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శింపబడం తెలిసిందే ఈ నేపథ్యంలో మూవీ యూనిట్ సభ్యులు సక్సెస్ టూర్‌లో భాగంగా విశాఖ విచ్చేసిన బేబీ టీమ్ దాబాగార్డెన్స్ 7లాంప్స్ హోటల్లో జరిగిన మీడియా సమావేశంలో హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ మూడవ వీకెండ్ లో కూడా సినిమా బాగా రన్ అవుతుంది అని అన్నారు. చిత్ర దర్శకుడు నిర్మాతల కారణంగా సినిమా హిట్ అయ్యింది. తిరుపతి నుంచి చేరిన ఈ టూర్ ఉత్తరాంధ్రకి చేరిందని అన్నిరు. అనంతరం హీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ విశాఖ అంటే ఎంతో ఇష్టం అని గీతంలో బీటెక్ చదివాను అని గుర్తు చేశారు. బేబీ సినిమా పట్ల ప్రేక్షకులు చూపుతున్న అభిమానంకి ధన్యవాదాలు తెలిపారు. దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలో సినిమా చాలా బాగా ఆదరిస్తున్నారు వైజాగ్ ప్రేక్షకులు ఆదరిస్తే సినిమా హిట్ అని పేర్కొన్నారు. ఒక పాట నిమిషాల సన్నివేశాలు ఒక పాట అదనంగా ఆదివారం నుంచి సినిమాలో కలుపు తున్నట్టు తెలిపారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రల్లో విదేశాల్లో విజయవంతంగా ప్రదర్శిస్తున్నాం అన్నారు. ఈ సినిమాకు మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు పొందడం సంతోషంగా వుంది అన్నారు. ఈ సమావేశంలో ఇతర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, **BULUSU VENKATA KRISHNA BRAHMMA SASTRY** S/o Bulusu Narasimha Murty, R/O 24-209/1 MIG-27 FNO 201 Sai Priya Heights, Vepagunta, Vizag changing my name from Bulusu Venkata Krishna Brahmma Sastry to Bulusu Venkata Krishna Brahma Sastry henceforth being called as **BULUSU VENKATA KRISHNA BRAHMA SASTRY** for all purposes.

(Ro.No. 20307)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**इंडियन बैंक ఇండియన్ బ్యాంక్** | **విశాఖపట్నం శాఖ** 30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.23-08-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖకు** బకాయి మొత్తం **ది.03-08-2023 నాటికి రూ.21,46,760/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల నలభై ఆరు వేల ఏడు వందల అరవై రూపాయలు మాత్రమే)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత:** మెస్సర్స్ శ్రీ లక్ష్మి ఎలక్ట్రికల్స్ మరియు జనరల్ ఇంజినీరింగ్ వర్క్స్, **ప్రొప్రయిటర్ : మగుబెహెర లక్ష్మి,** డి.నెం.6-57-21/3, శ్రామిక నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. **హామీదారు : శ్రీ మగుబెహెర పాపారావు, తండ్రి : రమణ,** డి.నెం.6-57-21/3, శ్రామిక నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **శ్రీమతి మగుబెహెర లక్ష్మి గారికి చెందిన ఆస్తి.** విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ డిస్ట్రిక్ట్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కర్నవానిపాలెం, కణితి గ్రామం వద్ద ఎస్.నెం.218/22బిలోని 236.11 చ॥గ॥లు లేదా 197.419 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **స్థలం హద్దులు: తూర్పు :** 12 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** టార్‌కెమ్ రాకేష్ పోర్వాల్ గారి ప్రహరీ గోడ, **ఉత్తరం :** స్టీల్ ప్లాంట్ రోడ్డు దారి, **దక్షిణం :** ఎస్. వెంకటరావు గారి ఇల్లు. | రూ. 79.69 లక్షలు (అక్షరాల డెబ్బై తొమ్మిది లక్షల అరవై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) | రూ. 7.97 లక్షలు (అక్షరాల ఏడు లక్షల తొంభై ఏడు వేల రూపాయలు మాత్రమే) | **23-08-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG42 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.22.08.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి,
తేది : 04-08-2023 ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం



**इंडियन बैंक ఇండియన్ బ్యాంక్** | **విశాఖపట్నం శాఖ** 30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.23-08-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖకు** బకాయి మొత్తం **ది.03-08-2023 నాటికి రూ.49,91,197/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల తొంభై ఒక్క వేల నూట తొంభై ఏడు రూపాయలు మాత్రమే) తేది.04.08.2023** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత: శ్రీ పెంటకోట వేధ,** తండ్రి : అప్పారావు, డి.నెం.53-23-26, చైతన్య నగర్, ఆర్‌టిసి డిపో దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం. **హామీదారు: శ్రీమతి ఎమ్.అమలేందు,** భర్త : జె. రమేష్, ఎమ్ఐజి - 161, నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు** గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 200 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1000 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.201 ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై | రూ. 11.70 లక్షలు (అక్షరాల పదకొండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.17 లక్షలు (అక్షరాల ఒక లక్షా పదిహేడు వేల రూపాయలు మాత్రమే) | **23-08-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG40 | | | | |
| **ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు** గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 875 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 218.75 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1093.75 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.202 ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర:** ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై | రూ. 12.41 లక్షలు (అక్షరాల పన్నెండు లక్షల నలభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.24 లక్షలు (అక్షరాల ఒక లక్షా ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | **23-08-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG41 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.22.08.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి,
తేది : 04-08-2023 ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

## మణిపూర్ ఘటనపై నిరసన ర్యాలీ

### క్రైస్తవులపై దాడిని ఖండించిన మత పెద్దలు -సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



ఎస్.రాయవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డులో శనివారం ఉదయం మణిపూర్ అల్లర్లు, మారణకాండపై నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక విశాఖ ఫ్యూచర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు పాల్గొని తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్‌లో పరిస్థితులు ఉన్నాయని అన్ని కులాలు అన్ని మతాల కలయిక అయిన భారతదేశంలో మణిపూర్ ఘటన ఒక మాయని మచ్చ అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్స్ తో కలిసి ర్యాలీగా అడ్డురోడ్డు హైవే వరకు ర్యాలీగా వచ్చిన అనంతరం మానవహారంగా ఏర్పడి క్రైస్తవులపై దాడులు ఆపాలి, న్యాయాన్ని రక్షించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కిరణ్ కుమార్, రమేష్, అప్పలరాజు, ఇతర పాస్టర్లు సంఘ సభ్యులు, వైకాపా నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వర్రావు, శ్రీపతి రాజు, శీరం నరసింహమూర్తి, నిలేంద్రరావు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లీ బిడ్డల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



ఎస్.రాయవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త

తల్లీ బిడ్డల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. శనివారం ఉదయం కొరుప్రోలులోని క్యాంపు కార్యాలయం వద్ద ఐసిడిఎస్ నక్కపల్లి ప్రాజెక్టు ఏర్పాటు చేసిన టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణులకు బాలింతలకు ఇంటికే పౌష్టికాహారం అందించే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచించి రూపకల్పన చేశారన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా ముఖ్యమంత్రి యాప్ లాగిన్ చేయడం ద్వారా పౌష్టికాహార సరకులను అందచేస్తారన్నారు. ఇందులో నాణ్యమైన బాలామృతం, గుడ్లు పాలు, చెక్కీలు ఖర్జూరం, అటుకులు వంటి పోషక విలువలు కలిగిన సరుకులను అందచేయడం మూలంగా ఆరోగ్యవంతమైన బిడ్డలు పుట్టడంతోపాటు, తల్లి కూడ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఇచ్చిన సరుకులను సద్వినియోగపరచుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు. నాలుగు మండలాల్లోని లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేసిన తరువాత వారి సంతకాలతో లిస్టును తనకు పంపించేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివో యమ్ శ్రీవిద్య, సూపర్ వైజర్ డి.తులసి, స్థానిక నాయకులు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యంపై ఏపిటిఎఫ్ నిరసన



నక్కపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త

గత నెలలో సుమారు 55 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు పొందిన 55,000 మంది ఉపాధ్యాయులకు నేటికీ జీతాలు అందకపోవడం రీ అపోర్షన్ ద్వారా వందలాది పాఠశాలల్లో హెడ్ మాస్టర్ పోస్టులు రద్దు చేయబడ్డాయి. కానీ ఆ ఉపాధ్యాయులకు నేటి వరకు జీతాలు చెల్లించబడలేదు, దీన్ని నిరసిస్తూ ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన తెలియజేశారు. సుమారు రెండు నెలలు కావస్తున్నా ప్రభుత్వంపై సమస్యలను పరిష్కరించకపోవడం దారుణమని, ఈ నిర్లక్ష్య విధానాన్ని విడనాడాలని కోరుతూ శనివారం నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నక్కపల్లి శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు దాడి శెట్టి కొండలరావు, బొక్కా అప్పలరాజు, ఏడిద కృష్ణ, ఎస్.ఫల్గుణరావు, రంగబాబు, వెంకటరావు, రాజేష్, బి.సురేష్, పి.సురేష్ రవి, జగదీష్, సతీష్, శివ, నాగేశ్వరరావు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు ఆహారపు కిట్లు పంపిణీ



ఎస్.రాయవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త

మండలంలోని పెదగుమ్ములూరు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ కొవ్వర నాగరత్నం మాట్లాడుతూ గర్భిణులు నాణ్యత కలిగిన పౌష్టికాహారం తీసుకోవడం ముఖ్యమని ఆ దిశగా గర్భిణులకు, బాలింతలకు ఇంటికే పౌష్టికాహారం అందించే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచించి రూపకల్పన చేశారన్నారు. ఈ ఆహారపు కిట్లో నాణ్యమైన బాలామృతం, గుడ్లు పాలు, చెక్కీలు ఖర్జూరం, అటుకులు వంటి పోషక విలువలు కలిగిన సరుకులను అందచేయడం మూలంగా ఆరోగ్యవంతమైన బిడ్డలు పుట్టడంతోపాటు, తల్లి కూడ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ వెలగా శ్రీనివాసరావు, వైకాపా నాయకులు పులగల తలుపులు, మణిరాజు, అప్పన్న, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెల్లిపూడిలో తల్లిపాల వారోత్సవాలు..



నక్కపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని నెల్లిపూడిలో టీచర్ ఇందుకూరు కవిత సారథ్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ తల్లి పాలలో ఉన్న గొప్ప విశిష్టతను గర్భిణులకు తెలియజేశారు. ప్రధానంగా పోషకాలతో కూడిన ఆహారం గర్భిణులు తీసుకుంటే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, తద్వారా తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అనంతరం సురేష్ వర్మ, ఎంపీటీసీ తంగేళ్ల కృష్ణ చేతుల మీదుగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ ఆశ కార్యకర్తలు గనమణి ఉన్నారు.

## ఘనంగా రాజయ్యపేటలో తల్లిపాల వారోత్సవాలు



నక్కపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త

జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని రాజయ్యపేటలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశ ఏఎన్ఎంలు సారథ్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పిక్కి అప్పలనరస జడ్పిటిసి గోసలకాసుల ముల్లు కలసి తల్లిపాలలో ఉన్న గొప్ప విశిష్టతను గర్భిణులకు తెలియజేశారు. ప్రధానంగా పోషకాలతో కూడిన ఆహారం గర్భిణులు తీసుకుంటే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, తద్వారా తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అనంతరం సర్పంచ్ అప్పలనరస జడ్పిటిసి కాసులమ్మ ఎంపీటీసీ సత్యం గ్రామ యువకులు పిక్కి గంగరాజుల చేతుల మీదుగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ ఆశ కార్యకర్తలు గనమణి తదితరులు ఉన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



ఎస్.రాయవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఈ నెల 10న జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ఎంపిడిఓ కార్యాలయంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్వసిద్ధి మెడికల్ ఆఫీసర్ డా.శక్తి ప్రియ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్వాడీ పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 10న గైర్హాజరు అయిన విద్యార్థులకు 17న మరలా మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్రమూర్తి, ఈవోఆర్డీ సత్యనారాయణ, ఎంఈఓ అప్పారావు, పెనుగొల్లు వైద్యాధికారిణి డా.రాజేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్ ఆదినారాయణ, మలేరియా నోడల్ పర్సన్ ప్రసాద్, సచివాలయ హెల్త్ సెక్రటరీలు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠకరం : పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

బిడ్డ జన్మించిన తర్వాత అర గంట నుండి గంట వరకు తల్లి పాలు తప్పనిసరి అని, అవి మాత్రమే శ్రేష్ఠకరమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరంలో తల్లిపాల వారోత్సవాల ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లిపాలను అందించాలని దాని కోసం అవసరమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వమే పౌష్టికాహారాన్ని ఉచితంగా అందిస్తుందని తెలిపారు. పాలు పట్టిన తర్వాత బిడ్డను ఏ పద్ధతిలో తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్న విషయాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పాలు తాగించే ముందు.. తాగించిన తర్వాత కూడా ఆ బిడ్డని మనం ఎలా ఎత్తుకోవాలి అనే విషయాలపై పూర్తిస్థాయిగా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవలసిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ స్థాయి దగ్గర నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. తల్లిపాలు బిడ్డకు ఎంత శ్రేష్ఠకరం అనే విషయాన్ని, బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించే దిశగా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకర మైన బిడ్డకు జన్మనివ్వాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ పోషణ రంతో కూడిన కిట్లను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి, పాడేరు సీడీపీఓ జ్యోత్స్నరాణి, చింతలవీధి ఎంపీటీసీ గిడ్డి విజయకుమారి, మండల మహిళా అధ్యక్షులు కిల్లో ఊర్వశిరాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## నెల్లిపాక వరద బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి : సిపిఎం



ఎటపాక, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు నష్టపోయిన నెల్లి పాక గ్రామ ప్రజలకు పరిహారం చెల్లించాలని శనివారం జాతీయ రహదారిపై సీపీఎం పార్టీ అధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక పక్క భారీ వర్షాలు మరో పక్క గోదావరి వరదల్లో ఉండి పనులు లేక నాన అవస్థలు పడుతున్నారని అన్నారు. నష్టపరిహారం ఇవ్వాలని, తింటానికి తిండి లేక చుట్టూ వరద ముట్టడి చేయడం వలన ఎటు వెళ్ళడానికి రహదారులు కనీసం తాగడానికి మంచి నీళ్లు లేక నానా అవస్థలు పడి వరదలు తగ్గిన తర్వాత నష్టపరిహారం ఇవ్వండని అధికారులను అడుగుతుంటే మీ ఇళ్లకు వరదలు పట్టలేదు కదా, ఇంట్లోకి నీళ్లు వస్తేనే, ఇల్లు గోదావరిలో మునిగితేనే నష్టపరిహారం ఇస్తామంటూ అధికారులు వితండవాదం చేస్తూ, రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. అనంతరం సచివాలయంలో అధికారులకు దరఖాస్తు ఇవ్వడం జరిగిందని అన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఐ.వి.కమిటీ సభ్యులు ఆకిశెట్టిరాము, స్థానిక ప్రజలు వెంకన్న, హరినాథ్, వెంకటలక్ష్మి, వెంకటేశ్వర్లు, ఎస్కే అశాబి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి సెలవు దినం ప్రకటించాలి : ఏటిఏ




ఎటపాక, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఏటిఏ అత్యవసర సమావేశం ఎటపాక మండల అధ్యక్షులు కాకరాజు అధ్యక్షతన స్థానిక ఏటీఏ కార్యాలయం నందు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76సం.లు అయినా ఆదివాసుల అభివృద్ధిలో ఏలాంటి మార్పు రాలేదని గుర్తించి ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రకటించిన రోజున సెలవు దినం ప్రకటించాలని అన్నారు. స్థానిక ప్రభుత్వాలు ఆదివాసీల చట్టాలను హక్కులను వారి అభివృద్ధి కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని దశాబ్ద కాలంగా ఆదివాసులు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్న నేటికీ అది నెరవేరలేదని అవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం ఆదివాసుల ఆత్మగౌరవాన్ని గౌరవించి ఆగస్టు 9న సెలవు దినం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూప అనిల్, కణితి రామకృష్ణ, కాక శివశంకర్, పాయం ప్రసాద్, పూరి కిరణ్ కుమార్, పండా కిరణ్ కుమార్, అపకా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల జీతాలు తక్షణమే విడుదల చేయాలని వినతి




హుకుంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల జీతాలు తక్షణమే విడుదల చేయాలని హుకుంపేటలో తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కే.లక్ష్మణరావుకు వినతిపత్రం అందజేశారు. శనివారం ఏపీటీఎఫ్ సంఘ నాయకులు ఉపాధ్యాయుల జీతాలు తక్షణమే విడుదల చేయాలని హుకుంపేట నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వలేదని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు మత్స్యరాజు, ప్రభాకర్రావు పేర్కొన్నారు. రాష్ట్రశాఖ పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీలపై, పదోన్నతులపై రీ వెరిఫికేషన్ ద్వారా సర్దుబాటు జరిగిన ఉపాధ్యాయులకు నేటి వరకు జీతాలు నేటి ప్రభుత్వం చెల్లించలేదని తెలిపారు. గత నెలలో 55 వేల మంది ఉపాధ్యాయులు బదిలీలపై వెళ్లారు. వారిలో రీ వెరిఫికేషన్ ద్వారా సర్దుబాటు చేయబడ్డారు. వందలాది పాఠశాలలకు ప్రధానోపా ధ్యాయులు లేకపోవటంతో ఆపాఠశాల్లో పని చేసే ఉపాధ్యాయులకు, నూతనంగా ఎంఈవో-2 పోస్టులు నియామకాలు జరిగాయని వారికి నేటి వరకు జీతాలు చెల్లించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించి జీతాలు వెంటనే మంజూరు చేయలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు దొర, మత్స్యరాజు, ఎం.సత్యారావు, కన్నరావు, సుభద్ర పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో వరి సాగుపై రైతులకు అవగాహన



హుకుంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చే విధంగా వరి సాగు చేయవచ్చని డాల్సెంటర్ శాస్త్రవేత చిట్టిబాబు పేర్కొన్నారు. మండలంలో డి.చింతలవీధి గ్రామంలో డ్రమ్మసీడర్ వినియోగం దాని మూలంగా కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించి పొలంలో విత్తనాలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి సాగులో చాలా ఖర్చు చేసి అధిక శ్రమపడి విత్తనాలు నాటుతున్నారని అయితే డ్రాము సీడర్ ద్వారా తక్కువ విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. వరి నాట్లు వరస క్రమంలో నాటుతుందని, విత్తనాలు తక్కు వగానే తీసుకుంటుందని, కూలీల బాధ తగ్గుతుందని తెలిపారు. రైతులు డ్రమ్ము సీడర్ను వినియోగించి ఖర్చులకు, శ్రమకు దూరం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో డాట్ సెంటర్ శాస్త్రవేతలు, జగనాథం, స్థానిక అగ్రికల్చర్ ఆఫీసర్ లీలావతి, అగ్రికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ఉద్యమ నేత సున్నం రాజయ్యకు జోహార్లు

### ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్




అరకులోయ, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఆదివాసి ఉద్యమ కారుడు మార్గదర్శకుడు, ప్రజల పక్షపాతి, మచ్చలేని మహనీయుడు కామ్రేడ్ సున్నం రాజయ్య 3వ వర్ధంతి శనివారం స్థానిక ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగి రామన్న అధ్యక్షతన ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ ఆదివాసి హక్కులు చట్టాలు అమలుకై, 1/70 చట్టం రక్షణకై అసెంబ్లీలో ట్రైబల్ అడ్వైజర్ కమిటీ (టి ఏ సి)చట్టసభల్లో పోరాటం చేశారన్నారు. ప్రస్తుతం 1/70 చట్టం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో అమలులో ఉందంటే ఆనాటి సున్నం రాజయ్య నాయకత్వంలో ఆదివాసి ప్రజల పోరాటమని, మూడుసార్లు ఎమ్మెల్యేగా ఆదివాసి ప్రజల సేవకే ఆ పదవిని అంకితం చేశారని చెప్పారు. నీతి నిజాయితీ, నిస్వార్ధంగా పనిచేశారని పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై అటవీ హక్కుల చట్టం అమలుకై ఆదివాసి ప్రజల అభివృద్ధికై, విద్య, వైద్యం సకాలంలో అందాలని, నిండు అసెంబ్లీలో కోయ భాషలో ప్రసంగించి, ఆదివాసుల గొప్పతనాన్ని చాటి చెప్పారన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కనీస వేతనం అమలుకై పోరాటం చేశారని, సున్నం రాజయ్య చూపిన మార్గం అనుచరణీయమని, ఆదివాసులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడి చేస్తున్న ఈ నేపథ్యంలో అటవీ సవరణ చట్టం రద్దుకై, బోయ వాల్మీకులకు ఎస్టి జాబితాలో చేర్చొద్దని, జీవో నెంబర్-3 చట్టబద్ధం చేయాలని, పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై పోరాటం చేయడమే సున్నం రాజయ్యకు ఇచ్చిన నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న, నానిబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్పీ పోతురాజు జిల్లా కార్యదర్శి కేమోసియా కార్మిక సంఘం నాయకులు నాయకులు రాజు, రాంబాబు, కొండలరావు, దాసమ్మ, మంజుల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయుని విగ్రహ ప్రతిష్టలు

### అన్న సమారాధన నిర్వహించి ఆటపాటలతో అలరించిన భక్తులు



గూడెంకొత్తవీధి, ఆగస్టు 5, ప్రభాతవార్త

మండలంలో మల్లికార్జున, మొండిగడ్డ గ్రామాలలో ఆంజనేయుని విగ్రహ ప్రతిష్టలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో దీపదూప నైవేద్యాలతో విశ్వహిందూ పరిషత్ శ్రీ సద్గురు సత్యసాయి వారి ఆధ్వర్యంలో అర్చకులతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఆంజనేయుని విగ్రహమును ప్రతిష్టించి కోలాహాల మధ్య భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నసమారాధనా నిర్వహించి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో భక్తులు చుట్టుప్రక్కల గ్రామాల నుండి తరలివచ్చారు.

## సీలేరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి సన్నాహాలు

### నాలుగు పంచాయితీల ప్రజలు హాజరుకానున్నట్లు వెల్లడించిన ఆదివాసి జేఏసీ వర్గాలు



గూడెంకొత్తవీధి, ఆగస్టు 5, ప్రభాతవార్త

మండలంలో ఆగస్టు 9న జరుగు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సీలేరులో ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసీ జెఏసి నాయకులు శనివారం దారకొండ పంచాయితీ హనుమాన్ జంక్షన్‌లో సోభ జగన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి తీర్మానించారు. గత ఆరు సంవత్సరాలుగా దారకొండ పంచాయితీ కేంద్రంలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఈసారి గుమ్మిరేవుల పంచాయితీ నేలజర్తలో 8న దారకొండ పంచాయితీ హనుమాన్ జంక్షన్, దుప్పుల వాడ పంచాయితీ కేంద్రంలో 9న జరుపుకొని అనంతరం సీలేరులో మొత్తం నాలుగు పంచాయితీల ప్రజలతో భారీ జన సమీకరణతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోనున్నట్లు జెఏసి నాయకులు తెలిపారు. నాలుగు పంచాయితీలలో గల ఆదివాసీ ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు, మహిలు, యువత పెద్దఎత్తున పాల్గొని ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఆదివాసీ జెఏసి నాయకులు సుంకరి విష్ణుమూర్తి, పోతురాజు గోవింద్, భైశెట్టి సుందరరావు, కొర్రా మార్క్ రాజు, కోడా ఆనంద్, గొర్లె గణేశ్వరరాజు, అల్లంగి రాజు, పోతురాజు మల్లుదొర, కొర్ర రాంబాబు, బాకూరి కోటేశ్వరరావు, సోభ జగన్, పొత్తూరి రాంబాబు, మోహన్, భౌడు సతీష్, కిల్లో సొన్ను పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి వస్తే పోలవరం ప్రాజెక్ట్ త్యాగధనులకు ఒన్ టైం సెటిల్ మెంట్

### మాజీ హెూం మంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప -ముంపు గ్రామాల్లో టిడిపి రాష్ట్ర నాయకత్వం సుడిగాలి పర్యటన



విఆర్ పురం, ఆగస్టు 5, ప్రభాతవార్త

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు ప్రాంత వాసులకు ఒన్ టైె సెటిల్‌మెంట్ క్రింద ప్యాకేజీలు చెల్లించి, ఆ తరువాతనే పునరావాస కేంద్రాలకు తరలిస్తామని, టిడిపి రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మాజీ హెూం మంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప స్పష్టం చేశారు. శనివారం మాజీ శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జ్యోతుల నెహ్రూ, వంతల రాజేశ్వరి, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నంబాబు రమేష్‌లు, మండలంలోని గోదావరి ముంపు గ్రామాలైన చొపల్లి, రామవరం, శ్రీరామగిరి, వడ్డిగూడెం గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. వరదలకు దెబ్బతిన్న ఇళ్ళను పరిశీలించి, బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వరద బాధితులు టిడిపి నేతల ముందు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. 2022 సంవత్సరంలో వచ్చిన వరదలకు ఈ ప్రభుత్వం కూరగాయలు, కందిపప్పు, పాల ప్యాకెట్లు, బరకాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. ఇప్పటి వరదలకు కూరగాయలు, కందిపప్పు, పాల ప్యాకెట్లు, రూ.2వేలు మాత్రమే ఇచ్చారన్నారు. రూ.2వేలు జరిగిన నష్టాన్ని పూడ్చటానికి ఏ మూలకు వస్తాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులమైన తమకు శాశ్వత పరిష్కారం చూపే పరిస్థితి ఈ ప్రభుత్వం దగ్గర కనిపించటం లేదని వారు అనుమానం వ్యక్తం చేశారు. నిర్వాసితులందరికి రూ.10 లక్షలు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, గతంలో ఎకరాకు రూ.1లక్ష 15 వేలు ఇచ్చిన భూములకు రూ.5లక్షలు ఇవ్వటంతోపాటు, గ్రామాలు ఖాళీ చేసే నాటికి 18సం.లు నిండిన యువతీ యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి చెల్లిస్తే తప్ప, నిర్వాసితులకు మనుగడ ఉండదని నిర్వాసితులు చెప్పకొచ్చారు. నిర్వాసితుల సమస్యలను విన్న టిడిపి రాష్ట్ర నాయకుల బృందం, సమశ్యను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్ళి, వచ్చే తమ ప్రభుత్వంలో ముంపు వాసుల సమశ్యలను పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. స్థానిక జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, టిడిపి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆచంట శ్రీనివాస్ రావు, బురకా కన్నారావు, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, బీరకా సూర్యప్రకాశ్ రావు, బొర్రా నరేష్, రాష్ట్ర, జిల్లా నాయకులు, 11 మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలి: ఏపిటీఫ్ ధర్నా



పాడేరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనలో భాగంగా శనివారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పాడేరు మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎఎస్సార్ జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన్‌రావు మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు, రీ ఆపోర్షన్ ద్వారా జరిగిన ఉపాధ్యాయులకు, ఎంఈఓ-2లకు జీతాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. జీతాలు చెల్లించుటలో సాంకేతికపరమైన లోపాలను సరిచేసి వెంటనే జీతాలు చెల్లించాలన్నారు. ఈ విషయమై సదరు మండల రెవెన్యూ అధికారికి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సార్ జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన్ రావు, పాడేరు మండల అధ్యక్షులు కె.పోతురాజు, జిల్లా కార్యదర్శి బి.సోంబాబు, మండలశాఖ కార్యదర్శులు పి.బాబురావు, వి.భైరమూర్తి, ఎం.కొండబాబు, ఎస్.రామ్మూర్తి, కె.దేవన్ దొర, కె.బొంజుబాబు, చిట్టిబాబు, ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

పాడేరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2023-2024 సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.వనము చిట్టి అబ్బాయి శనివారం పేర్కొన్నారు. మొదటి విడత ఆన్‌లైన్లో సీట్ అలాట్మెంట్ పొందిన వారు ఈ నెల 5,6,7 ఈ మూడు రోజుల్లో అడ్మిషన్లు జరుగనున్నాయన్నారు. కావున ఫస్ట్ విడత అడ్మిషన్ పొందిన వారు కళాశాలకు డాక్యుమెంట్స్‌తో వచ్చి ఆఫీసులో అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ డా.వనము చిట్టి అబ్బాయి తెలిపారు. శనివారం మొదట విడుదల ఎంపికైన వారు 23 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు.

## మారుమూల ప్రాంతాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల దినోత్సవం

### తల్లిపాల ప్రయోజనాల గూర్చి అవగాహన కల్పించిన మహిళా పోలీస్ శాంతి



గూడెంకొత్తవీధి, ఆగస్టు 5, ప్రభాతవార్త

మండలంలో అతి మారుమూల ప్రాంతాలైన వాడ మామిడి, చీపురుగుంది, అగ్రహారం అంగన్వాడి కేంద్రాలలో మహిళా పోలీస్ శాంతి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలింతలు పిల్లలపై తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించి ముర్రుపాలు త్రాగించడం వల్ల పిల్లల ఆరోగ్యంగా ఉంటూ జ్ఞాపకాశక్తితో దృఢంగా ఉంటారని అన్నారు. బాలింతలు అపోహాలకు గురై పిల్లలకు ముర్రుపాలు త్రాగించడంలో నిర్లక్ష్యం చేయొద్దని వివరించారు. బాలింతలకు పిల్లలకు చిన్నపాటి అనారోగ్యం సంభవించిన అపోహలకు గురికాకుండా మూఢనమ్మకాలకు బానిస కావద్దని వెంటనే సంబంధిత ఆశా కార్యకర్తను సంప్రదించి సకాలంలో వైద్యం అందేలాగా శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బాలింతలు తగు జాగ్రత్తలతో విలువైన పోషకాహారాలను తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు.

## వరద బాధితులను పరామర్శించేందుకై 7న ముఖ్యమంత్రి కూనవరం రాక

### -ఏర్పాటల్లో నిమగ్నమైన అధికారులు



కూనవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిఈనెల 7న సోమవారం వరద బాధితులను పరామర్శించేందుకై కూనవరం వస్తున్న సందర్భంగా అధికారులు పర్యవేక్షణ పనుల్లో నిమగ్నమయ్యారు. మండలంలోని కోతుల గుట్ట వద్ద హెలిప్యాడ్ నిర్మాణం పూర్తి కావడం బారికేడ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడనుండి రోడ్ షో ద్వారా పర్యటించే అవకాశాలు ఉన్నాయి. కోతుల గుట్ట నుంచి కూనవరం ప్రధాన రహదారిని శుభ్రపరచడం జరుగుతుంది. స్థానిక బస్టాండ్ సెంటర్లో బాధితులను ఉద్దేశించి ప్రసంగించే అవకాశాలు ఉండడంతో బస్టాండ్ను శుభ్రపరచడం జరిగింది. పోలీసు ఉన్నతాధికారులు బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు. వరద బాధితులను పరామర్శించడం, ప్రభుత్వ పరంగా వారికి అందుతున్న సహాయ సహకారాలను అడిగి తెలుసుకోనున్నారు. ముఖ్యమంత్రి రాక కోసం వరద బాధితులైన పోలవరం నిర్వాసితులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. నిర్వాసితులకు అండగా ఉంటానన్న ముఖ్యమంత్రి వారికి ఏఏ వరాలు ప్రకటిస్తారోనని అంతా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా వరదలతో ఇబ్బందులు పడుతున్నామని, తమకు ఆర్ అండ్ ప్యాకేజ్, పునరావాసం కల్పించి గతంలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని బాధితులు వేడుకోనున్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమానికి కదిలిన సిపిఎం శ్రేణులు




కూనవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు వరదల వల్ల ముంపు మండలాలు ఏటా తడిసి ముద్దవుతున్నాయని, ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని మండల సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని శ్రీమార్త శ్రీరామ్ మూర్తి భవన్ నుండి జండా ఊపి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్వాసితుల గోడు అసలు పట్టడం లేదని అన్నారు. అందుకే ఢిల్లీలోనే ఈ సమస్యపై పోరాటానికి సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందన్నారు. పార్టీ పోరాడాలని నిర్ణయించిందన్నారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురవుతున్న ఇళ్లకు, కుటుంబ ప్యాకేజీ, ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని, ముంపుకు గురవుతున్న భూములకు సంబంధించిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాము నుండి పునరావాస కేంద్రాల వద్ద వెళ్లే నాటికి 18సం.లు నిండిన యువతీ యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, పునరావాస కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా గత ఏడాది జూలైలో వచ్చిన వరదకు మనకి అన్ని గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముంపు మండలాల ప్రజల సమస్యలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, మండల కార్యదర్శి పాయం సీతారామయ్య పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులపై దాడి ఘటనలో నిందితుల అరెస్టు

### నర్సీపట్నం టౌన్ సిఐ నమ్మి గణేష్



నర్సీపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం టౌన్ పరిధిలో ఉన్న ఎస్సీ ఎస్టీ బాలుర వసతి గృహము నందు 3న హాస్టల్‌కి వెళ్లి అక్కడ ఉన్నటువంటి కుర్రా యువ దుర్గాప్రసాద్ను మరొక వ్యక్తిని భయభ్రాంతులకు గురిచేసి వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు దోపిడీ చేసి వారిని గాయపరచడం జరిగింది. ఈ సంఘటనపై దుర్గాప్రసాద్ టౌన్ పోలీస్ స్టేషన్ రిపోర్ట్ చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నర్సీపట్నం టౌన్ పోలీస్, నర్సీపట్నం సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ అద్రస్ సింగ్ రాణా ఉత్తర్వులు మేరకు న్యాయం చేసినటువంటి ముద్దాయిలను ఫిర్యాదు ఇచ్చిన 6గం.ల వ్యవధిలోని ముద్దాయిలు భీమిరెడ్డి హర్ష వర్ధన్, శారదనగర్, నర్సీపట్నం చిటికెల దుష్యంత్, బీసీ కాలనీ, అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం టౌన్ సిఐ నమ్మి గణేష్ మాట్లాడుతూ కాలేజీలు,విద్యార్థులతో వసతి గృహం నందు ఎటువంటి నేరాలకు పాల్పడిన విద్యార్థులను ఇబ్బందులు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నర్సీపట్నం టౌన్ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బాలురు వసతిపురం బీసీ బాలికల వసతి గృహం ఎస్సీ ఎస్టీ బాధితులు గృహాన్ని టౌన్ సిఐ సందర్శించి సమస్యలు తెలుసుకుని వారికి ఎటువంటి సమస్యలు ఇబ్బందులు ఎదురైనా పోలీస్ వారికి తెలియజేయాలని వారికి చెప్పడం జరిగింది.

# రక్తపాతం లక్ష్యంగా చంద్రబాబు స్కెచ్

7వ పేజీ తరువాయి

అసైన్డ్ భూములపై విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని లబ్దిదారులకు యాజమాన్య హక్కులు కల్పించిందని విజయసాయిరెడ్డి అన్నారు. అసైన్డ్ భూములు కేటాయించి 20 ఏళ్ల పూర్తయిన భూములపై రైతులకు సర్వ హక్కులు కల్పించిందని అన్నారు. 1954 నుంచి 2003 లోపు ఇచ్చిన భూములు 28 లక్షల ఎకరాలకుపైనే ఉన్నాయని అన్నారు. అలాగే ఇళ్లస్థలాలు కేటాయించి పదేళ్లు దాటిన లబ్దిదారులకు యాజమాన్య హక్కులు కల్పించిందని అన్నారు. ఈమేరకు చేసిన చట్ట సవరణకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం తెలిపారని అన్నారు.

**ఉద్యోగార్థులకు తీపికబురు**

వైద్య ఆరోగ్య శాఖలో 51,000 ఖాళీలను భర్తీ చేసిన అనంతరం ఏపీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో 2,635 ఉపాధ్యాయ స్థానాలను ఐఐటీల్లో 660 పోస్టులను భర్తీ చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆరోగ్య సంరక్షణ విద్యారంగ సమస్యలు పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటుందని గుర్తు చేశారు.

**టీడీపీ మద్దతుతో మరో చిట్‌ఫండ్ కుంభకోణాన్ని భరించేందుకు ఆంధ్రా ప్రజలు సిద్ధంగా లేరు**

టీడీపీ మద్దతుతో మరో చిట్‌ఫండ్ కుంభకోణాన్ని భరించేందుకు ఆంధ్రా ప్రజలు సిద్ధంగా లేరని మార్గదర్శి చిట్‌ఫండ్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు కంపు కొడుతున్నాయని అన్నారు. ఆర్బీఐ మార్గదర్శకాలు చిట్ ఫండ్ చట్టం ఉల్లంఘన ఆరోపణలపై ఏపీ సిఐడీ దర్యాప్తు చేస్తోందని ఈమేరకు వ్యవహరించాలని ప్రభుత్వం సూచిస్తుందని అన్నారు.

# ధర్నా చౌక్‌లో క్రైస్తవుల పీడ మణిపూర్లో జరుగుతున్న దాడులకు క్రైస్తవ మహిళలు సంఘటితంగా ధర్నా

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త



జీవీఎంసీ గాంధీ పార్కులో గల ధర్నా చౌక్ లో క్రైస్తవుల మీద మణిపూర్లో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా సిస్టర్ లుదియానా పాల్, ఉమెన్ ఇన్ క్రైస్ట్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో విశాఖలోని క్రైస్తవ మహిళలు సంఘటితంగా ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిస్టర్ లుదియా పాల్ మాట్లాడుతూ మణిపూర్లో క్రైస్తవ మహిళలపై జరిగిన దాడి భారతదేశంలోని ప్రతి మహిళపై జరిగిన దాడిగా మనం గుర్తించి నిరసన తెలియజేయాలని అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ ఇప్పటికే మణిపూర్లో మూడు నెలలుగా జరుగుతున్న ఈ మారణ హోమంలో 175మంది ప్రాణాలు కోల్పోయారని 60వేల మంది నిరాశ్రయులయ్యారని ఎన్నో గ్రామ ప్రజలు తమ ఊర్లు విడిచి వెళ్లిపోవడం జరిగిందని ఇలాంటి పరిస్థితి మనిపెన్నడు ఏ రాష్ట్రంలోనూ లేదని ఈ యొక్క మరణ హోమాన్ని ఆపే దిశగా కేంద్ర ప్రభుత్వం మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మణిపూర్లో క్రైస్తవుల చర్చిలపై క్రైస్తవుల హాస్పిటల్ క్రైస్తవుల స్కూల్స్ ఆస్తులపై జరుగుతున్న ఉద్దేశపూరిత దాడులను అరికట్టాలని కోరడం జరిగింది. భారతీయులను ఇతర దేశాల వారు చులకనగా చూసే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ మారణ హోమం వెనుక సామాజిక ఆర్థిక రాజకీయ కోణాలు ఉన్నాయని భారతదేశ ప్రజాస్వామ్యానికి ఇది హాని కలిగించే అంశమని తెలియజేశారు. కుకీలు నాగాలు వారి జీవన పోరాటానికి వారి హక్కుల పరిరక్షణ పోరాటం చేస్తుంటే కొంతమంది ప్రభుత్వాలు దీనిని మతపరమైన అంశంగా చిత్రీకరిస్తున్నాయని ఇది చాలా విచారించదగ్గ విషయమనితెలియజేశారు. అందువల్ల ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర పోషించడం తగదని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని నాగాలోని లోయ ప్రాంత ప్రజలు అయినా మైతేలు కొండ ప్రాంత ప్రజలైన కుకీలు నాగాలకు మధ్యలో సయోధ్య కుదిర్చి శాంతిని సమాధానాన్ని ఆ రాష్ట్ర ప్రజలకు అందించాలని చెప్పి కోరడం హెప్సిబ, సల్మన్, ప్రసన్న, సునీనా పాల్ రూతు షైనీ ప్రిమ్మిల్ల గోల్డ్ మియర్ అన్ని విస్సీ జెస్సీ, అభిషేక రాజేంద్రప్రసాద్ అధిక సంఖ్యలో క్రైస్తవ మహిళలు పాల్గొనడం జరిగింది.

# స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో హోమం

చోడవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త



చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో అధిక శ్రావణ బహుళ చవితి సందర్భంగా ఉదయం 8గంటల నుంచి సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హోమం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, దవల ప్రసాద్, మహేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై మంత్రికి వినతి

చోడవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడును ఆయన క్యాంప్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టు ఎంఏజీఎస్ తిలక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం తిలక్ మంత్రితో మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా వున్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో వైసీపీ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని విశాఖ అనకాపల్లి జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగడానికి మీరు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. అక్రిడేషన్లలో కఠిన నిబంధనలు వలన చిన్న పత్రికల యాజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అక్రిడేషన్లతో సంబంధం లేకుండా వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న వారికి హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రైవేటు విద్యా సంస్థల్లో 50శాతం ఫీజు రాయితీని జర్నలిస్టులకు కల్పిస్తూ తగిన ఆదేశాలు జారీ చేయాలన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఇంజనీర్ రవికుమార్ ఉద్యోగులు మంగరాజు, సత్యనారాయణ స్థానిక సమస్యల్ని మంత్రికి వివరించారు.

# ఎంతటివారలైనా 'ఆధ్యాత్మికత దాసులే'

## గుడినిర్మాణానికి రాళ్లుమోసిన జెడ్పీటీసి వారా నూకరాజు

కొయ్యూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త



ఎంతటివారలైనా జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా, ఎన్ని పదవులు అధిరోహించినవారైనా ఆధ్యాత్మికతకుదాసులే. ఈ విషయాన్ని మరోమారు రుజువు చేసారు మాజీజెడ్పీవైస్‌చైర్మన్, ప్రస్తుత జెడ్పీటీసి వారానూకరాజు. మండలంలోని రాజుపేట గ్రామంలో గత్తెర్లెద్దులజాలు గ్రామస్తులు గుడినిర్మాణంచేపట్టారు. గ్రామస్తులంతా శ్రమదానం చేసుకుంటున్నారు. శనివారం గ్రామానికి చెందిన మహిళలంతా గుడినిర్మాణానికి అవసరమైనా రాళ్లు మోస్తుండగా, అదే సమయంలో గ్రామానికి విచ్చేసిన జెడ్పీటీసి వారానూకరాజు చూసి, తానుకూడా రాళ్లుమోసి తనకున్న దైవభక్తినిచాటుకున్నారు భావించిన అతను మహిళలతో కలిసి రాళ్లుమోసారు. ఎంతటివారలైనా ఆధ్యాత్మికతతో నడుచుకోవాలని, దైవభక్తి ముందు అందరూ తలదించాల్సిందే అని ఆధ్యాత్మికతకు ఉన్న ప్రాముఖ్యతను చెప్పకనే చాటిచెప్పారు.

# బాలింత, గర్భిణీలపాలిట వరం.. పౌష్టికాహారం

కొయ్యూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త



వైఎస్‌ఆర్ సంపూర్ణపోషణ పౌష్టికాహారం గర్భిణీలు బాలింతలపాలిట వరమని చింతపల్లి ఎంపీపీవైస్‌చైర్మన్ జైతిరాజుసూర్య అభివర్ణించారు. శనివారం మండలంలోని నల్లగొండ అంగన్వాడీకేంద్రంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్త బచ్చలదేవి నేతృత్వంలో వైఎస్‌ఆర్ సంపూర్ణపోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహార కిట్లను పంపిణీచేసిన వైస్ చైర్మన్ మాట్లాడుతూ-సీఎంజగన్ ఎంతో ఉన్నత మనస్సుతో అమలుచేస్తున్న ఈ కార్యక్రమాన్ని బాలింతలు, గర్భిణీలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. పౌష్టికాహార క్రమంతప్పకుండా తీసుకోవడంవలన ఎటువంటి రక్తహీనత కలగకుండా ఉంటుందని, తద్వారా తల్లిబిడ్డలకు ప్రాణాపాయం కలిగే ప్రమాదమే ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బాలింతలు, గర్భిణీలు, ఆశావర్కరు ఆదిలక్ష్మి, గ్రామవాలంటీర్లు, మహిళలు, స్థానికపెద్దలు పాల్గొన్నారు.

# వయాకోమ్ 18 యొక్క భాగస్వామ్యంతో రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్ రెండవ ఒరిజినల్ గీతం హూడీ

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

వయాకోమ్ 18 యొక్క సహకార సమన్వయంతో రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ బాలీవుడ్ సుమధుర సంగీతం భారీ తరం యొక్క ఒరిజినల్ ధ్వనిని సృష్టిస్తూ హిప్ హాప్ లోతును పూయిస్తూ సంపూర్ణంగా కొత్త సంగీత కళాప్రక్రియలను మిళితంచేసేరావడానికి సర్వం సిద్ధం చేసుకొంది. సియాగ్రామ్ రాయల్ స్టాగ్ కొరకు గణనీయమైన పట్టుదల మూలస్తంభంగా చేస్తూ సంగీత తరతరాల ప్రజల వ్యాప్తంగా భావోద్వేగాలను తట్టి లేపుతుంది. వేదాది సంగీత ప్రియుల్ని కలిగి ఉంటూ రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్ 4 ఒరిజినల్ సంగీత గీతాల ఆవిష్కరణతో తన తర్వాతి దశకు ప్రవేశిస్తోంది. వివరించి వేదికపై అత్యంత ప్రఖ్యాత ఒరిజినల్ సంగీత స్వరకర్త బాలీవుడ్ గాయని నీతీకా గాంధీ రాపర్ బాలీ డైనమిక్ జంట మధ్య ఒక విశిష్ట సహకార సమన్వయముగా ఉంటుంది. ఈపాట వివిధల గురించి మాట్లాడుతూ రాపర్ బాలీ ఇలా అన్నారు. ఇది ఇండియాలో హిప్ హాప్ కొరకు అద్భుతమైన సమయం రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్ ఈ సంగీత రూపమును సంబరంగా జరుపుకోవడం మాత్రమే కాకుండా హిప్ హాప్ మెలోడి విశిష్ట సమ్మిళితాన్ని రూపుదిద్దుంది అది కచ్చితంగా ఇండియా వ్యాప్తంగా సంగీత ప్రియులను పరవశింపచేస్తుంది. నికితా గాంధీతో ఈ హూడీ పాట చేయడం చక్కని అనుభవంగా ఉంది. నన్ను అప్పటికప్పుడే ఉత్తి తట్టిబ్బల్లోలా చేశాయి. బాలీతో నా కొత్త పాట హూడీ అటువంటి రసాస్వాదమైన గీతం అని యువతను ఉర్రూతలూగిస్తుందని నాకు నమ్మకం ఉంది.

# నల్లరాయి క్వారీ తవ్వకాలకు ససేమిరా?

## ప్రజల జీవితాలపై, పర్యావరణంపై ప్రభావం చూపించే ఆక్రమ క్వారీ తవ్వకాలకు మేం వ్యతిరేకం -రింతాడ పంచాయితీ ప్రజలు -క్వారీ తవ్వకాలకు పంచాయితీ తీర్మానాలు చేయబోం : రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి -పాలకవర్గ ప్రజాప్రతినిధులు సహకరిస్తే ఇళ్లను ముట్టడిస్తాం

గూడెంకొత్తవీధి, ఆగస్టు 5, ప్రభాతవార్త

ప్రజల జీవితాలపైన పర్యావరణంపై ప్రభావం చూపించే ఆక్రమ క్వారీ తవ్వకాలపై రింతాడ గ్రామ సచివాలయం-1 నందు సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి అధ్యక్షతన, రింతాడ గ్రామపంచాయితీ ప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించారు. పంచాయితీ పరిధిలో ఏటువంటి నల్లరాయి అక్రమ క్వారీ తవ్వకాలు జరగకుండా వ్యతిరేకిస్తూ ప్రజల సమక్షంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి మాట్లాడుతూ పర్యావరణం, ప్రజలకు హాని కలిగించే గనుల తవ్వకాలకు ఎటువంటి పంచాయితీ తీర్మానం చేయబొమన్నారు. క్వారీ తవ్వకాలు జరిగితే నల్లరాయి కొండకు అనుకోని ఉన్న రింతాడ, తీములబంధం, ఈదులబంధ, ఊబపాలం, చేలకవీధి, తోటమాడివీధి, అసరాడ గ్రామాలతో పాటు పది కిలోమీటర్ల వరకు చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆ కొండలలో వస్తున్న నీరు వల్లే మా గ్రామాలకు మంచినీళ్లు, పంటపొలాల సాగుకి నీళ్లు వస్తున్నాయని దానిని తవ్వేస్తే మాకు మంచినీరు కూడా దొరక్క నీటి ఇబ్బందులు తప్పవంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ ఫలసాయలు అందే పరిస్థితి ఉండబోదని రైతులుగా మేము సాగు చేసుకుంటున్నా అనేక ఎకరాల కాఫీ తోటలు, వ్యవసాయ భూములలో పండించే పంటలపై పడిన క్వారీ ధూళి వలన పంటలు దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని చేనుల్లో మొక్కలు పెరిగే అవకాశం ఉండదని అన్నారు. రాయి బాంబ్ బ్లాస్టింగ్ చేయడం వలన ఆ ధూళి వ్యాపించి పది కిలోమీటర్ల వరకు కాలుష్య ప్రభావంతో ఆ కొండకి ఆనుకొని నివసిస్తున్న గ్రామల ప్రజలకు ప్రాణహానితోపాటు, మా నివాస గృహాలు బీట్లువారి కూలిపోయే ప్రమాదం తప్పదని మా గ్రామలలో చిన్నారులు, వృద్ధులు, ప్రజలకు భవిష్యత్తులో శ్వాసకోశ వ్యాధులు చర్మవ్యాధులు ప్రబలె అవకాశం ఉందని తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. అక్రమ క్వారీ తవ్వకాలకు పంచాయితీ ప్రజలు వ్యతిరేకంగా తీర్మానించుకున్నామని అలాగే ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఏ తవ్వకాలు జరగాలన్న, నిర్మాణం చేయాలన్న పీసా చట్టం ప్రకారం పిసా గ్రామసభ పంచాయితీ తీర్మానం లేకుండా ఎటువంటి నిర్మాణం, గనుల తవ్వకాలు జరపరాదని చట్టాలను ఉల్లంఘించి గనులు తవ్వకాలు జరపాలని ఎవరైనా ప్రయత్నించిన,గనుల తవ్వకాదారులకు అనుకూలంగా పాలక వర్గం తీర్మానం చేస్తే స్థానిక ప్రజాప్రతినిధుల ఇల్లులు ముట్టడిస్తామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ హెచ్చరిస్తున్నారని ఆమె అన్నారు. మండిగుంట తెల్లరాయి క్వారీ లాంటి పరిస్థితి మన గ్రామానికి రాకుండా ముందుగానే మేలుకొని ఉప సర్పంచ్ గ్రామ గ్రామన్న తిరుగుతూ క్వారీ వల్ల కలిగే అనర్థాలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మనకోసం భవిష్యత్తులో మన పిల్లల బతుకుల కోసం ఉప సర్పంచ్ చేస్తున్న ఉద్యమంలో ప్రజలందరం భాగ్యముల్లై గనులు తవ్వకాలు జరగకుండా అడ్డుకుంటామని అవసరమైతే పోరాటం చేస్తామని ప్రజలు బావన వ్యక్తం చేశారు. అనంతరం క్వారీ తవ్వకాలను అడ్డుకుంటామంటూ నినాదాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అప్పల రెడ్డి, ఉప సర్పంచ్ మడపల సోమేశ్ కుమార్, 14వ వార్డు సభ్యులు గెమ్మెలి పాల్సు, మాజీ సర్పంచ్ సాగిన నడిపిపడాల్, పిసా కమిటీ అధ్యక్షులు వాడేల పాండురాజు, వైసీపీ నేత కంకిపాటి నారాయణరావు, మడపల వెంకటేశ్వర్లు, సెగ్గె సంజీవరావు, పోటుకురి బాలరాజు, కిట్లంగి రమణ, సాకేరి లింగయ్య, కొర్ర రామచంద్రరావు, ఖగుపతి, పాంగి సూరిబాబు, సిందేరి వన్నో, రామ్మూర్తి, మహిళలు మడపల వరలక్ష్మి, కిట్లంగి రాజేశ్వరి, మన్యపుత్ర యువజన సంఘం సభ్యులు పాటి నూకరాజు, యువత భాస్కర్ రావు, కృష్ణ, బుల్లిబాబు, జయరామ్, రాజు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల వద్ద పోలీసు పెట్రోలియం ఏర్పాటు చేయాలి

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు

నర్సీపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త




సంక్షేమ హాస్టళ్ల వద్ద పోలీసు పెట్రోలియం ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 3న నర్సీపట్నంలోని ఎస్టీ -2 హాస్టల్లో కొందరు మద్యం, మత్తు పదార్థాలును సేవించి రాత్రి సమయంలో హాస్టల్లోకి చొరబడి విద్యార్థులపై దాడి చేయడంతో పాటు బ్లేడ్లో ఇంటర్ చదువుతున్న ఒక విద్యార్థినిని తీవ్రంగా గాయపర్చారన్నారు. ఇటువంటి సంఘటనలు తరుచూ జరుగుతున్నాయని, దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. పోలీసు వారు రాత్రి సమయాల్లో సంక్షేమ హాస్టళ్ల వద్ద పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మద్యం, మత్తు పానీయాలను అరికట్టాలన్నారు. సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఈరెల్లి చిరంజీవి పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో పోలీస్ సెక్షన్ 30 అమలు : నర్సీపట్నం టౌన్ సిఐ గణేష్



నర్సీపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

నర్సీపట్నంలో పోలీస్ సెక్షన్ 30 అమలులో ఉన్నందున ఎటువంటి ర్యాలీలు, ఆందోళనలకు అనుమతి లేదని నర్సీపట్నం టౌన్ సిఐ ఎస్.గణేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నర్సీపట్నంలో కీలకమైన ప్రాంతాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అబీద్ సెంటర్, శ్రీకన్య థియేటర్, పెదబొడ్డేపల్లి జంక్షన్, ఐదు రోడ్ల జంక్షన్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ సెక్షన్ 30 మినహాయించే వరకు బందోబస్తు ఉంటుందన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల సర్వే కార్యక్రమం : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త



ఇంటింటికి ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఓటర్ల వాస్తవ స్థితిని ఆయన దగ్గరుండి పరిశీలించారు. ఓటర్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహశీల్దార్ అన్నాజీరావు, ఎన్నికల డిటి సుధ పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో గ్రంథాలయాలను తీర్చిదిద్దిన సీఎం జగన్



## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ శేషగిరిరావు

నర్సీపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విజ్ఞాన వ్యవస్థ అయిన గ్రంథాలయ వ్యవస్థను డిజిటిలైజేషన్ చేయటం ద్వారా గ్రంథాలయ వ్యవస్థలో నూతన ఒరవడిని తీసుకువచ్చారని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. మనం మన గ్రంథాలయం కార్యక్రమంలో భాగంగా శనివారం నర్సీపట్నం శాఖా గ్రంథాలయాన్ని సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రంథాలయ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రంథాలయాలలో టెక్నాలజీని అనుసంధానించి డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు ద్వారా కార్పొరేట్ స్థాయిలో ఈ వ్యవస్థను తీర్చిదిద్దామని చెప్పారు. ఆన్ డిమాండ్ కార్యక్రమంలో స్థానికంగా అవసరమైన పుస్తకాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. నిరాధారణకు గురైన గ్రంథాలయ వ్యవస్థను, గ్రామ స్థాయిలో డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ ఏర్పాటుతో, ప్రజలకు, విద్యావంతులకు, గ్రంథాలయాలు చేరువయ్యాయన్నారు. వేలాది రూపాయలు పెట్టి పుస్తకాలు కొనుక్కునే ఆర్థిక స్థలం. నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకుప అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచామన్నారు. గత ప్రభుత్వం గ్రంథాలయాలకు, స్థానిక సంస్థల నుంచి వచ్చే సెస్సు, ఇతర మార్గాలకు మళ్ళించేవారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చొరవతో ఇప్పటికే రూ.100 కోట్లు నిధులు ఇచ్చారని, ఈ నిధులతో గ్రంథాలయాలను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. ప్రతినెల మొదటి శనివారం రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాల్లో మనం మన గ్రంథాలయం అనే కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. అన్ని వనరులు, సౌకర్యాలు సమకూర్చడంతోపాటు గ్రంథాలయాలు పరిశుభ్రత, పర్యావరణానికి నిలయంగా మారుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రమాదేవి, వైసిపి అధికార ప్రతినిధి. రాజీవ్ గాంధీ, నర్సీపట్నం వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకాశివ, 27వ వార్డు ఇంచార్జ్ వరలక్ష్మి, కోఆప్షన్ మెంబర్ లగుడు స్వామి, వైసిపి సీనియర్ నాయకులు యాదగిరి శేషు, నర్సీపట్నం గ్రంథాలయ అధికారి దమయంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మాడుగుల, ఆగస్టు 5, ప్రభాతవార్త



ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు శనివారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చుకున్నారు. సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన ఎంపీపీ వి.రామ ధర్మజ హాజరయ్యారు. జడ్పిటిసి కిముడు రమణమ్మ, సర్పంచ్ వై.కళావతి ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాస రావు, ఎంపీడీవో మీనా కుమారి, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు బాలింతలు, చిన్నపిల్లలు తల్లులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాల విశిష్టత గురించి వివరించి ప్రతి ఒక్కరు తమ బిడ్డలకు తల్లిపాలను విధిగా అందించడం ద్వారా బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించవచ్చని ఎంపీపీ సూచించారు. ముఖ్యంగా పుట్టిన వెంటనే అరగంటలోపు ముర్రుపాలు పట్టడం వల్ల బిడ్డకి 8 శాతం ఐక్యూ లెవెల్స్ అన్నావి పెరుగుతాయనీ అదేవిధంగా అంటువ్యాధులు రాకుండా పిల్లలకి ఇమ్యూనిటీ శక్తి బాగా పెరుగుతుందని వివరించారు. అలాగే తల్లికి, బిడ్డకి మధ్యన మంచి అనుబంధం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ చేతుల మీదుగా టీహెచ్ఆర్ డిస్ట్రిబ్యూషన్ 30 మంది గర్భిణీలుకు, బాలింతలకు నాణ్యమైన ఫోర్టిఫైడ్ రైస్ అందజేశారు. ఈ రైస్‌లో ఐరన్ కంటెంట్ ఎక్కువ ఉంటుంది. ఫోలిక్కు బి12 కలిపి ఉంటుందనీ సిడిపిఓ వివరించారు. అలాగే కేజీ కందిపప్పు 1/2 కేజీ ఆయిల్ ప్యాకెట్ రూపంలో అందజేశారు. వీళ్ళందరికీ కూడా ఎఫ్ ఆర్ ఎస్ యాప్‌లో అప్లోడ్ చేసి ఇంటికి ఇవ్వడం జరుగుతుందన్నారు. గర్భిణీ బాలింతలకి టిహెచ్ఆర్ అందజేయడం జరిగింది.



# ఘనంగా లక్ష్మీ గణపతి హోమం

చోడవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ విగ్నేశ్వర స్వామి సన్నిధిలో అధిక శ్రావణ బహుళ చవితి పురస్కరించుకొని శనివారం స్వామివారి సన్నిధిలో నిర్వహించిన సామూహిక శ్రీ లక్ష్మిగణపతి హోమం పంచామృతాభిషేకం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. దేవాదాయశాఖ ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి అర్చక బృందంచే హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యర్థన భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదల స్వీకరించి హోమాధి కార్యక్రమాలను తిలకించారు.

# పకడ్బందీగా సెక్షన్ 30 అమలు



మాడుగుల, ఆగస్టు 5, ప్రభాతవార్త

అనకాపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ చట్టాన్ని అమలులోకి తెచ్చారు. ఈనెల 4వ తేదీ రాత్రి నుంచి ఈ సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. ఈనెల 15వ తేదీ వరకు ఈ సెక్షన్ అమల్లో ఉంటదని పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ సమయంలో ఎవరు కూడా ఎలాంటి సభలు సమావేశాలు, ర్యాలీలు, నిరసనలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం నిషేదించారు. ఒకవేళ నిర్వహించుకోవలసిన వారు ముందుగా అనకాపల్లి సబ్ డివిజన్ పోలీస్ అధికారి అనుమతి పొంది ఉండాలి. అలా కానిచో సెక్షన్ 30ని అతిక్రమించినట్టు వారు అవుతారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో మాడుగుల బస్టాండు ఘాటి రోడ్డు జంక్షన్ వంటి ప్రాంతాల్లో ప్రత్యేక బలగాలను అందుబాటులో ఉంచారు.

# సమస్యలు పరిష్కారానికి ఉపాధ్యాయులు ఆందోళన



మాడుగుల, ఆగస్టు 5, ప్రభాతవార్త

అపష్కృతంగా ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద వారు ధర్నా నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఉపాధ్యాయుల మీద కక్ష కట్టి రకరకాలుగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా, సకాలంలో జీతాలు కూడా చెల్లించకుండా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ నెలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు, రీ అపార్షన్ చేయబడిన ఉపాధ్యాయులకు జీవీఎంసీ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, హైస్కూల్ ప్లస్‌కు డిప్లాయ్మెంట్ పేరున పంపిన ఉపాధ్యాయులకు. హైస్కూల్ నుండి ప్రధానోపాధ్యాయుడు పోస్టును రి అపోర్షన్ చేసిన పాఠశాలలోని ఉపాధ్యాయులకు కొత్తగా ప్రధానోపాధ్యాయుడిని పోస్ట్ మంజూరు చేసిన పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు, కొత్తగా ఏర్పర్చిన మండలాలలో మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని మండిపడ్డారు. అలాగే జీవీఎంసి లోని భీమిలి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్ పొందిన ప్రధానోపాధ్యాయలకు, ఉపాధ్యాయులకు, మండల విద్యాశాఖాధికారులకు జూన్ నెల నుండి జీతాలు చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం ఉద్యమాలను పలు పలు విధాల ద్వారా ఉక్కు పాదంతో అణచివేయాలని తీవ్రమైన ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అందువలన మనం రెట్టింపు బలంతో, ఉత్సాహంతో మనం మన నిరసన గలాన్ని ప్రభుత్వానికి వినిపించాల్సిన అవసరం ఉందనీ పిలుపునిచ్చారు. కాబట్టి ఉద్యమాలు పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మండల ఎపిడిఎఫ్ అధ్యక్షుడు కె.బంగారయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి, జి.శివ కుమార్, ఎస్ఎన్‌వి డి.సూర్యనారాయణ, ఏ.ప్రసాద్ రావు, పేలూరు శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు అంకితం పనిచేసి పార్టీని గెలిపించాలి

మాడుగుల, ఆగస్టు 5, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిశీలికలు లొడగల కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా నియోజకవర్గంలో గల పార్టీ యూనిట్లు క్లస్టర్ల ఇన్చార్జిల విధివిధానాలను వివరిస్తూ దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివిజి కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్షన్ కమిషన్ నిర్వహిస్తున్న సమగ్ర ఓటర్ సర్వే మన నియోజవర్గంలో అందరూ ఫాలో అవుతూ వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. అలాగే రాష్ట్ర పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాశక్తి చైతన్య రథయాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ప్రతి గ్రామంలో ప్రతి మనిషికి తెలిసేటట్టుగా ప్రచారం చేయాలని అందరికీ దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ సమన్వయంగా పనిచేస్తూ సహకరించి మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి నారా చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామా నాయుడు, నియోజకవర్గ నాయకులు పైల ప్రసాదరావు, సమన్వయ కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# 76వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 6వ జోన్ 76 వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలలో సుమారు రూ.274.77 లక్షల అభివృద్ధి పనులకు గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి వార్డ్ కార్పొరేటర్ గంధం శ్రీనువాసుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం అమలు జరుగుతుందన్నారు. నేడు రూ.274.77 లక్షల అభివృద్ధి పనులకు 76 బావార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఇంజనీర్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. డైరీ కాలనీ ప్రహరికి రూ.16.60 లక్షలు, హెచ్‌బి కాలనీ సిసి డ్రైన్‌కు రూ.19.72 లక్షలు, పెదగంట్యాడ హెచ్.పీ కాలనీ పార్కు రూ.160.50 లక్షలు, పెద నడిపూరులో రూ.58.12 లక్షలు, శ్రీవాణిపాలెం ఎస్‌డబ్ల్యూ డ్రైన్‌కు రూ.9.90లక్షలు, నడిపూర్ సీసీ డ్రైన్, సిసి రోడ్లకు రూ.9.93 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా నగర అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని నగరాలలో విశాఖ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, త్వరలో విశాఖ పరిపాలన రాజధాని అవుతుందని, గాజువాక నియోజవర్గంలోని ప్రతి వార్డును ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు వైఎస్సార్సీపి వార్డ్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్‌కు కార్గో హ్యాండ్లింగ్ సేవలు కొనసాగిస్తాం

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి ఎప్పటిలాగేతన సేవలు కొనసాగిస్తామని గంగవరం పోర్టు డైరెక్టర్ జె జె రావు చెప్పారు. ఆర్ఐఎన్ఎల్‌కు చెందిన కొన్ని సంఘాలు ఆదానీ గంగవరం పోర్టు ద్వారా ఆర్ఐఎన్ఎల్ దిగుమతి చేసుకున్న బొగ్గు సున్నపురాయిని వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు అందజేయడం లేదని ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. బాధ్యతాయుతంగా వ్యాపారం చేయడానికి వాటాదారులందరి నడుమ నమ్మకాన్ని పెంపొందించడానికి గంగవరం పోర్టు కట్టుబడి ఉందన్నారు. ఆలస్యంగా చెల్లింపులు చేస్తుండటంతో పాటుగా గత 6నెలలుగా భారీ మొత్తంలో బకాయిలు పోగుపడినప్పటికీ కార్పొరేట్ సంస్థగా ఆర్ఐఎన్ఎల్‌కి కార్గో హ్యాండ్లింగ్ సేవలను అందిస్తున్నామన్నారు. ప్రైవేటీకరణ ప్రక్రియపై ఆదానీ గ్రూప్‌కు ఎలాంటి ఆసక్తిలేదని స్పష్టంగా చెప్పాలనుకుంటున్నామన్నారు. విలువైన కస్టమర్ ఆర్ఐఎన్ఎల్‌కి మద్దతు అందిస్తూ పోర్టు ద్వారా కార్గో సరఫరా చేయగలమని మేము నిర్ధారిస్తున్నాము దానిని కొనసాగిస్తామని చెప్పారు.

# బ్రాండ్ అంబాసిడర్‌గా దీపికా పడుకొణెను ప్రకటించిన డైసన్

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ డౌసన్ తన హెయిర్ కేర్ టెక్నాలజీస్ బ్రాండ్ తన హెయిర్ కేర్ టెక్నాలజీస్ బ్రాండ్ అంబాసిడర్‌గా దీపికా పడుకొణెను ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా డైసన్ సాంకేతికంగా అధునాతన స్టైలింగ్ సాధనాల ఔచిత్యాన్ని కొనసాగిస్తూనే శిరోజాల ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన ప్రాముఖ్యత గురించి అవగాహనపెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. మేనేజింగ్ డైరెక్టర్ అంకిత్‌జైన్ మాట్లాడుతూ దీపికా పదుకొణెతో భాగస్వామిగా ఉన్నందుకు సంతోషిస్తున్నాము అత్యాధునిక ఇంజినీరింగ్ ఫార్వర్డ్ థింకింగ్ డిజైన్‌ను కలిపి డైసన్ హెయిర్ కేర్ టెక్నాలజీలు శిరజాలను సంరక్షించే స్టైల్ చేసే విధానంలో విప్లవాత్మక మార్పులకు సహకారం అందిస్తాయి ఇప్పుడు దీపికాతో మా అనుబంధం భారతీయుల శిరోజాల కోసం బహుముఖ, ఆరోగ్యకరమైన రోజువారి స్టైలింగ్‌పై సంభాషణలను మరింత మెరుగుపరుస్తుంది. దీపికా పదుకొణె తన భాగస్వామ్యం కోసం మాట్లాడుతూ ఆరోగ్యకరమైన హెయిర్ స్టైలింగ్ కోసం ఆధునిక సాంకేతికతను అందించడంలో డైసన్ ఆవిష్కరణ దృష్టిని ప్రతిధ్వనిస్తుంది. ఈ భాగస్వామ్యం ప్రజలను శిరోజాల ఆరోగాన్ని ప్రేరేపించే దిశలో నిర్వహణ చేసుకోవలసిన ప్రాముఖ్యతను స్పృహతో ఉండేలా ప్రేరేపిస్తుంది.

# వడిగావడిగా సాగుతున్న ఎన్నికల హడావుడి

## పోలింగ్ స్టేషన్లను పరిశీలిస్తున్న తహశీల్దార్, సిబ్బంది

కొయ్యూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

మొత్తంమీద మండలంలోని వడివడిగా ఎన్నికలహడావుడి మొదలైనట్టు కనబడుతోంది. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆర్ఓలను నియమించడంతో ఒక్కసారిగా ఎన్నికలవేడి ప్రారంభమైందని భావిస్తున్న తరుణంలో ఈ వేడి మండలంలో కూడా మొదలైనట్టు కనిపిస్తోంది. శనివారం తహశీల్దార్ తిరుమలరావు, సచివాలయ సిబ్బంది వెల్ఫేర్‌అసిస్టెంటు రాజుబాబు, స్థానిక విఆర్‌వి, ఇతర సిబ్బంది రాజేంద్రపాలెంలోని 73,74 పోలింగ్‌స్టేషన్‌లను పరిశీలించారు. గ్రామంలో ఓటరు వెరిఫికేషన్ నిర్వహించారు. ఒక్కసారిగా సార్వత్రిక ఎన్నికల వాతావరణం కనబడుతుండటంతో రాజకీయ నాయకులంతా కొత్త ఉత్సాహంతో ముందుకు వెళ్లడానికి ప్రణాళికలు రచిస్తున్నారు.



## టేక్ హోమ్ రేషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం

భీమునిపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైద్యం, ఆరోగ్యం కార్యక్రమాలలో భాగంగా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉం లని గర్భిణులకు, బాలింతలకు స్థానిక అంగన్వాడీ కేంద్రాల ద్వారా టేక్ హోమ్ రేషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం అనేది చేపట్టడం జరిగింది. శనివారం భీమిలి జీవీఎంసీ 3వ వార్డు పరిధిలో శ్రీ నూకాలమ్మ వారి గుడి సమీపంలో మహాత్మా గాంధీ స్కూల్ ఆవరణలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాలు ద్వారా గర్భిణులకు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ కిట్లు 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. భీమిలి జీవీఎం సీ 3వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, మాజీ కౌన్సిలర్లు కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, బి.సి.సెల్ అధ్యక్షులు కొండ్రు రామసూరప్పుడు, అనపర్తి సూర్యప్రకాశరావు, నాయకులు వాసుపల్లి ఎల్లాజీరావు, కర్రోతు నాగేంద్ర కుమార్, చెల్లూరి గౌరి నాయుడు, బోని సంజీవరావు అంగ న్వాడీ టీచర్స్ కిలారి శాంతి కుమారి, అచ్యుతాంబ, ఏ.ఎన్.ఎంలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జీవీఎంసీ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ

భీమునిపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం బాలింతలు, గర్భిణుల కోసం అందిస్తున్న సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ సూచించారు. భీమిలి జోన్లో శ్రీ నూకాలమ్మ ఆలయం ప్రాంగణంలో ఉన్న 3 అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న బాలింతలు, గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ పోషణ కిట్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజుతో కలసి గంటా అప్పలకొండ పంపిణీ చేశారు. స్త్రీ గర్భిణీగా ఉండేటప్పుడే ఆరోగ్యవంతురాలుగా ఉండాలని, మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వలన తల్లితో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. ఇదే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను ప్రతీ బాలింత, గర్భిణీ స్త్రీ స్వీకరించి సంపూర్ణ ఆరోగ్యావం తురాలు గా ఉండాలని కార్పొరేటర్ గంటా అప్పలకొండ ఆకాంక్షించారు. అంగన్వాడీ టీచర్ బి.శాంతి కుమారి, ఎంఎస్కె జి.ప్రజ్వల, ఏఎన్ఎం ఆర్.భవాని, ఎన్.ఆశ, వి.మీనాక్షి, ఆర్.అచ్చుతాంబ, జి.కొండ పాల్గొన్నారు.

## జీవీఎంసీ 2వ వార్డులో వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ పథకం ప్రారంభం

భీమునిపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా గర్భిణుల కొరకు, బాలింతల కొరకు చేపట్టిన కార్యక్రమం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం అని ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జీవీఎంసీ 2వ వార్డు ఇంచార్జి శిల్లా సరళ రాణి, కరుణాకర్ రెడ్డి చేతులు మీదుగా సంతపేట ఎన్టీఆర్ పార్కు వద్ద గల అంగన్వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శిల్లా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి గర్భంలో ఉన్న శిశువు దగ్గర నుండి వృద్ధుల వరకు వాళ్ల ఆరోగ్యం కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తూ వైఎస్సార్ అమృత హస్తం, మధ్యాహ్న భోజన పథకం, బాలామృతం, వైఎస్సార్ బాల సంజీవిని వంటి కార్యక్రమాలతో పాటుగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా రాష్ట్రంలో ఉన్న గర్భిణీలకు, బాలింతలకు పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ రావు అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అవినీతి మాట లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తున్నారని ఆదర్శనగర్ 1, ఆదర్శ నగర్ 2 సచివాల యాల పరిధిలో గల కుమ్మరి వీధి, రెడ్డి వీధి, గొల్ల వీధిలో గల గర్భిణీలకు బాలింతలకు సుమారు 40 మందికి ఈ పథకం అందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రధాన కార్యదర్శి శిల్లా వంశీ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చేట్ల ఎల్లయ్య రెడ్డి, వార్డ్ వైద్య విభాగ అధ్యక్షుడు జగన్నాథ ఎల్లాజీ, సీనియర్ నాయకులు చెట్ల నర్సి రెడ్డి, సీనియర్ నాయకులు సరగడ నాగిరెడ్డి, కొల్లి సత్తిరెడ్డి, వాసుపల్లి నరేంద్ర, మహిళ అధ్యక్షురాలు చిల్లా ప్రమీల, మహిళ వైస్ ప్రెసిడెంట్ జీరు పద్మ, మహిళ సెక్రెటరీ చెట్ల అప్పలసురమ్మ, సీనియర్ నాయకురాలు చిల్లా విజయ, మహిళ కోశాధికారి మద్ది లక్ష్మి పాల్గొన్నారు.

## ఎకో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ చిత్రలేఖనం పోటీలలో

## ఉత్తమ ప్రదర్శన కనబరిచిన బంగ్లామెట్ట పాఠశాల విద్యార్థులు

భీమునిపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త



గత నెల 7న నిర్వహించిన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎకో ఆర్ట్స్ కాంటెస్ట్‌లో జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట విద్యార్థులు మంచి ప్రదర్శన కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు తెలియజేశారు. స్థానిక ఒకటవ వార్డు సచివాలయ వార్డు వెల్ఫేర్ సతీష్, సచివాలయ ఎడ్యుకేషన్ సెక్రెటరీ అండ్ డేటా ప్రాసెసింగ్ అధికారి మైలపల్లి అమ్మోజీ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా బి.సాయి కౌశిక్, ఇంటి నితిన్, కనపల అక్షయ విజేతలుగా నిలిచారని తెలియజేశారు. వీరికి సర్టిఫికెట్లు, మెమెంటోలు పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికిల ఎర్ని మానస దేవి, పేరెంట్స్ కమిటీసభ్యులు, సచివాలయ అధికారులు సతీష్, అమ్మోజీ రావు, రెడ్డిపల్లి అప్పలరాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అలాగే మెండ జస్వంత్, సీహెచ్ లోహిత్, గోపు శ్వేతాశ్రీ, మంత్రి హర్షిని, జోషిత, కానూరి భవ్యశ్రీ, మామిడి వెన్నెలకు ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. జీవీఎంసీ కమిషనర్, జీవీఎంసీ మేయర్ ద్వారా ఈ సర్టిఫికెట్లు అందాయని తెలియజేశారు. ఇంత మంచి ప్రదర్శన చేసిన ఈ విద్యార్థులను భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి-1 శివరాణి, విద్యాశాఖాధికారిణి-2 జయప్రదలు అభినందించారు. ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి పాల్గొన్నారు.



## విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

భీమునిపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

పండిత నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ నందు తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఫార్మేటివ్ పరీక్ష అనంతరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తరగతిలో సెకండ్ ఫర్మ్ వచ్చిన విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో బహుమతులను అందజేయడం జరిగింది. అదే విధంగా ఎక్కువ క్లబ్ వైజాగ్ వారు నిర్వహించిన పర్యావరణహితంగా విశాఖపట్నం ఉండాలని జీవీఎంసీ వారి సహకారంతో డ్రాయింగ్ కాంపిటీషన్ సునీత, నాగభూషణం ఆధ్వర్యంలో కండక్ట్ చేయడం జరిగింది. బహుమతులు పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్, మెమెంటోలు ద్వారా విద్యార్థులకు అందివ్వడం జరిగింది. శనివారం మధ్యాహ్నం ఫుడ్ కమిటీ సభ్యులు బి.కాంతారావు స్కూల్ సందర్శించి, మిగతా సభ్యులు సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతి స్కూల్లో జరిగే ఇతర కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. అదుబుకు వసతులు ఏ విధంగా ఉన్నాయి అని విద్యార్థులను అడిగి కావడం జరిగింది. పిల్లలు ఆసుపత్రి చూసి క్వాలిటీ మిగతా ఇతర కూరగాయలు ఏవి అని ఉండే విధంగా తగు చర్య తీసుకోవాలని సూచించడం జరిగింది.

## కాన్సన్షెంట్ సాఫ్ట్‌వేర్‌కు 5 మంది అవంతి విద్యార్థులు ఎంపిక

భీమునిపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త



అవంతి ఇంజనీరింగ్ కళాశాల, తగరపువలసలో జరిగిన ప్రాంగణ ఎంపికలో ప్రస్తుత బి.టెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న 5 విద్యార్థులు కాన్సన్షెంట్ సాఫ్ట్‌వేర్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.మురళీ కృష్ణ తెలియజేశారు. ఈ ప్రక్రియలో ముందుగా 513 మంది విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహించగా 41 మంది విద్యార్థులు మౌఖిక పరీక్షకు, చివరిగా 5 మంది ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.8.50 లక్షల వార్షిక వేతనం ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కళాశాల వైస్‌చైర్మన్ నందీష్, సెక్రటరీ డా.ప్రియాంక, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎ.శ్రావణ్, కళాశాల డైరెక్టర్ డా.ఏ.చంద్రశేఖర్ అభినందించారు.

## 9న జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి : సిఐటియు పిలుపు

అరకులోయ, ఆగస్టు 5, ప్రభాతవార్త



క్విట్ ఇండియా స్ఫూర్తితో మోదీ గద్దె దింపుదాం, దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ఈనెల 9న జిల్లా కేంద్రాల్లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వర రావు పిలుపునిచ్చారు. శనివారం అరకులోయలో జరిగిన సిఐటియు జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, కార్మిక సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 9న జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు. బీజేపి అధికారం చేపట్టినప్పటి నుండి కార్మికుల కోరికలు పెడ చెవిన పెడుతున్నారని, కనీస వేతనం రూ.26 వేలు అమలు కావడం లేదని, పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత లేదని తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేటుకరించి సర్వనాశనం చేస్తున్నారని తెలిపారు. ధనవంతులకు కార్పొరేటు దేశ సంపదను కట్టబెడుతున్నారని చెప్పారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల పిలుపుమేరకు ఆగస్టు 9న జరిగే మహాధర్నా ను కార్మిక వర్గం విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఉమా మహేశ్వరరావు, ఉపాధ్యక్షులు సన్నిబాబు, ఎస్బి పోతురాజు, జనబంధు, భాగ్యోరం, సత్యనారాయణ, మూస్కొ, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, టూరిజం, ఆర్డబ్ల్యూఎస్, జిసిసి, వర్కర్స్, హాస్టల్ వర్కర్స్, ఐకెపి వివోఏ, ముఠా కార్మికులు, 108, 104, బిల్డింగ్ వర్కర్స్, వీఆర్ఏ, ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## గంటా రాక కోసం భీమిలీ ఓటర్ల ఎదురుచూపు

### మళ్లీ భీమిలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే గంటానే కావాలి : వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



భీమునిపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు మళ్లీ భీమిలి నియోజకవర్గం నుండి పోటీ చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని ఆనందపురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు. తెలుగుదేశం పార్టీకి భీమిలి నియోజకవర్గం గంటా శ్రీనివాసరావు నాయకత్వంలో కంచుకోటల తయారైందని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, అభివృద్ధి లేమి వల్ల ఆ ప్రభుత్వంపై విరక్తి చెందిన ప్రజలు మళ్లీ తెలుగుదేశం పార్టీకి తమ ఆదరాభిమానాలు చూపిస్తున్నారని తెలిపారు. గంటా శ్రీనివాసరావు ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. గతంలో భీమిలి ఎమ్మెల్యేగా గెలిచిన గంటా శ్రీనివాసరావు రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి సుమారు రూ.2600 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో ప్రతీచోట చేపట్టి రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దారని అన్నారు. అలాగే ఐటి నియోజకవర్గంలో రావడానికి ఎంతో కృష చేశారన్నారు. ఆ తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి కొరవడిందన్నారు. మళ్లీ గంటా శ్రీనివాసరావు రాకతోనే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని భీమిలి వాసులు గట్టిగా నమ్ముతున్నారని అందుకే రానున్న ఎన్నికలలో మళ్ళీ గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే గెలిపించి తీరుతామని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. గంటా హయాం తరువాత పార్టీలో క్రమశిక్షణ కొరవడిందని, పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్నా వారికి గుర్తింపే లేకుండా పోయిందన్నారు. భీమిలి నియోజకవర్గం అభివృద్ధి, పార్టీ అభివృద్ధి కేవలం గంటా శ్రీనివాసరావుతోనే సాధ్యమని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు.

## నెలవారీ జీతాలు చెల్లించాలి : దేపూరి శశికుమార్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు



చింతపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త

గత నెలలో సుమారు 55 వేల మంది ఉపాధ్యాయుల కు బదిలీలు పదోన్నతులు జరిగాయి. వారిలో అనేక మంది రి ఆపోర్షన్ ద్వారా సర్దుబాటు చేయబడ్డారు. వందలాది పాఠశాలల్లో హెడ్ మాస్టర్ పోస్టులు రద్దు చేయబడింది. ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు నెలవారి జీతాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు శశికుమార్ అన్నారు. శనివారం ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘాల పిలుపుమేరకు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్లక్ష్య విధానాన్ని నిరసిస్తూ చింతపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేసి తహశీల్దార్ మెమెరాండము ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎంఈఓ-2 మంజూరు చేశారన్నారు. సాంకేతిక సమస్యలు పరిష్కరించి జీతాలు చెల్లించా లని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి సత్యనారాయణ, మండల శాఖ అధ్యక్షులు అప్పన్న దొర, గౌరవాధ్యక్షులు నాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు సిరులు కురిపిస్తున్న గిరిజన కాఫీ

### ఈనెల 8న కాఫీ మొక్కలు నాటుటకు శ్రీకారం -16 వేల ఎకరాల్లో 2.20 లక్షల కాఫీ మొక్కలు పెంపకం - రెండు లక్షల ఎకరాల్లో కాఫీ సాగు

పాడేరు, ఆగస్టు 5, ప్రభాతవార్త



కాఫీ ప్రియులకు ఓ మంచి కాఫీ తియ్యని అనుభూతిని కలిగి స్తుంది. ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏజెన్సీలో సాగు చేస్తున్న కాఫీ గిరిజన రైతులకు సిరులు కురిపిస్తోంది. గిరిజన కుటుంబాల కు ఆర్థిక ఆసరాగా నిలుస్తోంది. ఏజెన్సీ వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఎకరాల్లో కాఫీ తోటలు విస్తరించి ఉన్నాయి. ఐటడిఏ తోడ్పాటుతో సాగు చేస్తున్న గిరిజన రైతులకు అంతర్జాతీయంగా ఎన్నో పురస్కారాలు అందుకున్న గిరిజన కాఫీ కోట్ల ఆదాయాన్ని తెచ్చి పెడుతోంది. విశిష్టత కలిగిన గిరిజన కాఫీ సాగులో ఐటిడిఏ కీలక పాత్ర పోషిస్తూ ప్రతి ఏటా ఏజెన్సీలో కాఫీని విస్తరిస్తున్నారు..

**ఈ ఏడాది మరో 16 వేల ఎకరాల్లో కాఫీ విస్తరణ....**

2015-16 ఆర్థిక సంవత్సరంలో ఐటిడిఏ పరిధిలోని 11 మండలాల్లో రూ.516 కోట్లతో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు విస్తరణకు చర్యలు చేపట్టారు. ప్రతి సంవత్సరం 15 వేల ఎకరాల్లో కాఫీ సాగును పెంచుకుంటూ వస్తున్నారు. ఇప్పటి 84 వేల ఎకరాల్లో కాఫీని విస్తరించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మరో 16 వేల ఎకరాల్లో కాఫీ మొక్కలు వేయడానికి ఐటిడిఏ శ్రీకారం చుట్టింది. 8న ఏజెన్సీ 11 మండలాల్లో 2. 20 కోట్లు కాఫీ మొక్కలు పెద్ద ఎత్తున గిరిజన రైతులకు పంపిణీ చేయడం, మొక్కలు. నాటే పనులు చేపడుతున్నారు.

**మండలాల వారీగా కాఫీ మొక్కలు పంపిణీ....**

అనంతగిరి మండలంలో 115 గ్రామాల్లో 812 మంది రైతులు 1000 ఎకరాలు, అరకు వ్యాలీ మండలం 134 గానలో 982 మంది రైతులు 1000 ఎకరాలు, డుంబ్రిగుడ 153 గ్రామాలు 982 మంది రైతులు 1000 ఎకరాలు, హుకుంపేట మండలం 152 గ్రామాలు 1000 మంది రైతులు 1000 ఎకరాలు, పెదబయలు మండలం 137. గ్రామాలు 1089 మంది రైతులు 1000 ఎకరాలు, ముంచంగిపుట్టు మండలం 150 గ్రామాలు 1167 మంది రైతులు 1000 ఎకరాలు పాడేరు మండలం 119 గ్రామాలు 1410 మంది రైతులు 1500 ఎకరాలు, జి.మాడుగుల మండలం 155 గ్రామాలు 1888 మంది రైతులు 2000 ఎకరాలు, చింతపల్లి మండలం 162 గ్రామాలు 2844 మంది రైతులు 3000 ఎకరాలు, జి.కె. వీధి మండలం 129 గ్రామాలు 1491 మంది రైతులు 2000 ఎకరాలు, కొయ్యూరు మండలం 29 గ్రామాలు 840 మంది రైతులు 1500 ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంపకం చేపడుతున్నారు. అదే విధంగా 12,999 ఎకరాల పాత కాఫీ తోటల్లో పాత కాఫీ తోటలు పునరుద్ధరణ, మరో 15 వేల ఎకరాల్లో గ్యాస్ పిల్లింగ్ చేయడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నారు. రూ.7.70 కోట్ల వ్యయం రెండు ఎకో కాఫీ పల్పింగ్ యూనిట్లు నిర్మాణాలు చేపడుతున్నాము. జి.మాడుగుల మండలంలో రూ.3కోట్ల 85 లక్షల 16 వేలు, జి.కె. వీధి మండలంలో రూ.3 కోట్ల 85 లక్షల 15 వేలతో ఎకో కాఫీ పల్పింగ్ యూనిట్లు నిర్మిస్తున్నాము. కాఫీ రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పేర్కొన్నారు.

## రీసైకిలింగ్ బయోరిమిడెషన్ ప్లాంట్ నిర్మాణానికి స్థల పరిశీలన

యలమంచిలి, ఆగస్టు 5,ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రీసైకిలింగ్ బయోరిమిడెషన్ ప్లాంట్ నిర్మాణానికి యలమంచిలి పట్టణంలో స్మశానం దగ్గరలో పాత డంపింగ్ యార్డ్ స్థలాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రామకుమారి శనివారం పరిశీలించారు. చైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ ప్రాజెక్టు నిర్వహణకు టెండర్ల పిలవగా తరణి అసోసియేట్స్ గుంటూరు చెందిన వారు 65.21 లక్షలతో 87,119 మెట్రిక్ టన్నులను తన్ను ఒక ఇంటికి రూ.740తో శుద్ధి చేసి వేస్ట్ మెటీరియల్‌లో తట్టు ప్రాంతంలో వేసేందుకు నిర్ణయించామన్నారు. ఈ ప్లాంట్ ద్వారా చెత్త నుండి సంపదన తయారై మున్సిపాలిటీ ఆదాయం సమకూర్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరయ్య కౌన్సిలర్లు కిరణ్ రాపేటి సంతోషి వైసిపి నాయకులు జి.వెంకట్ పడాల శీను బొడ్డేడ లక్ష్మణ్ కాంట్రాక్టర్ దౌతులూరు పెంటయ్య మున్సిపల్ ఇంజనీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి




యలమంచిలి, ఆగస్టు 5, ప్రభాతవార్త

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ గోవింద్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 10న నిర్వహించి ఈ కార్యక్రమాన్ని సంబంధించిన గోడ పత్రికను వైద్య ఆరోగ్య సిబ్బంది ఐసీడీఎస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. యలమంచిలి మండలంలో సుమారు 17 విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారులు తెలియజేశారు. పాఠశాల విద్యార్థులకు అంగన్వాడీ పిల్లలకు తప్పనిసరిగా 10న టాబ్లెట్లు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విద్యాశాఖ అధికారులు సిహెచ్ఓ పాల్గొన్నారు.

## వైసిపి రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని కలిసిన అరకు ఎమ్మెల్యే

అరకులోయ, ఆగస్టు 5, ప్రభాతవార్త



ఇటీవల నూతనంగా వైసిపి పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్‌గా నియమితులైన టీటీడీ చైర్మన్ వైసిపి పార్టీ అరకు, పాడేరు, నియో జకవర్గాల ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని శనివారం అరుకు శాసనసభ్యు లు చెట్టి పాల్గుణ, వైసిపి శ్రేణులు, ప్రజా ప్రతినిధులతో కలిసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డిని అరకు ప్రాంతంలో పర్యటించవలసినదిగా అరకు ఎమ్మెల్యే కోరారు. దీనికి వైవి సుబ్బారెడ్డి స్పందిస్తూ తప్పకుండా పర్యటిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ నాయకత్వంలో అరకు నియోజకవర్గం పరిధిలో అత్యద్భుతంగా అడుగులు వేయడం సంతోషకరమన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 200 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకుని ఆదివాసి గిరిజన ప్రాంత ప్రజా మద్దతు కూడగట్టుకుంటూ నిరంతరం ప్రజలలో ఉంటూ పార్టీ విధివిధానాలకు ఆదేశాలకు కట్టుబడి నిర్వహిస్తున్నటు వంటి పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా ముగిస్తూ, రాష్ట్రస్థాయిలో అనేక శాసనసభ్యులకు ప్రేరణగా నిలుస్తున్న అరుకు శాసనసభ్యులతో ప్రతి ఒక్కరూ నడవాలని చెప్పారు. వర్గ రాజకీయాలు చేయకూడదని, వర్గ రాజకీయాలకు ప్రోత్సహిస్తున్న వారికి సహించేది లేదని, ప్రతి ఒక్కరూ చెట్టి ఫాల్గుణ నాయకత్వంలో ముందడుగులు వేసి, రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలలోని అఖండ మెజారిటీతో విజయం సాధించి అరకు, మన్యప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ భేటీలో మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్, గవర్నర్ కోట ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కుంభా రవిబాబు, అరకు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, పలు శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## జగనన్న కాలనీ గృహ సముదాయాన్ని సందర్శించిన యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము



యలమంచిలి, ఆగస్టు 5, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో జగనన్న కాలనీ గృహ సముదాయాన్ని సందర్శించిన యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము ఎంపీడీవో ఈవోపీఆర్డి జేఈ జగనన్న కాలనీలో లబ్ధిదారుల్ని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కర్ణంరవి జేఈ సోమ శేఖర్ హౌసింగ్ ఏఈ క్రాంతి సచివాలయ సెక్రటరీ సత్యనారాయణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



యలమంచిలి, ఆగస్టు 5, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యా దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని జడ్పిటిసి సేనపతి సంధ్యారామం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కరణం రవి సిపి తల్లిబాబు ఈవోఏలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు ఎంపికైన నవోదయ విద్యార్థులు

పీఎం పాలెం, ఆగస్టు 5, ప్రభాతవార్త



కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు క్లస్టర్ స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించి ప్రాంతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ కే.సంజయ్ తెలిపారు. కెమిస్ట్రీ విభాగంలో ప్లాస్టిక్ వ్యర్థాల నుండి ఇంధనాన్ని తయారు చేసే నమూనా తయారు చేసినందుకు పదో తరగతి విద్యార్థి హర్షవర్ధన్, పర్యావరణ హిత బొమ్మలతో వ్యక్తిత్వ వికాసం కలిగించే ప్రదర్శన నమూనా రూపొందించిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎన్.సాయి భువనశ్రీలు ఇటీవల యానాంలో నిర్వహించిన క్లస్టర్ స్థాయి పోటీలలో రాణించి ఎర్నాకులం నుండి ప్రాంతీయ స్థాయి వైజ్ఞానిక పోటీలకు ఆన్‌లైన్ విధానంలో హాజరైనట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. వీరికి శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులు కాంతారావు, నాగేశ్వరరావులను ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసి అభినందించారు.

## ఐ.ఇ.సి. గోడపత్రిక ఆవిష్కరణ



పీఎం పాలెం, ఆగస్టు 5, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు ప్రోగ్రాం అధికారులు ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర ధనుష్ సందర్భంగా ఐ.ఇ.సి. గోడపత్రికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం 7 నుండి 12 వరకు రాష్ట్రంలో అన్ని ఆరోగ్య కేంద్రాలలో జరుగును. ఈ సందర్భంగా డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ ఈ మిషన్ ఇంద్రధనుష్ ఉద్దేశ్యం లెఫ్ట్ ఔట్స్, డ్రాప్ ఔట్స్ అయిన పిల్లలను గుర్తించి వారికి వ్యాధి నిరోధక టీకాలను అందించటం, ఈ కార్యక్రమం మూడు రౌండ్స్‌లో జరుగుతుందని, మొదటి రౌండ్ ఆగస్టు, రెండవ రౌండ్ సెప్టెంబర్ మూడవ రౌండ్ అక్టోబర్ 2023 నెలలో జరుగుతాయని తెలియచేశారు. దీనికి సంబంధించినటువంటి ఐ.ఇ.సి. మెటీరియల్ జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలకు పంపించడం జరిగిందని కనుక ప్రజలందరు దీనిన్ గమనించి తమ పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయించవలసిందిగా కోరుచున్నామన్నారు. ఈ సమావేశంలో డా.ఎస్.జీవనరాణి, డా.ఎన్.రమారెడ్డి, డా.సమత, సమన్వయకర్త, బి.నాగేశ్వరరావు, డెమో, డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, వైద్యులు ఇతర సిబ్బంది, నాగభూషణం పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష



పీఎం పాలెం, ఆగస్టు 5, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపరిధిలో గల పెదగాడి గ్రామాన్ని సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఫీవర్ సర్వే, ఈహెచ్ఆర్, ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణిఅను గుర్తించి టిటి అందజేయాలని బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలని, ఎఎన్ఎంలు ఎన్‌సిడి సిడి సర్వే శతశాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు ఆభా ఐడిస్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్లినప్పుడు మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్లవలెనని ఆదేశించారు. ఈ సందర్శనలో ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఇఓలు పాల్గొన్నారు.

## సీతం కళాశాలలో వెంచర్ కాపిటల్ ఫండింగ్, ఏంజెల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్యశాల

మాధవధార, ఆగస్టు 5, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో వెంచర్ కాపిటల్ ఫండింగ్, ఏంజెల్ ఇన్వెస్ట్‌మెం ట్ మీద కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రీన్జామ్స్ కో-ఫౌండర్ వరుణ్ జామి విచ్చేశారు. వరుణ్ జామి మాట్లాడుతూ వెంచర్ కాపిటల్ ఫండింగ్, ఏంజెల్ ఇన్వెస్ట్‌మెంట్ ఉద్దేశ్యం, నూతన వ్యాపారస్తులు పొందే ప్రయోజనాలను తెలియజేశారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులకు నూతన వ్యాపారాలు ప్రారంభించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ నూతన వ్యాపారాల వలన సమాజ అభివృద్ధికి దోహదం చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాఘాధిపతి డా.ఎస్.వరూధిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా మాస్టర్ సీవివి జయంతి

మాధవధార, ఆగస్టు 5, ప్రభాతవార్త

సెక్టార్ 8 బాలభాను విద్యాలయంలో మాస్టర్ సివివి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు యువిఎన్ రాజు మాట్లాడుతూ మాస్టర్ సివివి స్థాపించిన యోగసాధన సంప్రదాయం నేటికి కొనసాగుతోందని వివరించారు. నిత్యం ప్రార్థన ద్వారా అన్ని సిద్ధిస్తాయని, విద్యార్థులు దీన్ని ఆచరించాలన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

కోటవురట్ల, ఆగస్టు 5, ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు సమక్షంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక వైద్య, విద్య, అంగన్వాడి అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం పిహెచ్‌సి డా.సంతోష్ కుమార్ మాట్లాడుతూ నులిపురుగుల వలన పిల్లలలో జీవన నాణ్యత తగ్గి, శారీరక ఎదుగుదల, మానసిక ఎదుగుదల కుంటి పడుతుందని అన్నారు. నులిపురుగుల వల్ల పిల్లలలో పక్షవాతం వచ్చే అవకాశం ఉందని, ఈ పురుగులు పేగుల్లో చేరి బలహీనత,రక్తహీనత, కడుపునొప్పి, బరువు తగ్గడం, వాంతులు వంటి లక్షణాలు కలుగుతాయని వివరించారు. ఎంపీడీవో కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తరచు చదువుతో పాటు పిల్లలు ఆరోగ్య విషయంలో పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ అవగాహన కరపత్రాలను ఎంపీడీవో కాశీ విశ్వనాధ రావు ఆవిష్కరించారు. ఎంపీడీవో కాశీ విశ్వనాథ్, ఎంఈఓ రామారావు, వైద్యాధికారి డా.సంతోష్ కుమార్, ఈవో పిఆర్‌డి ఇన్‌చార్జ్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు అందరికీ అందేటట్టు చూడండి

మాడుగుల ఆగస్టు 5, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పూర్తిస్థాయిలో అందే టట్టు చూడాలని ఎంపీపీవీ రామధర్మజ వైద్యాధికారులకు సూచించారు. శనివారం కే జే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 10న నిర్వహించనున్న నులిపురుగు నివారణ దినోత్సవం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులం దరికీ ఈ మాత్రలు విధిగా అందించాలని కోరారు. అయితే వైద్యాధికారి ప్రసాద పాత్రుడు మాట్లాడుతూ తమ పీహెచ్సీ పరిధిలో గల అది సచివాలయాల్లో 32 పాఠశాలలు రెండు కళాశాలలు ఉన్నాయని వాటిలో 19 ఏళ్ల లోపు 6500 మంది విద్యార్థులు చదువుతున్నారని వివరించారు వారందరికీ ఈ నెల 10న పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు అందిస్తామని, ఆరోజు రానివారికి 17న అందజేయడం జరు గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మీనా కుమారి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలి

మాడుగుల, ఆగస్టు 5, ప్రభాతవార్త

మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు మాట్లాడుతూ ఓటర్ల గుర్తింపు, తనిఖీల్లో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఏజెంట్‌లు, గ్రామ అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. తద్వారా గ్రామస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి బలోపేతానికి కృషి చేసి రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడమే ధ్యేయం

**దత్తిరాజేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త**



పార్టీలకతీతంగా కుల మతాలు తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడమే వైసీపి ప్రభుత్వం ఉద్దేశ్యమని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. శనివారం పాచలవలస సచివాలయ పరిధిలో గల పి.లింగాలవలస, జగన్నాథపురం గ్రామంలో గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందజేసిన పథకాలపై వివరించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందని వైసిపి ప్రభుత్వాన్ని మళ్ళీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని దాని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్‌ను జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని పిల్లల చదవులుమీ ఇంటికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పోచ్చున్నారు. అటువంటి ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేగా నాకు వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తారని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైస్ ఎంపిపిలు అప్పలనాయుడు, రమేష్‌నాయుడు, లింగాలవలస సర్పంచ్ మంగమ్మ, రామచంద్రపురం సర్పంచ్ బేత శ్రీదేవి, వైసిపి నాయకులు కొత్తల తవుడు, బేత రవి, సుమల గోవింద, జెసిఎస్ కన్వీనర్ మహదేవి ఫణీంద్ర, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ గురుమూర్తి వివిధ శాఖాధికారులు, సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## సోఫా ట్రస్టు ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**సాలూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త**



పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అసోసియేషన్‌గా ఏర్పడి సోఫాట్రస్టు ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం ఓల్డ్ ఫ్రెండ్స్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేసి ఈ కళాశాలలో చదువుతున్న మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా కన్యూమర్ కోర్టు జడ్జి గొర్లె వెంకటేశ్వరీ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు ఆమె చేతులు మీదుగా అందించారు. అనంతరం ఆమెకు పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఘనంగా సత్కరించి పురస్కార పత్రం శేషాద్రిసోమయాజులు చదివి వినిపించారు. ఎస్.శివాజీ, ఎ.సురేస్, జె.పాడి, ఎం.శ్రీను, చంద్రమైళి, ఆకుల గణపతి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆదరణ చూస్తే తట్టుకోలేక పోతున్నారు : గొంపకృష్ణ

**శృంగవరపుకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త**



రాష్ట్రంలో టీడీపీ అదినేత చంద్రబాబు నిర్వహిస్తున్న బహిరంగ సమావేశాలు, రోడ్‌షోలకువస్తున్న ప్రజల ఆదరణ చూసి జగన్ ప్రభుత్వం తట్టుకోలేక పోతుందని రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి, యువనేత గొంపకృష్ణ తెలిపారు. ఇటీవల పుంగనూరులో టీడీపీ అధినేత చంద్రబాబు నిర్వహించిన రోడ్‌షో కార్యక్రమంలో చంద్రబాబుపై జరిగిన దాడికి నిరసిస్తూ శనివారం ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వద్ద రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి గొంపకృష్ణ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొంపకృష్ణ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి సమయం దగ్గర పడిందన్నారు. చంద్రబాబు నిర్వహిస్తున్న ప్రతీ సమావేశాల్లో జగన్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని సమావేశాలను అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో టీడీపీ పార్టీ గాలి వీస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తుందని జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్, జామి మండల టీడీపీ అధ్యక్షుడు రవికమార్, కొత్తవలస మండల టీడీపీ అధ్యక్షుడు గొరపల్లి రాము, వేపాడ మండల టీడీపీ అధ్యక్షుడు గొంప వెంకటరావు పలువురు టీడీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జైలు పక్షి సీఎం కావడం దురదృష్టకరం

**పార్వతీపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త**



ఏడాది పాటు జైలు జీవితం అనుభవించి బెయిల్‌పై బయటకు వచ్చిన వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టకరమని, అధికారం వచ్చిన తరువాత తన నిజస్వరూపాన్ని చూపిస్తూ ఈ నాలుగేళ్లలో అంతా విధ్వంసం, వినాశనమే తప్ప అభివృద్ధి శూన్యమని మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న తొమ్మిదిన దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పార్వతీపురం ప్రాజెక్టుల సందర్శనార్థం రానున్న సందర్భంగా శనివారం నాడు అశోక్‌గజపతిరాజు, మరో పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావు, అరకు పార్లమెంటు అధ్యక్షురాలు గుమ్మడి సంధ్యారాణి, ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ పరిశీలకులు దామచర్ల సత్య తదితరులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో బెదిరింపులకు రౌడీయిజానికి తెర తీశారని అడ్డు తగిలిన వారిని జైలుకు పంపిస్తామని బెదిరిస్తున్నారని, అందులో తాను బహు బాధితుడినేనన్నారు. మహాత్మగాంధీ మురార్జీ దేశాయిలు స్వతంత్ర్యం కోసం పోరాడి జైలుకు వెళితే మన ముఖ్యమంత్రి మాత్రం ఆర్థిక నేరాలకు పాల్పడి జైలుకు వెళ్ళారని అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో ప్రాజెక్టుల నిర్మాణాలు పరిగెడితే వైకాపా పాలనలో ప్రాజెక్టుల సంగతటుంచితే కనీసం నిర్వహణ కూడా లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ ఏడాది 6.30 లక్షల మంది పిల్లలు బడికి దూరమయ్యారని వారి పాపం జగన్‌కు తగులుతుందని, వారందరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలేనన్నారు. అలాగే కళా వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలోనే తోటపల్లి ప్రాజెక్టు ప్రారంభించారని, జగన్ హయాంలో కాలువల నిర్వహణకు కూడా ఒక పైసా రాయించపోవడం జగన్ రైతులు పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తోందన్నారు. ప్రకటనల్లో స్పీడ్ నొక్కడం లోనే అభివృద్ధి చూపే క్షేత్రస్థాయిలో శూన్యమని అన్నారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమని చంద్రబాబు నాయుడు మళ్ళీ సీఎం అవ్వడం ఖాయమని అన్నారు.

## టీడీపీ శ్రేణులు ఓటర్ల జాబితా సవరణలో జాగ్రత్త ఉండాలి

**గుర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త**



టీడీపీ శ్రేణులు ఓటర్ల జాబితా సవరణలో జాగ్రత్తగా వ్యవహరించాలని రాష్ట్ర టిడిపి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్న సన్యాసినాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన నివాసంలో దేశం పార్టీ కార్యాలయంలో బూత్‌యూనిట్, కార్యకర్తలకు మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కొత్త ఓటర్ల చేర్పించుతూ, చనిపోయిన వారిని, వివాహం జరిగిన ఆడపిల్లలను తొలగించుట, పుట్టిగా ఊరి వదిలి వెళ్లిన వారిని తొలగించుట తదితర సవరణలో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. అలాగే పేరులో ఏదైనా తప్పులు ఉన్నా సరిచేయించుకుంటే కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిన విధంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త, గ్రామ స్థాయి నాయకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. కిరణ్‌కుమార్, నియోజకవర్గ ఐటీడీ అధ్యక్షుడు నాగులపల్లి నారాయణరావు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యధోరణిని వ్యతిరేకిస్తూ ఎపిటిఎఫ్ నిరసన

**పాలకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త**



దాదాపు రెండు నెలలుగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్యధోరణిని వ్యతిరేకిస్తూ ఎపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్షులు శాసపు వాసుదేవరావు ఆధ్వర్యంలో శనివారం నిరసన ప్రదర్శన చేశారు. స్థానిక తహశిల్దార్ కార్యాలయం ఎదుట నినదిస్తూ తమ వ్యతిరేక భావాన్ని వ్యక్తీకరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత నెలలో సుమారు 55 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు జరిగాయని, అనేకమంది రీ అపోర్షన్ ద్వారా సర్దుబాటు చేయబడినా హెచ్‌ఎం పోస్టులు రద్దు చేసి కనీసం జీతాలు కూడా చెల్లించకపోవడం దారుణమన్నారు. కొత్తగా ఎంఇఒ పోస్టులు మంజూరు చేసి వారికి కూడా జీతాలు చెల్లింపులో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. అనంతరం స్థానిక తహశిల్దార్ పి.సోమేశ్వరరావుకు వినతిపత్రం సమరి ్పంచారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బివి.రమణ, జిల్లా కార్యదర్శి టి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ గోగుల స్యూనారాయణ, పూర్వపు జిల్లా అధ్యక్షులు సిహెచ్ అచ్యుతరావు, ఎం.జయప్రదం, జి.ఆంజనేయులు, ఎస్వీ రమణ, గోరు వెంకటరమణ, సుదర్శని, జి.వాసుదేవరావు, గొర్లె రవి, తదితరులున్నారు.

## ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో మేలు

**కోటబొమ్మాళి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు, బాలింతలకు, గర్భవతులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మండలంలోని చిన్నసాన పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పలువురికి పౌష్టికాహార కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చారని దాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. అలాగే ముఖ్యమంత్రిని మనందరం ఆదరించాలని అన్నారు. ఆయన పాలనలో అన్ని కుటుంబాలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనెల పావని, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## చిరుధాన్యాల విక్రయశాలను ప్రారంభించిన మంత్రులు

**విజయనగరం, ఆగస్టు 5 ప్రభాతవార్త**



స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య ఏర్పాటు చేసిన చిరుదాన్యాల విక్రయశాలను, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని శనివారం ప్రారంభించారు. ఈ స్టాల్‌లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం ఈ స్టాల్ పక్కనే ఏరాపటు చేసిన గెటోస్ కేఫ్‌ను కూడా మంత్రులు ప్రారంభించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డిఆర్ఒ ఎం.గణపతిరావు, డిఆర్డిఎ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, జడ్పీ సీఈవో కె.రాజ్‌కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దేశం నిరసన!

**గరివిడి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



మదనపల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుపై వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ జిల్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున నేతృత్వంలో నిరసన కార్యక్రమం జరిగింది. తొలుత దర్నా అనంతరం ప్రదాన రహదారిపై నాగార్జునతోపాటు ఆ పార్టీ నాయకులు బైఠాయించి నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఈ సందర్భంగా కిమిడి ధ్వజమెత్తారు. వైసిపి అరాచకత్వంపై వారు దుమ్మెత్తి పోశారు. పోలీసులు చర్యల్ని ఈ సందర్భంగా నాగార్జున ఖండించారు. ఆందోళన నిరసనలో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో పట్టణం మార్మోగిపోయింది. ఈ నిరసనలో చీపురుపల్లి నియోజకవర్గ దేశం నాయకులు పైల బలరాం, రౌతు కామునాయుడు, వెన్న సన్యాసినాయుడు, గరిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, సారేపాక సురేష్‌కుమార్, ఆరతి సాహు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**లక్కవరపుకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త**



మండలంలోని గోల్డ్‌స్టార్ జంక్షన్ సమీపంలో కెసిపి లేఅవుట్‌లో గుర్తు తెలియని వృద్ధుడు స్పృహ తప్పి ఉండటం చూసి శుక్రవారం గ్రామస్తులు ఎల్.కోట పోలీసులకు తెలియజేశారు. స్పందించిన పోలీసులు 108 వాహనం ద్వారా ఎస్.కటో పిహెచ్‌సికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని అక్కడి నుంచి విజయనగరం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందడం జరిగిందని హెచ్.సి కొండబాబు తెలిపారు. అనతి వివరాఉల ఏమీ తెలియరాలేదని మృతుడుకు (65) ఉంటుందని తెలిపారు.

## తల్లిపాల అవశ్యకతపై అవగాహన

**గజపతినగరం, ఆగస్టు 5 ప్రభాతవార్త**



తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసిడిఎస్ పర్యవేక్షకులు డి.శ్యామలత అన్నారు. మండలంలని ఎస్.ఎల్ వలస సెక్టార్ పరిధిలోని జిన్నాం గ్రామం అంగన్వాడీ -2 కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. తల్లిపాల అవశ్యకతపై మహిళలలో అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో యేటా ఆగస్టు మొదటివారంలో తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా తల్లిపాల వల్ల పిల్లలకు పాలివ్వడం వల్ల తల్లులకు కలిగే ముఖ్యమైన ప్రయోజనాలను ఆమె వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పెట్టడం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని, ఎదుగుదలకు తోడ్పడతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బి.రాములప్పుడు, సర్పంచ్ ఇజ్జిరోతు కళావతి, వైసిపి నాయకులు ఇజ్జిరోతు రామునాయుడు, సెక్టార్ లీడర్ సుభాషిణి, మహిళ పోలీసు స్వాతి, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మి, తిరుపతమ్మ, నరసమ్మ, పైడిరాజు, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**బలిజిపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయ సేద్యానికి అధిక ప్రాధాన్యతినిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గల రైతులను ప్రోత్సహిస్తూ ఉచితంగా విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా షెడూ ్యల్డ్ కులాల సహకార సంస్థ సౌజన్యంతో నియోజకవర్గంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్‌సి రైతులకు విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని మండలంలో చిలకలపల్లి గ్రామంలో శనివారం జరిగిన మండలస్థాయి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని ప్రసంగించారు. పిఎంఎజెవైవైం కింద మండలంలో వ్యవసాయం చేస్తున్న 52 మంది ఎస్.సి రైతులకు విత్తనాల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్నను దీవించండి!

**పాచిపెంట, ఆగస్టు 5 ప్రభాతవార్త**



రాబోయే ఎన్నికల్లో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి మీ ఆశీస్సులు చల్లని దీవెనలు అందించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజన్నదొర కోరారు. మండలంలోని శనివారం మధ్యాహ్నం గడివలస, కూనంబందవలస, అన్నంరాజపేట గ్రామాల్లో ఐదవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మన ప్రభుత్వం కార్యక్రమం ఎంపిడిఒ పార్వతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గిరిజనశాఖమంత్రి రాజన్నదొరకు ఆయా గ్రామాల్లో గిరిజన ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పూలదండలు వేసి హారతులిచ్చారు. ప్రజలు కోరిక మేరకు వారందరతో గ్రూపు ఫోటో దిగారు. గడపగడపకు పర్యటించి ప్రభుత్వం విడుదల చేసిన కరపత్రాలను చదివి వినిపించారు. పథకాలు వివరాలను వినిపించి మీకు అందాయా.. లేదా అని ప్రశ్నించారు. ఈ మీగ్రామానికి కొత్త రోడ్డు మంజూరు చేయించామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని సంక్షేమ పథకాలు అందుతుతాయని తెలిపారు. ఒక వేళ అందకపోతే సచివాలయ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే జిల్లాలు అభివృద్ధి చెందాలంటే మండలాలు అభివృద్ధి చెందాలంటే గ్రామాలు పల్లెలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి గెలవాలని, మనమంతా గెలిపించుకోవాలన్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు జగన్మోహన్‌రెడ్డి ఇష్టపడుతున్నారని మళ్ళీ ఆయనే ముఖ్యమంత్రిగా వస్తారని అందకే మీ మద్దతు కూడా ఆయనకి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముందుగా కూనం బందవలసలో గడపగడపకు తిరిగారు. ఉప ముఖ్యమంత్రికి ఎదురైన సమస్యల్లో పక్కా గృహాలు నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేయాలని దరకాస్తులు ఎక్కువగా వచ్చాయి. జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రదాన కార్యదర్శి డోల బాబ్జి, వైస్ ఎంపిపి ఎం.నారాయణ, మాజీ వైస్ ఎంపిపి గౌరీష్, మోసు సర్పంచ్ చంటి, ప్రతినిధి రాము, కేసలి సర్పంచ్ నిర్మల, ప్రతినిధి రాము, పలువురు మండల వివిధ శాఖాదికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు అభిమానులు ప్రజలు హాజరయ్యారు.

## పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం : నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు


**నెల్లిమర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త**



పౌష్టికాహారంతోనూ మంచి ఆరోగ్యం, బంగారు బిడ్డలకు జన్మనిచ్చేందుకు అవకాశం ఉంటుందని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగర పంచాయితీలోని జరజాపుపేటలో శనివారం గర్భిణీలకు, బాలింతలకు రామారావు చేతుల మీదుగా టిహెచ్‌ఆర్ రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గర్భిణీలు వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తల సలహాలను పాటించాలని అన్నారు. ప్రభుత్వం సమకూరుస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించాలని అన్నారు. మంచి ఆహారం ద్వారా మంచి బిడ్డలకు జన్మనివ్వవచ్చని అన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య తనిఖీలు చేయించుకుని అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, అంగన్‌వాడీ బోధకులు శ్రీదేవి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లర్ల తెలివితేటలకు హెట్సాప్

**శృంగవరపుకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త**



గంజాయి స్మగ్లర్లు గంజాయని ఎన్ని విధాలుగైనా తరలించక మానరు. ఒకపక్క పోలీసులకు పట్టుబడుతున్నా గంజాయి అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. శనివారం సాయంత్రం బొడ్డవర ప్రాంతంలో పోలీసులు చెక్‌పోస్టు వద్ద ఓ బోలోరా వాహనంలో సుమారు 290 కేజీలు గంజాయి పట్టుబడింది. అయితే పట్టుబడిన గంజాయి అరుకు ప్రాంతం నుంచి బొలొరో వాహనంలోకి ఎస్.కోట వైపు తరలిస్తుండగా అనంతగిరి మండలం పోలీసులు టాస్క్‌పోరు ్సకు సమాచారం అందడంతో బలోరో వాహనాన్ని చేజింగ్ చేసి బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు వద్ద గంజాయి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. అయితే బోలోరో వాహనంలో ప్లవుడ్ ప్లేటుటులలో గంజాయి ప్యాకెట్లను అమర్చి దర్జగా అక్రమ రవానా సాగుతుండగా వచ్చిన సమాచారం మేరకు పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అనంతగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మొత్తం మీద కనీవినీ రీతిలో గంజాయి అక్రమంగా తరలిస్తుండటం విశేషం.

## ప్రభుత్వం దృష్టికి బాలికోన్నత పాఠశాల సమస్యలు

### ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు

**విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 5 ప్రభాతవార్త**



నగరంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డాక్టర్ డీవీజీ శంకరరావు తెలిపారు. శనివారం గిరిజన సంక్షేమ ఆశ్రమబాలికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకులతో ఇంటరాక్ట్ అయ్యారు. డిజిటల్ క్లాస్‌రూమ్, కిచెన్, సిక్‌రూమ్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులు విద్యా సంబంధమైన విషయాలతో పాటు ఆహార, ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. 350 మంది విద్యార్థులు ఉన్న ఈ హాస్టల్‌లో వాచ్‌మేన్ లేకపోవడం, ఎ.ఎన్.ఎం సేవలు కూడా అందకపోవడాన్ని గుర్తించారు. నెలకోసారి లేదా రెండు నెలలకు డాక్టర్ విజిట్ లేకపోవడం కూడా గమనించారు. ఈ విషయాలతో పాటు మరికొన్ని సమస్యలను, సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని డాక్టర్ శంకరరావు తెలిపారు.

## రాష్ట్రంలో ఆరాచక పాలన : టీడీపీ మాజీ ఎమ్మెల్యే గీత

**విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

చిత్తూరు జిల్లా పుంగనూరులో తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా వైకాపా వర్గీయులు చేసిన దాడిని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఖండించారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. జాతీయ స్థాయి నాయకుడు చంద్రబాబునాయుడుకే రక్షణ లేనప్పుడు ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఓటమి భయంతోనే వైకాపా ఇలాంటి పిరికిపంద చర్యలను ప్రోత్సహిస్తుందని గీత దుయ్యబట్టారు.

## ఉపాధ్యాయుల జీతాలను తక్షణమే చెల్లించాలి

**గరుగుబిల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



ఎపిటిఎఫ్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఉపాధ్యాయుల జీతాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎపిటిఎప్ గౌరవాధ్యక్షులు మర్రాపు మహేష్ మాట్లాడుతూ జీతాలపై ఆదారపడిన ఉపాధ్యాయులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం తగదని పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు జూన్, జూలై నెలలకు సంబంధించి జీతాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సబ్ కమిటీ సభ్యుడు బీమవరపు మన్మధరావు, బొత్స శ్రీనివాసరావు, బి.సన్యాసినాయుడు, ద్వారపురెడ్డి రమేష్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎపియుడబ్ల్యుజె జిల్లా మహాసభలు

**విజయనగరం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

విజయనగరం జిల్లా 26వ మహాసభలు ఆదివారం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జరగనున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సమావేశం ఉదయం పది గంటలకు ప్రారంభం కానున్నాయి. కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లాకి చెందిన యూనియన్ సభ్యులతో పాటు కొత్తగా జిల్లలో చేరిన రాజాం, పాలకొండ సభ్యులు కూడా పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొంటారు. విశిష్ట అతిథులుగా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఆత్మీయ అతిథిగా ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రసా ్వమి హాజరు కానున్నారు.

## మహిళల కోసమే మహాశక్తి కార్యక్రమాలు

### టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి

**నెల్లిమర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త**



మహిళల సంక్షేమం కోసమే మహాశక్తి కార్యక్రమం రూపొందించారని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. నగర పంచాయితీలోని 15,16 వారు ్డలు లక్ష్మీదేవిపేట, తామస్‌పేట ప్రాంతాల్లో వనజాక్షి ఆద్వర్యంలో శనివారం మహాశక్తి కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రెండు వార్డుల్లో పర్యటించారు. ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. మహాశక్తి కార్యక్రమంలోని పలు సంక్షేమ పథకాలు గురించి మహిళలకు అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ని అధికారంలోనికి తీసుకువస్తే మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. అలాగే ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుతున్నా ఎలాంటి షరతులు లేకుండా అందరికీ తల్లికి వందనంపేరుతో ఒక్కొక్కరికి ఏటా పదిహేను వేల రూపాయిలు అందజేస్తామని, ప్రతి మహిళకు ఆడ బిడ్డ నిధిగా నెలకు 1500 రూపాయిలు ఆర్థిక సాయం అందుతుందని అన్నారు. అలాగే దీపం పేరుతో ప్రతి కుటుంబానికి ఏటా మూడు గ్యాస్ సిలెండర్‌లను ఉచితంగా అందజేస్తామని అన్నారు. టిడిపి అధికారంలోనికి వస్తే మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని అన్నారు. మహిళలు రానున్న ఎన్నికల్లో టిడిపికి అండగా నిలబడాలని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణలేకుండా పోయిందని విమర్శించారు. ప్రతి రోజు ఏదో ఒక చోట అత్యాచారాలు, హత్యలు, దాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర పంచాయతీ కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా కార్యదర్శి లెంక హైమావతి, జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, నియోజక వర్గ అధ్యక్షురాలు చిల్ల పద్మ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బొంతు ఉమ, కౌన్సిలర్ ముడిమంచి లక్ష్మి, పార్టీ నాయకురాళ్లు పోలుబోతు లక్ష్మి, కాళ్ల సత్యవతి, ఈపు మీనాక్షి, పొడుగు కృష్ణవేణి, పార్టీ నాయకులు కాళ్ల రాజశేఖర్, పోలుబోతు సత్యనారాయణ, కంటుబోతు గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు

## చెడుదారి పడుతున్న విద్యార్థులపై నిఘా ఉంచాలి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు


**నెల్లిమర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త**



పాఠశాల విద్యా వయసులో మత్తు పదార్థాల వైపు ఆలోచనలు చేస్తున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిఘా ఉంచి ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర మ్న్ కేసలి అప్పారావు సూచించారు. మండలంలోని మొయిద ఉన్నత పాఠశాలను, వసతి గృహాన్ని ఆయన శనివారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతోనూ, ఉపాధ్యాయులతోనూ మాట్లాడారు. పాఠశాల లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ఆయన పరిశీలించి ఆహార పదార్థాలను రుచి చూశారు. కొంతమంది విద్యార్థులు చెడు దారి పట్టినట్లు తనకు వచ్చిన సమాచారంతో ఆకస్మిక తనిఖీకి వచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇకపై విద్యార్థుల కదలికలు, అభిరుచులపై నిఘా ఉంచాలని అన్నారు. ప్రధానంగా సెల్ ఫోన్ దుర్వినియోగం ఎక్కువగా జరుగుతున్నదని అన్నారు. సెల్ ఫోన్ దుర్వినియోగం వల్ల, మత్తు పదార్థాల వినియోగం వల్లే కలిగే అనర్థాల వల్ల విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే మత్తు పదార్థాల విక్రయాలపైపోలీసులు ప్రత్యేక ధృష్టి సారించాలని, నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఈపు విజయ్‌కుమార్, జిల్లా సహాయ బిసి సంక్షేమ అధికారి, వసతి గృహ సంక్షేమ అధికారి పతివాడ కన్నంనాయుడు, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి అల్లు సత్యనారాయణ, హెచ్‌ఎం బి.మహాలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి

**పాలకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త**



పాలకొండ పోలీస్‌స్టేషన్ డిఎస్‌పి జివి.క్రిష్ణారావు శనివారం తనిఖీ చేపట్టారు. స్టేషన్‌లో అమలు చేస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను కలియతిరుగుతూ పలు సూచనలు సలహాలు అందించారు. ప్రజలతో మమేకమై వారికి ఎటువంటి చట్టబద్దమైన సమస్యలున్నా వెంటనే పరిష్కార దిశగా చొరవ చూపాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పెండింగ్‌లో వున్న కేసులు తక్షణమే పరిష్కార దిశగా అమలు చేయాలని తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ బి.శివప్రసాద్, స్టేషన్ సిబ్బంది వున్నారు.

# చెలిమి తేనెలూరు చెలిమె

హితం అంటేనే స్నేహితం
హితము ఉంటేనే జీవితం
జీవి జీవుల జగతి సృష్టి
కలిసిమెలిసి ఉంచే స్నేహామృతవృష్టి
హద్దులు ఎల్లలు చెరిపి వేసి
సరిహద్దుగా తాను ఉంటుంది
ఉత్తర దక్షిణ ధృవాల ఉనికి వేరైనా
స్నేహంతో వియ్యమందుట లేదా!



జీవుల జీవితాలు వేరు వేరైనా
జీవన యాసం ఒకటే గదా !
ప్రకృతి అంటే సగం సగం జంటంట
చీకటి వెలుగులు పగలు రేయిలు రోజంట
రెండిటి మధ్య దాగిన ఆ అనుబంధం
స్నేహ బంధం అని నేనంటాను
గ్రహాలు గతి తప్పకుండా చూసేది
పెనవేసుకున్న స్నేహ బంధమే !
పువ్వుల్లో దాగిన పరిమళం వలె
పరిచయంల లోనైనా పరిణయంలోనైనా
ఏ సమూహంలోనైనా దాగి ఉన్నది
స్నేహ సౌగంధ పరిమళ బంధమే !
చూడలేదా శ్రీకృష్ణ కుచేలుల చెలిమి
ఆస్తులు అంతస్తులు చూడనిది
యుగాలు గడిచినా ఇసుమంత తరగనిది
స్నేహమొకటే కలకాలం నిలుచునది
చెలిమి ఒక తరగని
మధురమైన తేనెలూరు చెలిమె !

- పి.బక్కారెడ్డి

# స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం




'స్నేహం' రెండే రెండు అక్షరాల తీయని పదం. ఆపదంలో ఏదో తెలియని అలౌకిక ఆనందం ఉంది. మధురమైన అనుభూతి ఉంది. స్నేహం అంటే నమ్మకం, గొప్ప వరం, అద్భుతం, ఇంకా చెప్పాలంటే స్నేహం భగవంతుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం. కులం, మతం, చిన్న, పెద్ద, ఆడ, మగ తేడా లేకుండా అందరిని ఒకటిగా చేస్తుంది. ఎక్కడ పుట్టారో, ఎక్కడ పెరిగారో తెలియదు. 'స్నేహం' అనే ఓ చిన్న బంధం వారిని జీవితాంతం ఒక్కటిగా ఉంచుతుంది. అందుకే సినీ మహాకవి అంటారు.. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి/ఇక్కడే కలిసాము/ చదువులమ్మ చెట్టు నీడలో.. నిజమే కదండీ చదువులమ్మ చెట్టు నీడలో ఏర్పడిన స్నేహబంధం కడదాకా కొనసాగుతూనే ఉంటుంది.

ఎప్పుడో చిన్నప్పుడు బాల్యంలో అల్లుకున్న స్నేహబంధాలు కొన్నైతే, పరవళ్ళు తొక్కుతూ గలగల పారే కృష్ణమ్మలా యవ్వనంలో పెన వేసుకునే స్నేహబంధాలు మరికొన్ని.

ఎక్కడో పుట్టి, కాలేజీలోనో, లైబ్రరీలోనో, కలిసి నడిచే కారిడార్‌లోనో, తరగతి గదిలో ఒకే బెంచ్‌పైకూర్చుని మాస్టరు బోధించే పాఠాలు వింటూ ఊపిరి పోసుకుంటున్న స్నేహం ఒక మహా వృక్షంలా ఎదుగుతుంది. అందుకే మరో సినీ కవి గారు అంటారు 'స్నేహానికన్నా మిన్న ఈ లోకాన లేదురా/కడదాక నీడలా నిను వీడిపోదురా/ నీశ్వాసగా నిలిచేటిది ఈ స్నేహ మొకటేనురా../ బాల్య స్నేహం అంత సుందరం, రమణీయం. దోస్తులతో ఆడిన ఆటలు, చేసిన అల్లరి అత్యంత మధురం. ఒకే కుటుంబంలో పుట్టకపోయినా కష్టసుఖాల్లో ఆత్మీయ హస్తాన్ని అందిస్తుంది. ఈ ప్రపంచమంతా ఒక్కటై ఎదిరించినా అండగా నిలుస్తుంది స్నేహబంధం. మరి స్నేహమంటే ఎల్లలు లేని బంధం. అరమరికలు లేని ఆత్మీయతా అనురాగాలను పంచుకుంది.



ఆగస్టు నెల మొదటి ఆదివారం వచ్చిందంటే స్నేహితుల దినోత్సవం కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎందురు చూస్తారు. ఎల్లలు లేని స్నేహం కోసం ఒకరోజు కేటాయించాలనే భావనకి సంబంధించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఆల్ మార్క్స్ కాట్స్ అధినేత 'జాయ్‌సాల్' మొదటిసారిగా స్నేహితుల దినోత్సవం అన్న భావనని తీసుకువచ్చారు. ప్రతి సంవత్సరం ఆగస్టు రెండున స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీటింగ్ కార్డుల సంస్కృతికి పాశ్చాత్య దేశాల్లో జాయ్ సాల్ ప్రారంభించారు. 1920లో అమెరికాకు చెందిన గ్రీటింగ్ కార్డ్స్ నేషనల్ అసోసియేషన్స్ గ్రీటింగ్ కార్డులకి విశేషమైన ప్రాచర్యాన్ని కల్పించింది. ఇది ఇలా ఉండగా 1935లో అమెరికాలో జరిగిన ఓ సంఘటన బాధాకరమైనదైనా స్నేహ బంధాన్ని చాటి చెప్పింది. 1935 ఆగస్టు మొదటి శనివారం అమెరికా ప్రభుత్వం ఒక వ్యక్తిని కాల్చి చంపింది. ఈ సంఘటనని చూసి తట్టుకోలేక అతని ప్రాణ స్నేహితుడు మరుసటి రోజు అంటే ఆదివారం రోజున ఆత్మ త్యాగం చేశాడు. ఈ సంఘటనకు చెల్లించిన అమెరికా ప్రభుత్వం అప్పటినుంచి ఆగస్టు నెల మొదటి ఆదివారాన్ని జాతీయ స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. ఆ తర్వాత ఈ సాంప్రదాయ ప్రపంచమతా విస్తరించింది. అదే అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా విరాజల్లుతూ స్నేహ బంధాన్ని ఎలుగెత్తి చాటింది. మరో ఆశ్చర్యం, ఆనందకరమైన విషయం స్నేహం మాధుర్యాన్ని విశ్వవ్యాపితం చేసేందుకు సౌహాత్రా రాయబారిది కూడా ప్రముఖ పాత్ర ఉంది. ఫ్రెండ్స్ అది ఎవరో కాదు, 'విన్నీ ది పూల్' ఈ ముద్దులొలికి 'టెడ్డి బొమ్మ'నే ప్రపంచ స్నేహ గీతానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఐక్యరాజ్యసమితి నియమించింది. ఐక్యరాజ్యసమితి 2011 జులై 27న ఒక సమావేశం జరిపి జులై 30ని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. ఈ జులై 30ని కొన్ని




దేశాలు మాత్రమే జరుపుకుంటు న్నాయి. భారతదేశంతో సహా అత్యధిక దేశాలు ఈ రోజుకి కూడా ఆగస్టు నెల వచ్చే మొదటి ఆదివారాన్నే 'స్నేహితుల దినోత్సవం'గా ఆనందోత్సాహా లతో, కేరింతలతో సంబరాలు చేసుకుంటున్నారు. ఊహ తెలిశాక మనకి దొరకే గొప్ప తోడు స్నేహితుడు/ స్నేహితురాలు, ఓసిని మహాకవి ఇలా అంటారు.. 'నేస్తమా ఇద్దరి లోకం ఒకటినమ్మ/ నా కన్నులతో లోకం చూడమ్మా!.. అంతే కదండీ అంత పెద్ద కష్టం వస్తే తన కళ్లతో లోకాన్ని చూడమన్నాడు అంటే స్నేహితుడులోని ఉదాత్త గుణం మనకి స్పష్టంగా అర్థమవుతుంది. అడుగడుగునా అండగా నిలిచే ఆత్మబంధువు స్నేహితుడే. స్నేహితుడు సంతోషాల్ని, దుఃఖాల్ని పంచుకుంటాడు. గతాన్ని గుర్తు చేసుకుంటాడు. భావాన్ని పంచుకుంటాడు. వర్తమానాన్ని వడిస్తాడు. భవిష్యత్తుకు పూలబాటలు వేస్తాడు. అందుకే స్నేహంలోని మాధుర్యం వర్ణనాతీతం, స్నేహాన్నీ స్వయంగా అనుభవిస్తేనే దానిలోని మాధుర్యం అర్థమవుతుంది. అందుకే స్నేహం చంద్రుడి వెన్నెలలా చల్లదనాన్ని ఇస్తుంది. జీవితంలో అది ఒక స్వాంతన. స్నేహం అంటే ఎటువంటి ఒడిదుడుకులు లేని ఓ ప్రయాణం. ఏమీ ఆశించని అందాల హరివిల్లు. సంతోషాల్లో మనకు తోడుగా లేక పోయినా బాధ వచ్చిన ప్పుడు నేనున్నాను అంటూ ముందుకు వస్తాడు. అందుకే ప్రతి ఒక్కరికి నిజమైన బలం స్నేహితుడు మాత్రమే. తల్లిదండ్రి, అక్క, చెల్లి, అన్న, తమ్ముడు.. ఇలా బంధువులందరినీ భగవంతుడే మనకి ప్రసాదిస్తాడు. కానీ మంచి స్నేహితుని వెతుక్కునే స్వేచ్ఛని మాత్రం మనకే ఇచ్చాడు ఆ భగవంతుడు. ఈ సృష్టి ఉన్నంత వరకు స్నేహం ఉన్నతంగా ఉంటుందన్న వాస్తవాన్ని మన పురాణాలు, ఇతిహాసాలు రుజువు చేశాయి. జగనాత్మలు ముగ్గురు కలిసికట్టుగా స్నేహంగా ఉన్నారు కాబట్టే రాక్షస సంహారం జరిగింది. నిరుపేద అయిన కుచేలుడి అటుకులు తిని శ్రీకృష్ణుడు ద్వాపరయుగానికి స్నేహం విలువ ఎలుగెత్తి చాటాడు. అలాగే మహాభారతంలో కూడ దుర్యోధనుడు కర్ణుడిని అందరికన్నా గొప్పగా చూస్తే కర్ణుడు ఏకంగా స్నేహితుడి కోసం ప్రాణాలనే అర్పించాడు. ఇలా ప్రతి కాలంలో స్నేహం విలువ ఏదో ఒక రూపంలో కళ్లకు కడుతూనే ఉంది. పార్ట్ అనే మనో విశ్లేషకుడు స్నేహబంధం గురించి ఎంత గొప్పగా చెప్పాడో చూడండి. 'మిత్రుడు అంటే ఓటమిలో ఓదార్చేవాడు . మన గెలుపుని తన గెలుపుగా భావించి ఆనందాన్ని పంచుకునే వాడు. సమస్యల్లో అండగా నిలిచేవాడు. ఏం చేయాలో తోచన స్థితిలో అండగా ఉన్నాననే ధైర్యాన్ని ఇచ్చేవాడు. ఇలాంటి గొప్ప స్నేహితులుంటే మన కష్టాలు. కన్నీళ్లు ఇట్టే మటుమాయమవుతాయి. అందుకే స్నేహం అంటే గొప్ప నిర్వచనం ఒకే ఆత్మ రెండు శరీరాల్లో ఉండటం. ఉన్ననాడు లేని నాడు ఒకే ప్రాణమై నిలిచే/ ఒక్క దోస్తే చాలంటాను/ ఒక్క నేస్తం కావాలంటాను/ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం/ స్నేహమే నాకున్నది/ స్నేహమే నా పెన్నిధి../ అన్న ఓసిని మహాకవి గారి పాటలోని అక్షర సత్యాలను మనం కూడా నిజం చేస్తూ స్నేహానికి చక్కని భాష్యం చెబుదాం. అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు, జైజైలు, వందనాలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# కంటి ఇన్‌ఫెక్షన్ ఉపశమనం కోసం..

కళ్ల కలకనే కాదు.. వాతావరణంలోని మార్పుల కారణంగా కూడా కళ్లు ఎర్రబారుతుంటాయి. ఇన్‌ఫెక్షన్లూ వ్యాప్తి చెందుతాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే ఇలా చేసి చూడండి..



- తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలుంటాయి. ఇవి అలర్జీల నుంచి రక్షిస్తాయి. రెండు టెబుల్‌స్పూన్ల తేనెను గ్లాసు నీటిలో కలిపి ఆ నీటితో కంటిని పైపైన శుభ్రపరచుకోవాలి. దీని వల్ల నొప్పి దురద నుంచి ఉపశమనం కలుగుతుంది.
- రోజ్‌వాటర్‌లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీసెప్టిక్ గుణాలు ఎక్కువ. ఇవి కంటికి కలిగే చికాకు, నొప్పి నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తాయి. దూదితో శుభ్రం చేసుకుంటే చాలు.
- ఆయుర్వేద గుణాలు మెండుగా ఉండే తులసి కళ్ల కలక నుంచి రక్షణ కల్పిస్తుంది. కొన్ని తులసి ఆకుల్ని నీటిలో వేసి రాత్రంతా ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటితో కంటిని కడగాలి. ఇలా నాలుగు రోజులు వరుసగా చేస్తే మంటలు తగ్గుతాయి.
- ఇంట్లోనే సహజసిద్ధంగా ఐవాష్‌లను తయారు చేసుకోవచ్చు. కొన్ని వేపాకులను తీసుకుని నీటిలో వేసి మరిగించాలి. చల్లారిన తర్వాత ఈ నీటితో కంటిని శుభ్రం చేసుకోవాలి.
- పసుపులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలుంటాయి. గోరువెచ్చని పసుపు నీళ్లలో దూదిని ముంచి, కంటిని శుభ్రపరచుకోవాలి. దీని వల్ల చుట్టూ ఉండే దుమ్మూ, బ్యాక్టీరియా తొలగి ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి.
- బంగాళాదుంపని సన్నని చక్రాలుగా కోసి పడుకునే ముందు ఓ పది నిమిషాలు కళ్లపై ఉంచాలి. ఇది మంటను తగ్గించడంలో సాయపడుతుంది. అలాగే గ్రీన్‌టీ బ్యాగ్‌లను గోరు వెచ్చని నీటిలో వేసి తీసి, కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి తర్వాత కంటిపై పెట్టుకోవాలి. ఉపశమనం లభిస్తుంది. దీనితో పాటుగా కంటి సరిపడా నిద్ర, సమతుల ఆహారం తీసు కోవాలి. సమస్య మరీ ఎక్కువ ఉంటే డాక్టరును సంప్రదించాలి. ❑

# పోషకాల మొక్కజొన్న రుచులు

చిరుజల్లుల పలకరింపుతో, చల్లటి గాలుల కౌగిలింతలతో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు వచ్చేశాయి. ఇలాంటప్పుడు హాయిగా ఆస్వాదించడానికి మొక్కజొన్నను మించిన రుచేముంటుంది. పోషకాలు పుష్కలంగా ఉండేదీంతో ఎన్నెన్నో వంటకాలను ప్రయత్నించొచ్చు.


## కార్న్ కట్లెట్ ..

**కావాల్సినవి :** తీపి మొక్కజొన్న గింజలు-రెండు కప్పులు, బంగాళాదుంపలు-రెండు, బియ్యప్పిండి-రెండు చెంచాలు, ఉల్లిపాయ-ఒకటి, పచ్చిమిర్చి-నాలుగు, కరివేపాకు, కొత్తిమీర-రెండు రెబ్బలు చొప్పున, జీలకర్ర-అర టీస్పూను, ఉప్పు-తగినంత, నూనె- వేయించడానికి సరిపడా.



**తయారీ :** ముందుగా మొక్కజొన్న గింజల్ని కాస్త ఉప్పువేసి ఉడికించుకుని పక్కన పెట్టుకోవాలి. వీటి నుంచి ఓ పావు కప్పు తీసి పక్కన పెట్టాలి. మిగిలిన వాటిని మెత్తగా రుబ్బుకోవాలి. తర్వాత బంగాళాదుంపల్ని కూడా ఉడికించి మెదిపి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులోకి మొక్కజొన్న ముద్దతో పాటు గింజలు, ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, బియ్యప్పిండి, జీలకర్ర, కరివేపాకు, కొత్తిమీర, తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి. రెండు నిమిషాలాగి స్టౌ మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, బాగా వేడయ్యాక కార్న్ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా కట్లెట్లుగా ఒత్తికొని దోరగా వేయించుకుంటే సరి. వేడిఏడి కార్న్ కట్లెట్ సిద్ధం.

## కార్న్ పాయసం..



**కావాల్సినవి :** నెయ్యి-రెండు పెద్ద చెంచాలు. జీడిపప్పు, కిస్‌మిస్-పదేసి పలుకులు, పిచ్చి కొబ్బరి తురుము-టేబుల్ స్పూను, తీపి మొక్కజొన్న గింజలు-రెండు కప్పులు, పాలు-లీటరు, పంచదార-ముప్పావు కప్పు, యాలకుల పొడి-కొద్దిగా, బాదం పలుకులు-పెద్ద చెంచా, కుంకుమ పువ్వు రేకలు - రెండు.

**తయారీ :** పావు వంతు మొక్కజొన్న గింజల్ని పక్కనపెట్టి మిగిలిన వాటినీ, బాదం పలుకుల్నీ మిక్సీలో వేసి బరకగా రుబ్బి పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలీ వేడి చేసి నెయ్యి వేసి కరిగించాలి. అందులో జీడిపప్పులు, కిస్‌మిస్, పచ్చికొబ్బరి తురుము, మొక్కజొన్న గింజలు వేసి వేయించాలి. ఆపై పాలు, మొక్కజొన్న పేస్ట్ కూడా జత చేసి మరిగించాలి. మిశ్రమం చిక్కగా అవుతున్నప్పుడు పంచదార చేర్చి ఇంకొంత సేపు పొయ్యి మీదే ఉంచాలి. చివరగా యాలకుల పొడి వేసి దింపేయాలి. పైన కుంకుమ పువ్వు రేకలు చల్లితే పాయసం రుచి అదిరిపోతుంది.

## కార్న్ ఫ్రైడ్ రైస్ ..



**కావాల్సినవి :** బాస్మతి రైస్ -రెండు కప్పులు (ఉడికించినది), స్వీట్ కార్న్-కప్పు, సోయా, చిల్లీ సాస్, వెనిగర్-టేబుల్ స్పూను చొప్పున, వెల్లుల్లి తరుగు-పెద్దచెంచా, ఉల్లిపాయ ముక్కలు-కప్పు (సన్నగా తరిగినవి), పచ్చిమిర్చి-రెండు, ఉల్లికాడల తరుగు, ఆకుపచ్చ క్యాప్సికం, క్యారెట్‌ముక్కలు-పావుకప్పు చొప్పున, మిరియాల పొడి-చెంచా, రుచికి సరిపడా.

**తయారీ :** నీళ్లలో కాస్త ఉప్పు వేసి స్వీట్ కార్న్ ఉడికించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలీ వేడి చేసి నూనె పోసి ముందుగా వెల్లుల్లి తరుగు వేసి వేగనివ్వాలి. ఆపై ఉల్లిపాయని రంగు మారేవరకూ మగ్గనిచ్చి, పచ్చిమిర్చి, ఉల్లికాడలు, క్యాప్సికం, క్యారెట్ ముక్కల్ని కూడా వేసి మగ్గనివ్వాలి. వెనిగర్, సోయా, సాస్, చిల్లీ సాస్‌లను కూడా వేసి ఇరవై నిమిషాల పాటు వేయాంచాలి. తర్వాత స్వీట్ కార్న్, రుచికి సరిపడా ఉప్పు కూడా వేసి మరోసారి కలపాలి. ఉడికిన అన్నం వేసి బాగా కలిపి మంటమీద రెండు నిమిషాలు మగ్గనిచ్చి చివరగా మిరియాల పొడి చల్లుకుంటే సరి. స్వీట్ ఫ్రైడ్ రైస్ రెడి.

## మొక్కజొన్న అట్లు....



**కావాల్సినవి :** మొక్కజొన్న గింజలు-కప్పు, మినపప్పు-అరకప్పు, సగ్గుబియ్యం-పావుకప్పు, బియ్యప్పిండి-పావుకప్పు, పెరుగు-కప్పు, అల్లం-చిన్నముక్క, కరివేపాకు-రెమ్మ, జీలకర్ర, కొద్దిగా, రుచికి సరిపడా, ఉల్లిపాయ ముక్కలు-పావుకప్పు (సన్నగా తరిగినవి), పచ్చిమిర్చిముక్కలు-పావు చెంచా, కొత్తిమీర-కొద్దిగా

**తయారీ :** ముందురోజు రాత్రి మినపప్పుని నానబెట్టుకోవాలి. మరో గిన్నెలో సగ్గుఐయ్యం, బియ్యప్పిండిని కూడా పెరుగులో కలిపి పక్కన పెట్టాలి. ఉదయాన్నే స్వీట్ కార్న్ గింజలను మొదట మిక్సీలోకి తీసుకుని ఓ తిప్పు తిప్పాలి. తర్వాత ఒక్కొక్కటిగా అందులో వేసుకుంటూ దోశపిండిలా రుబ్బుకోవాలి. దోశ వేసే ముందు అల్లం, పచ్చిమిర్చి ఉల్లిపాయ ముక్కలు కరివేపాకు కలిపి వేస్తే సరి. ఇలా చేస్తే రుచికరమైన మొక్కజొన్న దోశ రెడీ. కొబ్బరి పచ్చడి, అల్లం చట్నీ కారప్పొడి దేనితో తిన్నా బాగుంటుంది.

## మొక్కజొన్న మష్రూమ్ కర్రీ..




**కావాల్సినవి :** మొక్కజొన్నగింజలు - కప్పు, సన్నగా తరిగిన మష్రూమ్స్-కప్పు, ఉల్లిపాయ, టొమాటో, క్యాప్సి కంముక్కలు-కప్పు, చొప్పున (సన్నగా తరిగినవి), కొత్తిమీర తరుగు-పావు కప్పు, నూనె-తగినంత, ఉప్పు-రుచికి సరిపడా, కారం-రెండు చెంచాలు, పసుపు- చిటికెడు, అల్లం, వెల్లుల్లి పేస్ట్ - చెంచా, అవంగాలు-మూడు, దాల్చిన చెక్క-చిన్న ముక్క, యాలకులు-రెండు, జీలకర్ర, ధనియాల పొడి-చెంచా చొప్పున, గరం మసాలా-రెండు చెంచాలు.

**తయారీ :** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, లవంగాలు, దాల్చిన చెక్క, యాలకులు వేయించాలి. తర్వాత అల్లం వెల్లుల్లి మిశ్రమాన్ని వేసి పచ్చి వాసన పోయేవరకూ ఉంచాలి. అప్పుడు ఉల్లిపాయ ముక్కల్ని కూడా కలిపి బంగారు రంగు వచ్చేవరకు మగ్గించాలి. ఉప్పు, కారం, పసుపు, గరంమసాలా, ధనియాల పొడి వేసి మరికాసేపు వేయించుకోవాలి. ఇప్పుడు టొమాటో రెండు నిమిషాలు ఆగి క్యాప్సికం కూడా వేసికాసేపు మగ్గనివ్వాలి. మొక్కజొన్న గింజలు, మష్రూమ్స్ వేసి రెండు నిమిషాలు ఆగి క్యాప్సికం కూడా వేసి కాసేపు మగ్గనివ్వాలి. మొక్కజొన్న గింజలు, మష్రూమ్స్ వేసి రెండు నిమిషాలు మగ్గనిచ్చి కప్పు నీళ్లు పోసి మూతపెట్టి మీడియం మంటపైన ఉడకనివ్వాలి. చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేస్తే సరి. ఇది చపాతీల్లోకీ, పూరీ కూరగానూ కూడా బాగుంటుంది. ❑

## చెలి చిట్కా

వెల్లుల్లి పొట్టు త్వరగా రావాలంటే వాటిని 20 సెకన్లు అవెన్‌లో పెట్టాలి లేదా గోరువెచ్చని నీటిలో ఐదు నిమిషాలు ఉంచి తర్వాత తీసినా పొట్టు సులువుగా వచ్చేస్తుంది. ❑

# దేవుడి శాసనాలు గొప్పవి



'యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది అది ప్రాణమును తెప్పరిల్లజేయును, యెహోవా శాసనము నమ్మదగినది అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును. యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి, అవి హృదయమును సంతోషపరచును యెహోవా ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది, అది కన్నులకు వెలుగిచ్చును' (కీర్తన 19:7,8,9). దేవుడు నియమించిన ధర్మశాస్త్రం, శాసనాలు, ఉపదేశాలన్ని మనల్ని నీతి, నిజాయితీ, పరిశుద్ధంగా జీవించేందుకు ఉద్దేశించినవే. అంతేకాదు, నిజంగా దేవుడిని వెంబడిస్తూ జీవిస్తే అందులో ఉండే ఆనందమే వేరు. ఎవరు బలహీనులు, నిస్సహాయిలు, అల్పులు అని భావిస్తారో వారే దేవుడిపై ఆధారపడి జీవించేందుకు ఇష్టపడతారు. ఇలా జీవించడం చేతకాని తనంగా భావించడం కాదుకానీ దేవుడి శక్తి, గొప్పతనం, ప్రేమను గ్రహించి, అనుభవిస్తున్న వారే తామెంత బలహీనులమో, దేవుడు ఎంత బలవంతుడో గ్రహించగల్గుతారు. ఇలాంటివారికే దేవుడి ధర్మశాస్త్రం, శాసనాలు మధురంగా, రమ్యంగా అనిపిస్తాయి. ప్రపంచంలోని అన్నిదేశాలు దేవుడు నియమించిన ధర్మశాస్త్రం ప్రకారమే రాజ్యాంగాలు నిర్మించబడ్డాయి. దానిప్రకారమే నేడు తమ పాలనావిధానాలను కొనసాగి స్తున్నాయి. దేవుడి ధర్మశాస్త్రం, శాసనాలు, విధివిధానాలు లేకపోతే మనకు, జంతువులకు తేడా ఉండదు. మనకు కొన్ని నియమాలు, నిబంధనలు ఉన్నాయి. వాటికి లోబడి జీవించాల్సిందే. అయితే మనం దేవుడి నీతి, పరిశుద్ధతను ఆధారం చేసుకుని జీవించినప్పుడే నిజమైన విశ్వాసాన్ని కొనసాగించగలం. చాలామంది తమ స్వనీతిని బట్టి గర్విస్తుంటారు. తామెంతో భక్తిగలవారమని అనుకూంటూ, ఇతరును తక్కువగా చూస్తుంటారు. ఇవన్నీ మనల్ని భక్తిమార్గం నుంచి తప్పించేందుకు అపవాది చేస్తున్న ప్రయత్నాలని తెలుసుకోవాలి. అందుకే ఎల్లప్పుడూ దీనమైన మనసుతో దేవుడిని సేవించడం అలవర్చుకోవాలి. నిత్యం దేవుడి ఆజ్ఞలకు లోబడి, ఆయన చిత్తానుసారంగా జీవించాలి. ఇదే గొప్ప భాగ్యం. దేవుడు మెచ్చే జీవితం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# కురులకీ డిటాక్స్ !

**చర్మం, శరీరానికే కాదు.. మన కేశాలకీ డిటాక్స్ కావాలి. మనం వాడే ఉత్పత్తులు, వాటిలోని రసాయనాలు కురులపై అలాగే ఉండిపోతాయట. కాలానికి అనుగుణంగా వాటిని బయటకు పంపేయాలి. అందుకు తోడ్పడే మార్గమిదీ!**

- మృతకణాలను పోగొట్టడానికి చర్మానికి ఎక్స్‌ఫోలియేషన్ చేస్తాం కదా! మాడుకీ ఇది తప్పనిసరి. స్కాల్ప్ స్క్రబ్‌లు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. ఇవి మాడుపైనున్న మృతకణాలు, జిడ్డు, చుండ్రు, మురికి వంటివాటిని తొలగిస్తాయి. తద్వారా కురులు ఆరోగ్యంగా పెరగడమే కాకుండా మృదువుగానూ తయారవుతాయి.
- ముఖానికి ఎంచిమరీ ఉత్పతులను కొంటాం. కురుల విషయంలోనూ ఇదే విధానాన్ని పాటించాలి. రసాయనాలతో కూడిన వాటికి దూరంగా ఉండండి. బదులుగా అలోవెరా, ఆపిల్ సిడార్ వెనిగర్ వంటివి ఉన్నవాటిని ఎంచుకోండి. ఒత్తయిన కురులు మీ సొంతమవుతాయి.
- మాడుకీ తేమ కావాలి. వారంలో కనీసం రంఎడుసార్లు నూను రాయడమో, హెయిర్ మాస్కులను పట్టించడమో చేయాలి. పెరుగుదల బాగా ఉండాలంటే కత్తెర పడాల్సిందే. అప్పుడప్పుడూ జుట్టు చివర్లను కత్తిరిం చండి. చిట్లడం, ఎండిపోయినట్లుగా కనిపించడం వంటివి ఉండవు. మెరుగైన ఫలితాలకు కేశాల చివర్లకు కత్తిరించాకే డీటాక్స్‌ను ప్రారంభించండి. ❑

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



నందిగాం, ఆగస్టు 5 ప్రభాతవార్త

నందిగాం మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి పాల్గొన్నారు. ఈసందర్భంగా తిలక్ మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలని జెజెఎం పనులు, అంగన్వాడీ భవనాల పనులపై దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో ఎంజి ఎన్ఆర్ఈజీఎస్, నాడునేడు పనులు, వ్యవసాయ శాఖ, వైద్యఆరోగ్యశాఖ, త్రాగునీటి సమస్యల పరిష్కారంపై తీసుకుంటున్న చర్యలు, మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపైన ఐసిడిఎస్ కార్యక్రమాలపైన పలు శాఖల పనితీరుపైన చర్చించారు. మండల పరిషత్ సమావేశానికి నిత్యం గైర్హాజరు అయిన వంశధార అధికారులపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం ఏసి ఆ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎంపీడీఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, తహశీల్దార్ పద్మావతి, పిఏసిఎస్ అధ్యక్షులు మధుసూదనరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించాలి



గార, ఆగస్టు 5 ప్రభాతవార్త

పంచాయతీల్లో చెత్త సేకరిస్తున్న వాహనదారులకు (గ్రీన్ ఎంబాసిడర్లు) ఐదారు నెలలుగా జీతాలు అందడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన చెందు తున్నారు. కడుపు జరగక ఇదే వృత్తిపై జీవనం సాగిస్తున్న తమకు ఇదే జీవనాధారం. దీంతో నానా ఇబ్బందులు పడుతున్నాము. వెంటనే గౌరవ వేతనాలు అందించాలని కోరుతున్నారు.

# కూరగాయాలు

గార, ఆగస్టు 5 ప్రభాతవార్త

సామాన్య మానవుడు చేప, మాంసం తినలేకపోయినా కనీసం కాయగూరలైనా తిందామంటే ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఏ కూర కొనాలన్నా కేజీ 50 రూపాయలు కంటే ఎక్కువ. దీంతో కూలి, సామాన్య మానవులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ధరలు నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

# నాబార్డు డిడిఎం చేతుల మీదుగా రైతులకు విత్తనాల పంపిణీ



సారవకోట/కొత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

ప్రతిరైతు భూమిని నిరంతరం యేడాది పాటు ఏదో ఒక పంటను వేస్తూ 365 రోజులు కప్పి ఉంచడం ద్వారా భూమిలో జీవాన్ని నింపవచ్చని నాబార్డు డిడిఎంకె వరప్రసాద్ జీవా ప్రాజెక్ట్ రైతులకు పిలుపునిచ్చారు. సారవకోట మండలం దాసుపురం గ్రామంలోని రైతు ఉత్పత్తుల సేకరణ కేంద్రం (కలెక్షన్ సెంటర్‌లో శుక్రవారం స్థానిక బాపూజీ సేవా సంస్థ (బ్రెడ్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు విత్తనాల పంపిణీ (విత్తన మేళా) కార్యక్రమానికి నాబార్డు డిడిఎం కె.వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని విత్తన మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ వ్యవసాయం ఆవశ్యకత జీవా ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం విధి విధానాలు గురించి రైతులకు అవగాహన పరిచారు. అలాగే దేశంలో అతి తక్కువ రాష్ట్రాల్లో జీవా ప్రాజెక్ట్ కార్యక్రమాలు పైలెట్‌గా అమలు జరుగుతున్నాయన్నారు. అనంతరం రైతుల నుంచి జీవా ప్రాజెక్ట్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. బ్రెడ్స్ సంస్థ ప్రెసిడెంట్ వి.సాంబమూర్తి మాట్లాడుతూ విత్తన మేళాను జీవా ప్రాజెక్ట్ రైతులందరూ సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. అంతరించి పోతున్న సాంప్రదాయ విత్తనాల విలువలను రైతులకు వివరించారు. విత్తన మేళా కార్యక్రమంలో 30రకాల సాంప్రదాయ విత్తనాలను సేకరించి ప్రదర్శన జరిపారు. మేళాలో ప్రదర్శించిన విత్తనాలను నాబార్డు డిడిఎం చేతుల మీదుగా పలువురు రైతులకు అందించారు. కార్యక్రమంలో నాబార్డు డిడిఎం కె.వరప్రసాద్, బ్రెడ్స్ సంస్థ ప్రెసిడెంట్ వి.సాంబమూర్తి, జీవా ప్రాజెక్టు సిబ్బంది ఖగేశ్వరరావు, రవీంద్ర రిసోర్స్ పర్సన్ దుర్గాప్రసాద్ బి.ఈశ్వరరావు, జె.వి.రమణ జీవా ప్రాజెక్టు రైతులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరం



ఆమదాలవలస, ఆగస్టు 5 ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డలకు ఎంత శ్రేయస్కరమో అంగన్వాడీల ద్వారా వివరించాలని చింతాడ సచివాలయం కన్వీనర్ బోర రమణయ్య అన్నారు. శనివారం చింతాడ గ్రామంలో శ్రీకోదండరామ ఆలయంలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డకు అందించడం ద్వారా రోగ నిరోధకశక్తి ఆరోగ్యకరమైన ఎదుగుదల ఉంటుందన్నారు. ప్రస్తుత కాలంలో డబ్బా పాలుకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఇది మంచిది కాదని హితవు పలికారు. అంతకు ముందు వారోత్సవాలు ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్ హెచ్ఎం బోర కుమారస్వామి, హెల్త్ సెక్రటరీ బి.భారతి, ఉమెన్ ప్రొటెక్షన్ బి.శోభన, అంగన్వాడీ టీచర్లు జి. భారతి, రాజులమ్మ, సి.హెచ్.జ్యోతిలక్ష్మి, సిహెచ్ కృష్ణవేణి, పి.వాసుదేవమ్మ, పి.రమాదేవి, పి.నాగమణి, పి.జయలక్ష్మి, జి.భారతి, ఎస్.కనకం, ఆశ కార్యకర్త వై.నిర్మల, పి.స్వర్ణకుమారి, జి.లక్ష్మి పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం బాధాకరం


## -దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి : టీడీపీ మండల అధ్యక్షులు పైల బాబ్జీ



పాతపట్నం, ఆగస్టు 5 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శుక్రవారం పుంగనూరులో పోలీసుల సమక్షంలో అడ్డుకోవడం హేయమైన చర్య అని పాతపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల బాబ్జీ అన్నారు. పుంగనూరులో జరిగిన సంఘటనకు నిరసనగా శనివారం పాతపట్నం కేంద్రంలోని ఎంజీఆర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నాయకుడుగా పని చేసి దేశంలోనే అత్యంత సీనియర్ రాజకీయ నాయకులుగా పేరొంది జెడ్‌ప్లస్ సెక్యూరిటీ కలిగిన చంద్రబాబు పర్యటననే అడ్డుకుని దాడి చేశారంటే ఇంకా ఈ రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే దాడికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే, ముఖ్యమంత్రి కానున్నది చంద్రబాబునాయుడేనని తెలిపారు. ఇకనైనా అధికార పార్టీ ఇటువంటి దాడులకు పాల్పడితే రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో ఆయనతో పాటు పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీరాం దుర్గాప్రసాద్, తామర మాజీ సర్పంచ్ సిరిపురం బాబూరావు, బోను వెంకటరమణ, బుజ్జి గోకవలస అశోక్, పి.సాయి, ఉమాశంకర్‌మహాపాత్రో, రజనీకాంత్ మహాపాత్రో, బోను వెంకటరమణ, పడ్డాన ఢిల్లీశ్వరరావు, యలకల వాసుదేవరావు, బరండి గోపాలరావు, జానం కేశవరావులతోపాటు ఎంజీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# అత్యంత సందడిగా తల్లిపాల వారోత్సవాలు



నరసన్నపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం కంబకాయ గ్రామంలో పండుగ వాతావరణంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రం వద్ద సూపర్‌వైజర్ రాజు ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపట్టారు. సర్పంచ్ కుసుమ మాట్లాడుతూ తల్లిపాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని స్పష్టం చేశారు. అంగన్వాడీ కార్యకర్త జయసుధ, వీఆర్వో రేవతి, స్థానికులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంరక్షణ కోసం ముఖ్యమంత్రి విశేష సేవలు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

మహిళా శిశు సంరక్షణ కోసం ముఖ్యమంత్రి విశేష సేవలు అందిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం కొత్తూరులో ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే వైఎస్సార్ సంపూర్ణపోషణ, టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన భావి తరాల కోసం వైఎస్సార్‌సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగనన్న మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు వివిధ పౌష్టికాహార పదార్థాలను నేరుగా వారి ఇళ్లకే పంపించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం, టేక్ హోం రేషన్ ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి స్పష్టం చేశారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యం పట్ల మిక్కిలి శ్రద్ధ వహించాలని తెలుపుతూ వారు అయోడైజ్డ్ ఉప్పును ఉపయోగించాలని తెలిపారు. అనంతరం ఆమె గర్భిణీలకు, బాలింతలకు వైఎస్సార్‌సంపూర్ణ పోషణ ప్లస్, టేక్‌హోం రేషన్ కిట్లును అందజేశారు. ఐసిడిఎస్ సిడిపిఓ ఉప్పాడ విమలకుమారి, మండల వైకాపా అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, పిఏసిఎస్ అధ్యక్షులు సిహెచ్ సూర్యనారాయణ, గండివలస ఆనందరావు,జెడ్పీటీసీ కె.భాగ్యవతి, ఎంపీటీసీ జి.రత్నకుమారి, బూర్లె శ్రీనివాసరావు, సర్పంచ్‌లు పి.కృష్ణవేణి, కె.రత్నం, పి.సాధుబాబు, వై.ధర్మారావులతో పాటు ఎల్.తిరుపతిరావు, పంకజ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న అన్నమయ్య కీర్తనలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఈదుపురం గ్రామానికి చెందిన దివంగత వాసుదేవ సిద్ధాంతి మొదటి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గానసభలో చిన్నారి రాహిత్య అన్నమయ్య కీర్తనలు ఆకట్టుకున్నాయి. ఆలిండియా కళారంగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిప్పన ధనుంజయరెడ్డి హార్మోనియంపై వాయిద్య సహకారం, హేమంత్ డోలక్ సహకారం అందించారు. కార్యక్రమంలో రామకృష్ణ సిద్ధాంతి, నర్తు గంగయ్య, బోర రామారావు, నారద కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ప్రాధాన్యత కోర్సులు మంజూరు చేయండి



ఇచ్ఛాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రాధాన్యతకోర్సులు మంజూరు చేయాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య కోరారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ దృష్టికి సమస్యలను తీసుకు వెళ్లారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి ప్రధాన సబ్జెక్టు నూతన విద్యావిధానం అమలు పరుస్తున్న తరుణంలో కేవలం గణితంను మాత్రమే ఏకైక ప్రధాన సబ్జెక్టుగా ఎంపీసీ విద్యార్థులకు మంజూరు చేశారు. ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్టుగా కోర్సులు మంజూరు చేయాలని కోరారు. అలాగే డిగ్రీ కళాశాల పట్టణానికి దూరంగా ఉండడంతో బంగ్లా రోడ్డులో గల బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో మహిళా డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. రత్తకన్నలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని కోరారు. అలాగే ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం, మంజూరు చెల్లింపులు మరియు వ్యవసాయంపై పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు.

# ప్రతిఒక్కరు మొక్కలను సంరక్షించాలి



ఇచ్ఛాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు మొక్కలను సంరక్షించాలని జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ అన్నారు. ఉపాధిహామీ పనుల్లో భాగంగా కొఠారి పంచాయతీ గుడియా చెరువుగట్టుపై కొబ్బరి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, ఎపిఓ శ్రీనివాసరావు, పీల్డ్ అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు. టి.బరంపురం పంచాయతీ కె.శాసనాం గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద మొక్కలను ఎంపీపీ బోర పుష్ప నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్ కారంగి త్రినాథరెడ్డి, రంగాల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ తెలుగు యువత నూతన కార్యవర్గం నియామకం



ఇచ్ఛాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త

నియోజకవర్గ తెలుగుయువత నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే బెందాళం అశోక్ నియమించారు. అధ్యక్షులు కాళ్ల జయదేవ్ ఆధ్వర్యంలో ప్రధానకార్యదర్శిగా అశోక్‌కుమార్ బిసాయి, ఉపాధ్యక్షునిగా రఘుపాత్రుని శ్రీనివాసరావు, నర్తు అప్పారావు, పూడి ప్రవీణ్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పొంకల దానయ్య, కొత్తకోట శ్రీకాంత్, బద్రి నాగేశ్వరరావు, బడ్డి రమేష్, పైల మన్మథ, కార్యదర్శులుగా ఆనింగి హేమారావు, ఉప్పు హరికృష్ణ, ఎర్ర డొంబూరు, రాపాక లింగరాజు, మాగుపల్లి రమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పూనా రవికుమార్, అధికార ప్రతినిధులుగా మల్లా కోదండరావు, బోరుభద్ర లోహిదాసులను నియమించారు. ఈ మేరకు నూతన కార్యవర్గం ఎమ్మెల్యే అశోక్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 52 సచివాలయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి

## పలు గ్రామాల్లో కనీస అవసరాలు కల్పనకు ప్రజానీకం నుంచి వినతులు :ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి కనీస మౌళిక వసతులు కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలో కనీస వసతుల కల్పనకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గపరిధిలో నాలుగు మండలాలు, మున్సిపాలిటీ అధికారులతో గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పలు సచివాలయాల పరిధిలో చేపట్టిన పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు అర్హులైన వారికి చేరాయో లేదో తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అంకురార్పణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజానీకానికి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలో 87 సచివాలయాల్లో 52 సచివాలయాల పరిధిలో గల గ్రామాల్లో, వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఆముదాలవలస మండలంలో 10 సచివాలయాలు, మున్సిపాలిటీ పరిధిలో 11 సచివాలయాలు, పొందూరు మండలంలో 14 సచివాలయాలు, సరుబుజ్జిలి మండలంలో 8 సచివాలయాలు, బూర్జ మండలంలో 9 సచివాలయాల పరిధిలో ఇప్పటి వరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొన్నట్లు సభాపతి వివరించారు. తాను పాల్గొన్న కార్యక్రమాల్లో భాగంగా పలు వినతులను ఆయా గ్రామాల పరిధిలో ప్రజానీకం అందజేశారన్నారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టేలా చొరవ తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కనీస వసతుల కల్పనకు ప్రతి సచివాలయానికి రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల రూపాయలు కేటాయించినట్లు గుర్తు చేశారు. అవసరమయ్యే చోట చేపట్టే పనులకు ఆ నిధులను వినియోగించాలని నిర్దేశించడం జరిగిందన్నారు. ఆ మేరకు కొన్ని సచివాలయాలు పరిధిలో ప్రతిపాదనల మేరకు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు వాటిలో ఎన్ని పూర్తయ్యాయో, ఎన్ని కొనసాగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఈఈ బయ్యన్ననాయుడు, మున్సిపల్ కమిషనర్ సుధాకర్, అప్పలనాయుడు, నాలుగు మండలాల ఎంపీడీఓలు హరిహరరావు, రవి, మురళీమోహన్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శ్రేష్టమైనవి



శ్రీకాకుళం, ఆగస్టు 5 ప్రభాతవార్త

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవి మరియు అమృతంలా పని చేస్తాయని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్ట్



అధికారిణి బి.శోభారాణి అన్నారు. స్థానిక కృష్ణాపార్కు సెక్టార్ పరిధిలోని కత్తిరివీధి 1 అంగన్వాడీ కేంద్రంలో శనివారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని పోషక విలువలున్న వంటకాలు ప్రదర్శించారు. ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు పి.సీతామహాలక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీలు, బాలింతలకు తల్లిపాలు ఉపయోగాలపై అవగాహన కల్పించారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వార్డు ఇన్‌చార్జ్ రఫీ, రత్నకుమారి, జరీనా, సర్వీనా బేగం, రజీనా బేగం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాచార శాఖ పిఆర్ఓ ఆర్.ఆర్.మూర్తి ఆకస్మిక మృతి



శ్రీకాకుళం, ఆగస్టు 5 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో పిఆర్ఓగా పని చేస్తున్న రఘుపాత్రుని రమణమూర్తి (54) శనివారం సాయంత్రం గుండెపోటుతో శ్రీకాకుళంలో ఆయన స్వగృహంలో మరణించారు. మూర్తి స్వగ్రామం ఇచ్ఛాపురం. శ్రీకాకుళంజిల్లాలో 2019 నుంచి పిఆర్ఓగా విధులు నిర్వహిస్తున్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో అత్యుత్తమ సేవలు అందించి జిల్లా యంత్రాంగానికి తలలో నాలుకలా వ్యవహరించారు. జర్నలిస్టులకు, అధికారులకు మధ్య సమన్వయకర్తగా పని చేశారు. మూర్తికి భార్య, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. ఈయన మరణవార్త తెలుసుకున్న శ్రీకాకుళం జిల్లా జర్నలిస్టులు, సమాచార శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు తండోపతండాలుగా మూర్తి ఇంటికి వెళ్లి పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

# జీతాలు అందక ఉపాధ్యాయుల అవస్థలు



బూర్జ, ఆగస్టు 5 ప్రభాతవార్త

గత రెండు నెలలుగా జీతాలు అందకపోవడంతో ప్రభుత్వం కనీసం జీతాలు కూడా చెల్లించకపోవడంతో తామంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని బూర్జ మండల ఎపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ అన్నారు. శనివారం తమకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతూ అనేక సమస్యలపై తహశీల్దార్ ఎస్.రమణారావుకు ఎపిటిఎఫ్ బూర్జ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందించారు. అనేక సమస్యలతో సతమతమవుతున్న తమకు కనీసం వేతనాలు చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బి.చంద్రశేఖర్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణతో పాటు ఎపిటిఎఫ్ కార్యకర్తలు ఎ.రవికుమార్, జి.సీతారాం, బొడ్డేపల్లి చంద్రశేఖర్, రామోజీ, ఎం.గోవిందరావు, కె.రామచంద్రరావు, జె.కోటేశ్వరరావు, పి.అమృతం, ఎన్.వి.రమణ, దుర్గావతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# రైతుని రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండలంలో చిన్నా సున్నాపురం గ్రామంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొని ప్రసంగించారు. రైతులకు రాజుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రైతుల ఆదాయాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. రైతులు ఉద్యాన పంటల వైపుకు మొగ్గు చూపాలని ఉద్యాన పంటల ద్వారా మాత్రమే తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ ప్రతిఫలాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు వైపుకు రైతులు అడుగులు వేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారి శంకర్‌దాస్ మాట్లాడుతూ ఎకరాకు 57 మొక్కల వరకు నాటుకోవాలని మొక్కల మధ్య దూరం 9 మీటర్లు ఉండే విధంగా చూసుకోవాలని ఈ నాటుకునే విధానం త్రికోణ ఆకృతిలో నాటుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ పంటలో అంతర్భాగంగా మిర్చి, పొగాకు, అల్లం, అనాస, చెరకు, పసుపు వంటి పంటలను పండించుకుని ఆయిల్ ఫామ్ దిగుబడి వచ్చే వరకు ఈ పంటలు ద్వారా రైతులు ఆదాయాన్ని తీసుకువచ్చని తెలిపారు. శ్రీనావాస ఆయిల్ పామ్ మేనేజర్ వీరబాబు మాట్లాడుతూ మా కంపెనీ ద్వారా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఒక్కో మొక్క 135 రూపాయలకే ఇవ్వడం జరుగుతుందని, ఈ డబ్బులు కూడా రైతు ఖాతాలో మళ్లీ జమ చేయడం జరుగుతుందని రైతు పండించే ప్రతి ఆయిల్ ఫాం గింజలు కూడా ఉద్యానశాఖ ద్వారా మా కంపెనీ కొనుగోలు చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఎంపీడీఓ ఈ.చంద్రకుమారి, మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు, స్థానిక సర్పంచ్ ఆదిలక్ష్మి, శ్రీనివాస పామాయిల్ కంపెనీ మేనేజర్ వీరబాబు, గ్రామ ఉద్యాన సహాయకులు దుక్క శరత్‌కుమార్‌రెడ్డి, షన్ముఖరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి సంఘానికి అంతర్గత ఆడిట్ తప్పనిసరి : ఏపిఎం పైడి కూర్మారావు



ఆమదాలవలస, ఆగస్టు 5 ప్రభాతవార్త

పంచసూత్రాలు పాటిస్తున్న ప్రతి స్వయంశక్తి సంఘానికి మరియు గ్రామసంఘాలకు ప్రతినెలా వారి లెక్కలను పారదర్శకంగా ఉండడానికి, సిబ్బంది అంతర్గత ఆడిట్ చేయించాలని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. మండల మహిళా సమాఖ్యలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని సంఘాలు ఏ గ్రేడ్‌లో ఉండేటట్లు అక్కడ పని చేసిన విఓఎలు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి సంఘం కూడా గ్రామ సంఘంలో నెలవారి పొదుపు చేయాలని, ప్రతి గ్రామ సంఘం కూడా మండల సమాఖ్యలో నెల వారి కనీసం 500 రూపాయలు పొదుపు చేస్తూ ఉండాలని సూచించారు. గ్రామ సంఘాలు తమ సొంత నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని, వాటిపై వచ్చిన వడ్డీలు తమ సంఘాలకే చెందుతాయని అవగాహన కల్పించారు. ప్రభుత్వం కేవలం 9శాతం వడ్డీకే శ్రీనిధి రుణాలను మంజూరు చేస్తున్నట్లు వాటిని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి వేణమ్మ, కోశాధికారి రేణుక, కార్యాలయసిబ్బంది, పాలకవర్గ సభ్యులతో పాటు విఓఎలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# నాణ్యతతో పనులు చేపట్టండి : మండల ఇంజనీరింగ్ అధికారి కళ్యాణదుర్గ



వీరఘట్టం, ఆగస్టు 5 ప్రభాతవార్త

నాణ్యతతో పనులు చేపట్టాలని, తద్వారా పటిష్టమైన రహదారుల నిర్మాణాలు జరుగుతాయని మండల ఇంజనీరింగ్ అధికారి డి.కళ్యాణదుర్గ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని లెంకవీధిలో జరుగుతున్న సిమెంట్ రహదారి పనులను పర్యవేక్షించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఈ పనులు జరుగుతున్నాయని అన్నారు. రోడ్డుపైన ఏమైనా ఆక్రమణలు ఉంటే స్వచ్ఛందంగా తొలగించి రహదారి నిర్మాణానికి సహకరించాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు భూమిపూజ చేసిన ఈ రహదారి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జేఈతో పాటు పంచాయతీ ఈఓ వి.రామచంద్రారావు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసాద్, కాంట్రాక్టర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించండి



వీరఘట్టం, ఆగస్టు 5 ప్రభాతవార్త

వీరఘట్టం మండలంలో ఉపాధ్యాయులకు జూన్ నెలలో బదిలీలు, ప్రమోషన్లు పొందిన నాటి నుంచి నేటి వరకు జీతాలు అందలేదని తహశీల్దార్ చందక సత్యన్నారాయణకు శనివారం ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ వీరఘట్టం మండల నాయకులు ఆర్.ధనుంజయనాయుడు (అధ్యక్షులు), బి.వి.నాయుడు, బి.వి.నాయుడు, బిఎం గౌరీశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు, బి.రామారావు, ఎం.మురళి, ఎం.అప్పలనాయుడు, ఎం.రవికుమార్, జి.మోహనరావు, రాజశేఖర్, గౌరునాయుడు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోకు వినతిపత్రం



జలుమూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

బదిలీలు, పదోన్నతులు, రీ అపోర్షన్ ద్వారా సర్దుబాటు జరిగిన 55వేల మంది ఉపాధ్యాయులకు జీతాలు ప్రభుత్వం చెల్లించుట లేదని స్థానిక ఎమ్మార్వో బి.సత్యంకు మండల ఎపిటిఎఫ్ దవళ సరస్వతి అధ్యక్షతన వినతిపత్రం అందజేశారు. గత రెండు నెలలు అయినప్పటికి ప్రభుత్వం స్పందించక పోవడానికి కారణాలు తెలియుట లేదని అన్నారు. వందలాది పాఠశాలలో హెచ్ఎం పోస్టు రద్దు చేయబడింది. రాష్ట్రంలో కొత్తగా ఎంఇఓ 2 పోస్టులు మంజూరు చేసి నియమకాలు జరిగాయి. వారికి జీతాలు చెల్లించడానికి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. కావున ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని జీతాలు అందజేయాలని ఎమ్మార్వో బి.సత్యంకు వినతిపత్రం ఇచ్చారు.

# కొనసాగుతున్న ఓట్లు సర్వే

సారవకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండలంలో అన్ని గ్రామాల్లో ఓట్లు సర్వే ప్రక్రియ గత నెల 21 తేదీ నుంచి అధికారుల ఆధ్వర్యంలో సర్వే కొనసాగుతుందని తహశీల్దార్ ఎన్.హనుమంతరావు తెలిపారు. ఇంటింటికి వెళ్లి సర్వే చేయడం, మృతి చెందిన వారి ఓటు తొలగింపు, ఓటు లేని వారికి చేర్పించడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారికి ఓటు తొలగింపు చేయడం తాత్కాలికంగా వలస వెళ్లిన వారికి తొలగింపు వర్తించదని, 1-1-24 సరికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఫారం 6 ధరఖాస్తు చేసినచో ఓటు హక్కు పొందవచ్చని ఆగస్టు 6న ప్రత్యేక క్యాంపైన్ బిఎల్ఓలు నిర్వహిస్తారని ఆన్‌లైన్ ద్వారా గాని, నేరుగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో ఈ ప్రక్రియపై నాలుగు మండలాల తహశీల్దార్లు, వివిధ పార్టీల నాయకులు, ఈఆర్ఓ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందన్నారు. ఇంటంట ఓట్లు సర్వేకు అందరూ సహకరించాలని ఈ నెల 21తో ఈ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.

# సమగ్ర ఓటరు సర్వే



కోటబొమ్మాళి, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండలం చిన్నసాన గ్రామంలో శనివారం సమగ్ర ఓటరు సర్వే బూత్‌స్థాయి అధికారి చేపట్టారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు జాబితాలో చేరవచ్చునని మృతి చెందిన వారి ఓట్లు తొలగింపు, రెండు చోట్ల పేరు నమోదైనవారిని నకిలీ ఉన్నట్లయితే అక్కడ వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గుర్తిస్తారు. తదితర విషయాలతో కూడిన సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య కూడా ఉన్నారు.

# వ్యాధి నివారణ టీకాలు

కోటబొమ్మాళి, ఆగస్టు 5 ప్రభాతవార్త

ముద్ద చర్మ, లంపిచర్మ వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా పశువులకు వేస్తున్నట్లు కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లకినేని కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 1 నుంచి 31 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. శనివారం మండలం రామయ్యపేట గ్రామంలో 131 పశువులకు ఈ టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు. ఇవి వేయడం వలన పశువుల్లో వచ్చే ముద్దచర్మ వ్యాధి కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది నారాయణరావు, పాడి రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## రూ.8వేల కోట్ల రాబడి బిసిసిఐ టార్గెట్

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న బోర్డుగా ఉన్న బిసిసిఐ రానున్న ఐదేళ్లకాలంలో ఎనిమిదివేలకోట్లకుపైగా రాబడులు సాధించాలని లక్ష్యంతో ఉంది. విదేశీ కరెన్సీ లెక్కల్లోచూస్తే 100 కోట్ల డాలర్ల ఆర్జన లక్ష్యంతో ఉంది. భారత్ వేదికగా 2028 మార్చివరకూ జరిగే 88




మ్యాచ్‌లకు సంబంధించి టివి, డిజిటల్‌హక్కులను విక్రయించడం ద్వారా ఎనిమిదివేలకోట్లు బిసిసిఐ ఖాతాలోపడే సూచనలున్నాయి. గతఐదేళ్లకాలంలో 2018-23వరకూ బిసిసిఐ 6138 కోట్లు ఆర్జించింద.ఇ ఒక్కో అంతర్జాతీయ మ్యాచ్‌కు సరాసరి 60 కోట్లు దక్కాయి. వచ్చే ఐదేళ్లకాలంలో భారత్ వేదికగా 88 మ్యాచ్‌లున్నాయి. ఇందులో ఆసీస్‌తో 21ఉన్నాయి.ఐదు టెస్టులు,ఆరువన్డే, పది టి20లున్నాయి. ఇంగ్లండ్‌తో 18మ్యాచ్‌లు పది టెస్టులు, మూడు వన్డేలు ఐదు టి20లు ఆడుతుంది. మిగతా జట్లతో 25 టెస్టులు, 27 వన్డేలు,36 టి20లు జరుగుతాయి. ఈవేలంలో 8వేలకోట్లకుపైగా బిడ్‌లు దాఖలయితే వచ్చే ఐదేళ్ల కాలపరిమితికి ఒక్కో మ్యాచ్‌పై దాదాపు 90 కోట్లకుపైగా ఆదాయం బిసిసిఐకి వస్తుంది. టివి డిజిటల్‌హక్కులకు సంబంధించి బిడ్డింగ్‌ప్రక్రియను ఈవేలంద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లుచేసింది. దరఖాస్తులకు ఆగస్టు 25వరకూ గడువు ఇచ్చింది.




## ఆర్చరీలో స్వర్ణం సాధించిన అదితి

**బెర్లిన్:** భారత యువ ఆర్చర్ ఆదితిస్వామి చెలరేగిపోయింది. తొలిసారి సీనియర్‌ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ బరిలో దిగిన ఈమె 17 ఏళ్లకే సీనియర్‌ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. బెర్లిన్‌లో శనివారం జరిగినప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఫైనల్‌లో అదితి మెక్సికోకు చెందిన ఆండ్రియా బెకెర్రాను ఓడించి స్వర్ణం సాధించింది అంతకుముందు సెమీ ఫైనల్‌లో తన మార్గదర్శి భారత సీనియర్ ఆర్చర్ వెన్నెంజ్యోతిసురేఖను ఓడించి అదితి ఫైనల్‌కు దూసుకువెళ్లింది. ఇక సెమీస్‌లో ఓడిన జ్యోతిసురేఖమూడోస్థానానికి జరిగిన ప్లే ఆఫ్‌లో నెగ్గి కాంస్యపతకం సాధించింది. మహారాష్ట్రలోని సతారాకు చెందిన అదితి ఈ ఏడాదిసూపర్‌ఫామ్‌లో ఉంది.నెలక్రితమే మహిళల వ్యక్తిగత కాంపౌండ్‌లో అండర్18 ప్రపంచ రికార్డు బద్దలుకొట్టింది. జులైలో జరిగినప్రపంచ యూత్ ఆర్చరీఛాంపియన్‌షిప్‌లో రెండు స్వర్ణాలు ఖాతాలో వేసుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో పసిడిలో నెగ్గిన తొలి కాంపౌండ్‌ఆర్చర్ అదితియే. ఇపుడు సీనియర్‌ప్రపంచ ఛాంపియన్‌గా వచ్చింది. ప్రపంచ ఆర్చరీఛాంపియన్‌షిప్ కాంపౌండ్‌మహిళల జట్టులో భారత్ తొలిస్వర్ణం సాధించింది. జ్యోతిసురేఖ నేతృత్వంలోని ఈజట్టులో అదితి కూడా ఉంది. ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ఏవిభాగంలో అయినా దేశానికి ఇదే మొదటి పసిడికావడం గమనార్హం.చ వ్యక్తిగత విభాగంలోనూ అదితి సత్తా చాటడంతో భారత్ ఖాతాలో మరో స్వర్ణం వచ్చింది.



## మీకృషి, పట్టుదలకు దేశం గర్విస్తోంది

### ఆర్చరీ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత్ స్వర్ణపతకం సాధించింది. బెర్లిన్ వేదికగాజరిగిన పోటీల్లో భారత్‌కు చెందిన మహిళల కాంపౌండ్ జట్టు వెన్నం జ్యోతిసురేఖ, ప్రణీత్‌కౌర్, అదితి గోపీచంద్‌స్వామి మెక్సికో జట్టును ఓడించి బంగారుపతకం సాధించింది. ప్రధాని నరేంద్రమోడీ వారిని ప్రశంసించారు. మీ కృషి పట్టుదల అకుంఠిత దీక్ష ఈ విజయానికి దారితీసాయని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్చరీఛాంపియన్‌షిప్ జట్టు భారత్‌కు తొలిసారి బంగారుపతకం అందించినందుకు మిమ్మల్నిచూసిదేశం గర్వపడుతోందని మోడీ వారిని అభినందించారు. భారత్‌కు తొలిసారిగా బంగారుపతకం రావడంతో పలువురుప్రముఖులు అభినందించారు. పారిశ్రామిక వేత్త ఆనంద్‌మహీంద్రఫోటోను ట్వీట్‌చేస్తూ వారి విజయాలు విస్తుపోవాల్సినపనిలేదని, ఎందుకంటే వారు అర్జునుడిలా పక్షిని మాత్రమే చూస్తారు. మా అందరినీ గర్వించేలా చేసినందుకు ధన్యవాదాలన్నారు. బెర్లిన్‌లోజరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లోప్రత్యర్థులతో 235న239తోఒ విజయం సాధించి బంగారుపతకం వారి ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే.

## క్రికెటర్లకు నాలుగురెట్లు ప్యాకేజి పెంచిన పిసిబి



**కరాచి:** ఆసియాకప్, వన్డే వరల్డ్‌కప్ టోర్నీలు సమీపిస్తున్న క్రమంలో పాకిస్థాన్ ఆటగాళ్లకు ఆదేశ క్రికెట్‌బోర్డు ప్యాకేజిలను భారీగా పెంచింది. సెంట్రల్ కాంట్రాక్టులో ఉన్న క్రికెటర్ల వేతనాలనున పెంచుతున్నట్లుప్రకటించింది. గతం ప్యాకేజితోపోలిస్తే ఇపుడు నాలుగురెట్లు పెంచిందని తేలింది. పాకిస్థాన్ సెంట్రల్ కాంట్రాక్టులో ఏ కేటగిరీలో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్, షాహీన్‌షా ఆఫ్రిదీలు ఉన్నారు. పిసిబి వారికి నెలకు సుమారుగా 13 లక్షలు ఇస్తుంది. గతంలో నెలకు 3.88 లక్షలు మాత్రమే ఇచ్చేది. పాకిస్థాన్‌క్రికెటర్ల కాంట్రాక్టు గత జూన్‌లోనే ముగిసింది. అప్పటినుంచి ఇప్పటివరకూ ఎలాంటి కాంట్రాక్టు లేకుండానే క్రికెటర్లు ఆడుతున్నారు. ఏగ్రేడ్‌కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్లకు సంవత్సరానికి దాదాపు కోటిన్నర వరకూ దక్కుతుంది. ఇప్పటివరకూ 50 లక్షలకంటే తక్కువే అందుకున్నారు. క్రికెటర్లకు తక్కువ జీతాలిచ్చే బోర్డుల్లో పాకిస్థాన్‌కూడా ఒకటి. గతంలో రెడ్‌బాల్, వైట్‌బాల్‌అనే కాంట్రాక్టులుండేవి.

ఇపుడు నాలుగు రకాలుగా మార్చారు. ఏకేటగిరీలో ఉన్నవారికి నెలకు 13 లక్షలు, బికేటగిరిలో ఉన్న క్రికెటర్లకు 8.7 లక్షలు, సిడి కేటగిరీల్లోని ప్లేయర్లకు నెలకు 2.19 లక్షలనుంచి 4.38 లక్షలవరకూ అందుతుందని అంచనా. వచ్చే ఏడాదినుంచి ఐసిసినుంచి పిసిబికి వచ్చే రాబడిపెరుగుతుంది. సుమారు 38 మిలియన్ డాలర్లు అందుతాయని అంచనా. అదేభారత్‌లో అయితేఏకేటగిరీ ఆటగాళ్లకు వార్షికంగా ఐదుకోట్లు, బిగ్రేడ్‌లోఉన్నవారికి మూడు కోట్లు, సిగ్రేడ్‌లోని ప్లేయర్లకు కోటిరూపాయలుచొప్పున బిసిసిఐ చెల్లిస్తున్నది. అత్యధికజీతాలిచ్చే బోర్డుల్లో బిసిసిఐ అగ్రస్థానంలో ఉంది.



## స్వదేశంలో ఇంగ్లండ్, ఆసీస్‌తోనే ఎక్కువ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ల జట్టు స్వదేశంలో ఇంగ్లండ్, ఆసీస్ జట్లతోనే ఎక్కువ మ్యాచ్‌లు ఆడనున్నది. బ్రాడ్‌కాస్ట్ సైకిల్ అంటే సెప్టెంబరునుంచి వచ్చే 2028 మార్చి వరకూ టీమిండియా స్వదేశంలో 88 మ్యాచ్‌లు ఆడుతుంది. వీటిలో సగం మ్యాచ్‌లు అంటే 39 ఇంగ్లండ్‌తోను, ఆసీస్‌లతోనే జరుగుతాయని తెలుస్తోంది. సెప్టెంబరులో ఆస్ట్రేలియాతోజరిగే మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌తో మొదలయ్యే ఈసైకిల్ 2028 మార్చిలో ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌తో ముగుస్తుంది. మీడియా యహక్కులకోసం బిసిసిఐ ఇటీవలే టెండర్లు ఆహ్వానించింది. ఆగస్టు 25 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఆసక్తి ఉన్న మీడియా సంస్థలు 15 లక్షల తిరిగిచెల్లించలేని ఫీజులు చెల్లించాలి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లతోపాటు ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్,న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వీండీస్, జట్లతోకూడా ఒప్పంద ప్రకారం జరిగే సిరీస్‌లలో పాల్గొంటుందని బిసిసిఐ వర్గాలు తెలిపాయి.

## వన్డే వరల్డ్‌కప్‌లో టాప్‌ఫోర్ జట్లు ఇవే

### ఆసీస్ మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్



**సిడ్నీ:** భారత్ వేదికగా రెండు నెలల్లోప్రారంభం అవుతున్నఐసిసి వన్డే వరల్డ్కప్‌కు సంబంధించి అంచనాలు భారీగా ఉన్నాయి. మాజీల అంచనాలు జోరుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్‌కూడా సెమీఫైనల్ జట్లు ఇవే అంటూ తన పోస్టుపెట్టాడు. తమ సొంతజట్టు ఆస్ట్రేలియాను ఇందులోభాగంచేసిన మెక్‌గ్రాత్ భారత్, పాకిస్థాన్, ఇంగ్లండ్‌లను మగిలిన మూడు జట్లుగా వివరించాడు. ఈసారి ఆస్ట్రేలియా సెమీఫైనల్‌చేరేజట్టుగా నిలుస్తుందన్నా ఎవ్వరికీ ఆశ్చర్యం ఉండదని అన్నాడు.

స్వదేశంలో టోర్నీ ఆడనున్న భారత్‌కూడా టాప్‌ఫోర్‌కువెళుతుందని ప్రస్తుత ఫామ్‌నుచూస్తే ఇంగ్లండ్, పాకిస్థాన్‌లు మిగిలిన రెండు బెర్తులను పొందుతాయని అంచనావేసాడు. టాప్ నాలుగు జట్లు ఇవేనని మెక్‌గ్రాత్ వెల్లడించాడు.వీటితోపాటు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్టుకూడా బలంగానే ఉన్నాయి. అక్టోబరు ఐదున ప్రారంభం అయ్యే మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్,న్యూజిలాండ్లమధ్య తొలిమ్యాచ్ ఉంటుంది. భారత జట్టు తన తొలిమ్యాచ్ అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో ఆడుతుంది. నవంబరు 19న జరిగే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోతుంది.

## గోధుమలపై దిగుమతి సుంకం తగ్గింపు!



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** గోధుమలపై దిగుమతి పన్నును తగ్గించడం లేదా తొలగించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద గోధుమ ఉత్పత్తిదారు ధరల పెంపును ఆపడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఇటువంటి ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. రష్యా నుంచి గోధుమలను దిగుమతి చేసుకునే ఆలోచన లేదని చోప్రా తెలిపారు. గత నెలలో ఢిల్లీలో గోధుమల ధరలు 12శాతం పెరిగి మెట్రిక్ టన్ను రూ.25,174కి చేరి ఆరు నెలల గరిష్టస్థాయికి చేరుకున్నాయి. ధరల పెరుగుదలకు కారణం అస్థిర వాతావరణ పరిస్థితులు, ఇది ఉత్పత్తిని ప్రతికూలంగా ప్రభావితంచేసింది. దీన్ని ఎదుర్కోవడానికి, ధరలను తగ్గించే లక్ష్యంతో వ్యాపారుల వద్ద ఉన్న గోధుమ నిల్వలపై ప్రభుత్వం 15 సంవత్సరాలలో మొదటిసారిగా పరిమితిని విధించింది. గోధుమల దిగుమతి సుంకాన్ని తగ్గించడం లేదా తొలగించడం, ధరలను నియంత్రించడానికి స్టాక్ హోల్డింగ్ పరిమితిని మార్చడం వంటి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయని చోప్రా చెప్పారు. ప్రస్తుతం గోధుమ దిగుమతి సుంకం 40శాతం ఉంది. ఇది ఏప్రిల్ 2019లో 30శాతంగా ఉండేది. 2023లో రికార్డుస్థాయిలో 112.74 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఉన్నప్పటికీ, భారతదేశపు గోధుమ పంట ప్రభుత్వ అంచనాకంటే కనీసం 10శాతం తక్కువగా ఉందని ఒక ప్రధాన వాణిజ్య సంస్థ నివేదించింది. దేశంలోని వార్షిక వినియోగం 108 మిలియన్ మెట్రిక్ టన్నుల గోధుమల కారణంగా, దిగుమతిపన్నును సమీక్షించాల్సిన అవసరం వచ్చింది. ప్రభుత్వం మొత్తం దృష్టి గోధుమలభ్యతపైనేఉంది. ఇటీవల ప్రభుత్వం బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతులన్నింటినీ కేంద్రం నిషేధించడం విశేషం. అస్థిరమైన వాతావరణ సంబంధిత ఉత్పత్తి కారణంగా దేశీయ ధరలు బహుళ సంవత్సరాల గరిష్టస్థాయికి చేరుకున్నందున, వాటిని నియంత్రణలో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో బియ్యంధరలు తగ్గుముఖంపట్టే అవకాశం ఉంది. భారత్ బియ్యం ఎగుమతి చేసే దేశాలలో మెజారిటీ వాటా కలిగి ఉంది.

## వాణిజ్యం

## 88% పెరిగిన బ్యాంకు ఆఫ్ బరోడా లాభం

**ముంబై, ఆగస్టు 5:** ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకు ఆఫ్ బరోడా తాజాగా తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జూన్ 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం 87.7 శాతం పెరిగి రూ.4,070 కోట్లకు చేరుకుంది. క్రితం సంవత్సరం ఇదే కాలంలో బ్యాంకు రూ.2,168 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకు మొదటి త్రైమాసిక ఫలితాలు మార్కెట్ అంచనాల కంటే తక్కువగా ఉన్నాయి. సమీక్షిస్తున్న త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం యేడాది ప్రాతిపదికన 24.42 శాతం పెరిగి 10,997 కోట్ల రూపాయలకు చేరుకుంది. నికర వడ్డీ మార్జిన్ 3.03 శాతం నుంచి 3.31 శాతానికి పెరిగింది. స్థూల నాన్‌పెర్ఫార్మింగ్ అసెట్ రేషియో గత త్రైమాసికంలో 3.79 శాతం నుంచి 3.51 శాతానికి తగ్గడంతో బ్యాంకు ఆస్తి నాణ్యత స్థితి మెరుగు పడింది. అలాగే డిపాజిట్ వృద్ధి కూడా బలంగా ఉంది.




## సిప్లా కోసం బ్లాక్ స్టోన్ కొత్త ప్లాన్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ బ్లాక్‌స్టోన్ భారత్‌లోని మూడో అతి పెద్ద జెనరిక్స్ కంపెనీ అయిన సిప్లాలో మొత్తం 33.47శాతం ప్రమోటర్ వాటాను కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. దీంతో సిప్లా షేరు 1,238.55కి చేరుకుంది. హమీద్ కుటుంబం 1935 సిప్లా కంపెనీని ప్రారంభించారు. ఇప్పుడు వీరికున్న వాటాలనుమొత్తం విక్రయిస్తే, కంపెనీ హమీద్ కుటుంబం పూర్తి నిష్క్రమించినట్లు అవుతోంది. ఒకవేళ బ్లాక్ స్టోన్ సిప్లాలో ప్రమోటర్ వాటా సొంతం చేసుకుంటే, ఇది ప్రైవేట్ ఈక్విటీలో అతిపెద్ద ఒప్పందం కానుంది. ఈ డీల్ ఒకే అయితే, బ్లాక్‌స్టోన్ కంపెనీలో అదనంగా 26శాతం వాటా కొనుగోలుచేయడానికి ఓపెన్ ఆఫర్ ప్రకటించే అవకాశం ఉంది. దీంతో సిప్లాను 59.4శాతం వాటాతో బ్లాక్‌స్టోన్ సొంతం చేసుకోవచ్చు. సిప్లా వృత్తి పరంగా నడిచే సంస్థ. ప్రమోటర్ మార్పు వ్యాపార కార్యకలాపాలపై స్వల్ప ప్రభావాన్ని చూపుతుంది. ఏదేమైనప్పటికీ ఈ డీల్ ఒకే అయితే కొత్త ప్రమోటర్‌గా ప్రభావం కూడా కంపెనీపై పడుతోంది. సిప్లా భవిష్యత్తు గమనం చాలా వరకు కొత్త ప్రమోటర్‌పై ఆధారపడి ఉంటుంది అని కూడా ఒక నివేదిక వెల్లడించింది. 1935లో ఖ్వాజా అబ్దుల్ హమీద్ స్థాపించిన సిప్లా భారతదేశ సామాజిక-రాజకీయ, ఆర్థిక చరిత్ర లో లోతుగా పాతుకుపోయిందని ఆయన చెప్పారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌లతో సహా భారతీయ ప్రముఖులచే హమీద్ గణనీయంగా ప్రభావితమయ్యారు. ఔషధ పరిశ్రమలో సిప్లా అసమానమైన స్థానం, ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా తక్కువ ధర జనరిక్ ఔషధాలను ఉత్పత్తి చేయడంలో ఈ కంపెనీ పాత్ర కీలకం. అమెరికన్, జర్మన్, బ్రిటీష్ గుత్తాధిపత్యాన్ని, పేటెంట్ హోల్డర్‌లను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేస్తూ సిప్లాను సరసమైన ఔషధాల ప్రపంచ సరఫరాదారుగా మార్చినందుకు హమీద్ కుమారుడు యూసుఫ్ హమీద్ కృషి చేశారు.




## ఎడెల్వీస్ గ్రూప్ చైర్మన్ సహా ఐదుగురిపై కేసులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఆర్ట్ డైరెక్టర్ నితిన్ దేశాయ్ ఆత్మహత్యకు కారణమయ్యారని ఆరోపణలపై మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ పోలీసులు ఎడెల్వీస్ గ్రూప్ చైర్మన్ రాషెష్ షాతో సహా ఐదుగురిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. రుణం చెల్లించాలంటూ దేశాయ్‌ను నిందితులు వేధించారని అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. ఎడెల్వీస్ ఎఆర్‌సి ఒక ప్రకటనలో రుణ రికవరీ కోసం దేశాయ్‌పై ఎటువంటి అనవసరమైన ఒత్తిడి తీసుకురాలేదని ఖండించారు. దేశాయ్ భార్య నేహా దేశాయ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఖలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్లు 306 ఆత్మహత్యకు ప్రేరేపణ, 34 సాధారణ ఉద్దేశ్యం కిందఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసినట్లు ఒక అధికారి తెలిపారు. ఎఫ్‌ఐఆర్‌లో ఎడెల్వీస్ చైర్మన్ రాషెష్ షా, కంపెనీ అధికారి స్మిత్ షా, కెయూర్ మెహతా అనే మరో వ్యక్తి, ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన ఆర్‌కె బన్సాల్, మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా ఎన్‌సిఎల్‌టి నియమించిన జితేందర్ కొఠారీ పేర్లు ఉన్నాయని పోలీస్ అధికారి తెలిపారు. నిందితులను విచారణలో చేరాల్సిందిగా కోరతామని తెలిపారు. తన కంపెనీ తీసుకున్న అప్పుల విషయంలో తన భర్తను పదే పదే మానసిక వేధింపులకు గురిచేశారని, అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని నేహా దేశాయ్ ఫిర్యాదులో పేర్కొంది. 'లగాన్', 'జోధా అక్బర్' వంటి ప్రశంసలు పొందిన బాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన దేశాయ రాయ్‌గడ్ జిల్లాలోని కర్జాత్‌లోని తన స్టూడియోలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కంపెనీ రుణదాతలకు రూ.252 కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ చేసింది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముంబై బెంచ్ దానిపై దివాలా ప్రక్రియను ప్రారంభించింది. దేశాయ్ కంపెనీ ఎన్‌డి ఆర్ట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ 2016, 2018లో ఇసిఎల్ ఫైనాన్స్ నుంచి రెండు దఫాలుగా రూ.185 కోట్లు అప్పుగా తీసుకుంది. జనవరి 2020 నుంచి తిరిగి చెల్లించడంలో ఇబ్బందులు మొదలయ్యాయి. ఇసిఎల్ ఫైనాన్స్ అనేది ఎడెల్వీస్ గ్రూప్‌కు చెందిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ విభాగడం. రుణాల రికవరీ కోసం దేశాయ్‌ను రషెష్ షా, ఇతరులు 'హింసలు, మానసికంగా వేధించారు' అని నేహా దేశాయ్ తన ఫిర్యాదులో ఆరోపించింది. తన భర్త కష్టపడి కట్టుకున్న స్టూడియోను షా కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నేహా దేశాయ్ ఫిర్యాదులో పేర్కొంది.

Edelweiss

## వరుణ్ బెవరేజెస్ ఫలితాలు భేష్

**ముంబై, ఆగస్టు 5:** వరుణ్ బెవరేజెస్ బలమైన రెండవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ ఎబిటా వృద్ధిని సంవత్సరానికి 21శాతం నివేదించింది. అయితే ఎబిటా మార్జిన్లు 169 బిపిఎస్ పెరిగి 26.9శాతానికి చేరుకుంది. వరుణ్ బెవరేజెస్ షేరు ధర గత ఒక నెలలో 3శాతం, గత ఆరు నెలల్లో 35శాతానికి పైగా పెరిగింది. యాక్సిస్ సెక్యూరిటీస్, ఎమ్కే వరుణ్ బెవరేజెస్ స్టాక్‌పై 'బై' రేటింగ్‌ను సిఫార్సు చేయగా, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ 'హోల్డ్' రేటింగ్‌ను సిఫార్సు చేసింది. 'మేము డిమాండ్‌పై ఆశాజనకంగా ఉన్నాము. కోర్ కేటగిరీలలో తక్కువ చొచ్చుకుపోవడం, ఎనర్జీ డ్రింక్ స్టింగ్‌కు బలమైన ఆమోదం, కొత్త కేటగిరీలలోకి ప్రవేశించడం. టిపి 5శాతం పెరుగుతుంది. మేము బై రేటింగ్ ఇస్తున్నాం. టార్గెట్ ప్రైస్ రూ.970 అంచనా వేస్తున్నాం' అని ఎమ్కే పేర్కొంది. కంపెనీ అంతర్జాతీయ వ్యాపారం బలమైనపనితీరును నివేదించింది. అయితే ఉత్తర భారతదేశంలో అధిక అకాల వర్షపాతం కారణంగా భారతదేశ వ్యాపారం ప్రభావితమైంది. అయినప్పటికీ, తక్కువ పిఇటి ధరలు. కార్యాచరణ సామర్థ్యాల కారణంగా దాని స్థూల, ఎబిటా మార్జిన్ విస్తరించింది. 2023 కోసం కంపెనీ తన గ్రోత్ మొమెంటం గైడెన్స్‌ను కొనసాగిస్తూనే ఉంది. దాని బలమైన ఆన్-గ్రౌండ్ ఎగ్జిక్యూషన్, విస్తరిస్తున్న తయారీ సామర్థ్యాలు, పంపిణీ పరిధిని పెంచడం ద్వారా మద్దతు ఇస్తుంది. మేము పైన పేర్కొన్న థీసిస్ ఆధారంగా మా బై సిఫార్సును కొనసాగిస్తామన్నారు.




## ఫిషింగ్ స్కామ్‌తో జాగ్రత్త.. ఐఆర్‌సిటిసి వార్నింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** నిత్యం లక్షల సంఖ్యలో ప్రజలు తమ రైలు ప్రయాణం కోసం ఐఆర్‌సిటిసి యాప్‌ను వీక్షిస్తుంటారు. దీని సాయంతోనే డబ్బును చెల్లించి టిక్కెట్లు బుక్ చేసుకుంటుంటారు. ఇప్పుడు సైబర్ నేరగాళ్ల కన్ను వీరిపై పడింది. ఐఆర్‌సిటిసి యాప్ వినియోగించే వారినే లక్ష్యంగా చేసుకొని ఫిషింగ్ స్కామ్ పేరుతో కొత్త తరహా మోసానికి తెరలేపారు. దీంతో భారత్ రైల్వే అత్యవసర హెచ్చరికలు జారీచేస్తూ ఓ ట్వీట్ చేసింది. 'మోసగాళ్లు పెద్దఎత్తున ఐఆర్‌సిటిసి పేరున నకిలీ లింక్‌లను సర్క్యులేట్ చేస్తున్నారు. దాని సాయంతో ఫేక్ 'ఐఆర్‌సిటిసి రైల్ కనెక్ట్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొనే విధంగా ప్రోత్సహిస్తున్నారు. ఈ విషయం మా దృష్టికి వచ్చింది. ఇలాంటి వారి వలలో పడకండి. కేవలం ఐఆర్‌సిటిసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే టిక్కెట్ బుక్ చేసుకోండి. లేదా గూగుల్ ప్లే, యాప్ స్టోర్ల ద్వారా ఐఆర్‌సిటిసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి అని ఐఆర్‌సిటిసి తన అధికారిక ట్విట్టర్ ఖాతా నుంచి హెచ్చరిక జారీచేసింది. అనుమానాస్పద లింక్‌లు కనిపిస్తే వాటిని క్లిక్ చేయకండి అని ఐఆర్‌సిటిసి తెలిపింది. వ్యక్తిగత సమాచారం తెలుసుకోవడం కోసమే సైబర్ నేరగాళ్లు ఇలాంటి చర్యలకు పాల్పడుతుంటారని పేర్కొంది. అధికార వెబ్‌సైట్ కాదనే విషయం తెలియక చాలా మంది ఫేక్ లింక్ సాయంతో నకిలీ వెబ్‌సైట్‌లో తమ సమాచారాన్ని నమోదు చేసి చిక్కుల్లో పడే ప్రమాదం ఉందంటూ హెచ్చరించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.